RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Study, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 19 Issue No. 9(1) Monthly Septmber 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



స్థానాపతి రుక్మిణమ్మ

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 9 (1) - September 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean- Faculty of Education & Faculty of Arts,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani**
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

స్థానాపతి రుక్మిణమ్మ

సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితురాలు, రచయిత్రి స్థానాపతి రుక్మిణమ్మ పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో 1915 సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన శ్రీకాకుళం పురుషోత్తమరావు, గరుడమ్మ పుణ్యదంపతులకు జన్మించారు. ఆమెకు చిన్నతనం నుండే సాహిత్యంపై ఆసక్తి మెండు. సాహిత్యాభిలాషతో కవితారచనకు పూనుకుని తన 18 ఏళ్ళ వయసులోనే మొదటి కవితా సంపుటిని వెలువరించారు. రుక్మిణమ్మ దేవి భాగవతాన్ని సామాన్య పాఠకుల కోసం వ్యావహారిక భాషలో రచించారు. ఉపనిషత్తుల నుండి దైవతత్వ ప్రాతిపదికాలైన సూక్తులతో కూడిన 'దేవుడు' పుస్తకాన్ని రచించారు. వేదాలు, ఉపనిషత్తులు నుండి కొన్ని బుక్కులను ఎంపిక చేసి తాత్పర్య సహితంగా వచనరూపంలో రచించారు.

ఆమె రచనల్లో పూలమాల (కవితా ఖండికలు), నీలాటి రేవు, యుక్తిమాల (కథలు), దూత ఘటోత్కచము, వత్సరాజు, చారుదత్త (నాటికలు), దేవీ భాగవత మహాపురాణం (వచనం), దేవుడు, గోలోకం (వచన పురాణం), సప్తశతి (పద్యాలు), కాదంబిని (కావ్యం) ప్రసిద్ధమైనవి. వీరి రచనలు విశాఖ పత్రిక, సత్యవాణి, ఆంధ్ర విద్యార్థి, భారతి, గృహలక్ష్మి, ఆంధ్రభూమి మొదలగు పత్రికలలో ప్రచురించబడ్డాయి. వీరి సాహిత్య సేవకు గుర్తింపుగా 1952 సంవత్సరంల గృహలక్ష్మీ మాసపత్రిక వారు స్వర్ణకంకణంతో సత్కరించారు. రుక్మిణమ్మ కథల్లో ఆనాడే ముందుచూపుతో శైలి, శిల్పాలను నేటి తరానికి ఉపయోగపడేవిధంగా రచించారు. సరళమైన తెలుగులో చిన్నచిన్న వాక్యాలతో, చమత్కారం చొప్పించారంటే అతిశయోక్తి కాదు. రుక్మిణమ్మ పాండిత్యాన్ని ప్రశంసిస్తూ రుక్మిణమ్మ గారి కవితా పటిమను వ్యాఖ్యానించగల పాండిత్యం నాకు లేదు. "అనన్య సామాన్య ప్రతిభతో నద్వితీయ కవితా ప్రకర్షతో కవిత్వమొక యుపాసనగ, రచనయొక పవిత్ర దీక్షగ, కావ్యోద్యోగమొక నియత జీవన విధిగా భావించి, క్షుర స్వధారా నిశితా దురత్యయా దర్గం పథస్తత్క వయో వదంతి" యను నానుడికి సార్థకత భజించి సరస్వతీ ప్రియ సేవికయే తనదారిన మా నెచ్చిలి లేఖని యమృత నిష్యంతి రేఖినియే (పుట 372, ఆంధ్ర రచయిత్రుల గ్రంథం) అని కొనియాడారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	సహృదయ సాహితీవేత్త ఆచార్య బన్న అయిలయ్య	- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు	6
2.	డా॥. ఆర్.కె. నారాయణ్ నా రోజుల్లో	- డా॥. నందమూరి లక్ష్మీపార్వతి	11
3.	తెలంగాణ కథా సాహిత్యం - జాతశ్రీ కుల వృత్తుల కథలు	- ఆలకుంట్ల యాదయ్య	14
4.	వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి ఇతివృత్తం- పాత్రల స్వభావం	- భీమరాం దిలీప్‌చంద్ర	20
5.	విద్యారణ విజయం (నాటకం) - సామాజికాంశాల పరిశీలన	- డా॥. సి. నర్సింహులు	26
6.	పాటకు పట్టం కట్టిన దేవులపల్లి	- డా॥. ఆగపాటి రాజ్‌కుమార్	30
7.	దళిత సంచార కులాల సాహిత్యం	- డా॥. గోపని చంద్రయ్య	33
8.	NEP 2020 : భారతీయ విద్యా పరివర్తనలో ముందడుగు?	- డా॥. R.S.S. నెహ్రూ	38
9.	భవన నిర్మాణ రంగంలో ప్రీ - లాంచ్ ఆఫర్స్ (Pre-launch Offers) చట్ట సమ్మతమేనా?	- డా॥. పి.వి.కె.యస్. రామారావు	45
10.	గోండుల సంప్రదాయ వృత్తి గాయకులు, సంగీత విద్వాంసులు పర్ధాన్ గిరిజనులు	- డా॥. సకినాల పౌలు	47
11.	మల్లవరపు జాన్ జీవన రేఖలు	- గిడ్డమ్మ	53
12.	జానపద కళారూపం ఒగ్గుకథ	- ఇస్లావత్ రమేష్	59
13.	జైన వాఙ్మయం - కథా సాహిత్యం	- డా॥. ఆర్. కుసుమ కుమారి	63
14.	రాయలసీమ రచయిత్రుల కథల్లోని ఇతివృత్త వైవిధ్యం	- కోడూరు జయప్రకాష్	68
15.	కథాసాహితి కథల సంకలనాలు-కులవివక్ష కథాంశాల పరిశీలన (2008 నుండి 2019 వరకు)	- లెంక సత్యనారాయణ	73
16.	జయంతి ప్రకాశ శర్మ కథలు-కుటుంబం, మానవతా విలువలు	- మొండి స్వామి	79
17.	షేక్స్పియర్ రచనల్లో భాష - సృజనాత్మకత పరిశీలన : భాష మరియు సృజనాత్మకత	- మురళీ. బాసా	85
18.	ప్రపంచీకరణ - కరువు	- డా॥. వి. శాంతిలక్ష్మి	91
19.	ప్రబంధ చిలుకల ప్రాశస్త్యం	- శ్రీగాకోళపు సత్యభగవాన్ &	93
20.	తెలంగాణ నవలలు - కులవృత్తుల ప్రస్తావన	- సుధామల్ల ప్రవంతి	99
21.	"ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్యదైవం మోదుకొండమ్మ వైశిష్ట్యం"	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి	106
22.	Digital Education : Vision, Perspectives and Problems in Changing Paradigms of NEP- 2020	- Akash Kumar	111

23.	Problems of Geography Teaching in Indian Schools : Some Reflections	- Bidhan Gantait	118
24.	Ruler and Poets : Literary Politics	- Venkata Ramaiah Gampa	126
25.	One nation one election implementation – Issues and Challenges	- Dr. A. Shankar	132
26.	Vamana Purana on Food, Shelter and Cloth	- Dr. Asa Devi. G	141
27.	Problems Faced by Higher Education Teachers in Online Teaching and Evaluation	- Dr. O. Kasinathan & - C. Jerald Mathew	145
28.	English Language Teachers' Attitude towards the Use of English as a Medium of Instruction in Tripura	- Srirupa Poddar	149
29.	Rajaji's Formula and Partition of India	- Dr. G. Ssthiya Devi	155
30.	The Guiding Principles of Right to Education Act in Andhra Pradesh	- B. Nagarathnam Reddy & - Dr. A.V.N. Reddy	159

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సహృదయ సాహితీవేత్త ఆచార్య బన్న అయిలయ్య

- ఆచార్య దొర్ల వెంకటేశ్వరరావు, తెలుగు శాఖాధ్యక్షులు,స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్,
యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

నాకు అత్యంత ఇష్టమైన సాహితీవేత్తల్లో ఆచార్య బన్న అయిలయ్యగారు ఒకరు. కవిత్వంతోనే ఆయన నాకు పరిచయం అయ్యారు. ఆయన ఒక పత్రికలో రాసిన కవిత చదివి నా స్పందనను తెలియజేసినప్పుడు, కవిత్వమెంత మృదువుగా మనసుని ఆకట్టుకునేటట్లు ఉందో, ఆయన మాటలు కూడా నాకు అంతే ఆనందాన్నిచ్చాయి. అప్పుడు నేను ఒక పరిశోధక విద్యార్థిని. అయినా నాతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ తర్వాత ఆయన రచనలు చదవడం, ఆయన ప్రసంగాలు వినడం కొనసాగించాను. నాకెందుకో ఆయన రచనల్లో ఆవేశం కంటే ఆలోచన, సంయమన దృక్పథం బాగా నచ్చేది. సంప్రదాయ సాహిత్యాన్ని, సంప్రదాయ సాహితీవేత్తలను ఎంతవరకూ గౌరవించాలో దాన్నిపాటిస్తూనే తన అస్తిత్వాన్ని, తన ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవడంలో ఆయన పాటించే సంయమనం, సహృదయత, శాస్త్రీయ దృష్టి నాకు బాగా నచ్చేది. తెలంగాణ రాష్ట్రం రాకముందే తెలంగాణ అస్తిత్వం గురించి శాస్త్రీయంగా ఆలోచిస్తున్న ధోరణి అందరినీ ఆలోచింపజేస్తున్నట్లుండేది. అందుకనే నా తొలి వ్యాస సంపుటి ' వీచిక'ను ఆయనకు పంపించి, ముందుమాట రాయమని అడిగాను. ఆ వ్యాసాల్ని చదివి నన్నెంతో ప్రోత్సహిస్తూ ఆయన నా గురించి రాసిన మాటలు నిత్యస్ఫూర్తిదాయకంగా భావిస్తుంటాను. నిజానికి నాకే కాదు, ఆయన ఎవరి పుస్తకం గురించి పీఠిక రాసిన గ్రంథహృదయాన్ని ఆవిష్కరించేలా రాస్తారు. ఆ ముందుమాట ఆ పుస్తకానికి వన్నెతెస్తుంది. సిద్ధాంత గ్రంథాలకు ఎడ్యుడికేషన్ రిపోర్ట్ రాసినా, గ్రంథాన్ని ఆమూలాగ్రం చదివి ఆ పరిశోధకుడికే ఆశ్చర్యపడే పరిశోధనాంశాల్ని విశ్లేషిస్తూ రాస్తారు. వీటన్నింటికీ కారణం- ఆయనలో గల సహృదయత, నిరహంకారం, లోతైన దృష్టితో అధ్యయనం చేయడం, ఇతరుల్ని ప్రేమించే గుణం, ప్రోత్సహించేలక్షణం ఇవన్నీ ఆచార్య బన్న అయిలయ్యగారిలో ఉండబట్టే ఇవన్నీ సాధ్యమనిపిస్తుంది. ఆయన గురించి 'పాలపిట్ట' సాహిత్య పత్రిక ఒక ప్రత్యేక సంచిక వేస్తున్నట్లు తెలిసి ఎంతో సంతోషించాను. ఆ సందర్భంగా ఆచార్య బన్న అయిలయ్యగారు గురించి నాకూ నాలుగు మాటలు రాసే అవకాశం రావడం నాకు లభించిన గౌవరంగా భావిస్తూ, స్థూలంగా ఆయన కవిత్వం, పరిశోధన, విమర్శ, ముఖ్యంగా పీఠికలు గురించి ఇక్కడ వివరించాలనుకుంటున్నాను.

కవిత్వంలో సజీవత్వం :

ఆచార్య బన్న అయిలయ్యగారు స్పందన గల కవి. ఆయన రాసిన మొదటి కవిత 'చీకటి ఒంటరి కాదు'. ఇది 1987 నవంబరు 2 వతేదీన జనధర్మ ఆదివారం పత్రికలో అచ్చయ్యింది. తన చుట్టూ జరిగే సంఘటనలకు స్పందించడం కవికున్న మొదటి లక్షణం.అయితే దాన్ని కవిత్వంగా మార్చగలగడం, అది కూడా తనదైన జీవన వాస్తవికతకు ముడిపెట్టి చూడగలడగం చేయగలిగితే ఆ కవిత్వంలో 'సజీవత్వం' తొణికిసలాడుతుంది. అది అయిలయ్య గారి కవిత్వంలో కనిపిస్తుంది. అలా జీవితాన్ని కవిత్వంగా రాసిన వీరి కవిత్వం రెండు సంపుటాలుగా వెలువడింది. అవి రహస్యచిత్రం (1989), నిప్పుకణిక దీర్ఘకవిత (1998). ఈ కవిత్వం నిండా జీవితం ఉంది. ఆవేశం ఉంది. ఆలోచన ఉంది. అభివ్యక్తి పండిండి. అది ప్రతీకలుగా, భావచిత్రాలుగా పాఠకుణ్ణి రెండు చేతులూ పట్టుకొని నడిపిస్తున్నట్లు భావనా ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. వస్తువాస్తవికతను మనోనేత్రంతో దర్శింపజేస్తుంది. అన్నింటికీ మించి బహు

జన అస్తిత్వం ఉంది. వివిధ ఉద్యమాలతో మమేకమవు తున్నవారి జీవిత సంఘర్షణ ఉంది.

"ఎక్కెడెక్కడ నా గుండె మాంసం చిందించిందో/ అక్కొడొక ఉడా పర్వతం మొలుస్తుంది/అక్కడొక చీకటి పువ్వు విచ్చుకుంటుంద"ని ' రహస్య చిత్రం'లో తన కవిత్వ సంఘర్షణను అభివ్యక్తీకరించారు కవి. కార్మికుల శ్రమ సౌందర్యాన్ని అద్భుతంగా వర్ణిస్తూ... " ఫ్యాక్టరీ సైరన్ మోతతో ఈ రాత్రి/దోసెడు చెమటతో తయారైన / సెంటు సీసా" అని దాని జీవిత పరిమళాల్ని ఉదాత్తీకరించారు. రహస్య చిత్రం కవితాసంపుటిలో అనేక చోట్ల మృత్యువు గురించి వర్ణించిన కవితలన్నీ గొప్పతాత్విక ప్రవచనాలే అనిపిస్తాయి. వాటిని భావచిత్రాలుగా అందించడంలో కవి అభివ్యక్తి నైపుణ్యం అనన్యసామాన్యం.

"చితికిపోయిన కనుపాపల్లోంచి / రెప్పలు నిశ్శబ్దాన్ని తోడుతాయి" అని ఒకచోట వర్ణించిన కవి, మరొక చోట "తెగిన నక్షత్రాన్ని భుజాన్నేసుకొని / వాడు ధరించిన మౌనకిరీటం/ నిర్గమ్మ దిశగా పరుగెడుతుంద"నడంలో మృత్యువు వచ్చినప్పటి స్థితిని భిన్న సందర్భాల్లో గొప్పతాత్వికతను జోడిస్తూనే, కవిత్వాన్ని కుమ్మరించారు కవి. సమకాలీన సమాజంలో జరిగే అనేకాంశాలపై ఆయన కవిత్వమయ్యారు. అమృత్ సర్ స్వర్ణదేవా లయంలో ఉగ్రవాదుల దాడి, ఆ దాడిలో మరణించిన అనేక మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయినప్పుడు కరుణరసాత్మకమైన కవిత్వం వెలువడింది. ఎన్‌కౌంటర్ లలో మరణించి ఉద్యమకారులకు అక్షరనీరాజమిచ్చిన కవితలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఆత్మీయులు చని పోయినప్పుడు కవి గుండె పలవరించి, చిమ్ముకొచ్చిన కవిత్వంతో ప్రతిపాఠకుడూ మమేకం కావాల్సిందే. ఆ విధంగా అనేక స్మృతికవితలు కూడా రాశారు. "గుండె నిప్పుల కుండ/ఎక్కడో చిట్లి నిరంతరం/ అశ్రుదారుల్ని స్రవిస్తుంద"ని ఒక సందర్భంలో కవి రాసుకున్నట్లు, అనేక సంఘటనలకు స్పందించిన కవి గుండె నిండుగా స్పందించింది. అదే ఆయన కవిత్వంమయ్యింది. అందుకే జీవితమే ఆయన కవిత్వమయ్యిందుంటున్నాను. రహస్య చిత్రం కవితాసంపుటిలో ఒక గొప్ప భావుకుడిగా కనిపించే అయిలయ్యగారు, 'నిప్పుకణిక' ద్వారా ఒక భావుకతతో కూడిన సాహిత్యోద్యమకారుడు, దార్శనికుడుగా కనిపిస్తారు. " ఎన్ని హరిత వనాలు మాపి కాకుండా పోయాయి/ఎన్ని అడవుల మీది గాలులు మిమ్మల్ని తాకకుండా వీచాయి/ఏ స్థలాలు, పాలాలు, ఆస్తులు, హక్కులు, అధికారాలు/ ఎందుకు కోల్పోయామో నల్లబంగారం నిక్షేపమే సాక్ష్యం/నోరు మెదపని బొడ్రాయి బ్రతుకే/ మొదటి సాక్ష్యం" అనడంలో తరతరాలుగా దళితులు, బహుజనులు కోల్పోయిన భౌతిక, మానసిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికాంశాలనీ ఇక్కడ ప్రతి బింబిస్తున్నాయి. 'ఎంత కోయిల పాట వృధయ్యెనో కదా" అనే గుర్రం జాషువా పద్యం స్ఫురించేలా ఈ ఖండిక కనిపిస్తుంది. దళిత, బహుజనుల సమస్యల్నీ, ఆత్మ గౌరవాన్నీ నిపుకణిక దీర్ఘకావ్యంలో అద్భుతంగా ఆవిష్క రించారు. ఈ దీర్ఘకావ్యాన్ని కె.దామోదరరావుగారు ళీఱుతీవ ూజూఱుతీన పేరుతో ఆంగ్లంలోకి అనువాదం చేశారు. ఈ దీర్ఘకవిత్వం హైదరాబాదు విశ్వవిద్యాలయం ఎం.ఏ తెలుగు దళిత సాహిత్యం వారికి పాఠ్యాంశంగా ఉంది. అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల సాహిత్య విద్యార్థులకు, తెలుగుశాఖ వారికీ కూడా పాఠ్యగ్రంథంగా ఉంది. దీనికి అనేక పురస్కారాలు వచ్చాయి. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం కూడా ఈ రచనకు వచ్చింది. ఇంత మంచి కవిత్వం రాసే అయిలయ్య గారు పరిశోధన, విమర్శల వైపు పయనించి, దానిలో కూడా తనదైన ముద్రవేశారు.

మేధోగతమైన పరిశోధన-విమర్శ కృషి :

బన్న అయిలయ్య గారు కాకతీయ విశ్వవిద్యా లయంలో 1987లో ఎం.ఏ., తెలుగు చేసి, ఆ విశ్వవిద్యా లయంలోనే ఆచార్య అనుమాండ్ల భూమయ్య గారి పర్యవేక్షణలో డాక్టరేట్ చేశారు. 1940-1990 మధ్య కాలంలో తెలంగాణలోని సాహితీ సంస్థలు -కార్యక్రమాలు

(Literary Activities and Organization in Telangana) అనే అంశంపై తన పిహెచ్.డి. పరిశోధన చేసి 1994లో డాక్టరేట్ పట్టా తీసుకున్నారు. తర్వాత తనకిష్టమైన బోధనారంగంలో స్థిరపడ్డారు. సాహిత్యాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ ప్రాచీన, ఆధునిక సాహిత్యంపై పరిశోధన, విమర్శ రచనలపై తన దృష్టిని కేంద్రీకరించారు. తెలుగు కవిత- అభినవ దృక్పథం (2001), తెలంగాణా సాహిత్య సాంస్కృతిక చైతన్యం (2006), సాహితీ కిరణాలు' (2007) నాలుగు ఆధునిక కావ్యాలు - ఒక పరిచయం (2008), సవ్వడి (2008), కాలువ మల్లయ్య కథలు-తెలంగాణా జనజీవితం (2010), తెలంగాణ సాహిత్య సంస్థలు (2012), తెలంగాణ సాహిత్య సంస్థలు-సేవ (మోనోగ్రాఫ్, 2012), 1969 తెలంగాణ ఉద్యమం-ప్రజాకవి కాళోజి కవిత్వం (2013), సాహితీ వాహిని (2015), తెలంగాణ సాహిత్య పీఠికలు (2016) మొదలైన వన్నీ వీరి సాహిత్య పరిశోధన, విమర్శకు సంబంధించిన రచనలు. ఆయన రాసిన 'సాహితీ కిరణాలు' (2007) వ్యాససంపుటిలో గుఱ్ఱం జాషువా సాహిత్యాన్ని ముఖ్యంగా జాషువా ఆత్మకథ పద్యంలో వెలువడిన 'నాకథ' గురించి చక్కని పరిశీలనలున్నాయి. అది పైకి జాషువా జీవితంలా అనిపిస్తున్నా, ఒక జాతి ఆర్తినంతా దానిలో పలికించారని వ్యాఖ్యానించడం ఆయన నిశిత పరిశీలన, వస్తుగత విశ్లేషణకు నిదర్శనం. కుందుర్తి గురించి రాస్తూ వచన కవిత్వాన్ని నిరాకరించిన వారిచేతనే వచనకవిత్వాన్ని ప్రశంసించేలా, రాయించేలా చేయగలిగిన గొప్పతనం కుందుర్తికే దక్కిందన్నారు. కన్యాశుల్కం-వరవిక్రయం నాటకాల్ని తులనాత్మకంగా పరిశీలించి నాటి సమాజంలో భిన్నరూపాల్లో కనిపించే బాల్యవివాహాలు, వరకట్న సమస్యల్ని చర్చించిన సమాజ ప్రతిబింబాలుగా వాటిని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా దీనిలో అయిలయ్యగారు రాసిన ఆంధ్రమహాభారతం-వర్ణమూలాలు వ్యాసం ఆయన ప్రాచీన తెలుగు సాహిత్యం పట్ల గల దృక్పథాన్ని తెలియజేస్తుంది. గురజాడ, సాహిత్యంలో అంబేద్కర్ ప్రభావాల్ని, కాలువ మల్లయ్య గారి తెలంగాణ జీవన చిత్రణ చేసిన రచల్ని కూడా ఈ పుస్తకంలో చక్కగా విశ్లేషించారు. పరిశోధన, సాహిత్య విమర్శల సమ్మేళనంగా కొనసాగే వీరి వ్యాసాలు వస్త్వాశ్రయంగా, మేధోపరంగా, అన్ని వర్గాల్నీ కన్వీన్స్ చేసేలా ఉంటాయి. అందుకే దీనికి ముందుమాట రాసిన ప్రముఖ సాహిత్య విమర్శకుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిగారు అయిలయ్య గారికి నిర్దిష్టమైన భావజాలం ఉందని చెప్తూనే, దాన్ని వివరించడంలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వీరి నిశితమైన పరిశీలనకు నిదర్శనంగా వారి కొన్ని వాక్యాల్ని చూద్దాం.

తెలంగాణ సాహిత్య సైద్ధాంతిక రచనలు :

తెలుగు కవిత- అభినవ దృక్పథంలో ఒక అన్వేషణ తత్వం కలిగిన పరిశోధక విమర్శకుడిగా అయిలయ్యగారు కనిపిస్తారు. తెలుగు సాహిత్యం కొనసాగిన తీరుతెన్నులను ఎంతో శాస్త్రీయంగా ఈ వ్యాసాలలో వివరించారు. తెలంగాణ గురించి ఆయన విస్తృత మైన అధ్యయనం చేశారు. ఆవేశానికిలోనుకాని అధ్యయనం ఆయనది. అందుకనే తెలంగాణ సాంస్కృతి చైతన్యం పేరుతో రాసిన గ్రంథంలో ఒక తెలంగాణ సైద్ధాంతిక సాహితీవేత్తగా అయిలయ్యగారు కనిపిస్తారు. తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించేలా చేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని నినదించిన సంఘ సంస్కర్తలు, సాంస్కృతిక విప్లవకారులను, సాహితీ వేత్తలను ఈ గ్రంథంలో ఒక సైద్ధాంతిక నేపథ్యంతో విశ్లేషించారు. ఆంధ్ర ,రాయలసీమ జన జీవితాలతో మమేకం అవుతూనే తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వం కోసం పడిన ఆరాటాన్ని చారిత్రవాస్తవంగా నిరూపించగలిగారు. దీన్నెలా నిరూపించాలో చూపిస్తున్నట్లు ఒక కథకుడిగా తెలంగాణ జన జీవితాన్ని ప్రతిఫలించిన తీరునంతా తీసుకొని కాలువ మల్లయ్య కథల ద్వారా ఒక చక్కని పరిశోధనా గ్రంథంగా రాశారు. నిజానికి ఈ రెండు గ్రంథాలు రెండు డాక్టరేట్లు ఇవ్వగలిగిన దానికంటే విలువైన సిద్ధాంత గ్రంథాలనిపిస్తాయి. మరో

వైపు తెలంగాణలో తెలంగాణ జీవితాన్ని, అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రతిఫలించే రచనలు చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ ఆయా కవులు, రచయితలు, పరిశోధకులు మొదలైన ఎందరి గ్రంథాలకో పీఠికలు రాశారు. ఏవో నామమాత్రంగా నాలుగు ప్రసంశా వాక్యాలు రాసి తప్పించుకోవడంలా కాకుండా ఆ పుస్తకాన్ని నిశితంగా పరిశీలించి, ఆ గ్రంథాలలో ఉన్నటువంటి అంశాల్ని కేంద్రీకరిస్తూ, వాటిని పాఠకులు గుర్తించేలా పీఠికలు రాయడం వీరి పీఠికా రచనల్లోని ప్రత్యేకత. పీఠికను విమర్శ స్థాయికి తీసుకెళ్ళడంలోనూ, పీఠికను ఒక లఘు సిద్ధాంత గ్రంథంగా అనుబంధం చేసుకుని ప్రకటించుకునే విలువ కలిగిన పీఠికలుగా ఆయన ముందుమాటలు రాస్తారు. అప్పుడే కలం పట్టిన వారిని గానీ, ఎంతో అనుభవం ఉన్న రచయితలను గానీ రాసేటప్పుడు వారి స్థాయీ భేదాలను బట్టి కాకుండా, ఆ రచనలను బట్టి మాత్రమే ఆ పీఠికలను రాస్తూ ప్రోత్సహిస్తారు. ఆ విధంగా తెలంగాణ సాహిత్య పీఠికల గ్రంథం ఆధునిక తెలంగాణ నిర్మాణంలోను, పునర్నిర్మాణంలో కవులు, రచయితలు, సాంస్కృతిక వీరులు కర్తవ్యాన్ని ప్రబోధించడానికి ఉప యోగపడే గ్రంథంగా అభివర్ణించవచ్చు. ఆ విధంగా అనేకమందికి సాహిత్యకారులకు సాహిత్యనాయకత్వాన్ని వహించి ఒక తెలంగాణ చైతన్యానికీ, నిశ్శబ్ద విప్లవానికి ఆచార్య బన్న అయిలయ్యగారు కారకుడైనట్లుగా భావించడం అతిశయోక్తి కాదని ఆయన రచనలను పరిశీలించిన వారికి స్పష్టం అవుతుంది.

తెలంగాణ సాహిత్య నిశ్శబ్ద విప్లవ నాయకత్వం:

"నిత్య చైతన్యం, గుండెనిండా ప్రేమ ఉంటే తప్ప మనిషి కుటుంబంలో పాటు సమాజాన్ని ప్రేమించలేడు. తనలోని చీకటి కోణాలను వదిలేస్తూ వెలుతురు కిరణాలను సమాజంపై ప్రసరింపచేయాలనుకునే వారు మాత్రం సమాజాన్ని అవ్యాజంగా ప్రేమించగలరు" (తెలంగాణ సాహిత్య పీఠికలు, పుట: 26)అని ఒకరి పుస్తకానికి ముందుమాట రాస్తూ ఆచార్య బన్న అయిలయ్యగారు అన్న మాటలు ముందుగా ఆయనకే వర్తిస్తాయనిపిస్తుంది. అంత గుండెకు హత్తుకొని ముందుమాటల్ని రాశారు.

తెలంగాణ చరిత్ర, సాహిత్యాలను రాయడంలో శాస్త్రీయమైన దృక్పథాన్ని ప్రదర్శిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డానికి పూర్వమే అంటే 2006లోనే 'తెలంగాణా సాహిత్య సాంస్కృతిక చైతన్యం' గ్రంథాన్ని రాశారు. ప్రాంతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయడం వల్ల తప్పుడు అవగాహననుండి బయట పడ్డమే కాకుండా, సంపూర్ణమైన సాహిత్య చరిత్రను నిర్మించుకోగలుగుతామని (పుట: 107) సాహిత్య చరిత్ర నిర్మాణం గురించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక పూర్వమే మాట్లాడారు.ఆంధ్ర, రాయలసీమ చరిత్ర, రాజకీయాంశాల్ని, ఉద్యమాల్ని చారిత్రకాంశాలతో ఆ పరిణామాల్ని విశ్లేషిస్తూ తెలంగాణ చరిత్ర, సాంస్కృతిక ప్రత్యేకతలను, ఉద్యమాల విశిష్టతల్ని వివరించారు. జాషువా -గబ్బిలం, బోయిభీమన్న - గుడిసెలు కాలిపోతున్నై, కుందుర్తి-తెలంగాణ, దాశరథి-పునర్నం కావ్యాల గురించి 'నాలుగు ఆధునిక కావ్యాలు -ఒక పరిచయం' గ్రంథాన్ని రాసి 2008లోనే కాళోజీ నారాయణరావుగారికి అంకితమిచ్చారు. నిజామ్ పాలకుల దౌష్ట్యాల్ని వివరిస్తూనే, తెలుగు భాష కోసం, తెలుగు వాళ్ళు జరిపిన ఉద్యమాల్ని పేర్కొన్నారు. ఆర్యసమాజం, గ్రంథాలయోధ్యమం, ఆంధ్రోధ్యమం, ఆంధ్ర జనసంఘం, తెలంగాణ సాయుధపోరాటం వంటివన్నీ తెలంగాణాను జాగృతిపరిచన మహోధ్యమాలుగా చారిత్రక వాస్తవాలతో వాటి పరిధి, పరిమితుల్ని విశ్లేషించారు. ఆంధ్ర, రాయలసీమలో కంటే తెలంగాణాలోని గ్రంథాలయోధ్యమ ప్రత్యేకతలను తెలుసుకోవాలంటే ఆచార్య బన్న అయిలయ్య గారు రాసిన ఈ గ్రంథాన్ని తప్పకుండా చదివి తీరాల్సిందే. ఆంధ్ర, రాయలసీమ ప్రాంత మేధావులైనా ఈ రచనలను సహృదయంతో అర్థం చేసుకుంటూ ఈ భావాల్ని ఆహ్వానిస్తారు. అందుకే ఆచార్య బన్న అయిలయ్య గారు దళితుల గురించి రాసినా, దళిత సాహిత్యం గురించి రాసిన, మార్క్సిస్టు రచనల్ని

విశ్లేషించినా ఎక్కడా సంయమనం కోల్పోకుండా తమకు కావలసిన అంశాల్ని దళితులెలా కోరుకుంటున్నారో తార్కికంగా, హేతుబద్ధంగా నిరూపించుకుంటూ తన రచనల్ని రాశారు. అదే విధంగా తెలంగాణ విషయంలో కూడా తెలంగాణ అస్తిత్వాన్ని, చైతన్యాన్ని, ఆత్మగౌరవాన్ని ముప్పేటలా కుప్పపోస్తూనే ఇతరుల్ని నిందించే ధోరణిలో కంటే, తమ విషయాల్ని స్పష్టంగా వివరించే సహృదయసాహితీవేత్తగా ఆచార్య బన్న అయిలయ్యగారు కనిపిస్తారు. సంచలనాలతో రాసేవాళ్ళు వైయక్తికమైన గుర్తింపుపొందడం చాలా సులభం. కానీ, అది శాశ్వతమైన ఆలోచనను, ముద్రను వేయలేకపోవచ్చు. కానీ, సంయమనంతో, శాస్త్రీయంగా నిరూపిస్తూ రాసే రచనలు నెమ్మదిగానైనా బలంగా నాటుకుపోయేలా చేస్తాయి. ఆ లక్షణమంతా ఆచార్య బన్న అయిలయ్యగారు సాహిత్యంలో ప్రతిఫలిస్తుందనేది నాకున్న అవగాహన. అందుకనే తెలంగాణ సాహితీవేత్తలు మాత్రమే కాకుండా ఆంధ్ర, రాయలసీమ సాహితీవేత్తలు కూడా ఆయన్ని గౌరవిస్తుంటారు. బహుశా ఈ లక్షణమే నన్ను ఆచార్య బన్న అయిలయ్య గార్ని, వారి సాహిత్యాన్ని ఇష్టపడేలా చేస్తుందనిపిస్తుంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

డా॥. ఆర్.కె. నారాయణ్ నా రోజుల్లో

– డా॥. నందమూరి లక్ష్మీపార్వతి, చైర్మెన్, తెలుగు అకాడమీ , ఆంధ్ర ప్రదేశ్.

ఒక శతాబ్దమంతా ఆక్రమించుకున్న ఆంగ్ల నవలా త్రివిక్రముడు నారాయణ్. పైగా ఆ శతాబ్దం మామూలు శతాబ్దం కాదు. దేశ స్వతంత్రానికి సంస్కరణల అభ్యుదయానికీ, ఆధునిక ప్రగతికి బంగారు సోపానాలు వేశారు. నిత్య సంఘర్షణ, సంక్షోభం అందులోని సమన్వయంగా సాగిన ఒక 'సంధి' శతాబ్దమది. 'బానిసరికం' నుండి బయటపడ్డ భారత ప్రజానికం అన్ని రంగాలలోను స్వేచ్ఛా వాయువులు, స్వేచ్ఛా కిరణాలు అందుకుని ఆస్వాదించి క్రమవికాసం వైపు అడుగులు వేస్తున్న కాలంలో ఆర్.కె.నారాయణ్ 1931లో రాసిన "స్వామి అండ్ ఫ్రెండ్స్" అన్న ఆంగ్ల నవల ఒక మలుపు, ఒక మెరుపు.

ముల్క్‌రాజ్ ఆనంద్ గారినీ, రాజారావ్‌గారినీ, ఆర్.కె.నారాయణ్‌నీ "ఆధునిక మహా ఇంగ్లీషు ఇండియన్స్ రైటర్స్ త్రయంగా" సాహితీలోకం కీర్తిస్తుంది. నారాయణ్ గారి ఘనత, కీర్తి అంతటితో ఆగలేదు. బ్రిటిష్ అమెరికన్ సాహితీలోకం ఈ స్వదేశీ రచయితని కొత్తతరం పాఠకులు ముక్కున వ్రేలేసుకునే మరో ఇద్దరు మహా రచయితల సరసన నిలబెట్టింది. హెమింగ్‌వే, పాల్కనర్, నారాయణ్ లను "ఆధునిక ఇంగ్లీషు నవలా రచయితల త్రయంగా" కీర్తిస్తుంది.

ఆర్.కె.నారాయణ్‌గా పిలువబడే రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణ్ స్వామి 1906వ సంవత్సరం అక్టోబర్ 10 చెన్నైలో జన్మించారు. వీరు గొప్ప రచయిత. కాల్పనిక సాహిత్యం, పురాణం, నాన్ ఫిక్షన్ వీరి శైలి. తన గురువు మిత్రుడైన గ్రహం గ్రీన్ సహాయంతో నారాయణ్ వెలుగులోకి వచ్చారు. ఇతను రాసిన మొదటి నాలుగు పుస్తకాలను ప్రచురించటానికి ప్రచురణ కర్తలను ఒప్పించడంలో గ్రహంగ్రీన్ ముఖ్యపాత్ర పోషించారు.

వీటిలో 'స్వామి అండ్ ఫ్రెండ్స్', 'ది బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్', 'ది ఇంగ్లీష్ టీచర్' అనే మూడు పాక్షిక స్వీయ చరిత్ర పుస్తకాలున్నాయి. 1951 సంవత్సరపు అత్యుత్తమ అసలైన నవలగా పేరొందిన 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్!' సాహిత్య అకాడమీ పురస్కారం గెలిచిన 'ది గైడ్'. నారాయణ్ రాసిన 'ది గైడ్' నవల హిందీ, ఇంగ్లీషులలో సినిమాగా తీయబడింది. వీరి కథలు సామాజిక సంబంధాల్ని ఎత్తిచూపి, రోజువారి జరిగే యదార్థ సంఘటనల ద్వారా పాత్రలకు ప్రాణం పోస్తాయి. వాస్తవమని పించే ఒక కల్పిత పట్టణాన్ని సృష్టించి దాని ద్వారా రోజువారి సామాన్య జీవితములోని హాస్యాన్ని సాదాసీదా తనాన్నీ బయటకు చూపి, తన రచనలో దయ, మానవత్వం చూపిన విలియం ఫాక్నేర్‌తో వీరిని పోలుస్తారు. నారాయణ్ చిన్న కథలు వ్రాసే శైలిని గైడ్. మొపాసా శైలితో పోల్చబడుతుంది. వీరద్దరికి కథాంశాల్ని తీసేయకుండా కథని కుదించే సామర్థ్యం ఉంది. అయితే వచనం, పద ప్రయోగాలలో చాలా సాదాగా ఉండేవాడని నారాయణ్ మీద విమర్శలు ఉన్నాయి.

అరవై ఏళ్ళకు పైగా రచనలు చేసిన నారాయణ్‌కు అనేక పురస్కారాలు, గౌరవాలు అందాయి. రాయల్ సొసైటి ఆఫ్ లిటరేచర్ వారి ఎ.సి.బెన్సన్ మెడల్‌నూ భారతదేశపు రెండవ అత్యుత్తమ పౌరపురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని ఇతడు అందుకున్నాడు. ఇతడు పెద్దల సభ ఐక్యరాజ్య సభకు నామినేట్ చేయబడ్డారు.

'రోజులు' అన్నది అనంతకాలంలో ఒక చిన్న ప్రామాణికం. మానవుని సంఘ జీవితంలో పరమ సత్యమయిన ఒక యూనిట్టు. "రాశిపూడి కృష్ణస్వామి అయ్యర్ నారాయణస్వామి 20వ శతాబ్దపు మహారచయిత గారి 'రోజులు. అతను మద్రాసులో 'పుట్ట'గానే లేదా మైసూరులో 'మెట్ట'గానే అద్భుతంగా గారడీవాడు టోపీ లోంచి తీసే కుందేలు పిల్లలాగ పాఠకుల్ని చకితుల్ని చేస్తూ

అవతరించాయి అనుకోకూడదు. చాలాగట్లు, మెట్లు, పుట్టలు అధిగమించాడాయన. శిఖరాగ్రాన నిలిచాడు. అందుకే ఆయన తొంభై ఆరవ ఏట పరిపూర్ణ రచనా జీవితాన్ని అనుభవించిన పిదప మే 13-2001 నాడు భౌతికంగా ఈ లోకాన్ని విడిచి వెళ్ళినరోజు. ఆర్.కె.గారు ఒక సాహితీ సూర్యుడిగానే పశ్చిమాద్రిని క్రుంగినట్లు అనిపించింది. అయ్యార్! నీకంత పొడుగు పేరు, లాభం లేదయ్యా! అంటూ తొలి పబ్లిషర్ అతని నామధేయాన్ని కుదించి 'ఆర్.కె.నారాయణ' అంటూ చేసిన క్షణంలోనే "ఈ పేరు సాహితీ చరిత్రలో సువర్ణాక్షర ఖచితమై పోవడం ఖాయం" అన్నమాట 'ఖంగ'మంది.

అసలు ఆర్.కె.గారి రచనా పాటవం, ప్రతిభ అంతా ఒక ఎత్తైతే 'మాల్గుడి' అన్న ఒక "నవన నగరాన్ని" సృష్టించడం మరొక ఎత్తు! ఇది అల్లావుద్దీన్ అద్భుత దీపం ఒకటి దొరికితే దాంతో సృష్టించిన మాయానగరం కాదు. మన సంస్కారం, సంప్రదాయం, సంస్కరణల మేళవింపుగా ప్రకాశించే సజీవ 'అమరనగరం'. ఈ మాల్గుడి లాంటిది మరొకరు చేయలేరు. ఒకవేళ చేసినా అది నారాయణ్ గారికి సెకండ్ రేటు ఇమిటేషన్ మాత్రమే అవుతుంది. మాల్గుడి కోసం గూగుల్ మ్యాపులు వెతికే మహనీయులు కూడా వున్నారు. 'మాల్గుడి' మాత్రం కేవలం ఒక 'ఫిక్షన్' కానీ అందులోని పాత్రలు, పరిసరాలూ, సన్నివేశాలు, సంఘటనలు అన్నీ వాస్తవాలు. వర్తమాన సంఘానికి వర్ణచిత్రాలు.

ఆత్మకథ ఎవరైనా రాసుకోవచ్చు కానీ ఆ రాసినవారు ఒక ప్రముఖ వ్యక్తి అయినపుడు పాఠకులకు చదవాలనిపిస్తుంది. నారాయణ్‌గారు పాత్రికేయుడిగా జీవితాన్ని ప్రారంభించి కథా రచయితగా అందులోనూ "ఇండో ఆంగ్లియన్" రచయితగా ప్రపంచ పాఠకుల మన్ననలను అందుకున్నారు. ఆయన రాసుకున్న ఈ ఆత్మకథలోని ప్రతి సంఘటనలో మనల్ని మనం చూసుకుంటూ పోతాము. నారాయణ్ తన జీవిత కథని కూడా తన నవలల్లోను, కథల్లోనూ చెప్పినవిధంగా తనకి ఇష్టమైన హాస్యశైలి లోనే హృద్యంగా మనకి అందించారు. నారాయణ్ తన జీవిత కథని మద్రాసులోని అమ్మమ్మ ఇంట్లో ఉన్న పెంపుడు నెమలి, కోతి రాముతో ప్రారంభిస్తారు. ఒక సామాన్యుడు తన భావి జీవితం గురించి ఎలా కలలుకంటాడో, అదేవిధంగా అతను సాగించే జీవన సమరాన్ని మనం ఆయన ఆత్మకథలో ఒక రచనా రూపంగా ప్రస్ఫుటంగా చూస్తాము.

వివాహం అయిన అయిదేళ్ళకే తన భార్య రాజమ్ మరణం ఆయన జీవితంలో ఒక విషాద ఘట్టం. ఆమె మరణం తర్వాత ఏర్పడిన విషాదాన్ని తట్టుకోలేక భరించలేని ఆవేదన అనుభవించారు. ఏర్పడిన ఒంటరి తనం ఆయనని వెంటాడింది. "అప్పటినుంచీ జీవన్మరణాల మధ్యగల తేడాని చూడలేకపోతున్నాను" అని అన్నారాయన. భార్యా వియోగం తరువాత రెండు సంవత్సరాల పాటు మానసిక శక్తికోసం నిరంతర అభ్యాసం చేసి అద్భుతమైన ఫలితాలు సాగించారు. ఆ విషయాలన్నీ ఆత్మకథలో చోటు చేసుకున్నాయి. నిరంతర ధ్యానం, దీక్షలతో రాజం ఉనికిని అనుభూతి పొందారు. అదంతా ఒక ఇంద్రజాలం అంటారాయన. ఈ అనుభూతినుంచి బయట పడ్డాక అది కేవలం ఒక కల మాత్రమేనని గ్రహించానన్నారు. కానీ దాని ప్రభావం ఆయనపై ఎంతగానో కనిపించింది. "భార్య బ్రతికి ఉన్నప్పుడు నేను ఓ చీర కూడా కొనలేకపోయేవాణ్ణి" అని గతాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఆ అనుభవాల ఆయనలో కొత్త ఉత్సాహాన్ని కలుగజేసి ఆశావాదంతో తన జీవితాన్ని గడిపారు. ఆయన రాసిన 'దిగైడ్' నవల తెరకెక్కించిన నిర్మాతలకి లాభాలు సమకూర్చినా ఆయనకి దక్కింది చాలా తక్కువే.

అంతేకాక తన నవలని తెరకెక్కించడంలో తాను సృష్టించిన పాత్రల్లోని మార్పులు మాల్గుడిని కథా ప్రదేశంగా పరిగణించకపోవడం ఆయన్ని కలచివేసిందని తన ఆత్మకథలో నారాయణ్ చెప్పుకున్నారు. ఆయన గడిపిన కాలేజీ రోజులు గురించి చదువుతుంటే ఆ ప్రదేశాల్లో విహరిస్తున్నట్లుంది. తన జీవితంలోని విషాదాన్ని

వివరిస్తూ మనల్ని తాత్విక ఆలోచనల్లోకి తీసుకువెళ్తారు. ఇందులో పాత్ర చిత్రణ నేపథ్యం ఆర్.కె.నారాయణ్ చెప్పిన విధానం చదువరులను భాగా ఆకట్టుకుంటుంది. వదలకుండా చివరిదాకా చదివించే గొప్ప రచన నారాయణ్ ఆత్మకథ. ఆంగ్లంలోనే రాయడానికి సాహసించిన ఒక అరదైన భారతీయ రచయిత. తన సొంత జీవితంలో ఎన్నో కోణాల్ని మనకు పరిచయం చేశారు. ఇది చదువుతుంటే మన తాతయ్యో, మామయ్యో తన జీవితంలోని ఆసక్తికర సంఘటనలు మనకు చెప్తున్నట్లుగా, తన సొంత విషయాలకంటె తన రచనలు అందుకు సంబంధించిన విషయాలని ఎక్కువగా తెలిపిన ఈ రచన, రచయిత కావాలనుకున్న ప్రతివ్యక్తికీ ప్రేరణ ఇస్తుంది.

నారాయణగారి ఆత్మకథలో కొన్ని చారిత్రక విషయాలు ఉన్నాయి. నేటికాలంలో ఎవరు చూసి ఉండని కొన్ని అద్భుత సంఘటనలు దాగి వున్నాయి. ఉదాహరణకు నారాయణగారి బాల్యంలోని ఓ సంఘటనను గురించి తెలుసుకుందాం.

కుక్కను కాపలాగా ఉంచడం ఫ్యాషన్ అయిన ఈ రోజులను చూస్తున్నాం. పిల్లులను, చిలుకలను పెంచుకోవడం కూడా చూస్తున్నాం. కాని నారాయణ్‌గారి అమ్మమ్మ ఇంట నెమలి కాపలా కాయడం ఒక అద్భుతం. ఒక్కొక్కసారి నారాయణ్‌గారు చిన్నతనంలో వీధి గుమ్మంలో కూర్చున్నప్పుడు నెమలి కూడా వారి ప్రక్కన నిలబడేదంట. దారినపోయే ప్రతివాళ్ళూ దాన్ని చూసి మెచ్చుకోవడానికి కాసేపు ఆగేవారంట. ఒకసారి ఒక చిన్న కుర్రవాడు నెమలి ఈక ఒకటి పీకి ఇవ్వమని అగిగాడంట. వాడి కోరికను కాదనడానికి నారాయణ్ దగ్గర కారణం లేదంట. "నా దగ్గర ఆ పక్షే ఉన్నప్పుడు వాడికి కావాల్సింది దాని ఈకే కదా" అని వాడు ఒక ఈక తీసుకోవడానికి ఒప్పుకున్నారంట. ఇక ఈక కోసం వాడు దగ్గరకి వెళ్ళాడో లేదో నెమలి వాడి చేతిని వెనుక ముక్కుతో పొడిచిందట. దానితో ఆ కుర్రాడు ఏడుస్తూ పారిపోయాడంట. ఆ పక్షి ఎంత భయంకరంగా దాడి చేయగలదో అప్పటిదాకా నారాయణ్‌గారు గమనించలేదట. ఆ నెమలికి కుక్కకు ఉండే కాపలా స్వభావం ఉందని గమనించారట. రోజు వాళ్ళ అమ్మమ్మ గారి ఇంటికి చాలామంది వస్తూ ఉండే వారంట. దర్జి, కూరగాయలు అమ్మేవాళ్ళు, కంసాలి, బిచ్చగాళ్ళు... వీళ్ళలో ఎవరైనా చెప్పకుండా లోపలికి అడుగు పెడితే వెంటనే నెమలి వాళ్ళని దుర్మార్గంగా తరిమేసేది. సాదారణంగా అది గుమ్మంలో కూర్చుని వాళ్ళ మీదకి నేరుగా దూకి బాధించేది. దాని తోక పట్టుకుని ఇవతలికి లాగేదాకా వాళ్ళని వదిలేదికాదు. ఇలా వారి బాల్యంతో మొదలైన ఆత్మకథ మనవలే నూత్న ప్రపంచంగా ముగుస్తుంది. గొప్ప తాత్వికుడాయన. సాహితీ జగతి నుదుటన నిత్య నూత్న సింధూరం డా.ఆర్.కె.నారాయణ్. పద్మభూషణ్‌తో పాటుగా ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు. మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ప్రతిభామూర్తి....

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ కథా సాహిత్యం – జాతశ్రీ కుల వృత్తుల కథలు

– ఆలకుంట్ల యాదయ్య, తెలుగు సహాయాచార్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, జడ్చర్ల.

ప్రపంచ సాహిత్యంలో తెలుగు కథాసాహిత్యానికి ఒక విశిష్టమైన స్థానముంది. తెలుగు సాహిత్య ప్రారంభ మైనప్పటి నుండి అధ్యయన సౌలభ్యం కోసం సాహిత్య చరిత్రకారులు ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం అని రెండు విభాగాలుగా వింగడించారు. అందులోనూ ఆధునిక సాహిత్యాన్ని ప్రక్రియల పరంగా కవిత్వ, నవల, కథా తదితర సాహిత్యాలుగా విభజించారు. అయితే కథాసాహిత్యం ఆధునిక సాహిత్య ప్రక్రియ అయినప్పటికీ దీని దాఖలాలు ప్రాచీనకాలం నుండి మనకు కనిపిస్తున్నాయి. కథాసాహిత్యానికి కొన్ని లక్షణాలు ఉండా లనే నియమంతో ఆ నియమాలను అన్ని నింపుకున్నదే కథా సాహిత్యం అవుతుందని సాహిత్య చరిత్రకారులు నిర్ధారించారు. అలా నిర్ధారణలో తెలిన మొదటి కథలుగా బండారు అచ్చమాంబ, కథను గురజాడ దిద్దుబాటు కథను తొలి తెలుగుకథలుగా చెప్పవచ్చు. తర్వాత సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతి, భావ, అభ్యుదయ, విప్లవ, దిగంబర, దళిత, స్త్రీవాద, మైనార్టీ, ప్రాంతీయ అంశాలకు సంబంధించి ఎన్నో కథలు వచ్చాయి. అందులో భాగంగానే కులవృత్తి జీవిత చిత్రణ గురించి చాలా కథలు వచ్చాయి. నేటికి వస్తున్నాయి. వాటిలో చెప్పుకోదగ్గ కథలు జాతశ్రీ కథలు.

జాతశ్రీ కథలకు అంత సహజత్వం, స్వీయత్వం. జాతశ్రీ కథల్లో ప్రతి కథ ఏదో ఒక సామాజికాంశాన్ని ప్రతిబింబించిన, మరెన్నో వైవిధ్యభరిత అంశాలు చోటు చేసుకున్నప్పటికి ప్రధానంగా జాతశ్రీ కథల్లో వృత్తికులాల వారి, జీవనవిధనం, వారి సమస్యలు ఆ కథలు చదివిన పాఠకులకు కళ్ళముందు ప్రత్యక్ష్యమవుతాయి. మానవ జీవితంలో కులం, మతం, జాతి, వర్ణం, ప్రాంతం ఎంత ప్రభావాన్ని చూపుతాయో అంతే ప్రభావాన్ని వారి ఆచార సంప్రదాయాలు, కట్టుబాట్లు కూడా చూపుతాయని జాతశ్రీ కథల్లో స్పష్టంగా అర్థమవుతాయి.

వడ్రంగి :

ఇప్పటికీ భారతదేశం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. కానీ ఒక్క తేడా గమనించాలి. పూర్వం యంత్రాల వినియోగం తక్కువగా ఉండేది. నేడు యంత్రాలు గ్రామాల్లోకి ప్రవేశించి వడ్రంగి వృత్తిని నమ్ముకున్న వృత్తిదారులను నాశనం చేసింది. జాతశ్రీ కుట్ర కథలో ఇదే రాశాడు. ఈ కథపై ప్రముఖ కథా రచయిత ఆచార్య తుమ్మల రామకృష్ణ రాసిన విమర్శనావ్యాసంలో " పనితన ముండి తమ బతుకులు ఎలా కొరగాకుండా పోవటానికి గల కారణాలేమిటో అతని ఆలోచనలకు అందటం లేదు. ఈ మాయల మర్మం తెలుసుకోగల తెలివితేటలు అతనికి లేవు అన్న వాక్యంతో కథ ముగుస్తుంది. మారుతున్న కాలంతోపాటు మారలేక నమ్ముకున్న కులవృత్తి కూడబెట్టక కూలిపోతున్న ఎన్నో కుటుంబాల గాధ ఈ కుట్ర కథ వెనుక దాగి ఉన్న అసలు కథ.'అని చెప్పాడు. మరో సందర్భంలో అంతా సజావుగా, హాయిగా జరిగి పోతుందనుకునే సమయంలో కోమటి ముత్యాలు బ్యాంకు అప్పుతో ట్రాక్టరుకొని తెస్తాడు. రైతులు నాగళ్ళను పక్కన బెట్టి ట్రాక్టరు వెంటపడ్డారు. వండ్రగులు బతుకులు తారుమారు అవుతాయి ' అని స్పష్టంగా వృత్తిదారులపై ట్రాక్టర్ పెత్తనాన్ని వర్ణించాడన్నారు. కుట్ర కథలో వండ్రంగం అనే వృత్తి రోజురోజుకి ఎలా నాశనమవుతుందో అద్భుతంగా చిత్రించినవారు జాతశ్రీ. గొప్ప సాంకేతిక ప్రతిభ గల వృత్తి విద్యగా వండ్రంగి వృత్తి అత్యంత ప్రాధాన్యం పొందింది. కానీ రాను రాను ఇది క్షీణ దశకు ఎలా చేరుకుందో అనేక కారణాల్ని చూపించిన కథ..

వీరాచారి వడ్రంగి వృత్తిని నమ్ముకొని జీవనం

సాగిస్తుంటాడు. ఇతనికి ముగ్గురు కొడుకులు. ముగ్గురిలో చిన్నవాడు నాగముని. బ్రతుకుదెరువు కోసం రెండు వందల ఇళ్ళున్నఊరికి వీరాచారి కుటుంబం వలస పోతుంది. ఆ ఊర్లో వండ్రంగి పని చేసే కుటుంబం ఒకటి కూడా ఉండకపోవటంతో పుష్కలంగా పని దొరుకుతుందని మనసులో సంబరపడుతూ వీరాచారి ఇంటిల్లిపాది ఆ ఊళ్ళోకి అడుగుపెడుతారు. వండ్రంగి చేయవలసిన పనుల్ని ఆ ఊరికి కోసెడు దూరంలో ఉన్న తమ్మర వండ్రగులు చేసి పెట్టేవారు. వ్యవసాయ పనిముట్లతో ఏ చిన్న చెక్క పని పడినా వ్యవసాయదారులు తమ్మర వండ్రంగులను సంప్రదించాల్సిందే. నాగముని వయసు పదిహేను సంవత్సరాలు. చెక్క దూగోడ పట్టడంలో మెళకువా, రంపం ఆడించటంలో వొడుపు ఉతి ఆడించటంలో నేర్పు అలవడలేదు.

కానీ మొద్దుబారిన పనిముట్లను సాన బెట్టడం బాగా తెలుసు. పొడవాటి తునికి చెక్క మీద అదుముతూ వెనకకి ముందుకి ఆడిస్తూ మధ్య మధ్య పదును చూస్తూ తృప్తి కలిగాక పక్కకు ఉంచుతాడు. తర్వాత పదేళ్ళకి కలప నగిషీ పనులకు నెలవై పోతాడు. ఆ పని తండ్రికి ఇద్దరన్న లకు ఇతనికే సొంతమవుతుంది. ఇలా వండ్రింగి వృత్తిని నమ్ముకుని నాగముని కుటుంబం సాఫీగా సాగుతుంది. అయితే అదే ఊర్లో కోమటి ముత్యాలు సెంటు పొలం కొనడానికి బదులు ట్రాక్టర్ కొనటంతో యాంత్రీకరణకు వ్యాపారస్తులు ఆకర్షితులవుతారు.

నాగలి, గుంటుకు, గొర్రు ద్వారా పనులు తొందరగా పూర్తికావని జనాలంతా ట్రాక్టర్ రాకముందు బోలెడంత పని దొరికిన వీరాచారి కుటుంబం అతలాకుతలమవు తుంది. మాయదారి ట్రాక్టర్ ప్రవేశంతో ఒకానొక సందర్భంలో కూతురుకి పెళ్ళి చెద్దామంటే డబ్బులుండవు. ఇలాంటి విచారకమైన కథను జాతశ్రీ అద్భుతంగా చిత్రీకరించాడు. గోరటి వెంకన్న రాసిన పల్లెకన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల పాటలో టాటా ట్రాక్టర్ టక్కరించినాదో నా డొంకదారిలో, ఎద్దు బండి గిల్లెగిరి పడ్డదమ్మో నా పల్లెల్లోనా పాటలోలాగే జాతశ్రీ ట్రాక్టరు ఎలా వండ్రంగి వృత్తిని భూస్థాపితం చేసిందో కథలో చెప్పాడు. వండ్రంగులకు పుట్లకొద్దీ ధాన్యం కొలిచి, వాళ్ళ ఇళ్ల చుట్టూ దినాల తరబడి తిరిగి, ఆపై నెలా, రెన్నెళ్ళు ఎండకీం వానకి తల్లడిల్లే బదులు అదే ధాన్యం కొలిచి, ట్రాక్టర్ని బాడుగకు తీసుకుంటే, అటు సమయం, ఇటు కష్టము తగ్గిపోతుందని రైతులు లెక్కలు తీస్తారు. దుక్కిటెద్దు ల్లేక పొలాలు కౌలుకిచ్చుకున్న వాళ్ళు చంక లెగరేశారు. జీతగాళ్ళు చికాకులు పడలేని వాళ్ళు తేలిగ్గా నిట్టూర్చారు. ట్రాక్టరుతో దున్నిస్తే సాలూ, ఇరసాలూ బాగుందనీ, విత్తనం త్వరలో ఎదిగొస్తుందనీ రైతులు చాలా వరకు నాగళ్ళను పక్కన బెట్టారు. నాగళ్ళనే కాదు రైతులు నాగమునిని కూడా పక్కన బెట్టారు అని జాతశ్రీ స్పష్టంగా కులవృత్తుల్ని నమ్ముకున్నవారి జీవితం బజారున ఎలా పడుతుందో ఆవిష్కరించారు.

పంబల :

పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో పంబళ్ళు అడుక్కుతినడం కోసం ఎన్ని అవస్థలు పడతారో చిత్రించిన గొప్పకథ ఇది. భర్త, మామల కడుపు నింపడం కోసం పుల్మణి ఎంత ఆవేదనకు గురౌతుందో రచయిత జాతశ్రీ కళ్లకు కట్టినట్లుగా వర్ణించాడు. లేబర్ రూంలో పని చేసే మునెవ్వను సంప్రదించి తన గోడునంతా వెళబోసి పసిపాప కోసం పడే ఆరాటాన్ని బలంగా చిత్రీకరించాడు జాతశ్రీ. తనకు సంతానం కలగక మునెవ్వ దగ్గరకెళ్ళి కుటుంబ పరిస్థితులను వివరించి కోడిపెట్టకు బదులుగా శిశువు తెచ్చుకోవాలని తాపత్రయం పడుతూ పుల్మణీ బేరం కుదుర్చుకుంటుంది. మునెవ్వ కోప్పడి పుల్మణినీ బెదిరించినా పట్టించుకోకుండా బుక్కెడు తిండి కోసం ఉన్నది ఉన్నట్లుగా చెప్తుంది. పూరి గుడిసెలో జీవించే పుల్మణీ, భర్త పిట్టల ఉండేలు, మామ పంబజోళ్ళ గురప్ప ఒక్క పూట కోసం నానా కష్టాలు పడతారు. సంకలో డోలు తగిలించుకొని వాయిస్తూ జనాల నుండి డబ్బులు అడుక్కునేది వీరి వృత్తి. గడిచినా కాలాన్ని మునెవ్వతో

పుల్మణీ వివరిస్తూ కంటతడి పెట్టిన సందర్భాన్ని రచయిత చక్కగా చిత్రీకరించాడు.

ఈ కథ ద్వారా అడుక్కునే తినేవారి పరిస్థితులు ప్రస్తుతం ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చు. చంకలో బిడ్డ ఉంటే మామ, భర్తకు బుక్కెడు ఆహారం పెట్టాలని తాపత్రయడే పుల్మణీ శిశువు మరణం కళ్ళముందే జరిగిందని కుమిలిపోయి ఆడవాళ్ళ ప్రాధాన్యాన్ని తిట్లతో చిత్రీకరించాడు జాతశ్రీ. ఈ కథ ద్వారా పంబజొళ్ళు కూటి కోసం ఎన్ని అవస్థలు, అవమానాలు పడతారో చెప్పాడు. అందుకే అన్నారేమో కూటి కోసం కోటి విద్యలని. ఈ సామెత విషాదం కథకి అన్వయించవచ్చు.

'విషాదం' కథ ద్వారా రచయిత చెప్పదలచుకున్నదే మిటంటే సమాజంలో ఇప్పటికీ భిక్షాటన వృత్తి ఉన్నదని, వారి మనుగడ కోసం ప్రభుత్వం స్పందించాలని పేర్కొన్నాడు. డబ్బు కోసం ఆశపడి మునెవ్వ పసి పిల్లల్ని కన్ను తెరవకముందే కాలువలో తోసేస్తుంది. ఈ పాత్ర ద్వారా ఆస్పత్రుల్లో పని చేసే ఆయాలు, నర్సులు ఎలా డబ్బుకి కక్కుర్తిపడి ఎంతటి పనికైన వెనకాడరని చెప్పాడు. మునెవ్వకు మరో ఆదాయం కూడా ఉంది. ప్రసూతి కోసం వచ్చే వాళ్ళల్లో రకరకాలుంటారు. కుటుంబపరంగా పెద్దలతో పాటు వచ్చే వాళ్ళుగాక, చాటు మాటుగా ప్రసవించేవాళ్ళు, అత్తమామల భర్తల పోరుపడలేక ఆడపిల్లలు వద్దనుకునేవాళ్ళు, మగవాళ్ళ మాయల్లోనో, ఆర్థిక అవసరాలతోనో చిక్కిని గర్భిణీలైన అవివాహితలు, పురుషాహంకారంలో, బలత్కారంతో మానం అవమానం పాలయిన వాళ్ళు ఆధునిక పోకడలతో భవిష్యత్తుని అగమ్యంగా చేసుకున్న వాళ్ళు చాటుచాటుగా మునెవ్వతో మంతనాలాడి అంతో ఇంతో ఆమె చేతిలో పెట్టి పురిటి పిండాన్ని వదిలేసి పోతారు.

కుమ్మరి :

కుమ్మరి వృత్తిలోని మంచి చెడుల్ని చిత్రించిన గొప్ప కథ చలివేంద్రం, నలుగురు పిల్లలతో కుమ్మరెంకన్న, తన భార్య ముత్తమ్మతో కుండలను తయారుచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. పిల్లల్లో ఇద్దరూ బడికి వెళతారు. చిన్నప్పటి నుండి వృత్తిని నమ్ముకొని బతికే వెంకన్నకు వేరే పని రాదు. కేవలం కుండలే తన జీవితమని, కుమ్మరివృత్తే తనకు శరణమని కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటాడు. పొద్దస్త మానం మట్టి పిసికి ప్రాణమంతా నీరసించి కుమ్మరి కులస్థులు మంచాన పడిన సంఘటనలు నేటికి పునరావృతమవుతున్నాయి. మట్టి కోసం పాదయాత్ర చేసి చేసి అలసిపోతారు. మట్టి దొరకకపోతే ఖాళీ చేతులూపు కుంటూ ఇంటికి తిరుగు ముఖం పడతారు. కూడు లేక ఎండలో తిరిగి తిరిగి నీరసించిపోతారు. వీటినంతా కేవలం కుమ్మరి కులస్తులు మాత్రమే చేస్తారు.

వృత్తిని కొనసాగించాలనే ఉద్దేశ్యంతో తమ పిల్లల్ని సైతం కుమ్మరి వృత్తిలోకి దింపిన సంఘటనలు నేటికి గ్రామాల్లో సజీవంగానే ఉన్నాయని చెప్పాలి. జాతశ్రీ చలివేంద్రం కథ ద్వారా మంచి సందేశాన్ని ఇచ్చాడు. కులవృత్తిని నమ్ముకొని జీవించేవారి జీవితాలు రోజురోజుకి దీనస్థితికి ఎలా చేరుతాయో ఈ కథలో చూపెట్టాడు. అదేవిధంగా వృత్తుల్ని నమ్ముకొని బతికే అమాయక జనాలపై పోలీసులు దౌర్జన్యం ఎలా చేస్తారో కళ్ళే ముందుంచాడు. కష్టపడి కుండలను తయారుచేసుకొని సంతలో అమ్ముదామని కుమ్మరెంకన్న బయలు దేరుతాడు. అతడు బయలుదేరుతుంటే రకరకాల ఆలోచనలు తడుతాయి. జీవితమంటే ఇదేనా ? ఇంకెన్నాళ్ళు ? ఈపాడు బతుకు ? అని తనకు తాను ప్రశ్నించుకుంటాడు. సంతలో స్థలం దొరుకుతుందో లేదో అని బయలుదేరుతాడు. మధ్యలో చిన్న బజారు వీధి దాటి ప్రధాన రోడ్డు దగ్గర కొచ్చే సరికి ఒక పోలీసు స్టేషన్ ఎదురవుతుంది. అక్కడ ఇద్దరు పోలీసుల కళ్ళల్లో కుమ్మరెంకన్న పడతాడు. ఇక్కడే కథ ప్రారంభవుతుంది.

ఎండకాలం కావటం చేత ఫ్రిజ్ లేనోల్లు, ఫ్రిజ్ ఉన్నా కరెంటు లేనోల్లు కుండలు కొనాల్సిందే. ఒకతడు కుండకు రేటెంత అని అడిగితే ముప్పయి రూపాయలని ఎంకన్న బదులిస్తాడు. " మట్టి కుండరా మైనంతో చేసింది కాదు,

ఏందా రేటు ? అని కష్టమర్ అంటాడు. ఇక్కడ రచయిత వృత్తిజీవితాన్ని చిత్రించిన తీరు అద్భుతం. పొద్దస్తమానం మట్టిలో తడిసి ముద్దితే కష్టమర్లు ముప్పై, ఇరవై, ఇరవైదు రూపాయలు అని బేరమాడుతూ కుమ్మరి వృత్తి దీనావస్థను చిత్రీకపట్టడంలో జాతశ్రీ సఫలీకృతు డయ్యాడు. ముప్పై రూపాయలు చెప్పిన ఎంకన్న షాక్ కి గురవుతాడు ఎప్పుడైతే కష్టమర్ పదిహేను రూపాయ లంటాడో ఎంకన్న మళ్ళీ కల్పించుకొని ఇంకో అయిదు కలిపి ఇరవైయన్నా ఇయ్యండి 'మట్టిరేటు మండిపోతాంది. బాంచెన్ అని బ్రతిమాలుతాడు. అప్పటికీ కూడా కష్టమర్ షరతు విధిస్తూ ''నీళ్ళు కారితే వాపస్ ఇస్తా '' అని ఇరవై రూపాయలు చేతిలో పెడతాడు. కుండలమ్మి పోలీసు స్టేషను వైపు నడుస్తూ కుమిలిపోయే బాధతో శ్రమకు ఇరవై రూపాయలు బేరం కడతారా ? అని అవేదన చెందుతాడు. ఆలోచనల్లో నడుస్తుంటే పోలీసుస్టేషనుకి చేరుతాడు.

గౌడ :

గౌడ వృత్తికి సంబంధించిన కథ 'అంతర్ముఖం' గౌడ వృత్తిని నమ్ముకుని మల్లేశం అతని భార్య భూదేవమ్మ జీవనం సాగిస్తుంటారు. వారి కుమారుడు డిగ్రీ చదివిన ఉద్యోగం రాదు. కువైట్ పోతానని పట్టుబడి యాభై వేలు తల్లిదండ్రులను అడుగుతాడు. చిన్నప్పటి నుండి రెక్కాడితే కానీ డొక్కనిండదనే చందంగా కష్టపడి బ్రతికే కుటుంబం మల్లేశంది. కోకాకోలా, పెప్సీ, బీరులు, లిక్కర్లు గ్రామాల్లోకి ప్రవేశించటంతో కల్లును చాలా మంది త్రాగటం తగ్గించారు. అదేవిధంగా మందులతో కల్తీ కల్లు తయారుచేసిన వారి వ్యాపారం సజావుగానే సాగుతుంది. కానీ ఉదయం నుండి రెక్కల కష్టంతో, ఆరోగ్యం సహకరించకపోయినప్పటికీ, ఒళ్ళంతా కమిలిన లెక్క చేయకుండా తాటి చెట్లు, ఈత చెట్లు ఎక్కి కల్లును తీసి స్వచ్ఛంగా కుండల్లో పెడితే ఎవరు కొనని రోజులు ప్రస్తుతం గ్రామాల్లో సహజం. ఇలాంటి సంఘటననే ఇతివృత్తంగా తీసుకుని జాతశ్రీ రాసిన 'అంతర్ముఖం'. ఇన్ని సమస్యల వలయంలో జాతశ్రీ కథను అద్భుతంగా చిత్రీకరించాడు. గౌడ వృత్తి పనివారు చేసే కష్టాలు మామూలువి కావు. చెట్లపై నుండి కిందపడి చనిపోయిన వారు ఉన్నారు. ఈ కథలో మల్లేశం వృత్తిని నమ్ముకుని తన కుటుంబ బండిని ముందుకు లాక్కు వెళతాడు. ఒకరోజు బండి ఎంకన్న కల్లు తీసే సమయంలో చెట్లపై ఉండే మండ్రగబ్బ కాటేయడంతో చనిపోతాడు. ఆ విషయం గుర్తుకు వచ్చి మల్లేశం హృదయంలో ఎంతో వేదనకు గురవుతాడు. ఒక తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే సమయంలో కొడుకు గురించి, బండి ఎంకన్న గురించి, కూల్ డ్రింక్స్ ల ప్రవేశం గురించి ఆలోచిస్తూ తన మనసు అతని దగ్గర ఉండదు. రకరకాలు పాడు ఆలోచనలు అతని మీద దాడిచేస్తాయి. వీటికి తోడు రాత్రి కురిసిన వాన కారణంగా మల్లేశం తల మీద నీటి బిందువులు పడి ఎటు తోచని పరిస్థితి. చివరికి అతడు చెట్టుపై నుండి పడి చనిపోతాడు.

ఈ కథలో ఏం ఇవానోవోఏవో ముందు నన్ను పాడెక్కించాలా ఉన్నాడు అని భార్య భూదేవమ్మతో తన కొడుకు గురించి మల్లేశం వేదన చెందుతాడు. కులవృత్తికి తోడు కాస్త వ్యవసాయం, ఉన్నవాళ్ళ పరిస్థితి పర్వాలేదు కానీ అచ్చంగా కల్లు మీదనే ఖర్చులన్నీ తీరాలంటే కష్టంగానే ఉంటుంది. ఎంతకాదు అనుకున్న మూడు నాలుగు వేలు అప్పు పడటం తప్పదు. సీజను వచ్చేదాకా వడ్డీ కట్టడం తప్పదు అని కులవృత్తిని నమ్ముకున్న వారు ఎట్లా అప్పులపాలు అవుతారో చక్కగా చిత్రీకరించాడు.

కులవృత్తే జీవితంగా భావించిన మల్లేశం 'చదివితే కులవృత్తి చేయకూడదా ..... ? నాగలి పట్టకూడదా' అని మనసులో అనుకోవటం వెనుక ఒక విషాద ఘటన ఉంది. చదివిన వారు కూడా చివరికి కులవృత్తి చేపట్టక తప్పదని హెచ్చరించినట్లు ఈ కథలో కనిపిస్తుంది. మనిషికి పూట గడవాలంటే ఏదో ఒకపని చేసుకొని పొట్టనింపు కోవాల్సిందే. అట్లా మల్లేశం తన ఇంటిల్లిపాదిని రెక్కల కష్టం మీద పోషిస్తాడు.

ఎంకన్న నాలుగు నెలల క్రితం పరుపుతాళ్ళు అడుగు పెట్టి తాటి మట్టల్లోంచి గెలని బయటకు తీస్తుంటే మట్టల సందుల్లో చేరిన మంత్రగబ్బ కాటేసింది. ఎంకన్న గోసపెడుతూ తాడి మీద నుంచి దొర్లి పడ్డాడు. అదిగో ఇదిగో అంటుంటేనే ప్రాణం పోయింది. ప్రభుత్వం నుంచి నష్టపరిహారంగా లక్ష రూపాయలు వస్తే రావచ్చుగానీ, తాటివనానికి గౌడ్ ఇంటికి చేరే నమ్మకం లేకుంటే ఇంకెందుకు ఆబ్రతుకు ? నష్ట పరిహారాల కోసమేనా ఈ వృత్తులు ? ఈ వాక్యాలు చదువుతుంటే వెంట్రుకలు లేచి నిలబడతాయి. వృత్తిని నమ్ముకుని జీవించేవారికి ఏమన్నా జరిగితే ప్రభుత్వాలు స్పందిచి, నష్టపరిహారం ఇస్తారు. కానీ తిరిగి ప్రాణాలు వస్తాయా ? అని రచయిత గౌడ వృత్తి జీవితాన్ని చక్కగా చిత్రీకరించాడు.

బెస్త :

బెస్త వృత్తి అంటే చేపలు పట్టడం. దీనికి సంబంధించిన కథ 'అగ్ని తుఫాను'. జాతశ్రీ వండ్రంగి, కుమ్మరి, గుర్జా తదితర వృత్తులతో పాటు కళాసీల గురించి కూడా అద్భుతంగా చిత్రీకరించాడు. ఇంట్లో పడుకున్న ఊరగల్లును లేవమని తన భార్య నల్లమ్మ లేపడంతో కథ ప్రారంభమవుతుంది. పొద్దంతా కష్టం చేసి పడుకోవటంతో ఊరగల్లు ఒళ్ళు పచ్చి పుండవుతుంది. ఊరగల్లు సారా తాగటం అలవాటు. నల్లమ్మ బయట కెళ్ళటం చూసిన ఊరగల్లు నిద్రలేచి పిల్లలను చూస్తూ తల్లి పిల్లలను చల్లంగా చూడు, ఏ కష్టం రాకుండా మంచి భవిష్యత్తు చూపించు అని గంగమ్మ తల్లికి నమస్కరిస్తాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నాడంటే తాను చేసే వృత్తి చాలా కష్టమైంది. ఎట్టి పరిస్థితిలో ఈ పనిని పిల్లలకు నేర్పించొద్దు, పిల్లలను దీని జోలికి రానివ్వద్దని నిర్ణయించుకుంటాడు ఊరగల్లు.

సముద్రంలో వేటే జీవితంగా చావు బ్రతుకుల నడుమ జీవితం గడిపేవారి జీవితాన్ని అద్భుతంగా చిత్రీకరించాడు రచయిత. బెస్తవాళ్ళు, చేపలు పట్టేవారు, జాలర్లు, కళాసీలు తదితరులు పేర్లతో వ్యవహరించినా వారిది ఒకే వృత్తి అదే బెస్త వృత్తి. వీరిని రచయిత కళాసీలుగా కథ మొత్తం సంభోదించాడు. నాలుగు రోజులు కొనసాగింపుగా నీటి మీదే జీవితం గడపాల్సిన వారు కళాసీలు. వారి జీవితాలకు భద్రత ఉండదు. కంటినిండ నిద్ర దొరకటం కష్టం. చేపలు ఎక్కువ పట్టినా, తక్కువ పట్టిన వారికి ఏం లాభముండదు. వేటకు కావాల్సిన ఖర్చులన్నీ యజమాని భరిస్తాడు. పట్టిన చేపలన్నింటిని యజమానికి అప్పజెప్పాలి. బయటకి తీసిన చేపలను వేరు చేస్తారు. కారణం చేపలు రకరకాలుగా ఉంటాయి. అలా వేరు చేసిన తర్వాత కంపెనీలకు వేలం పాట వేస్తారు. వీటిని కంపెనీ దగ్గరకు మొయ్యడానికి ఆడవాళ్ళు అవమానాలు భరిస్తూ పని చేస్తుంటారు. ఈ రకంగా బెస్తవారి జీవితం గురించి చక్కగా నొక్కి చెప్పాడు.

ఈ కథలో ప్రధానంగా కష్టపడి చేపలు పట్టిన కళాసీలపై యజమాని హన్మంత్ దౌర్జన్యం కనిపిస్తుంది. అదేవిధంగా శ్రమను, ఒంటి నొప్పులను మరచిపోవటానికి తాగుడుకు ఏ విధంగా బానిసవుతారో ఊరగల్లు పాత్ర ద్వారా చెప్పాడు, ఏ గత్యంతరం లేక వృత్తిని నమ్మే కులస్థులు తమ పిల్లల్ని తమ వెంటే పనులకు తీసుకెళ్ళే సంఘటనల గురించి జాతశ్రీ ప్రస్తావించాడు. పిల్లల కోసం ఒక చేప ఇంటికి తీసుకెళాదమని ఊరగల్లు నీళ్లలోకి దిగి చేప పట్టుకుంటాడు. దానిని గమనించిన యజమాని హన్మంత్ అగ్రహంతో ఊగిపోయి చెంప మీద చెల్లుమనిపిస్తాడు. ఈ సంఘటన ద్వారా రచయిత ఏం చెప్పదలచుకున్నాడంటే శ్రమను కూడా గుర్తించని ఓనర్లు లెక్కకు మించి సమాజంలో పేరుకుపోయారని నిర్మొహమాటంగా యజమాని హన్మంత్ పాత్రను సృష్టించాడు. ఈ కథలో వృత్తిజీవితాన్ని చక్కగా చిత్రీకరించటంలో జాతశ్రీ సఫలీకృతుడయ్యాడు.

దొమ్మరి :

పిడికెడు అన్నం కోసం మనుషులు తాపత్రయపడటం సహజం. ఆ పిడికెడు కూడా దొరుకుతుందో లేదో అని బాధపడేవారున్నారు. కానీ తిండి కోసం బజారులో ఆటలద్వారా, గంగిరెద్దుల కాలికింద కడుపును ఉంచుతూ జీవించేవారున్నారు. కోతులతో విన్యాసం

చేస్తూ, భూమి లోపలే కొన్ని గంటల పాటు ఉంటూ, రింగులతో విన్యాసం చేసే వాళ్ళు కూడా లేకపోలేదు. వయస్సుతో పనిలేకుండా పెద్ద వాళ్ళతో పోటిపడి పిడికెడు అన్నం కోసం పాకులాడే చిన్నపిల్లలు కూడా ఉన్నారు. ఇలాంటి వస్తువును ఇతివృత్తంగా తీసుకొని రాసిన కథ 'విధ్వంసం'.

దొమ్మరాటలను నమ్ముకొని జీవనం గడిపే వృత్తి దారుల గురించి రాసి సర్కస్ ద్వారా ఎంత కష్టపడి అన్నం అడుక్కుంటారో జాతశ్రీ 'విధ్వంసం' కథని అద్భుతంగా చిత్రీకరించారు. ఈ కథలో దొమ్మరిపోశం మరియు గురవ్వ భార్య భర్తలు. వీరికి పోలి అనే కుమారి ఉంటుంది. అలాగే కొండాలు అనే కుమారుడు కూడా ఉంటాడు. సంకలో పాము బుట్టను, తలపై తట్టెడు బరువుతో ఊరురా తిరుగుతూ సంచార జీవితం గడుపుతాడని జాతశ్రీ దొమ్మరిపోశం ద్వారా కథని చక్కగా చిత్రీకరించాడు. పాముతో అద్భుతాలు, మ్యాజిక్లు చేయించి ధాన్యం గింజలను ఎలా అడుక్కొని కడుపునింపుకుంటారో ఈ కథలో చూపించాడు. ఎర్రటి ఎండలో దారిలో నడుస్తూ, భుజాల మీద తమ వస్తువులను మోసుకుంటూ, మరికొన్ని బరువైన సామాగ్రిని గాడిద మీద ఎక్కించి ఆకలిని లెక్కచేయకుండా కాలినడకన ఛలో పాదయాత్ర అన్నట్లు దొమ్మరోళ్లు ఊరూరా తిరిగి ప్రదర్శనలు ఇస్తుంటారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఈ వృత్తిని నమ్ముకున్నవారు సజీవంగానే ఉన్నారని చెప్పొచ్చు. కానీ దొమ్మరోలు స్థితి ప్రస్తుతం ఏ విధంగా తయారిందో వాటికి గల కారణాలేవో 'విధ్వంసం' కథ ద్వారా ప్రస్తావించాడు.

చేనేతవృత్తి :

చేనేత వృత్తిని నమ్ముకొని జీవించేవారు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారో, వారి కష్టాలను, కన్నీటి కడగండ్ల వెనక దాగిన కారణాలను 'చిరునామా' కథలో జాతశ్రీ ప్రస్తావించిన తీరు మహాద్భుతం. ఉదయం నుంచి పనిలో నిమగ్నమై బతుకులను నెట్టుకొస్తున్న నేతన్నల గురించి ఈ కథ రాశాడు. మాటలకందని వారి బాధలకు, వారి అభద్రతా భావనలకు మసిపూసే వైఖరిని ఈకథలో ప్రస్తావించాడు. ఆత్మహత్యలు చేసుకొన్న చేనేత వృత్తిదారులకు ప్రభుత్వాల నుండి ఎలాంటి నష్టపరిహారమందకుండా రోడ్డున పడ్డ కుటుంబాలు అనేకం. వృత్తిని నమ్ముకున్న వ్యక్తులలో యజమానులు ఎలా చిచ్చు బెడతారో కూడా ప్రస్తుతం అక్కడక్కడా కనిపిస్తుంది. ఇలాంటి ఆసక్తికర, భాధకరమైన అంశాలను కేంద్రంగా తీసుకొని జాతశ్రీ 'చిరునామా' కథని రాశాడు. ఈ కథలో ప్రధాన ఇతివృత్తం చేనేత వృత్తిదారుల ఆకలికేకలు. వలసలు పోవటానికి ప్రేరేపించే కారణాలను ఈ కథలో పొందుపరిచాడు.

చేనేత వృత్తిదారుల బతుకులు బుగ్గిపాలవటంతో బొంబాయి, చీరాల, భీవండి తదితర ప్రదేశాలకు వలసలు వెళుతున్నారని చెప్పారు. చేనేత కార్మికుడు సుఖంగా, సంతోషంగా ఉండడని ఊర్లల్లో కష్టాలు లేకుండా బతకరని అంతా సగం ఆకలితోనే రోజులు వెల్లదీస్తున్నారని రచయిత వృత్తివారి జీవితాన్ని అద్భుతంగా చిత్రీకరించాడు. 'పత్తే కరువైనాక, నేతగాడికి పనేముంటుంది ? నేతగాళ్ళంతా జీతగాళ్ళయి పోతాన్రుగాదూ ... ఆటోలు దోలుకుంటూ, సుతారి పనులు జేసుకుంట... ఓపికున్నోళ్ళ దేశాలు తిరుగుతున్నారు' అని జాతశ్రీ చేనేత కార్మికుల పరిస్థితి మగ్గాల అవస్థని ఈ కథల్లో చిత్రీకరించారు. కథ మొత్తం నేతన్నలను కేంద్రంగా చేసుకొని సాగుతూ రకరకాల విషయాలను ప్రస్తావిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. జాతశ్రీ- చలివేంద్రం, వ్యక్తిగతం, విధ్వంసం, ఆర్తారావం కథా సంపుటాలు
2. భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి - అంబేద్కర్ - హైదరాబాద్ బుక్ ట్రస్ట్
3. అమ్మా నీకు దండమే జాతశ్రీ నవ్యవీక్లి అక్టోబరు 27, 2004 4. తెలుగు సాహిత్య చరిత్ర- ద్వానాశాస్త్రి ★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి ఇతివృత్తం– పాత్రల స్వభావం

– భీమరాం దిలీప్‌చంద్ర, పరిశోధక విద్యార్థి

"ఇతివృత్తం కావ్యానికి శరీరం అని భరతుడు చెప్పాడు. 'ఇతివృత్తం' అంటే ఒక రచనలో వ్యాఖ్యానించబడే ప్రత్యేక ప్రాపంచిక జీవిత సంఘటన మధ్య విస్తృతి. అది ప్రపంచం నుండి సేకరించిన సాధారణ పదార్థం కాదు పరిశీలనకు అవసరమైన ప్రత్యేక పదార్థం. ఆ పదార్థం రచనలో పరీక్షింపబడుతుంది. ఈ పరీక్ష ఫలితం పాఠకుడికి తెలియజేయబడుతుంది. ఆశయం అనేది ప్రాకృతిక సంఘటనం జీవిత పరిణామాల సారాంశాన్ని వ్యక్తికరిస్తుంది. వాస్తవికతలోని వైరుధ్యాల సంఘర్షణని ప్రదర్శిస్తుంది. దానిని కళాత్మక దృక్పథం నుంచి విలువ కడుతుంది. తద్వారా నిర్దుష్ట నైతిక, రాజకీయ, రసాత్మక నిర్ధారణలకు దారితీస్తుంది.

నిత్యం మనం చూసే సంఘటనలు, పొందే అనుభూతులూ, జరిగే వింతలూ, సామాజిక సమస్యలూ, పరిణామాలూ, ప్రకృతి దృశ్యాలు, ఆర్థిక అసమానత్వపు ఫలితాలూ, రాజకీయ పుటెత్తులూ, రాగద్వేషాల దాగుడు మూతలూ, మానవ స్వభావపు లోతులూ, నాగరీకపు నాజూకులూ, శారీరక ఉన్మత్తతలూ, అపరాధ పరిశోధనలు, హాస్యరస ఘట్టాలూ మంచికీ చెడుకీ మధ్య సంఘర్షణలూ పత్రికల్లో పడే వార్తలూ, విన్నదీ, కన్నదీ-ఇలా ఎన్నో కథా వస్తువులుగా ఏర్పడుతుండటం వల్లనే సాహిత్యం సుసంపన్నం అవుతుంది. రచయిత ఎన్నుకొన్న ఇతివృత్తమే నవలా నిర్మాణానికి ఆయువుపట్టు. ఇతివృత్తానికి అవసరమైన ప్రణాళిక, తీరుతెన్నులు రచనను కొనసాగింపు చేస్తాయి. ఇవేవి సరిగా లేకపోతే రచయిత విఫలమయ్యాడనీ భావించాల్సి వస్తుంది. వట్టికోట ఆళ్వారు స్వామి చక్కటి ఇతివృత్తంతో ప్రజల మనిషి, గంగు నవలలను ఆవిష్కరించారు. ఈ నవలలలో ముఖ్యంగా వివిధ రకాలైన సమస్యలను వస్తువుగా స్వీకరించబడటం ఎక్కువగా కనిపిస్తుంది. సామాజిక సమస్యలను కథావస్తువులుగా స్వీకరించి ప్రజలమనిషి, గంగు నవలలు రచిస్తున్నారు. వీరు సమాజాన్ని అర్థం చేసుకుని నవలలు వ్రాస్తున్నారు. వీరు సృష్టించిన స్త్రీ, పురుష పాత్రలన్నీ చాలా వరకు చైతన్యంతో తిరుగుబాటు చేస్తాయి. తెలుగు నవల సమాజంతో పాటు తానూ మారుతూ, సమస్త జీవనరంగాలకు ప్రతిబింబంగా నిలుస్తున్నది. వట్టికోట ఆళ్వారుస్వామితో ప్రారంభమైన తెలంగాణ నవల నేడు అనంతముఖాలుగా వికసించింది. నాటకం, కవిత, విమర్శ, పరిశోధన వంటి పక్రియలతో పోల్చితే రాశిలోనూ, వాసిలోనూ ఉన్నతంగా ఉంటూ సమకాలీన సామాజిక రుగ్మతల అన్ని పార్శ్వాలను స్పృశించింది. అందులో విశిష్టకృషి చేసిన నేటి యువతరం నవలకారులకు మార్గదర్శి అనదగిన రచయిత వట్టికోట ఆళ్వారుస్వామి.

పాత్రచిత్రణ నవలకు ఆత్మలాంటిది. నవల సజీవంగా, నవరసభరిత సంపన్నంగా మన ముందు నిలవాలంటే పాత్రచిత్రణ విషయంలో చాలా శ్రద్ధ చూపాలి. నవలల్లో పాత్రలు మన స్వభావ స్వరూపాలకు, నడవడికకు దూరంగా ఉంటే పాత్రలపై మనకు సానుభూతి ఉండదు. పాత్రలతో తాదాత్మ్యాన్ని పొందలేం. వ్యక్తికి జీవితంలో సుఖదుఃఖాలెలా కలుగుతాయో, ఆయా పరిస్థితులలో ఆ వ్యక్తి ప్రవర్తన ఎలాగుంటుందో చిత్రీకరించడమే పాత్రచిత్రణ. దీనికే పాత్రపోషణ, పాత్ర నిర్మాణం అనే పేర్లుకూడా ఉన్నాయి. పాత్రచిత్రణ ప్రధానంగా రెండు విధాలుగా ఉండవచ్చు. అవి ప్రత్యక్ష పద్ధతి, పరోక్ష పద్ధతి. వీటినే వరుసగా ఆఖ్యాన, నాటకీయ పద్ధతులు అంటారు. సజీవమైన పాత్రల నిర్మాణానికి ఆఖ్యాన పద్ధతికంటే నాటకీయ పద్ధతి శ్రేష్ఠమైన పద్ధతి

అని విమర్శకుల అభిప్రాయం. ఆఖ్యాన పద్ధతిలో రచయితే పాత్రల్ని గూర్చి వ్యాఖ్యానిస్తుంటాడు. అలాకాక నాటకీయ పద్ధతిలో పాత్రలు సంభాషణల ద్వారా తమ నర్వవిషయాల్ని వ్యక్తం చేస్తాంటాయి. నవలా రచయిత్రులు పాత్రచిత్రణలో పై రెండు పద్ధతుల్నీ అవలంభించడానికి తగిన అవకాశముంది.

కథా వస్తువును భరించేవారు, కథను నడిపించేవారు పాత్రలు. కథలేని నవలలు లేదా కథ నామామాత్రంగా ఉన్న నవలలు, కథా వస్తువులేని నవలలు ఉండవచ్చు కానీ పాత్రలు లేని నవలలు మాత్రం ఉండటం సాధ్యంకాదు. క్లిష్టత ఉన్న పాత్రలు అన్ని గుణాల్లోనూ క్లిష్టతలేని పాత్రలకు వ్యతిరేకమైనవి. వాటిలో భిన్న వ్యక్తిత్వాలు ఉంటాయి. అందుచేత అంతః సంఘర్షణ ఉంటుంది. పరిస్థితుల ప్రభావం చేత అవి మార్పు చెందుతాయి. పాత్రల్లో వచ్చిన మార్పును చూసి పాఠకుడు మొదట ఆశ్చర్యపోయినా, నెమ్మదిగా మార్పుకు కారణాలున్నాయని గుర్తిస్తాడు. ఆ కారణాలు మార్పుకు ఆధారమని కూడా నమ్ముతాడు, తనలో వచ్చిన మార్పుకు ఆధారభూతమైన కారణాలు ఉన్నాయన్న నమ్మకాన్ని పాఠకునిలో కలుగచేయడమే క్లిష్టత ఉన్న పాత్ర ప్రధాన లక్షణం. ''పాఠకుడు పాత్ర ప్రవర్తనను చూసి ఆశ్చర్యపోకపోతే అది క్లిష్టతలేని పాత్ర. మార్పుకు ఆధారమైన కారణాలున్నాయని పాఠకునికి నమ్మకం కుదిరితే అది క్లిష్టత ఉన్నపాత్ర. మార్పు చెందినా కారణాలు నమ్మశక్యంగా లేకపోతే అది రెండింటికి చెడ్డపాత్ర. ఒక్కమాటలో చెప్పాలంటే సహజమైన పాత్రకు క్లిష్టత ఉంటుంది. క్లిష్టతలేని పాత్రలు రచయిత చేత సూక్ష్మీకరించబడి పాత్రచిత్రణే నవలకు ప్రాణాధార మైంది. రచయితకు జీవితంతో గల ప్రత్యక్ష సంబంధమే, తన నవలకు మొదటి మెట్టు. ఆ జీవితాన్ని రచనలో అనుభవించేది పాత్రే కనుక రచయిత పాత్రచిత్రణే నవలను అనుభూతి శిఖరాగ్రానికి చేరుస్తుంది. వట్టికోట ఆళ్వారుస్వామి నవలలలో ఒక పాత్రను మించి మరొక పాత్ర వాటివాటి పరిధుల్లో ఉన్న తత్వాన్ని నిరూపించుకుంటాయి. వీరి నవలల్లోని పాత్రచిత్రణ పతాక స్థాయిని అందుకుంది.

1938లో హైదరాబాద్ లో స్టేట్ కాంగ్రెస్ పుట్టుటకు పూర్వం తెలంగాణ వాతావరణాన్ని ఆధారంచేసుకుని, దాని ప్రభావం నుంచి బయలుదేరిన కంఠీరవంను కథా నాయకుడుగా తీసుకుని వ్రాసిన నవలగా వ్రాసినట్టు ఆళ్వారుస్వామి 'మనవి'లో చెప్పాడు. నవలలో తెలంగాణ జనసామాన్యంతో పాటు, సర్వసామాన్యంగా అందరూ మాట్లాడే భాషను సంభాషణల్లో రాశానని తెలిపారు. వాస్తవానికి 1930 నుండి 1950 దాకా తెలంగాణ జనసామాన్యంతో పాటు, సర్వసామాన్యంగా అందరూ మాట్లాడే భాషను సంభాషణల్లో రాశానని తెలిపారు. వాస్తవానికి 1930 నుండి 1950 దాకా తెలంగాణ జీవితాన్ని మూడు గొలుసు నవలల్లో ప్రతిబింబించాలన్నది ఆళ్వారుస్వామి ప్రణాళిక ఆళ్వారుస్వామిని తెలిసినవారికి ఈ నవల ఆత్మకథాత్మకంగా సాగిందనిపిస్తుంది.

1946-51 మధ్యకాలంలో తెలంగాణ రైతాంగం ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో సంఘటితమై చేసిన పోరాటానికి ముందున్న నేపథ్యాన్ని చిత్రించిన నవల 'ప్రజలమనిషి'. చెరువు వివాదాన్ని ప్రధానంగా తీసుకోవడం కూడా గ్రామీణ పరిస్థితులపై రచయితకున్న పట్టును తెలుపుతుంది. కథలో-దొర ఒక బ్రాహ్మణుడి కుటుంబ భూమిని ఆక్రమించుకుంటాడు. భ్రష్టుడైన వెంకటాచార్యుడి చేత తానే ఆ ఆస్తికి వారసుడయిన వెంకటేశ్వర్లుగా చెప్పించాలని పథకం వేస్తాడు. కాని కథ చివరలో ఉద్యమకారులకు అసలు వెంకటేశ్వర్లు తారసపడుతాడు. దీంతో దొర ఆట కట్టడానికి పథకం రూపు దిద్దుకుంటుంది. ఇక్కడే రచయిత కథను అల్లిన తీరు ఆకట్టుకుంటుంది. ఎక్కడా కావాలని కథ నడిపినట్టు అనిపించదు. కథ కాలాను గుణంగా సాగుతూ పోతుంది. సమాజపు మార్పును పక్కన నిలబడి చూస్తున్నట్టనిపిస్తుంది.

1938 స్టేట్ కాంగ్రెస్ ఏర్పడకముందు ఆంధ్రమహాసభ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన ప్రజల తిరుగుబాటును నియంత్రించే నవల వట్టికోట ఆళ్వారు స్వామి రచించిన 'ప్రజల మనిషి', నిజామాబాదు జిల్లాలో కామారెడ్డి ప్రాంతంలో దిమ్మగూడెం అనే గ్రామంలో రఘునాథాచార్యులు, అండాళమ్మ దంపతుల కొడుకు కంఠీరవం. తండ్రి చనిపోయాక కంఠీరవం అన్న వెంకటాచారి ఇంటికి ఆధారం అయ్యాడు. ఇంటిని పోషిస్తున్నాననే సాకుతో వెంకటాచారి అమ్మను నోటికొచ్చి నట్టు తిడుతుంటే వినలేక కంఠీరవం ఇల్లు విడిచిపోతాడు. ఆ ఊరికాపు కుర్రోడు కొమురయ్య సహాయంతో నిజామాబాద్ చేరుకుంటాడు. అక్కడి బంధువుల ఇంట్లో ఉండి గ్రంథాలయంతో సంబంధం పెట్టుకుంటాడు. అక్కడ జాతీయ నాయకుల గురించి, జాతీయోద్యమాన్ని గురించి విని ప్రభావితుడౌతాడు. దిమ్మగూడెం జమీందారు రామభూపాల రావు ప్రజల్ని పీడించడం స్వయంగా చూశాడు. కాబట్టి తిరిగి ఊరికి వచ్చి ఆ పీడనను ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తాడు. ఆంధ్రమహాసభ స్థాపించి సభ పెట్టిస్తాడు. ఆత్మగౌరవం కోసం మత మార్పిడి కార్యక్రమానికి అంజుమన్ నాయకుల వెంట పోలీసులు రావడాన్ని ప్రశ్నించి జైలుకు పోతాడు. కంఠీరవం లేనప్పుడు కొమురయ్య ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తాడు. కంఠీరవం జైలు నుంచి విడుదలై వచ్చి ఉద్యమంలో పాల్గొని రామభూపాల్ రావు అన్యాయాలను బయట పెట్టి అతన్ని జైలుకు పంపిస్తాడు. తన మిత్రులతో కలిసి ప్రజల్ని చైతన్యవంతుల్ని, విద్యావంతుల్ని చేయడానికి పూనుకుంటాడు. ఇంతలో ఆంధ్ర మహాసభ నాయకుని నుండి తెలంగాణలో స్టేట్ కాంగ్రెస్ ఏర్పడినట్లు వార్త వస్తుంది. ఈ ఇతివృత్తాన్ని సజీవంగా చిత్రించిన నవల 'ప్రజల మనిషి'.

కంఠీరవం, కొమరయ్య, రామభూపాలరావు, హైదరాలీ, వెంకటాచార్యులు, వేదాంతాచార్యులు, జయదేవుడు, వెంకటాద్రి, అన్నమ్మ, అండాలమ్మ, మొదలైనవారు. 'ప్రజలమనిషి' నవలలో కథా నాయకుడు కంఠీరవం అని ఆ నవల చదివినవాళ్లకందరికీ అర్థమవుతుంది. ఈ నవల కథా నాయకుడు కంఠీరవం కాదని, కొమరయ్య అనీ ఆ మధ్య అనుమాండ్ల భూమయ్య గారొక వివాదాన్ని లేవదీశాడు. కొమరయ్య పాత్ర ద్వారనే ఆ నవల ప్రారంభమౌతుందని, నవలో జరిగిన కొన్ని ముఖ్య సంఘటనల్నీ కొమరయ్య పాత్రపరంగానే జరిగాయని, కాబట్టి ఈ నవల కథా నాయకుడు కొమరయ్యే అవుతాడని ఆయన అభిప్రాయపడ్డాడు. కానీ ఈ వాదన నిలిచేది కాదు. ఎందుకంటే 'ప్రజలమనిషి' నవల మొత్తం కంఠీరవం దృక్కోణంలోంచే చెప్పబడింది.

కంఠీరవం తన అన్న వెంకటాచారి కారణంగా దిమ్మగూడెంలోంచి నిజామాబాద్ వెళ్ళిపోవడం, నిజామాబాద్ లో చదువుకోవటం కారణంగా అతని చైతన్య పరిధి విస్తరించటం, గ్రంథాలయోద్యమంలో పాల్గొనటం, తర్వాత దిమ్మగూడెంలో అంజుమన్ నాయకులతో నిజమైన ఇస్లాం అంటే యేమిటో చెబుతూ వాదించటం, దాంతో అతనిమీద రాజద్రోహం నేరం మోపబడటం, రెండున్నరేళ్ళ జైలు శిక్ష అనుభవించటం, ఆ రోజుల్లో జైళ్ళు ఎలా ఎండేవో చెప్పడం, జైలులో బషీర్ అనే ఒక కరుడుగట్టిన దొంగతో స్నేహం చేసి అతన్ని మార్చి తనతో పాటు ఉద్యమంలో పాల్గొనేలా చెయ్యటం, నిజామాబాద్ నుండి దిమ్మగూడెం వచ్చి అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకోవడం, ప్రజాపోరాటలకు నాయకత్వం వహించటం, దుర్మార్గుడైన అన్న వెంకటాచార్యుల్ని దొర దాస్యం నుండి విడిపించటం, అతని బారినపడి దుఃఖిస్తున్న తల్లిని ఆదుకోవడం ఈ సంఘటనలన్నీ కంఠీరవం పరంగానే చిత్రించబడ్డాయి. మరో ముఖ్య విషయం 'ప్రజల మనిషి' ఆత్మకథాత్మక నవల అన్నారు. దీంట్లో ఎవరి ఆత్మకథ చిత్రించబడింది? అని ప్రశ్నించుకుంటే వచ్చే సమాధానం స్పష్టమే.

ఈ నవలలోని కంఠీరవంలో ఆళ్వారుస్వామే మనకు దర్శనమిస్తాడు. కొన్ని ముఖ్య సంఘటనలకు కొమరయ్య

కారకుడైనంత మాత్రాన కొమురయ్యనే ఈ నవలకు కథా నాయకుడని వాదించటం అందరూ అనుకుంటున్న ఒక స్పష్టమైన అంశాన్ని తారుమారు చెయ్యాలని ప్రయత్నించడమే అవుతుంది. ఇది అందరూ అనుకుంటున్న దానికి నేను భిన్నంగా ఆలోచిస్తున్నానని చెప్పుకోవడమే. నవల ప్రారంభంలోనూ, ఆ తర్వాత ఒకటి రెండు సంఘటనల్లోనూ కొమరయ్య తన నాయకుడుగా అంగీకరిస్తాడు కూడా. రాజద్రోహం నేరం మోపబడినప్పుడు కొమరయ్య కంఠీరవం అనుచరుడుగానే కనిపిస్తాడు తప్ప నాయకుడుగా కనిపించడు. కాబట్టి నిస్సందేహంగా 'ప్రజలమనిషి' నవల కథానాయకుడు కంఠీరవమే. ఇంత స్పష్టమైన విషయాన్ని అంగీకరించకుండా కొమరయ్యే ఆ నవల కథానాయకుడని వాదించటం తిమ్మిని బమ్మిని చేసే వ్యర్థ ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. కంఠీరవంలో పోరాటస్ఫూర్తి లేదని ఒక వాదన. పోరాటస్ఫూర్తి లేకుండానే కంఠీరవం రెండున్నరేళ్ళు జైలుకెళ్ళాడా కాకపోతే దిమ్మగూడెంలో చెరువు హక్కుల విషయంలో ప్రజలు దొరతో చేసిన పోరాటంలో కంఠీరవం ప్రత్యక్షంగా పాల్గొని ఉండకపోవచ్చు. అప్పుడతడు జైల్లో ఉండిపోయాడు. ప్రజలు దొరను ఎదిరించారని తెలిసినప్పుడు కంఠీరవం ఎంత సంతోషించాడో రచయిత చెప్పాడు. కంఠీరవాన్నే రచయిత ప్రజలమనిషిగా తీర్చిదిద్దాడు. ప్రజలమనిషి అన్న పేరునే నవలకు పెట్టాడు.

ప్రజల మనిషిలో ఎన్నో ముఖ్య పాత్రలున్నాయి. అందులో కొమరయ్య పాత్రకూడా ఒకటి. కొమరయ్య సన్నకారు రైతులకు ప్రతినిధి. అలాగే రామభూపాల్ రావు ఆనాటి దొరలకు, హైదర్ అలీ ఆనాటి అంజుమన్ ముసల్మీన్ ఉద్యమానికి, విజయదేవుడు ఆర్యసమాజానికి, వెంకటాచారి దొరల పంచన బతుకుతూ దొరలకు దాస్యం చేసేవారికి ప్రతినిధులు. నిజానికి 'ప్రజలమనిషి' ప్రధానంగా ఉద్యమ నవల. పాత్రచిత్రణ కివ్వాల్సినంత ప్రాధాన్యాన్ని రచయిత ఈ నవలలో ఇవ్వలేకపోయాడని నాకనిపించింది. కాబట్టి ఈ నవల ఉద్యమ నవలగానే చూడాలి. కంఠీరవాన్ని ఆ ఉద్యమ నాయకుడిగా, కొమరయ్యను ఆ ఉద్యమంలో కంఠీరవానికి అండగా నిల్చినవాడిగా చూడాలి.

ప్రజల మనిషి నవలలో కథానాయకుడు కంఠీరవం. కంఠీరవం పాత్రలో ఒక "నిశ్శబ్దమైన తిరుగుబాటు దారు ఉన్నాడు. ఉద్యమ కార్యక్రమంలో సఫల వ్యూహకర్తగా కూడా కంఠీరవం కనబడతాడు. రచయితలు తమకు తెలియకుండానే స్వీయ వ్యక్తిత్వాన్ని తాము సృజించిన పాత్రల్లో నిక్షిప్తం చేస్తారనే విశ్వాసం కొందరు విమర్శకుల్లో ఉంది. అది ఆళ్వారు స్వామి చిత్రించిన ప్రజలమనిషి నవలలోని కంఠీరవం పాత్రలో మూర్తీభవించింది. నవలలో కంఠీరవం ఎక్కడా ఉద్రిక్త ప్రసంగాలు చేయలేదు. తను మాత్రమే ఆయుధాలు ధరించి అడవుల్లో తిరగలేదు. శుష్కమైన నినాదాలు చేయలేదు. చడీ చప్పుడు చేయకుండానే ప్రజా ఉద్యమంలో సర్కారును కదిలించే కృషిని ఆరంభించాడు. ఆళ్వారుస్వామి నలభై ఏడేళ్ళ జీవితంలోనూ ఇదే తీరు కనబడుతుంది. ఆయన ఆయుధం పట్టి తిరగలేదు. హింసాత్మక చర్యల్లో భాగస్వామి కాలేదు. అయినా రమారమి దశాబ్దకాలం (1942 - 1951) పాటు ఉద్యమ జీవిగానే కొనసాగారు. ప్రశాంతతకు పర్యాయ పదంగా కనిపించే ఆళ్వారు స్వామిలో గొప్ప ఉద్యమ వ్యక్తిత్వం స్థిరపడిపోయి ఉండడం కొంత ఆశ్చర్యకరమే. కథలోని పాత్రలు భాషా ముసుగుల్ని తొలగించుకొని అచ్చమైన మనుషులుగా, జీవితం కోసం పోరాటంలోని దిగిన వారుగా కనిపిస్తారు.

ప్రజలమనిషి'నవలలోని పాత్రలు, సన్నివేశాలు అన్ని వట్టికోట ఆళ్వారుస్వామి నిజజీవితంలోంచి ఉద్భవించినవే. కావున ఈ నవలా కథనం రచయిత ఆత్మకథ లాగే సాగుతుంది. కంఠీరవం, తన ఆప్తమిత్రుడైన కొమరయ్య, కొమరయ్య తల్లి అన్నమ్మ పాత్రలు సజీవంగా పాఠకుల హృదయాల్లో చెరగని ముద్రని వేస్తాయి. ముఖ్యంగా అన్నమ్మ తన పాలంలో దొర అరకలను (నాగళ్ళను) అడ్డుకున్న తీరు చాకలి ఐలమ్మ పోరాట పటిమకు

నిదర్శనంగా ఉంటుంది. అలాగే కొమరయ్య పాత్ర పరిమితంగానైనా దొడ్డి కొమరయ్యతో పోల్చదగినది.

దొర నాగళ్ళను అడగించి అలసిపోయిన అన్నమ్మ తన కొట్టంలో మనుమడితోపాటు మంచంలో కూర్చుని గతించిన తన భర్త కోటయ్యతో గతంలో జరిపిన సరస సల్లాపాలు, ప్రేమాయణం తాలూకు స్మృతులు గుర్తుకు తెచ్చుకొని కొన్ని క్షణాలు పారవశ్యం చెందిన సన్నివేశం పాఠకులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా వట్టికోట వర్ణన తో ముచ్చటగా ఉంటుంది. "భర్త కోటయ్య మంచమ్మీద కూర్చుని తన్నాహ్వానిస్తున్న దృశ్యం కండ్లలో ఆడింది. భర్త కోటయ్య కొండ తనను చూచి దగ్గరికి తీసుకున్న ఘట్టం ఆమెను పులకరింపచేసింది. అన్నమ్మకు అవన్నీ ఒకటికొకటి జ్ఞాపకం రావడం ఒళ్ళు స్వాధీనం తప్పింది. గంభీరంగా భావోద్వేగాల మధ్యల చేర్చబడిన ఈ సన్నివేశం వట్టికోటలో దాగివున్న అరుదైన శృంగార రసానికి దర్పణం పడుతుంది. నవలలోని కథాస్థలం దిమ్మగూడెం, నిజామాబాద్ ప్రాంతాల కేంద్రంగా రూపు దిద్దుకున్న 'ప్రజలమని' అనేక పార్శ్వాలను అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. ఈ నవలలోని ప్రధానమైన సందేశం మనిషి మనిషిగా జీవించే మార్గమేదో అది ఒకటే మనకు గీటురాయి. కంఠీరవం ఇచ్చే ఈ సందేశం ఎంతో భావగర్భితమైనది.

కంఠీరవం నిరుపేద బ్రాహ్మణ కులంలో పుట్టి, తండ్రి మరణంతో పుట్టెడు కష్టాలను అనుభవిస్తూ అక్షరాభ్యాసం లేకుండానే విద్యాభ్యాసం ప్రారంభం కావడం, మహమ్మదీయ పంతులు దగ్గర విద్యను అభ్యసించడం జరిగింది. చిన్నప్పటి నుంచే స్వయంగా దిమ్మెగూడెం గ్రామంలో జరిగిన అరాచకాలను, అన్యాయాలను చవి చూసిన కంఠీరవం గారికి ఈ సమాజంలో ఏదో చేయాలనే తపన బలంగా నాటుక పోయింది. చిన్ననాడు రామ భూపాల్ రావు ఇంటికి చుట్టాలు వచ్చినప్పుడు తల్లి అండాళమ్మ కంఠీరవాన్ని తురక పంతులు దగ్గర నుంచి విస్తరాకులకు పంపుట, అక్కడే ఉన్న గొట్టం కొమరయ్య దొరకు మిరపకాయలు, ఆనగపు కాయలు, వంకాయలు ఇచ్చుట వెరసి ఇద్దరికి ఇవి అన్యాయాలుగా అనిపించి చిన్ననాటి నుంచే ప్రశ్నించే తత్వం అలవడింది. కంఠీరవం కొమురయ్యతో దొరకు ఏమీ లేవా ? అన్ని ఊరోల్లను అడుక్కుంటడు. అని ఇద్దరు సంభాషించుకొనుటలో కంఠీరవంలోని చైతన్యాన్ని గమనించవచ్చు.

బాల్యం నుంచే అన్యాయాలను చూసిన కంఠీరవం ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నిజామాబాద్లో ఉన్న వేదాంతాచార్యుల ఇంటికి లక్ష్మీనారాయణ సాయంతో చేరుకొంటాడు. అక్కడే వేదాంతాచార్యులు గారికి వైద్యంలో సాయపడుతూ, విద్యను అభ్యసిస్తూ గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను బాగా చదవడం జరుగుతుంది. జాతీయ నాయకుల పుస్తకాలు, మహాత్మాగాంధీ 'ఆత్మకథ' మొదలగు పుస్తకాలను చదివినపుడు కంఠీరవానికి ఇటు నిజాం ప్రభువు అరాచకాలను, అటు దేశవ్యాప్తంగా తెల్లవారి అరాచకాలను ఎదురించాలనే తపన మొదలవుతుంది. అట్లా గ్రంథాలయంలో ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగి జగపతిరెడ్డి గారి అధ్యక్షతన ఒక సభను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. అదే సందర్భంలో పరంధామయ్యను దిమ్మెగూడెం గ్రామానికి గ్రంథాలయం నడుపుటకు, విద్యను నేర్పించుటకు, ప్రజల్ని చైతన్య పర్చుటకు పంపించుట జరుగుతుంది. "నాడు మత మార్పిడి అనేది నిజాం రాజు ప్రోత్సహించడంతో ఆర్య సమాజ్ నుండి విజయ్ దేవను దొర రామ భూపాల్ రావ్ ఆహ్వానించడం, హైదరలీ అణగారిన వర్గాల వారిని తురకల్లో కలపడం తదితర విషయాలు కంఠీరవానికి తెలిసి ఊరికి రావడం జరుగుతుంది. మత మార్పిడి ప్రక్రియను అడ్డుకోవడంతో పోలీసులు జైలుపాలు చేస్తారు. జైల్లో అరాచకాలను అనుభవించి అక్కడే పరిచయమయిన బషీర్ (వైశ్యుడిగా పుట్టి, తురకగా పెరిగి, దొంగగా మారినవాడు)ను సత్ప్రవర్తకునిగా మార్చి దిమ్మెగూడెం చేరుకుంటారు. కంఠీరవం జైలు బయటికి వచ్చే టప్పటికి పూర్తిగా చైతన్యం పొంది ఎట్లయినా అధర్మాన్ని

జయించాలనే పట్టుదలతో దిమ్మెగూడెం చేరుకుంటాడు. కంఠీరవం దిమ్మెగూడెం చేరుకునే నాటికి గ్రామంలోని పరిస్థితులు చాలా వరకు మారినాయి. ముఖ్యంగా గ్రంథాలయం ద్వారా, రాత్రి బడి ద్వారా, విప్లవాత్మక మయిన చైతన్యం వచ్చి రామ భూపాల్ రావ్ దొరకు హైదరలీకి వ్యతిరేకంగా ఊరంతా తయారైంది - కంఠీరవానికి ఈ మార్పు తృప్తినిచ్చింది.

కంఠీరవంతో పాటు వెంకటేశ్వర్రావ్ (వకీలు) దిమ్మెగూడెం నివాసి కొమురయ్య చేస్తున్న భూమికి పట్టాదారుడు, బషీర్, ఆ గ్రామంలోనే ప్రజల్లో చైతన్యం తెచ్చే విజయ్ దేవ్, పరంధామయ్యలు గ్రామ కాపు రైతులు చంద్రయ్య, కొమురయ్య, అన్నమ్మ, కనకయ్య తదితరులు ఆ ఊర్లోని అన్యాయాలను ఎదురించే విషయాల్లో చాకచక్యంగా వ్యవహరించారు. ప్రజల మనిషి''లోని ముఖ్య పాత్రలు: కంఠీరవం, కొమరయ్య, రామభూపాలరావు, హైదరాలీ, వెంకటా చార్యులు, వేదాంతాచార్యులు, జయదేవుడు, వెంకటాద్రి, అన్నమ్మ, ఆండాళమ్మ మొదలైనవారు.

ఆధార గ్రంథాలు :

1) అశోక్‌కుమార్, కె.పి, తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం'', సికింద్రాబాద్,సాహ్రూట్‌పబ్లికేషన్స్. 2019.

2) కాత్యాయనీ విద్మహే. '' తెలుగు నవలా కథానికా విమర్శన పరిణామం''. హైదరాబాద్. చరిత్ర ప్రచురణలు. 1995.

3) నవీన్ అంపశయ్య, తెలుగులో ఆధునిక నవల (సాహిత్య వ్యాసాలు) హైదరాబాద్. విశాలాంధ్ర బుక్‌హౌస్. 2015.

4) మల్లారెడ్డి తూర్పు, 2007 'తెలంగాణ సాహిత్యం- జీవితచిత్రణ' భువనగిరి, జాతీయ సదస్సు సంచిక, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

విద్యారణ విజయం (నాటకం) – సామాజికాంశాల పరిశీలన

– డా॥ సి. నర్సింహులు, సహాయ ఆచార్యులు, యం. వి. యస్. ప్రభుత్వ ఆర్ట్స్& సైన్స్ కళాశాల (స్వయం), మహబూబునగరు.

ఒక వ్యక్తి స్వాభావిక అంశాలు, సామాజికాంశాలు ఒకటే. వ్యక్తుల సమూహమే సమాజము. విభిన్న వ్యక్తుల మనస్తత్వాలు, ఆలోచన విధాలు, స్వపరభేదాలు అన్ని కలగలసిన విభిన్నాంశాలను సామాజికాంశాలు అంటారు. ఈ "విద్యారణ విజయం" నాటకంలో రకరకాల పాత్రలు, పాత్రల మనస్తత్వాలు, ప్రతి పాత్ర వ్యక్తిత్వ అభిప్రాయాలు నేటి సామాజికాంశాలకు సరిపోలినట్లే వుంటాయి. ఈ నాటకములో వున్న కొన్ని సామాజి కాంశాలను పరిశీలింతము.

ఈ విద్యారణ విజయము ప్రస్తుతకాలంలో వ్రాయబడ్డ అముద్రిత నాటకము. దీనిని నేడు హాలికుడిగా, రైతుబిడ్డగా, రాజకీయ నాయకుడిగా, గ్రామ ప్రజలకు అభిమానిగా, ఆరాధ్యుడిగా వున్న మన సమకాలీన కవి, పండితుడు, సంగీతసాహిత్యసంపూర్ణుడు, నాటక దర్శకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ పోతుల హన్మంత రెడ్డి గారు రచించారు. వారి గురించి చిన్న పరిచయం చేస్తూ ప్రస్తుతాంశము, ''విద్యారణ విజయము'' నాటకము లోని సామాజికాంశాలను స్పృశిద్దాము.

ఈ రోజుల్లో ప్రాచీన కథాంశముతో కూడి నూతనంగ రాయబడిన పద్యనాటక రచన విద్యారణ విజయము. ఈ నాటకాన్ని నారాయణపేట జిల్లా, మద్దూరుమండలం, చింతలదిన్నె గ్రామవాసి శ్రీ పోతుల హన్మంత రెడ్డి గారు రచించారు. ఈయన 16 అక్టోబర్ 1957 సంవత్సరమున శ్రీమతి పోతుల రత్నమ్మ, శ్రీ పోతుల చిన్నారెడ్డి దంపతులకు జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఈయన వ్యవసాయం చేస్తూ, సాహిత్యవ్యాసాంగాన్ని కొనసాగిస్తున్నారు. సంగీత సాహిత్యములందు ప్రావీణ్యుడే గాక నాటక ప్రదర్శనలకు దర్శకత్వం వహించుచున్నారు. ఇతని రచనలు 1.భక్త తుకారాం 2.భక్త రామదాసు 3.భీమార్జున విజయాలు మొదలగునవి. ఇతరులు రచించిన నాటకాలకు పాటలు కూడా రచించి, వాటికి బాణీలు కట్టి ద్రర్శింపజేస్తున్నారు. వీరి రచనలలో నన్నయ్య ప్రసన్నకథాకలితార్థయుక్తి, తిక్కన నాటకీయత, ఎఱ్ఱన వర్ణనలేకాక పోతన మాధుర్యం కూడా కలగలిపినట్లుగా వుంటుంది.

ఇతడు ప్రచారములో లేని కవి. పేరు కొరకు ప్రాకులాడకుండా, సన్మానాలు కోరకుండా వ్యవసాయం వృత్తిగా సాధారణ జీవితం గడుపుతున్నాడు. ఆహార్యం చదివిన మోటుమనిషి. ఒక్కమాటలో చెప్పాలంటె యితను అమావాస్యచంద్రుడు. ప్రస్తుతం పరిశీలిస్తున్న పద్యనాటకము విద్యారణ విజయము.

''విద్యారణ విజయం'' నాటకములోని కథావస్తువు 16వ శతాబ్దానికి సంబంధించిన చారిత్రికాంశము. ఆంధ్ర భోజుడిగా, సాహితీసమరాంగణసార్వభౌముడిగా ప్రఖ్యాతి గాంచి, తెలుగు భాషకు గొప్ప వెలుగును పులిమిన శ్రీ కృష్ణదేవరాయల సర్వసేనాధ్యక్షుడు నాగమ నాయకుని దక్షిణాపథ దండయాత్రకు సంబంధించి నది. యితని కొడుకు విశ్వనాథనాయకుడు తండ్రిపై సాధించిన విజయాన్ని ''విద్యారణ విజయం'' యను పేరుతో కవి నాటకముగా మలిచిన తీరు అద్భుతము. యిందలి కథాంశములో సామాజికాంశాలు అడుగడుగున మనకు అగుపిస్తాయి.

నాటక కథారంభంలో సర్వసేనాని నాగమనాయకుని కొడుకు విశ్వనాథనాయకుడు, పాండ్యరాజు చంద్రశేఖర పాండ్యుని కూతురు కళావతి యిద్దరు యిష్టపడతారు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలో సామాజికత స్పష్టంగా మనకు గోచరిస్తుంది.

మన వివాహవ్యవస్థలో నాడైన నేడైన సమాజంలో అత్యధిక అంతరాలు కనిపిస్తాయి. ఒకే సామాజిక వర్గానికి చెందినప్పటికి వున్నవాళ్ళు, లేనివాళ్ళు లేదా ధనవంతులు, బీదవాళ్ళు అని అంతరము కనిపిస్తుంది. మరి వేరే సామాజిక వర్గానికి చెందినవాళ్ళయితే ప్రేమికుల యిష్టాలు కష్టాలుగా మారడానికి చాలాకాలం పట్టదు. ఒక వేళ్ళ యిష్టం లేని పెళ్ళి చేసిన బలవంతంగా తల్లిదండ్రుల మాట గౌరవించి పెళ్ళి చేసుకున్న మానసిక సంతోషముండదు. మానసిక సంక్షుభితమే వుంటుంది. ఈ నాటకములో రాజుకూతురు కళావతి సైనికుని కుమారుడు విశ్వనాథుడు. వీరి మధ్య జరిగిన సంభాషణను కవి వర్ణించిన తీరు గమనిద్దాం.

తే.గీ॥ రాజభోగాల తేలాడు రాచకన్య
బీదవాని వలచి యేమి మోదమందు
చచ్చువరకు శత్రుతో పోరు సైనికుడను
యట్టి నను గట్టుకొన సుఖము వట్టిమాట.

నీవు రాకుమార్తెవు. నేను నిరంతరము శత్రువుతో పోరాడు సైనికుడను. నన్ను పెళ్ళి చేసుకుంటె యేమి సుఖముండదని తెలియజేస్తాడు. కళావతిపై మనసున్నప్పటికి, సమాజము కట్టు బాటు ధర్మము గుర్తుకువచ్చి అమ్మాయిని నివారించ ప్రయత్నిస్తాడు. నేడు సమాజంలో అమ్మాయిలను వారించిన వారున్నారు. తెగించి వచ్చిన అమ్మాయిల వల్ల యిబ్బంది బడ్డ అబ్బాయిలున్నారు. అప్పుడు పాండ్యరాజు కూతురేమన్నదో కవి చెప్పిన పద్యం...

తే.గీ॥ రాజ సుఖముల నందిన రాడ్గృహిణులె
రాజ్య భ్రష్టత గల్గ యరణ్యములలో
కాయ కసురుల మేసిల గడుప లేదే
పాటులవి రాజులకు పరిపాటులె గద
పాటులవి రాణులకు పరిపాటులె గద

ఈ పద్యములో రాజులకాలమునాటి అంశాలు మాట్లాడినప్పటికి, అంతర్గతంగా సామాజికాంశమే వుంది. పెళ్ళిళ్ళు రాజులకైన, సమాజంలో సామాన్యులకైనా యొక్కటే. కష్టాలు వస్తాయని పెళ్ళి మానుకుంటే, లోకంలో యెవ్వరు పెళ్ళి చేసుకోరు. యెట్లున్నా బతుకుదా మనుకున్నవారు ధైర్యముతో పెళ్ళి చేసుకుంటారు. అందునా అమ్మాయి తనకు నచ్చినవాడు దొరికితే చాలు, ఆస్తిపాస్తులు, బంధాలు, అనుబంధాలు యేవి చూడదు. ఒకవేళ పెళ్ళిచేసుకున్నాక కష్టాలు వస్తే, యిష్టమైనవాడు పక్కనుంటాడు కాబట్టి కష్టమనిపించదు. ఈ అంశాన్ని నాటకంలో చెప్పిన విధానం చూద్దాం.

తే.గీ॥ మనసు గోరుయతడు మగడైన మగువ తా
దు:ఖముల లోనైన సుఖమే గాంచు
యిష్ట పడనివాడు యింటికి పతియైన
సుఖము లెన్నియున్న దు:ఖ భరమే

నిజమే! స్త్రీ నచ్చినవానితో కష్టాలు అనుభవించడానికి సిద్ధంగా వుంటుంది. అదే నచ్చనివానికిచ్చి చేస్తే, యెంత ధనవంతుడైనా జీవితమంతా దు:ఖమే యని కళావతి పాత్రద్వారా కవి చెప్పించాడు.

శ్రీ కృష్ణదేవరాయల సభలో కవినమ్మోళనం జరుగుతుంది. అందులో అష్టదిగ్గజకవులు, శ్రీ కృష్ణదేవరాయలె గాక నాగమ, విశ్వనాథనాయకులు కూడ కవిత్వం చెపుతారు. రణవీరులు, మీరుకూడ అద్భుతంగా కవిత్వం చెప్పారుగదా. ఈ సమస్యను పూరించండని పెద్దన సమస్య నిస్తాడు. అది...

"ఓటమినంది సంతసము నొందెడు వాడెగా వీరుడీ ధరన్"

ఈ ధరపైన ఓడిపోయి కూడా సంతోషపడే వాడె వీరుడు. అను పాదాన్ని యిచ్చి తండ్రికొడుకులను పూరించమంటాడు. అప్పుడు నాగమ నాయకుడీ విధంగా పద్యాన్ని పూరిస్తాడు.

ఉ॥ మాటలికేలవేలు ధరమార్కొని సంగరమందు శత్రుచే
నోటమి నంద నోపు యెవడొక్కని జూపుడు లేరులేరు యే

నాటికి చిత్రమౌను తన నందను వద్దనె తాను బోరియున్
న్నోటమి నంది సంతసము నొందెడు వాడెగా వీరుడీ ధరన్.

యుద్ధములో శత్రువు చేతిలో నోడి సంతోషము నందెడు వాడు భూమిపై యొక్కడు కూడ వుండడు. ఎప్పటికైన తనకొడుకు చేతిలో నోడి సంతోషపడె వీరుడు వుంటాడు అంటాడు.

నిజమే. సమాజంలో యేవిషయములోనైన తనకన్న తనకొడుకే గొప్పవాడు కావాలని ప్రతి తండ్రికి వుంటుంది. యిది సహజ సిద్ధము. తర్వాత విశ్వనాథుడీ విధంగా పూరిస్తాడు.

ఈ॥ ఆటలనాడ రమ్మనుచు యాలము సేసెడు వీరు నొక్కనిన్
వాటముగాను బిల్చె తన వారసపుత్రుడు యట్లునాడ ము
మ్మాటికి తండ్రిగెల్వగ కుమారుడు గెల్తనియల్గ పుత్రుచే
నోటమినంది సంతసము నొందెడు వాడెగా వీరుడీ ధరన్

ఒకకొడుకు తండ్రిని తనతో ఆడుకోవడానికి రమ్మని పిల్చి పిల్చి యలిగాడు. అప్పుడు తండ్రి సరెనని కొడుకుతో నాడి మరల మరల గెలిచాడు. కొడుకు నేను గెలుస్తానని అలుగగా సరే నని కొడుకు సంతోషము కొరకు గెలిపించి తాను సంతోషపడుతాడు యనిభావము.

ఏ తండ్రియైన తన పిల్లలను వున్నతంగా యెదు గాలని కోరుకుంటాడు. ఈ విషయములో యెన్ని కష్టాలు సంభవించినప్పటికి తన పిల్లల యెదుగుదలను చూసి సంతోషపడతాడు. యితరుల కన్న తమపిల్లలు వున్నతంగా వుండాలని కోరుకొని తను కష్టపడి కొడుకు కోర్కె తీర్చుతాడు యిది లోక సహజమే.

నాగమనాయకునిపైకి విశ్వనాథుడు యుద్ధానికి వెళ్ళినప్పుడు తల్లి లలితాంబ పరిస్థితి వర్ణనాతీతం. యెదిగిన కొడుకే తండ్రికెదురైతే యాతల్లి యేమి మాట్లాడగలదు. తండ్రికొడుకుల మధ్య పాపం యాతల్లి నలిగి పోతుంది. ఈ సందర్భంగా కవి లలితాంబతో చెప్పించిన పద్యం...

చ॥ నగము శరీరమిచ్చి తగు సౌఖ్యము భోగముభాగ్యమిచ్చు నా
మగనితో పోరుకేగగ కుమారుడు దీవన వడయ వచ్చె నా
మగనిని నోడమందున, కుమారుని గెల్వమటందునా విధీ
పగిది పరిస్థితి పగర పత్నులకైనను నీకు యీశ్వరా!

స్త్రీకి భర్త, కుమారుడు యిద్దరు కావాలి. వారిద్దరు తగవులాడితే యాతల్లి, లేదా యాభార్య తల్లడిల్లడము తప్ప యేమి చేయగలదు. యిలలో యేస్త్రీయైన కుమిలిపోతుంది. ప్రతీ స్త్రీ హృదయాన్ని తల్లడిల్ల జేస్తుందీరచన.

చివరికి లలితాంబ కొడుకును దీవించిన విధము అత్యద్భుతము.

తే.గీ॥ పతియె దైవము నొక వీరపత్ని యేని
పుత్రు హితమెంచు నోమాతృమూర్తి నేని
హంపి వీరుపాక్షు దయ నాపై యడరె నేని
ధర్మ మిలగెల్చి పతిసుతుల్ దక్కు గాక.

ధర్మము గెల్చి భర్తకొడుకులు యిద్దరు నాకు మిగులాలి యని వీరుపాక్షుని కోరుకుంటుంది. విశ్వనాథుడు తండ్రి నోడించి తెచ్చినపుడు, నాగమ నాయకుడు శ్రీ కృష్ణదేవరాయలను నిందించిన విధానము నాటికైన నేటికైన, రాజుల కాలములోనైన, ప్రజానాయకుల కాలమైన పాలకులు అధికారము కొరకు చేసిన ద్రోహం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సమాజంలో నేటికి యిట్లానే జరుగుతుంది.

సీ॥ సంగమ వంశంపు స్వామి రెండవ వీరూ
పాక్షు సంహరించి పాలకుని గా
సాళ్వ నరసరాజు సహాసం బదియెల్ల
స్వామి ద్రోహమె గదా చరిత జదువ
తుళువ నరసరాజు పలువతన మ్మూని
సాళ్ళుల జంపితా స్వామి యయ్యె
భరత భూమిని యేలు ప్రభువు లెక్కువమంది
రాజ ద్రోహముజేసి రాజులైరి.

తే.గీ॥ రాజ్యమది వీరభోజ్యంబు రణ వరులకు
పాలనము చేతకాని యాపాండ్య ప్రభుని
గద్దెదించియు నీవు యాగద్దె నెక్కు
యండగా నీకు నేనుందు దండిగాను.

ఈ విధంగా యిది చారిత్రక నాటకమైన సమాజానికి దగ్గరగా కథావస్తువు, పాత్రల చేష్టలు విరివిగా గలిగిన నాటకము. ఈ "విద్యారణ విజయము"లో విశ్వ నాథుడు, విద్యలో రణములో కూడ విజయం పొందాడు. కాబట్టి నాటక నామము సార్థకము.

ఆధార గ్రంథాలు :

1. విద్యారణ విజయం (నాటకము) - శ్రీ పోతుల హన్మంత రెడ్డి
2. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర
3. హంపీ నుంచి హరప్పా దాక - శ్రీ తిరుమల రామచంద్ర

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాటకు పట్టం కట్టిన దేవులపల్లి

– డా॥. ఆగపాటి రాజ్‌కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం

కృష్ణశాస్త్రిపై తిరుగులేని ప్రభావాన్ని చూపిన ఉద్యమాలు, ప్రధానంగా మూడు 1. నవమానవీయ మహోద్యమం-బ్రహ్మసమాజోద్యమం 2.వ్యక్తి స్వేచ్ఛ - ఆత్మాశ్రమ ప్రణయ కవిత్వం-కాల్పనికోద్యమం 3.లోకవృత్త ప్రదర్శనలో అభ్యుదయ దర్శనం.

తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురానికి సమీపంలో ఉన్న చంద్రపాలెం గ్రామంలో దేవుల్లపల్లి తమ్మన్నశాస్త్రి, సీతమ్మకి 1897 నవంబర్ 1వ కృష్ణశాస్త్రి జన్మించారు. దేవులపల్లి వంశంవారు తరతరాలుగా పిఠాపురఆస్థాన కవీశ్వరులుగా విరాజిల్లినారు. తన 12వ యేట పెత్తండ్రి సుబ్బరాయశాస్త్రిని తన 14వ యేట తండ్రి తమ్మన్నశాస్త్రినీ కోల్పోవడం వలన వారి వద్ద విద్యాభ్యాసం చేయగలిగే అదృష్టాన్ని కోల్పోయాడు. కానీ వారిద్దరు రచించిన కావ్యాలను క్షుణ్ణంగా చదివి బాగా ఆకలింపు చేసు కున్నారు. 'మా ఊరు పోయింది' అన్న వచన రచనలో కామయ్య మాష్టార్ ప్రస్తావనను తెచ్చినాకు మా నాన్నగారి మీద ఉన్నంత ఇష్టము, బయమూ ఆయనంటే అన్నారు. కనుక కామయ్య మాష్టార్ వద్ద కృష్ణశాస్త్రి కొన్నాళ్లు చదువుకొన్నట్లు తెలుస్తుంది. తర్వాత పేరి పేరయ్య వద్ద సంస్కృత కావ్యాలను అధ్యయనం చేసి భాగా ఆకళించు కున్నారు. అటు తర్వాత పిఠాపురం హైస్కూల్లో కూచి నరసింహం హెడ్మాష్టర్‌గా పనిచేస్తున్న సమయంలో థర్డుఫారం వరకు చదువుకున్నారు. జనమంచి సీతారామ స్వామి శ్రావ్యంగా కావ్యాలను గానం చేసే విధానాన్ని చూడటం వల్ల అప్పుడే సాహిత్యాబి రుచికి బీజంపడిందని కృష్ణశాస్త్రి అన్నారు.

తనలో సంఘసంస్కరణాభిలాషను కలుగచేసిన వారు ఆదిపూడి సోమనాధరావు. ఇలా హైస్కూలు విద్యా భ్యాసకాలంలోనే సాహిత్యాభిరుచీ, సంఘసంస్కరణాసక్తీ వారిలో మొలకెత్తాయి. కాకినాడలోని పిఠాపురం రాజావారు కాలేజిలో ఇంటర్ చదివారు. ఆ కళాశాలకు బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నంనాయుడు ప్రిన్సిపాల్‌గా ఉండి ఎందరో విద్యార్థుల హృదయాలపై తమ ప్రభావాన్ని చెరగనిముద్ర వేశారు. వారి వారసత్వంలోనే కృష్ణశాస్త్రి బ్రహ్మ సమాజంపట్ల ఆకర్షితులవడమేగాక సంఘ సంస్కరణ కార్యకలాపాలలో పాల్గొంటూ బ్రహ్మగీతా లనేకం రచించారు. అంతేగాక ఆంగ్ల, ఫ్రెంచ్, ఉర్దూ భాషా సాహిత్యాలలో మంచి అభిరుచీ, అభినివేశాలూ కలిగాయి. లోకాన్నంతటినీ ఆప్యాయంగా ఆలింగనము చేసుకునే అనురాగ బంధము, అల్పానుభూతినీ ఒక ఉదాత్త దృష్టితో అనుభవించే శక్తి కలిగిందని చెల్లడించారు. నూఫీ సాహిత్యామృతమ్ము గురిపెంచెడు మా గురుదేవుడేలకోతోచుషరాయితో పగిడీతోనేవరో యొక పాదుషాహిగా అంటూ సూఫీ సాహిత్యావగాహనలో తమపైన పడిన రఘుపతి వెంకటరత్నం నాయుడి ప్రభావాన్ని ప్రకటించారు. తర్వాత బి.ఏ. చదివేటప్పుడు విజయనగరం కాలేజీకి ప్రిన్సిపాల్‌గా ఉన్న మామిడిపూడి వెంకట రంగయ్య చేత ప్రభావితులై 1916-18 నుంచీ ఇప్పటికీ తమ శిష్యుణ్ణేననీ తల్లిదండ్రులదీ గురుదేవులదీ ఋణం తీర్చుకోవలమా..! అంటూ కృష్ణశాస్త్రి తమ తొలి పద్యాలన్నీ తిరిగి సమకూర్చిన కృష్ణపక్ష కావ్యాన్ని ఆచార్య మామిడిపూడి రంగయ్యకే సమర్పించారు.

1942లో బి.ఎన్ రెడ్డి ప్రోత్సాహంతో కవిగా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించారు. మల్లీశ్వరి చిత్రానికి కథ, మాటలు, పాటలు అన్ని వారే రచించారు. అనాటి నుంచి తుదిగడియ వరకు సుమారు 100 చలన చిత్రాలకు 250 పాటల వరకు రచించారు. శ్రీకృష్ణ తులాభారంలో రుక్మిణి దేవి తులసిదలంలాగా కృష్ణశాస్త్రి విరచిత ఒక పాటైన తమ చిత్రంలో ఉంటే ఆ సినిమా విజయవంతం

అవుతుందని ధర్మశనిర్మాతల అభిప్రాయం. రాసి కన్న వాసికి ఎక్కువ విలువనిచ్చే కృష్ణశాస్త్రి తక్కిన గేయకవుల్లా కాకుండా సంగీతపు మధురిమలను, ఆత్మానుభూతి సరిగమలను కలవేసి తనకు సంతృప్తిని కలిగిస్తేనే ఆ పాటలను అందించేవారు. పరిమిత శిల్పిగా వాసి కెక్కిన కృష్ణశాస్త్రి ఎటువంటి ప్రలోభాలకు లొంగని అచ్చమైన కవి, గేయ రచయిత సినిసాహిత్యానికి సాహితి జగత్తులో ఒక ఉన్నత స్థానాన్ని కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది.

వారి సినీ గీతాలు ఉదాత్త కవిత్వ పరిమాలాలను సంతరించుకున్నట్టివి. ఆయన కవిత్వంలోని విలక్షణత వాటిలోను స్పష్టంగా బాసిస్తూ వారి ప్రత్యేకవాణిని, బాణిని ప్రస్ఫుటం చేస్తుంది. నేటి కొన్ని తీపి గేయాల్లాగా అసభ్యతా, అశ్లీలతలు వారి గేయాలు ఎక్కడ కనపడవు. ఆయన రచించిన ప్రతి గీతం శ్రోతల హృదాయాల్లోకి చొచ్చుకుపోయి జిహ్వాల మీద ఎప్పుడు అలరిస్తుంటుంది. వాటికి పాతబడటంమంటూ ఉండదూ. మల్లీశ్వరీ సినీ గీతాలే ఇందుకు తార్కానం. కృష్ణశాస్త్రి సినీ గేయ సంపుటాలు రెండు.

1. మేఘమాల.

2. గోరింట..

కృష్ణపక్ష స్వర్ణోత్సవ సంఘంవారు 1975లో వారి వెండితెర పాటలను మేఘమాల పంపూటిగా వెలువ రించారు. ఓరియంట్ లాజ్మన్ లిమిటెడ్ వారు 1996లో గొరింట పేరిట 75 తర్వాత చలన చిత్రాలకు వ్రాసిన గేయాలను సంపూటిగా ప్రచురించారు. మొత్తం ఈ రెండు సంపూటల్లోనున్న కృష్ణశాస్త్రి గేయాలు నాధం ద్వారా సాధించే సంగీతాన్ని శబ్దం ద్వారా సాధించే కవిత్వాన్ని సమ్మిళితం గావించినట్టివి. కృ ష్ణశాస్త్రి సిని గేయాలను 1. భక్తి రసాత్మకమైనవి, 2. మధురభ క్తి విలసితమైనవి, 3. ప్రకృతి వర్ణాత్మకమైనవి, 4. ప్రణయానుభూతి విలసిత మైనవి, 5. దేశభక్తి ప్రపూరితమైనవి, 6. అభ్యుధయ భావనబరితమైవి, 7. సామాజిక సృహకలిగినటివంటివి, 8. శ్రామిక గేయాలు, 9. బాలగేయాలు, 10 ప్రభో ధాత్మకమైనవి, 11. జానపద గీతాల బాణిలో సాగేవి, 12. తాత్విక చింతానయితమైనవి, 13. హస్య రసాత్మమైనవిగా విభజించవచ్చును. మేఘమాల అత్యున్నత కవితాంబర వీధుల్లో విహరించే కవి బావుతకి సంకేతంగా తోస్తుంది.

ఒక్క మేఘమాల పాటతో మరో మేఘసందేశాన్ని సృష్టించిన అపర కాళిదాస కవీశ్వరులుగా కృష్ణశాస్త్రి పలువురి ప్రశంలనలందుకున్నారు. మల్లీశ్వరిలోని పాటలన్ని రసగూళికలే. కనుకనే ఇన్ని సంవత్సరాలైన మరుగున పడకుండా నిత్యనూతనానందాన్నిస్తున్నాయి. ఆనాటి మల్లీశ్వరి నుంచి మొన్నటి అమెరికా అమ్మాయి, సీతామాలక్ష్మి, బంగారక్క, కార్తీకదీపం, వినాయక విజయం, గోరింటాకు, తూర్పువెళ్లే రైలు, సన్నాయి అప్పన్న మొదలైన సినిమాల్లోని పాటలన్ని తెలుగునాట ప్రతిచోట, ప్రతినోట మారుమోగుతూనే ఉన్నాయి. రాసికన్న, వాసిమిన్నగా భావించే కృష్ణశాస్త్రి సినీగీతాలు ఇతర సినీగీత రచయితల వాటితో పాలిస్తే, సంఖ్యకి స్వల్పంగా కన బడినా సాహిత్యపు విలువలూ అమూర్వమూ. అమూల్యమూ, సార్వకాలికము విశ్వజనీనము అయి నవనడంలో విప్రతి పత్తిలేదు. భక్తి, ప్రకృతి, ప్రణయం, బావుకత పరిధిలోని ప్రధానమైన అంశాలు, భక్తి రసాత్మకమైన సినీగేయాలు, నాఇల్లు చలనచిత్రంలోని విన్నారా జనులారా! వీనులారా! శ్రీరామ కథ.

శ్రీ ధశరథరాముని దివ్యకథ అన్న గేయంలో సీతారాముల గురించి క్లుప్తంగా చెప్పారు. భక్తతుకారం చిత్రంలోని ఘనాఘన సుందరా.. కరుణ రసమందిరా.. అదిపిలుపో.. మేలుకోలుపో అది మధుర మధురమౌ ఓంకారమో.. అంటూ. ఆధ్యాత్మిక జాగృతిని మేలుకోల్పుగా భావిస్తూ ప్రభాత మంగళపూజ వేలా నీ పద సన్నిధి నిలబడి, నీ పధ పీఠిని తలనిడి నికల జగతి నివాళు లిడగా వేడేదా కొనియాడదే పాండురంగ, పాండ రంగ అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. శ్రోతలను ముంచెత్తుతారు. కథానాయిక మొల్ల చిత్రంలో మొల్ల

కథకి ఉపబలకంగా విందువానులు విందుగా గోవిందు నాండాళు పరినయమైన గాథ అంటూ గోదాదేవి ప్రణయ వృత్తాంతాన్ని వర్ణించారు. శివ శివ శంకర.. భక్తవ శంకర అనే గీతంలో శివభక్తి పారామ్యాన్ని వివరించారు.

ఈ నాటి ఈ బంధం ఏ నాటిదో అనే చిత్రంలోని ఏవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు! పూలిమ్మనీ రెమ్మ రెమ్మకు ఎంత తొందరలే హరి పూజకు పొద్దపొడువక మున్నే పూలిమ్మనీ అంటూ ప్రకృతి పురుషుల ప్రేమ బంధాన్ని అభివ్యజించారు. ఈ విధంగా కృష్ణశాస్త్రి సినీ గేయాల్లో భక్తి భావమోదాన్ని వెదజల్లే గేయాలు తెలుగు గాయిని గాయకుల గలాలనుండి నిరంతరం, ఆకాశవాణి, దూరదర్శన్, వివిధ చానల్స్ సభా వేదికలపైన సినీ గీత విభావరుల్లోనూ జాలువారి శ్రోతల మనసుల్లో భక్తీ భావనను పూరిస్తూనే ఉన్నాయి. ఈ నాటికి

ప్రకృతి వర్ణాత్మకమైన సినీ గేయాలు : మావి చిగురు తినగానే కోయిల కుసేనా.. కోయిల గొంతు వినగానే మావి చిగురు తొడిగేనా అంటూ సీతామాలక్ష్మి చిత్రంలో వసంతా గమనాన్ని మనోజ్ఞంగా వర్ణిస్తు నవయవ్వన తియినా పల్లె పడుచు సోయగాన్ని కృష్ణశాస్త్రి వర్ణించారు. వసంత ఋతువులోని ప్రకృతిని పచ్చని తోటల విచ్చినా పూలు, ఊగే గాలులా, తూగే తీగలు, కొమ్మలనూగే కోయిల జంటలు జుమ్మనిమోగే తుమ్మెద గుంపులు హృంద్యంగా పదచిత్రం గీసి ఆ అహ్లాదకరమైన ప్రకృతిలోని ఉదాత్త ప్రణయాన్ని ఒరిగింది చంద్రవంక, వోయ్యారి తారవంక! విరజాజి తీగ సుంత జరిగింది మావిచెంత అంటూ ఏకవీరచిత్ర గీతమైన ప్రతి రాత్రి వసంత రాత్రి, ప్రతి గాలి పైరగాలి పాటలో స్త్రీ, పురుషులు పరస్పర అనురాగాన్ని కుడా పరమరమ్యంగా ధ్వనింపజేశారు.

కృష్ణశాస్త్రి కృష్ణపక్ష కావ్యనాంధి గీతమైన ఆకులో ఆకునై, పూవులో పూవునై అనే దానినే మేఘసందేశం చిత్రానికి తీసుకొని ప్రకృతి సొందర్యాన్ని కవితాత్మ ప్రతిభివబించే టట్టుగా దృశ్యికరించడం జరిగింది.

భావ కవితో పితామమహుడు, బావ కవిత్వ మహారథి అపర కాళిదాస కవీశ్వరుడుగా ఖ్యాతి కెక్కిన దేవులపల్లి కృష్ణ శాస్త్రి చివరి వరకు చిత్ర గీత రచన వ్యాసాంగంలోనూ గడిపి ఎన్నో అపూర్వ విజయాలు సాధించారు. స్వీయముద్రను సృష్టించి ఎన్నో ప్రతిధ్వనుల కారణ మయ్యారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దళిత సంచార కులాల సాహిత్యం

– డా॥. గోపని చంద్రయ్య, అసోసియేట్ ప్రొఫెసర్, అలహాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ.

భారతదేశ సాహిత్య చరిత్రలో దళిత సాహిత్యం విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది. ఈ మార్పు చరిత్రలో వివిధ దశలో, వివిధ రూపాల్లో బయటకు వచ్చింది. తెలుగునేలపై స్వాతంత్రోద్యమం నుండి దళిత రచయితలు సాహిత్యాన్ని సృష్టించినప్పటికీ, కారంచేడు అనంతర దళిత సాహిత్యం ఆధునిక దళిత సాహిత్య ఉద్యమానికి పునాది వేసింది. చిక్కనవుతున్న పాట, పదునెక్కిన పాట కవితా సంకలనాలతో ప్రారంభమయిన ఒరవడి, వందలాది రచయితలను తయారుచేసింది. ఈ కొత్త యువ రచయితలు, కవిత్వం, పాటలు, నవల, కథ సాహిత్యంలో అన్ని ప్రక్రియలల్లో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించారు. ఈ సాహిత్య ప్రవాహం 1994 దండోరా ఉద్యమ ప్రారంభం దాకా కొనసాగింది. దండోరా ఉద్యమం ప్రభావంతో మాదిగ కవులు దళిత ఉద్యమానికి, సాహిత్యానికి కొత్త ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలో దండోరా సాహిత్యం దళిత సాహిత్య తాత్వికతను, విస్తృతిని మరింత పెంచింది. చాలామంది మాదిగ సామాజిక వర్గం కవులు ఒకే కాలంలో ఇటు తమ కుల అస్థిత్వ నేపథ్యం నుండి బహుజన దృక్పథంతో కూడా సాహిత్యాన్ని సృష్టించడంలో విజయం సాధిస్తున్నారు. అయితే కుల వ్యవస్థల్లో దళిత సంచార జీవితం ప్రత్యేకమైనది. ఈ కులాల అనుభవాల ఆధారంగా సాహిత్య రచన రావలసి ఉంది.

తెలుగునేలపై దళిత సంచార కులాల చైతన్య స్పృహ దండోరా ఉద్యమంతో ప్రారంభమయిందని చెప్పవచ్చు. ఎస్సీ. కులాల రిజర్వేషన్స్ సమ పంపిణీ కొరకు ఎమ్మార్పీస్ (దండోరా) తెలుగు రాష్ట్రాల్లో వున్న మాదిగ ఉపకులాలను చైతన్యం చేసి, నిర్మాణం చేయడం ప్రారంభించింది. ప్రతి మాదిగ ఉపకులానికి ఒక హక్కుల సంఘాన్ని, ఆ సంఘానికి నాయకుని తయారుచేసిన ఘనత దండోరా ఉద్యమానికే చెందుతుంది. దండోరా ఉద్యమ స్ఫూర్తితోనే మాదిగ కవులు కొన్ని ఉపకులాలపై కవితలు, కథలు రాయడం ప్రారంభించారు. ఉదాహరణకు వేముల ఎల్లయ్య మెహతర్ సమాజంపై కవిత్వం రాయడం, ఎండ్లూరి సుధాకర్ రెల్లి, డక్కలి పిల్ల, గోసంగులపై కవిత్వం రాయడం మొదలుపెట్టారు. అయితే పాటలు కూడా మాదిగ ఉపకులాలపై రాశారు. ఉదాహరణకు ఎర్ర ఉపాలి చిందుకులం జీవితం - వాళ్ళ సమస్యపై పాటలు రాశారు. చాలామంది మాదిగ చరిత్రను, సంస్కృతిని వ్రాస్తున్నప్పుడు మాదిగ ఉపకులాల గురించి కూడా ప్రస్థావించడం జరిగింది. అంతేకాకుండా పరిశోధన గ్రంథాలు కూడా గోసంగి కులంపై వేముల ఎల్లయ్య లాంటి వారు చేశారు.

మాదిగ సంచార కులాల (ఉపకులాల) ఇప్పటి వరకు వచ్చిన సాహిత్యాన్ని రెండు రకాలుగా చెప్పవచ్చు. 1) దళిత సంచారేతర రచయితలు దళిత సంచార కులాలపై రచనలు చేయడం 2) దళిత సంచార కులాల నుండి వచ్చిన రచయితలు తమ అస్థిత్వం నుండి సాహిత్యాన్ని సృష్టించడం. అయితే ఈ రెండు రకాల రచనలను ఉపకులాల నేపథ్యంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

డక్కలి కులం వారు అంటరాని కులంలో వున్న అత్యంత క్రింది స్థాయిలో ఉన్నవారు. వీరు అంటరాని వారికే అంటరాని వాళ్ళుగా జీవిస్తున్నారు. వీరు సాంస్కృతికంగా మాదిగల చరిత్ర - సంస్కృతిని, జాంబవంతుని కథను పటం ద్వారా చెప్తారు. డక్కలి వారు మాదిగల ఆత్మగౌరవాన్ని ఎత్తిపట్టి, బ్రహ్మణిజాన్ని నిరసించిన వారనత్వానికి వారధులు. కులవ్యవస్థ కారణంగా ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయ ప్రాతినిధ్యంలో

చాలా వెనుకబడి ఉన్నారు. వీళ్ళు సంచార జాతులు కావడం, సంఖ్యాపరంగా తక్కువగా ఉండడం కూడా మరొక కారణం. డక్కలివాళ్ళు సంప్రదాయకంగా గాడిద పాలను కూడా ఊర్లలో అమ్మే జీవనం చేస్తారు. డక్కలి వాళ్ళల్లో రెండు రకాల సమూహాలు ఉన్నాయి. 1) కిన్నెరను వాయించేవారు 2) పటం ద్వారా కథలను చెప్పేవారు. ఈ కులం నుండి వచ్చిన వ్యక్తులు ఆ కులంపై రచన, సాహిత్యాన్ని సృష్టించినట్టు దాఖలాలు లేవు. కానీ, యూనివర్శిటీ కేంద్రంలో పనిచేసిన కొందరు డక్క లేతరులు డక్కలివారు చెపిపన పటం కథను గ్రంథంస్తం చేశారు. జయధీర్ తిరుమలరావు "డక్కలి జాంబపురాణం" పేరుతో జానపద ప్రచురణ ఆధ్వర్యంలో 2011లో తెచ్చారు. డక్కలి జాంబపురాణం పుస్తకానికి జయధీర్ తిరుమలరావు, ఎ.కే. ప్రభాకర్, కె.పి.అశోక్‌కుమార్ వ్రాసిన ముందుమాటలతో జాంబపురాణం యొక్క గొప్ప తాత్వికతను వివరిస్తారు. ఈ పుస్తకం ఆవిష్కరణ పెద్ద ర్యాలీగా జరిగింది. పుస్తకాన్ని పల్లకిలో తీసుకెళ్ళి చేయడం మరో విశేషం.

ఈ పుస్తకం చాలామంది పాఠకులను ఆలోచింప జేయడమే కాకుండా, బ్రహ్మణిజాన్ని వ్యతిరేకించే సమాంతరంగా నిర్మాణం చేసిన శ్రామిక కులాల ఔన్నత్యాన్ని చాటి చెప్పింది. ఇది దళిత సంచార కులాల సాహిత్యానికి గొప్ప చేర్పు (కంట్రిబ్యూషన్). డక్కలి కులంలో పటం చెప్పిన, కిన్నెర వాయించిన వారి జీవితాలను గ్రంథస్తం చేయడం ద్వారానైనా డక్కలి జీవితం పౌర సమాజానికి తెలుస్తుంది. అయితే డక్కలి కులంలో ఇప్పుడిప్పుడే కొంత చదువుకుంటున్న వారిని ప్రోత్సహించి రచయితలుగా తయారు చేయడం ద్వారా దళిత సంచార సాహిత్యం మరింత ముందుకుపోయే అవకాశం ఉంది. ఈ రచయితలు ఒక Organic Intallectualsగా డక్కలి అస్థిత్వాన్ని వినిపించే అవకాశం ఉంది.

మాదిగలకు కళారూపాలను ప్రదర్శించే చిందు కులం వారు ఉన్నారు. చిందువారు డక్కలి కులం వారికంటే సామాజికంగా ఎక్కువ అనుకుంటారు. చిందుకులం వృత్తిపరంగా వివిధ కథలను, నాటకాలను మాదిగలకు మరియు మాదిగేతరులకు కథలను ప్రదర్శిస్తారు. వీరు కూడా సంచార జీవితం గడుపుతారు. చిందుకులం జీవితంపై చిందుకులం వారు రాశారు. చిందేతరులు కూడా రాశారు. ముందుగా చిందుకులంపై, చిందుల ఎల్లమ్మ జీవితాన్ని గ్రంథస్తం చేసిన వ్యక్తి కే.ముత్యం "నేను చిందుల ఎల్లమ్మను... చిందు భాగవతం ఆత్మకథ" అనే పేరుతో 2006లో దృష్టి ప్రచురణ ఆధ్వర్యంలో తీసుకొచ్చాడు. ఈ పుస్తకం చిందు ఎల్లమ్మ తన జీవితాన్ని, అనుభవాలను, పోరాటాన్ని చెబుతూ వుంటే కె.ముత్యం రికార్డ్ చేసి తర్వాత వ్రాత ప్రతిగా తీసుకొచ్చాడు. ఈ పుస్తకంలో చిందు ఎల్లమ్మ ప్రత్యేకంగా, పాఠకులతో మాట్లాడుతున్నట్లే రచన చేయబడింది. ఈ పుస్తకం కూడా చాలామంది పాఠకులకు చిందు కులంపై కొంత అవగాహన కల్గడానికి దోహదపడింది. ఇదే క్రమంలో చిందుఎల్లమ్మ చనిపోయిన తర్వాత "చిందుల ఎల్లమ్మ యాది: అన్ని కళారూపాలకు ముందు చిందు॥ (2006)లో దృష్టి మరియు సబ్బండ ప్రచురణ ఆధ్వర్యంలో డా॥ కే.ముత్యం, సబ్బండ వెంకన్న సంపాదకత్వంలో వచ్చింది. ఈ రెండు పుస్తకాలు చిందుల ఎల్లమ్మ జీవితాన్ని ప్రపంచానికి తెలియజేయడమే కాకుండా చిందుల కళారూపాల యొక్క ప్రాధాన్యతను నొక్కి చెప్పాయి. అయితే ఇంగ్లీష్‌లో సైమన్ చారీసీలీ, జంగం చిన్నయ్య, చిందుల ఎల్లమ్మ, చిందుల భాగవతంపై పరిశోధన వ్యాసాలు వ్రాసి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అకడమిక్ జనరల్స్‌లో ప్రచురించడం జరిగింది.

అయితే చిందుకులంలో పుట్టి, చిందు కులం జీవితం గూర్చి, చిందుకులం అస్థిత్వ నేపథ్యం నుండి చరిత్రను, సంస్కృతిని కుల నిర్మూలన దృక్పథాన్ని నిరంతరం తన రచనల ద్వారా ప్రయత్నం చేస్తున్న వ్యక్తి డా॥గడ్డం మోహనరావు. మోహనరావు డాక్టరేట్ ఉస్మానియా

యూనివర్శిటీ నుండి చిందుకులం కళాకారులపై పరిశోధన చేసి పొందారు. ఇప్పటి వరకు మోహనరావు ఏడు పుస్తకాలు రచన మరియు సంపాదకత్వం చేశారు. తాను రాసిన "కొంగవాలు కత్తి" (2017) తొలి చిందు నవల, అంతేకాకుండా దళిత సంచార కులాల నుండి రాసిన మొదటి నవల. ఈ నవలకు కేంద్ర యువ సాహిత్య పురస్కారం కూడా లభించింది. మోహన్‌రావు చిందు కళాకారుల జీవిత గాథలను మూడు పుస్తకాల రూపంలో ప్రచురించారు. చిందుల ఎల్లమ్మ కళా ప్రస్థానంపై "చిందుల ఎల్లమ్మ - చిందు యక్షగాన కళా ప్రస్థానం" పేరుతో (2013) "చిందుల హంస (2013) పేరుతో కళారత్న (హంస) అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య కళా ప్రస్థానం... "నేను చిందేస్తే" (2015) చిందు శ్యామ్ కళాకారుని జీవితాన్ని గ్రంథస్తం చేశారు. నాకు తెలిసి ఇలా ఉపకులాల కళాకారుల కేంద్రంగా జీవిత కథలను రచనల రూపంలో ప్రచురించడం మొదటి ప్రయత్నం. ఇది చాలా గొప్ప ప్రయత్నం. ఇలాంటి రచన మరే ఇతర దళిత సంచార కులాల నుండి రాలేదు, అయితే డక్కలి, మాస్టీ లాంటి కులాల కంటే చిందు కులంలో చదువుకున్నవారు, ఉద్యోగస్తులు కూడా ఉన్నారు. అందువలన పౌర సమాజంలో చిందుకులం వారికి కొంత వెసులుబాటు వున్నదని చెప్పవచ్చు. మోహనరావు, "చిందు ప్రచురణను" కూడా ప్రారంభించడం గొప్ప స్ఫూర్తినిచ్చే అంశం. గజవల్లి ఈశ్వర్ లాంటి పరిశోధకులు కూడా హైద్రాదాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చిందు కళారూపాలపై పరిశోధన చేయడం జరిగింది.

అయితే చిందు కులంలో పుట్టిన గడ్డం మచ్చయదాసు - వారి రచనల గురించి తెలుసుకోవాలి. మచ్చయదాసు గ్రామం జగ్గయ్యపల్లి, మం॥ మానకొండూరు, జిల్లా॥ కరీంనగర్‌లో నివసించారు. ఇతను కొండగట్టు శ్రీవీరాంజ నేయ స్వామి ఆలయంలో సుమారు 25 సంవత్సరాలు అర్చకుడిగా పనిచేశారు. ఈ క్రమంలో కొంత చదువు నేర్చుకున్నారు. ఈ చదువుతో అనేక రచనలు చేశారు. అతను చేసిన రచనలు వరుసగా ఇలా వున్నాయి. 1) కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి దండకములు, మంగళ హారతులు, భజన కీర్తనలు (ప్రథమ ముద్రణ - 1987) 2. చిందు జాంబవపురాణం (అముద్రితం) 3. రేణుకా స్వయం వరం (అముద్రితం) 4. రేణుకా విజయం (అముద్రితం) 5. భక్త ప్రహ్లాద (అముద్రితం) 6. గయోపాఖ్యానం (అముద్రితం) 7. ఇంద్రార్జున (అముద్రితం) మొదలగునవి. ఈ రచనలు చాలా కాలం పాటు ప్రచురణకు నోచుకోలేదు. ఎవరికి అందుబాటులో కూడా లేవు. అయితే గడ్డం మోహనరావు తన పరిశోధనలో భాగంగా వెలికితీసి తన సంపాదకత్వంలో మచ్చాయదాసు రాసిన "చిందు జాంబవ పురాణం" (2015) మంగళహారతులు, భజనకీర్తనలు (2015) "రేణుక ఎల్లమ్మ కథ" (2015) ను చిందు పబ్లికేషన్ ఆధ్వర్యంలో ప్రచురించారు. అంటే మచ్చయదాసు చిందు జాంభవ పురాణం రాయడం ద్వారా తాను తన కులానికి ఒక గొప్ప పనిచేశారు. ఆ స్ఫూర్తితో ఇప్పుడు యువ చిందు రచయితలు ముందుకు వస్తున్నారు. ఈ యువ చిందుకవులు వివిధ పత్రికలు మ్యాగజైన్స్‌లో చిందుకులంపై వ్యాసాలు వ్రాస్తున్నారు.

మాదిగ ఉపకులాల మహిళలపై వ్రాసిన కథలను జూపాక సుభద్ర, గోగు శ్యామల సంపాదకత్వంలో "నల్ల రేగటి సాలు" (2006) మైసమ్మ - సబ్బండ ప్రచురణ ఆధ్వర్యంలో వచ్చింది. అయితే ఇందులో మాదిగ ఉపకులాల మహిళలపై ఉపకులాలు మరియు మాదిగ సామాజిక వర్గం, ఇతరులు వ్రాసినవి వున్నాయి. అయితే ఈ కథల సంకలనంతో మాదిగ అనుబంధ కులాల జీవితాలను రచన రూపంలో తెచ్చారు. ఈ సంకలనం ఇటు దళిత సాహిత్యంలో అటు స్త్రీవాద సాహిత్యంలో గొప్ప కంట్రిబ్యూషన్ అని చెప్పవచ్చు.

షెడ్యూల్డ్ కులాల జాబితాలో సంచార కులంగా వున్న మరో కులం బుడగజంగం కులం. వీరు రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో బిసి జాబితాల్లో ఉన్నారు. తెలంగాణ

ప్రాంతంలో ఎస్సీ జాబితాలో ఉన్నారు. బుడగ జంగం కులం వీరశైవ మతం ప్రభావంతో ఆవిర్భవించిన కులం, వీళ్ళు శివుని ఆరాధిస్తారు. వీళ్ళు సంచార జాతులు. వీళ్ళు బుడగలు (గుమ్మిట్లు లేక జింకలు) వాయిస్తూ తందానం కథలు చెబుతారు. వీళ్ళు తాంబూరం వాయిస్తూ బాల నాగమ్మకథ, బుడ్డా వెంగళ్‌రెడ్డి కథ, గౌండ్ల, అల్లిరాణి కథ, బాలరాజు కథ మొదలైన శతాధిక కథల్ని చెబుతారు. ఒకరు ప్రధానంగా కథ చెబుతూ ఉండగా ఒకరు లేదా ఇద్దరు వంత పాడుతారు. స్త్రీ లేగాని, పురుషులే గాని, స్త్రీ పురుషులు కలిసి గాని కథా బృందంగా ఏర్పడుతారు. 1940 ప్రాంతంలో హైదరాబాద్‌లోని సైదాబాద్ కుర్మాగూడాలో తూర్పాటి శివయ్య గారు కుల పెద్దగా వుండి తర్వాత కాలంలో 1960 నుండి బుడగ జంగం కులసంఘం కార్యక్రమాలు ప్రారంభించి, జూన్ 1971 నాటికి సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు.

బుడగ జంగం వాణి మానపత్రికను 1984లో ప్రారంభించారు. తర్వాత కాలంలో బుడగ జంగం కులం అభివృద్ధికి అనేక వ్యాసాలు, పత్రికలో ప్రచురణలు వచ్చాయి. ఎన్.ఆర్.వెంకటేశం లాంటి మేధావులు బుడగ జంగం కులంలో ఉత్సాహంగా పనిచేస్తూ, చైతన్యంతో, ఉస్మానియా యూనివర్శిటీ బుడగ జంగాలు (భాషా సాహిత్య సాంస్కృతికాంశాలు పరిశీలన పేరుతో పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఎన్.ఆర్.వేంకటేశం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ తాను ఎన్నో రచనలు చేశారు. అవి ప్రచురణలుగా ప్రజల్లోకి వచ్చాయి. బుడగ జంగాల సమగ్ర సమాచారం కోసం ''బుడుగ జంగం దర్శిని'' 2002లో దివ్యదీప్తి ప్రచురణల ద్వారా బుడగజంగం కుల విజ్ఞాన పరిశోధనా వేదిక ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చింది.

మాదిగ ఉపకులాల్లో మరో సంచార కులం గోసంగి, వీరు జానపద కళలను వివిధ రూపాల్లో ప్రజల్లో చెబుతూ జీవనం కొనసాగిస్తారు. వీరు తమ జీవనోపాధికి తంబూరను, హార్మోనియం, తాళాలు, మద్దెల ఇంకా వివిధ నాటకాలకు కావల్సిన సామాగ్రిని వాడుతారు. తమ జానపద కళారూపాల్లో భాగంగా, రామాయణం, మహా భారతం, బొబ్బిలియుద్ధం, జగదేకవీరుని కథ, కాంబోజి రాజు కథ, బాలనాగమ్మ, ఆధునిక కాలంలో అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్, గాంధీ, నెహ్రూల బుర్ర కథలను చెప్పుకుంటూ జీవితాన్ని గడుపుతారు. గోసంగుల అభివృద్ధికోసం పనిచేస్తున్న వారిలో గనిశెట్టి రాములు ముఖ్యులు. వీరు పౌరసమాజంలో కనబడే రచనలు చేశారు. ఉదాహరణకు (1) చీకటి బ్రతుకుల్లో గోసంగీలు (2004) (2) గోసంగీలు ఎవరు? (2015) (3) ఎవరీ మహనీయులు ? (2018). గనిశెట్టి రాములు నిరంతరం గోసంగుల సంక్షేమంకై పోరాటం చేస్తున్నారు. అఈదే విధంగా గ్రంధం విజయలక్ష్మీ కూడా గోసంగులు జీవితం, భాషా సాహిత్యం, కళలపై పరిశోధన చేసి, రచనలు కూడా చేస్తున్నారు.

బవనీలు బ్రైండ్ల వారు పూర్తిగా సంచార కులం కాకపోయిన వీరు వివిధ వృత్తి పనుల మీద కొంతకాలం తమ నివాసం నుండి మిరాసి వున్న గ్రామాల్లో పర్యటిస్తారు. తెలంగాణలో వీరిని వృత్తిగాయకులుగా, బవనీలుగా పిలుస్తారు. వీరు ఎల్లమ్మ, మారమ్మ, మైసమ్మ, భవానీ, దుర్గ, కాళి మొదలైన పేర్లు కలిగిన శక్తిని ఆరాధించి ఆమెకు బృందగానం చేసి, ఆటలు, పాటలు పాడుతూ కాలం గుడుపుతారు. వీరు తమ వృత్తిలో భాగంగా జమిడిక (జమిళిక) వాడతారు. చింతల యాదయ్య బైండ్ల వారిపై పరిశోధన చేసి వివిధ వ్యాసాలు ప్రచురించారు. తాను ఎంఫిల్ కోసం 'జానపద విజ్ఞానంలో భవానీలు' - ఒక పరిశీలన అనే పేరుతో పరిశోధన చేసి, డిగ్రీ పొందడమే కాకుండా, తర్వాత కాలంలో ఈ గ్రంథానికి పుస్తకంగా 1990లో ముద్రించారు. సుల్క చందయ్య కులం వారు కూడా మాదిగ ఉపకులంగా కొనసాగుతున్నారు. వీరు జాంబవ పురాణాన్ని తాళపత్రాల ఆకులతో ఆధారంగా మౌళికంగా పఠనం చేస్తారు. ఈ

కులంపై పులికాండ సుబ్బాచారి పరిశోధన చేసి ''కొలనుపాక, సులక చందయ్యలు ఆది జాంబవ మహాపురాణము'' పేరుతో పుస్తకం రచించి ద్రావిడ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, 2008లో ప్రచురించారు.

మాదిగ మాస్టిలపై, మాదిగ దాసరీలపై ఎలాంటి పరిశోధన జరుగుతున్నట్లు మనకు తెలియడం లేదు. మాల అనుబంధ సంచార కులాలపై కూడా అనుకున్నంత పరిశోధన జరగడం లేదు. కొంతవరకు మాల పంబలపై ఘంట చక్రపాణి తన పి.హెచ్.డి. కోసం పంబల జీవితం - సంస్కృతిపై పరిశోధన చేసి ఇంగ్లీష్‌లో "Pambalas : The Vanisharing Dalit 2009లో అనేక ప్రచురణ ఆధ్వర్యంలో ప్రచురించారు. మాల దాసరీలపై మురళి మనోహర్ (హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ) పరిశోధన చేస్తున్నారు. మురళీ మనోహర్ ఇంగ్లీష్‌లో "Dalit Hindu Narratives" 2013లో Global Research Publications ఆధ్వర్యంలో ప్రచురించారు. గత 30 సంవత్సర కాలంలో మాదిగ అనుబంధ సంచార కులాలపై జరుగుతున్నంత పరిశోధన, ప్రచురించి మాట అనుబంధ సంచార కులాలపై జరగడం లేదు.

ముగింపు :

సాహిత్య రంగంలో దళిత సాహిత్యం విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది. దండోర ఉద్యమంతో 1994 నుండి మాదిగ సాహిత్యం అనేక ప్రశ్నలు దళిత సాహిత్యానికి వేసి, దళిత సాహిత్య తాత్వికతను పెంచింది. మాదిగ సాహిత్యం ప్రభావంతో, దళితుల జీవితాలు, కుల నిర్మూలన, బ్రాహ్మణ వ్యవస్థ ఆధిపత్యాన్ని సమాజంలో అట్టడుగు స్థాయివాళ్ళ అనుభవాల నుండి, జీవితాల నుండి అంచనా వేయవలసి ఉంది. కనుక దళిత సంచార కులాల జీవితం, పోరాటాల నుండి సాహిత్యాన్ని సృష్టించాలనే వాస్తవాన్ని గమనించాలి. ఇందుకు దళిత సాహిత్యకారులు, ముఖ్యంగా దళిత సంచార కులాల్లో చదువుకున్న వ్యక్తులు, సాహిత్యకారులు దళిత సంచార కులాల సాహిత్యోద్యమాన్ని నడపడంలో ముందుండాల్సిన అవసరం ఉంది.

ఆధార గ్రంథాలు :

1. తాళ్ళూరి లాబన్ బాబు (2014) ''దిగవారి చరిత'' విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, భాగం 2
2. తాళ్ళపల్లి మనోహర్ (సంపాదకులు, 2016) ''మాదిగల సంక్షిప్త చరిత్ర'' ప్రాగ్మా పబ్లికేషన్స్ హైద్రాబాద్.
3. డా॥కే. ముత్యం (సంపాదకుడు, 2006) ''నేను చిందుల ఎల్లమ్మను ....'' దృష్టి ప్రచురణలు, హైద్రాబాద్.
4. గడ్డం మోహన్‌రావు (2013) ''చిందుల ఎల్లమ్మ'' చిందు పబ్లికేషన్స్, హాజీపూర్.
5. ఎన్.ఆర్.వెంకటేశం (2000) ''బుడ్గ జంగం దర్శిని'' దివ్వదీప్తి ప్రచురణలు, హైద్రాబాద్.
6. జుపాక సుభద్ర, గోగు శ్యామల (సంపాదకులు, 2006) ''నల్లరేగటి సాల్లు'' మైసమ్మ - సబ్బండ ప్రచురణలు
7. జయధీర్ తిరుమల రావు (2011) ''డక్కలి జాంబపురాణం'' జానపద ప్రచరణలు హైద్రాబాద్
8. ఎల్లూరి శివారెడ్డి, జె చిన్నయ్య (సంపాదకులు, 2020) ''తెలంగాణ దళిత సాహిత్యం, సంస్కృతి కళారూపాలు'' తెలంగాణ సారస్వత పరిషత్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

NEP 2020 : భారతీయ విద్యా పరివర్తనలో ముందడుగు?

– డా॥. R.S.S. సైలో, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, , సిక్కిం యూనివర్సిటీ, గ్యాంగ్‌టక్, సిక్కిం, ఇండియా.

పోస్ట్-డాక్టోరల్ స్కాలర్ (డి.లిట్. ఇన్ ఎడ్యుకేషన్), సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం, సంబల్‌పూర్, ఒడిశా, ఇండియా.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) గత 36 సంవత్సరాల నుండి భారతదేశం యొక్క మొట్టమొదటి ముఖ్యమైన విద్యా సంస్కరణ. విద్యార్థులందరూ చీజ్రూ యొక్క బోధనాపరంగా వర్తించే సూత్రాల నుండి ప్రయోజనం పొందాలి. తక్కువ-ఆదాయ విద్యార్థులు కొత్త వ్యవస్థను ఉపయోగించడానికి తగిన శిక్షణ పొందకపోతే అనేక ప్రణాళికాబద్ధమైన మార్పుల నుండి ప్రయోజనం పొందలేరు. అకడమిక్ అచీవ్‌మెంట్ అనేది పిల్లల సామాజిక ఆర్థిక స్థితితో బలంగా ముడిపడి ఉంది, ఇది వారి తల్లిదండ్రుల విద్యాసాధన, వృత్తి మరియు కుటుంబ ఆదాయంగా నిర్వచించబడింది. తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెందిన విద్యార్థులు చిన్న వయస్సు నుండే వెనుకబడి ఉంటారు, వారు ఎప్పుడూ భూమిని తయారు చేయకుండా నిరోధిస్తారు.

భారతదేశం యొక్క ఉదారవాద విద్యా వ్యవస్థ చీజ్రూ వంటి అనేక అధ్యయన రంగాలను ఒకే పాఠ్యాంశంగా చేర్చింది. సాంప్రదాయ డిగ్రీలకు బదులుగా, విద్యార్థులు వివిధ కోర్సులు, క్రెడిట్ బ్యాంక్, అనేక ప్రవేశ పాయింట్లు మరియు నైపుణ్యం-ఆధారిత శిక్షణ నుండి ఎంచుకోవచ్చు. సంస్థాగత మరియు నిర్మాణాత్మక రిమైండర్‌లు తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెందిన విద్యార్థులను వారు ఉన్నత విద్యకు చెందినవారు కాదని ఒప్పించాయి. ఆంగ్ల నైపుణ్యాలు, నెట్‌వర్క్‌లు మరియు మెంటర్లు లేకపోవడం వల్ల దిగువ కులాల విద్యార్థులు క్యాంపస్ కార్యకలాపాల్లో పాల్గొనలేరు. థోరట్ కమిటీ ప్రకారం, అనేక విశ్వవిద్యాలయాలలో నివారణ కార్యక్రమాలు లేవు. యువకులందరూ ఈ వ్యూహం ప్రకారం వారు నేర్చుకోవడానికి, ఆలోచించడానికి మరియు విమర్శనాత్మకంగా మరియు సృజనాత్మకంగా ఎదగడానికి అవసరమైన వనరులకు ప్రాప్యతను కలిగి ఉంటారు. ఇది భారతీయ విద్యార్థులందరికీ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా, అత్యున్నత నాణ్యతతో కూడిన విద్యను పొందాలని ఆకాంక్షిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యం విద్యా వ్యవస్థ యొక్క పూర్తి పునఃమూల్యాంకనం అవసరం, అయినప్పటికీ ఈ క్రింది చర్యలు ఇప్పటికే ముందుకు సాగాయి. ఈ పేపర్‌లో, గ్లోబల్ ఎడ్యుకేషన్‌లో భారతీయ సమాజ పరివర్తనలో ఒక అడుగు ముందుకు వేయడంతో ఈ సవాళ్లను సంకల్పం మరియు శక్తితో ఎదుర్కోగల చీజ్రూ 2020 సామర్థ్యాన్ని నేను చర్చిస్తున్నాను.

కీవర్డ్‌లు : జాతీయ విద్యా విధానం (NEP), సొసైటీ పరివర్తన

NEP 2020 అనేది 1986 తర్వాత భారతదేశపు మొట్టమొదటి కొత్త విద్యా విధానం. దీనిని సాధించడానికి వేలాది మంది విద్యావేత్తలు, విధాన రూపకర్తలు మరియు కార్యకర్తల బృందం ఆరు సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా కృషి చేసింది. ప్రజాస్వామ్య ప్రయత్నానికి ధన్యవాదాలు, 2040 నాటికి, విద్యార్థులందరికీ, వారు ఎంత ధనవంతులు లేదా పేదవారు అనే తేడా లేకుండా, ప్రపంచ స్థాయి విద్యకు సమాన ప్రాప్తి లభిస్తుంది.

జాతీయ విద్యా విధానం (చీజ్రూ) విద్యను మార్చడానికి మరియు విద్యార్థుల ఫలితాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. జాతీయ విద్యా విధానం 2020 (NEP 2020) విద్య యొక్క లక్ష్యం తార్కిక ఆలోచన మరియు చర్య, కరుణ మరియు తాదాత్మ్యం, ధైర్యం

మరియు స్థితిస్థాపకత, శాస్త్రీయ స్వభావం మరియు సృజనాత్మక కల్పన, మరియు మంచి నైతిక మూలా ధారాలు మరియు విలువలను కలిగి ఉన్న అద్భుతమైన మానవులను తయారు చేయడమేనని ప్రకటించింది. సమాన, సమ్మిళిత మరియు బహుత్వ సమాజాన్ని నిర్మించడం ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం.

"అద్భుతమైన విద్య" నాణ్యత మరియు యాక్సెస్ రెండింటికి ప్రాధాన్యతనివ్వాలి. సాంప్రదాయ "కళలు", "విజ్ఞానం" మరియు "వాణిజ్యం" నుండి దూరంగా ఉన్న క్రమశిక్షణా విద్య, కంటెంట్-భారీ పాఠ్యాంశాల నుండి 21వ శతాబ్దపు నైపుణ్యాలు మరియు విచారణ-ఆధారిత ఆవిష్కరణకు ప్రాధాన్యతనిచ్చే విధానం యొక్క పుష్‌లో భాగంగా అవసరం. -ఆధారిత, చర్చ-ఆధారిత అభ్యాసం. నేటి విద్యా విధానం కంఠస్థం మరియు వాస్తవ జీవితంతో పెద్దగా సంబంధం లేని కంటెంట్-ఆధారిత పరీక్షలకు అధిక విలువను ఇస్తుంది.

NEP 2020 యొక్క కీలక సంస్కరణలు :

పాఠశాల విద్యలో :

2030 నాటికి, సెకండరీ విద్య ద్వారా ప్రీ-స్కూల్‌ను సార్వజనీనం చేయాలి. ఈ సమగ్ర కార్యక్రమం సామాజికంగా వెనుకబడిన యువత, ముఖ్యంగా బాలికల అవకాశాలను మెరుగుపరచడానికి కృషి చేస్తుంది. జాతీయ విధానంలోని ప్రతి నిబంధన సమగ్రమైన మరియు సమానమైన విద్యకు ఈ అంకితభావాన్ని కలిగి ఉంటుంది. 2025 నాటికి, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు తగిన విద్యా సౌకర్యాలు ఉండాలి, 2 కోట్ల మంది బడి బయట ఉన్న యువకులను తిరిగి తీసుకురావాలి. 10ం2ని 5+3+3+4గా మార్చినప్పుడు విద్యార్థుల విద్యా నైపుణ్యాలు మెరుగుపడతాయి. నేషనల్ మిషన్ ఆన్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసీ ప్రకారం, పాఠశాలలు 2025 నాటికి ప్రారంభ భాష మరియు అంకగణితంపై దృష్టి పెట్టాలి. మేధోపరంగా నిర్మించాలి. ఇంటర్న్‌షిప్‌లు మరియు వృత్తి విద్య ఆరవ తరగతి నుండి ప్రారంభమవుతాయి. ఐదవ తరగతి వరకు, ఆదర్శంగా ఎనిమిది వరకు, విద్యార్థులు తప్పనిసరిగా వారి మాతృ భాషలో బోధించబడాలి. 360-డిగ్రీల ప్రోగ్రెస్ కార్డ్‌ల ద్వారా విద్యార్థుల విజయాలు అభ్యాస ఫలితాలకు అనుసంధానించబడతాయి. 4 సంవత్సరాల డీ.జుఎ.

ఉపాధ్యాయ విద్య కోసం కొత్త జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ ద్వారా అవసరం.

3-నుండి 8 సంవత్సరాల వయస్సు గల వారు 3 సంవత్సరాల వయస్సులో మొదటి తరగతిని ప్రారంభిస్తారు, 6 కాదు. NEP మూడు మరియు పద్దెనిమిది సంవత్సరాల మధ్య వయస్సు వారికి పిల్లల విద్యా హక్కులను విస్తరిస్తుందిబీ ప్రీస్కూల్‌కు ప్రాప్యత లేకుండా తక్కువ-ఆదాయ పిల్లలలో ఎక్కువమందికి విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలకు ఇది చాలా కీలకమైనది.

సమానత్వం మరియు చేరిక బాలికలు, ట్రాన్స్ జెండర్లు, ప్రత్యేక అవసరాలు ఉన్నవారు, గ్రామీణ ప్రజలు, దళితులు మరియు మానవ అక్రమ రవాణా బాధితులు అందరూ SEDGలలో చేర్చబడ్డారు. అంగ వైకల్యం ఉన్న పిల్లలు పాఠశాలలో చదువుకోవడానికి మరియు విజయం సాధించడానికి అవసరమైన శ్రద్ధను అందుకోలేరు, ఎందుకంటే ఉపాధ్యాయులు వారి అవసరాలను తీర్చడానికి సిద్ధంగా లేరు లేదా అర్హత కలిగి లేరు. ఇది ప్రత్యేక విద్యలో బోధకులకు శిక్షణ ఇస్తుంది. ఫలితంగా, NEP "SEDG విద్యార్థులను చేర్చడానికి ఉద్దేశించిన విధానాలు మరియు పథకాలు బాలికలను లక్ష్యంగా చేసుకుంటాయని సిఫార్సు చేస్తోంది" ఎందుకంటే SEDGలలోని బాలికలు తప్పుకోవడం, నమోదు కావడం మరియు ఇతర పిల్లల కంటే తక్కువ నేర్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

నాణ్యత విస్తరించబడింది: ఫౌండేషన్ అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంపై జాతీయ మిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, కొత్త NEP ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో వారి పేలవమైన పనితీరును

దృష్టిలో ఉంచుకుని వారి ప్రారంభ అభివృద్ధి సమయంలో వారి కోసం స్థిరమైన పునాదిని నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. NEP ప్రారంభ B.Ed.లో మానసిక ఆరోగ్యం మరియు సామాజిక-భావోద్వేగ అభ్యాసంపై దృష్టి సారించడంతో సహా ఉపాధ్యాయ విద్యకు సంస్కరణలను కోరింది. కార్యక్రమం. మారుమూల ప్రాంతాలకు ఆప్టికల్ ఫైబర్‌లను విస్తరించే ప్రణాళికలు మరియు సార్వత్రిక డిజిటల్ యాక్సెస్ మరియు అక్షరాస్యత సాంకేతికతను పెంచే ఆవశ్యకతను గుర్తించాయి.



Source : In-text citation: (NEP 2020: SCHOOL EDUCATION | ECCE: Infrastructure, 2020)

మూలం : ఇన్-టెక్స్ట్ సైటేషన్: (NEP 2020: స్కూల్ ఎడ్యుకేషన్ ECCE: ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, 2020)

NEP 2020 1986 మరియు 2009లో దాని పూర్వీకుల వలె ప్రతిష్టాత్మకమైనది మరియు ప్రగతిశీలమైనది. యువత భారతదేశం యొక్క గొప్ప వనరు. దీన్ని సాధించడానికి, ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం మరియు తొందరపాటు అవసరం.



జాతీయ విద్యా విధానం, 2020. (n.d.). <Š•w¾¼ IAS. https://www.drishtiias.com/daily-updates/daily-news-analysis/national-education-policy-2020

సమ్మిళిత మరియు సమాన వ్యవస్థ కోసం వాదించినప్పటికీ టెక్స్ట్ విఫలమైంది. "లింగ సున్నితత్వం" అనే పదబంధాన్ని తరచుగా ఉపయోగించారు, కానీ నిర్మాణాత్మక మార్పు కాదు. భారతదేశంలో సమానత్వం యొక్క రాజ్యాంగ ఆలోచనలు పితృస్వామ్య సామాజిక మరియు రాజకీయ నిర్మాణాలకు విరుద్ధంగా ఉన్నాయి. కులాలు: NEP కులాల ప్రవేశాన్ని మరియు పాఠశాలల్లో నిలుపుదలని SDGలుగా ప్రోత్సహిస్తుంది, అయినప్పటికీ, కుల వివక్ష చేర్చబడలేదు. ఉపాధ్యాయుల తయారీ మరియు పాఠశాల పాఠ్యాంశాల నుండి కుల స్పృహ మరియు సామాజిక సోపానక్రమాలను తొలగించాలి. బాల్య విద్యలో లింగ శక్తి డైనమిక్స్‌పై సూచనలను పొందుపరచాలి, తద్వారా అబ్బాయిలు మరియు బాలికలు సమానత్వ వైఖరిని అభివృద్ధి చేస్తారు. మేము వివక్షతతో కూడిన "సామాజిక పద్ధతులు మరియు మరిన్ని"ని మార్చాలనుకుంటే, ఇది చాలా ముఖ్యమైనది.

భారతదేశంలో 1,522,346 పాఠశాలలు, 8,691,922 బోధకులు మరియు 260 మిలియన్ల మంది విద్యార్థులు ఉన్నారు, అందరికీ నాణ్యమైన విద్యను అందించడం

సవాలుగా ఉంది. పాలన మరియు నిర్వహణ క్లుప్తంగా మాత్రమే కవర్ చేయబడతాయి. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో సరిపడా సమాచార సేకరణ, పర్యవేక్షణ, జవాబుదారీతనం ప్రభుత్వ పెద్ద అడ్డంకులు. బలమైన పాలన లేనప్పుడు పైన పేర్కొన్న చర్యలు విఫలమవు తాయి.

బడ్జెట్, సిబ్బంది శిక్షణ, పాఠ్యాంశాలు మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలలకు రాజకీయ సంకల్పం అవసరం. చీజ్రా విద్యా వ్యయాన్ని GDPలో 4% నుండి 6%కి విస్తరిస్తుందని వాగ్దానం చేసింది, ఇది గతంలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేదు. ప్రైవేట్ రంగం దాని వనరులను సరిగ్గా నిర్వహించాలి.

NEP అమలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం NGOలు, ఫౌండేషన్‌లు, కంపెనీలు, ప్రైవేట్ పాఠశాలలు మరియు సంఘాలతో సహకరించాలని నేను సిఫార్సు చేస్తున్నానుబీ ప్రభుత్వ పాఠశాల ప్రవేశం మరియు నాణ్యతను మెరుగు పరచడానికి ప్రభుత్వం చీ+ాల సాంకేతికతతో సహా కొత్త పరిష్కారాలను ఉపయోగించాలి. సంక్షేమం ప్రతి ఒక్కరూ భారతదేశం యొక్క సమ్మిళిత, సమానమైన మరియు బలమైన విద్యా వ్యవస్థకు సహకరించాలి.

ఉన్నత విద్య :

NEP 2020 2035 నాటికి 50% GER మరియు అదనంగా 3.5 కోట్ల సీట్లను కోరుతుంది. అనువైన పాఠ్యాంశాలు, సృజనాత్మక సబ్జెక్ట్ కాంబినేషన్‌లు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో కూడిన మల్టీ డిసిప్లినరీ, సంపూర్ణవిద్యను ఈ విధానం పిలుస్తుంది. ఐఐటీలు, ఐఐఎంలు మోడల్‌గా ఉపయోగించ బడు తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ మరియు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను పునర్నిర్మించడం వల్ల విద్యార్థులు ధృవ పత్రాలను పొందారని మరియు క్రెడిట్‌లను బదిలీ చేయవచ్చని నిర్ధారిస్తుంది. మార్చే విధానం. HECI ఉన్నత విద్య కోసం టోన్ సెట్ చేస్తుంది, అయితే NSF పరిశోధన - ఆధారిత మనస్తత్వాన్ని ప్రోత్సహిస్తుంది మరియు పరిశోధన సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలకు అక్రిడిటేషన్ మరియు నియమాలు ఒకే విధంగా ఉంటాయి. ప్రతి కళాశాల డిగ్రీలు ఇవ్వగల స్వతంత్ర సంస్థగా ఉండాలని పాలసీ కోరుకుంటుంది. విద్యార్థులకు సహాయం చేయడం, ఓపెన్ మరియు దూరవిద్యను విస్తరించడం, ఉపా ధ్యాయులకు శిక్షణ ఇవ్వడం మరియు ప్రేరేపించడం మరియు భారతీయ భాషను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. విదేశీ యూనివర్శిటీలు భారత్‌లో క్యాంపస్‌లను ఏర్పాటు చేసుకోవచ్చని ఆ పత్రం చెబుతోంది. ఇది భారతదేశంలో విద్యావ్యవస్థను మరింత సమర్థవంతంగా మరియు పోటీతత్వాన్ని కలిగిస్తుంది.



ఇన్-టెక్స్ట్ Citation : (NEP 2020:హయ్యర్ ఎడ్యుకేషన్:ఇన్స్టిట్యూషనల్ రీస్ట్రక్చరింగ్ & కన్సాలిడేషన్, 2020)

In-text citation : (NEP 2020 : Higher Education | Institutional Restructuring & Consolidation, 2020)

సాధారణ విద్య :

చీజ్రా 2020 బాలికలు మరియు లింగమార్పిడి విద్యార్థులకు విద్యను అందించడంలో దేశం యొక్క సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి జెండర్ ఇన్‌క్లూజన్ ఫండ్ కోసం పిలుపునిచ్చింది. వెనుకబడిన వర్గాల కోసం

ప్రభుత్వం ప్రత్యేక విద్యా మండలాలతో గ్రామీణ, మారుమూల ప్రాంతాలను మారుస్తోంది. NETF టెక్నాలజీ పెట్టుబడి మరియు ఉపయోగం గురించి చర్చిస్తుంది. స్ట్రీమ్‌లైన్డ్ లెర్నింగ్, అసెస్‌మెంట్, ప్లానింగ్ మరియు అడ్మిన్. విద్య వ్యయాన్ని జిడిపిలో 6 శాతానికి పెంచేం దుకు కేంద్ర, రాష్ట్ర కేబినెట్‌లు కృషి చేస్తాయి. చీజ్రూ 2020ని సమీక్షించిన తర్వాత అంచనాలు? ఈ విధానం సహాయకరంగా ఉందా? లాజిక్? పని చేస్తున్నారా? అమలు, అంగీకారం మరియు వ్యాఖ్యానం సంస్థల విజయాన్ని నిర్ణయిస్తాయి. ఈ సంస్కరణలు అమలు చేయాలి.

NEP 2020లో నాలెడ్జ్-జాబ్ అసమతుల్యత: బోధించిన నైపుణ్యాలు మరియు అందుబాటులో ఉన్న ఉద్యోగాల మధ్య అసమతుల్యత ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, ఇది భారతీయ విద్యకు ఒక ముఖ్య మైన సవాలుగా మారింది. NEP 2020 దీన్ని తనిఖీ చేయలేదు ఎందుకంటే ఇది AI, సైబర్‌స్పేస్, నానోటెక్ మొదలైనవాటిలో, విద్యపై నిశ్శబ్దంగా ఉంది. చాలా ఖర్చుతో కూడుకున్నది. GDPలో 6% ఖర్చు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పన్ను-జీడీపీ నిష్పత్తి తక్కువగా ఉండటం మరియు జాతీయ ఖజానాపై పోటీ డిమాండ్ల దృష్ట్యా నిధుల సమీకరణ కష్టంగా ఉంటుంది. కోఆపరేటివ్ ఫెడరలిజం అవసరం: విద్య అనేది ఏకకాలిక సబ్జెక్ట్ కాబట్టి, సంస్కరణలను అమలు చేయడానికి కలిసి పనిచేయాలి. కేంద్రం అనేక ప్రతిష్టాత్మక పథకాలపై ఏకాభిప్రాయం సాధించాలి.

విద్యను సార్వత్రికీకరించండి: సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన పిల్లలకు 'ఇన్‌క్లూజన్ ఫండ్స్' అవసరం అలాగే, లాభదాయకతను నిరోధించడానికి లెక్కించబడని విద్యా విరామాలను నియంత్రించాలి.

డిజిటల్ విభజన: సాంకేతికతకు అసమాన యాక్సెస్ ఉన్నవారు మరియు లేనివారి మధ్య అంతరాన్ని పెంచుతుంది. సార్వత్రిక విద్య కోసం డిజిటల్ సాధనాల యాక్సెస్ అసమానతలను రాష్ట్రం పరిష్కరించాలి. ఇంటర్ మినిస్టీరియల్ కోర్డ్. విద్య, నైపుణ్యాలు మరియు కార్మిక మంత్రిత్వ శాఖలు వృత్తి శిక్షణను మెరుగు పరచడానికి దగ్గరగా పనిచేయాలి.

ముగింపు :

ఈ పేపర్ 2020 జాతీయ విద్యా విధానాన్ని చర్చిస్తుంది - దాని నేపథ్యం మరియు ముఖ్యమైన మార్పులు - చర్చించబడ్డాయి. కొత్త జాతీయ విద్యా విధానం (చీజ్రూ) 2020 విద్యా వ్యవస్థను సంపూర్ణంగా, అనువైనదిగా మరియు బహుళ-క్రమశిక్షణాగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పాలసీ విజయానికి అమలు కీలకం. ఇది దేశం యొక్క అభివృద్ధిని నిర్మించి మరియు బలోపేతం చేసే దీర్ఘకాల విద్యా సంస్కరణ. భారతదేశ విద్యా ల్యాండ్‌స్కేప్ కోసం రోడ్‌మ్యాప్ సాధించదగినదిగా అనిపించవచ్చు, కానీ దీనికి అమలు సవాళ్లు ఉన్నాయి. చీజ్రూ 2020 ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థతో భారత దేశాన్ని గ్లోబల్ నాలెడ్జ్ సూపర్ పవర్‌గా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

ప్రస్తావనలు :

1) సింగై, జ., కుమారస్వామి, T. R., & చంద్ర, A. (2020). భారతదేశంలో ఉన్నత విద్యను సంస్కరించడం: ఎక్సలెన్స్ సాధనలో. ఉన్నత విద్య పురోగతిపై అంతర్జాతీయ సమావేశం (HEAd'20). pp. 1209-1213, వాలెన్సియా, స్పెయిన్.

2) జగదీష్ కుమార్, వీ. (2020). జాతీయ విద్యా విధానం: భారతదేశంలో ఉన్నత విద్యను ఇది ఎలా ప్రభావితం చేస్తుంది? IETE సాంకేతిక సమీక్ష, 37:4, 327-328, DOI : 10.1080/02564602.2020.1806491.

3) కుమార్, కె., ప్రకాష్, ఎ., & సింగ్, కె. (2020). జాతీయ విద్యా విధానం 2020 భారతదేశంలోని భవిష్యత్తు తరాలను మార్చడానికి ఎలా లోడ్‌స్టార్‌గా ఉంటుంది. జర్నల్ ఆఫ్ పబ్లిక్ అఫైర్స్, వ2500.

4) గోవింద, ఆర్. (2020). చీజ్రా 2020: ఒక క్లిష్టమైన పరీక్ష. సామాజిక మార్పు, 50(4) పేజీలు. 603-607.

5) ఐతాల్, & Aithal, S. (2020). భారత జాతీయవిద్యా విధానం 2020లో దాని లక్ష్యాలను సాధించే దిశగా ఉన్నత విద్య యొక్క అమలు వ్యూహాలు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, టెక్నాలజీ, అండ్ సోషల్ సైన్సెస్ (IJMTS), 5(2), 283-325.

6) గోయెల్, M. M. (2020). కొత్త విద్యా విధానం 2020: ఉన్నత విద్యపై అవగాహన, పరిశోధన యొక్క వాయిస్, 9(2), 2277-7733.

7) PIB ముంబై. (29 జూలై 2020). జాతీయ విద్యా విధానం 2020 ప్రకటించబడింది, ఇక్కడ అందుబాటులో ఉంది: https://pib.gov.in/PressReleasePage.aspx?PRID=1642061

8) దాస్, ఎ. కె. (2020). భారతదేశంలో ఉన్నత విద్య యొక్క మారుతున్న దృక్కోణాలను అర్థం చేసుకోవడం. జర్నల్ ఆఫ్ సైంటోమెట్రిక్ రీసెర్చ్,9(2), జూజూ. 226-228.

9) బసంతియా, J. M. (2017). భారతదేశంలో మహిళా విద్య: ప్రస్తుత స్థితి, ఇటీవలి కార్యక్రమాలు మరియు భవిష్యత్తు అవకాశాలు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, 7(3), 314-317.

10) వోట్జెల్, జె., మద్గావ్కర్ ఎ., స్నీడర్ కె., మరియు ఇతరులు (2018). సమానత్వం యొక్క శక్తి: భారతదేశంలో మహిళల సమానత్వాన్ని అభివృద్ధి చేయడం, మెకిన్సే & కంపెనీ, ఇక్కడ అందుబాటులో ఉంది: https://www.mckinsey.com/featuredinsights/gender-equality/the-power-of-parity-advancingwomens-equality-in-india-2018#

11) ఛటర్జీ, U. (సెప్టెంబర్ 2020). ఇది దాదాపు 2021. చివరికి మేము బాలికా విద్యపై దృష్టి సారించే పాలసీని పొందగలమా? ఇక్కడ అందుబాటులో ఉంది: https://www.youthkiawaaz.com/2020/09/nationaleducation-policy-a-view-through-the-lens-of-female-education/

12) మీనన్, S. (2020). NEP 2020: కొన్ని శోధన ప్రశ్నలు. సామాజిక మార్పు, 50(4) పేజీలు. 599-602.

13) జాతీయ విద్యా విధానం 2020 భారత మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ. (2020) https://www.education.gov.in/sites/upload_files/mhrd/files/NEP_Final_English_0.pdf

14) తెలుగు జాతీయ విద్యావిధానం 2020 విద్యామంత్రిత్వశాఖ భారతప్రభుత్వం. (n.d.). Retrieved July 30, 2022, from https://www.education.gov.in/sites/upload_files/mhrd/files/nep/2020/TELUGU.pdf

15) NEP 2020: పాఠశాల విద్య జుజజజు: మౌలిక సదుపాయాలు. (2020, ఆగస్టు 6). ఎడ్యుకేషన్ వరల్డ్. https://www.educationworld.in/nep-2020-school-education-ecce-infrastructure/

16) National Education Policy, 2020. (n.d.). Drishti IAS. https://www.drishtiias.com/daily-updates/daily-news-analysis/national-education-policy-2020

17) NEP 2020: Higher Education | Institutional Restructuring and Consolidation. (2020, September 29). EducationWorld. https://www.educationworld.in/nep-2020-higher-education-institutional-restructuring-and-consolidation/

18) NEP2020: ఉన్నత విద్య | సంస్థాగత పునర్నిర్మాణం మరియు ఏకీకరణ. (2020, సెప్టెంబర్ 29). ఎడ్యుకేషన్ వరల్డ్. https://www.educationworld.in/nep-2020-higher-education-institutional-restructuring-and-consolidation/

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భవన నిర్మాణ రంగంలో ప్రీ - లాంచ్ ఆఫర్స్ (Pre-launch Offers) చట్ట సమ్మతమేనా?

- డా॥. పి.వి.కె.యస్. రామారెడ్డి, ఫ్యాకల్టీ, స్కూల్ ఆఫ్ లా, యూనివర్శిటీ, బెంగళూరు, కర్నాటక.

''రండి, మీకిదే మా ఆత్మీయ ఆహ్వానం. మేము నిర్మించబోయే ఆకాశహర్మ్యంలో మీ స్వంత ఇంటిని ఇప్పుడే రిజర్వు చేసుకోండి. ఆలశ్యం చేసిన ఆశాభంగం. పైగా ఇరవై శాతం తగ్గింపుతో ఇస్తున్నాము. మీ పేరుమీద ఇంటి స్థలంలో మీ వంతు భాగం తక్షణం రిజిష్టర్ చేయబడుతుంది. ఇంతకీ నిర్మాణం ఎక్కడ అంటారా? ఇంకెక్కడ మన భాగ్యనగరంలోనే.''

ఇదీ పత్రికా ప్రకటన యొక్క సారాంశం. ఈ ప్రకటన చదివిన ప్రతి సగటు జీవి అశపడకుండా ఎలా ఉంటాడు చెప్పండి. అప్పో, సొప్పో చేసి తన స్వంత ఇంటికల నెరవేర్చుకోవాలని ప్రతి వ్యక్తి తాపత్రయపడతాడు. అందులోనూ స్వంత ఇల్లు మన భాగ్యనగరంలోనే... ముందు ముందు మన పిల్లలకు కూడా ఉపయోగ పడుతుంది అన్న ఆలోచన సగటు మనిషిని నిలువ నీయదు. ఎందుకయినా మంచిది, కాస్త విషయ పరిజ్ఞానం ఉన్నవాళ్ళను సంప్రదిద్దాం అని ప్రయత్నిస్తే, ''మీదే ఆలశ్యం ఇప్పటికే చాలామంది తమ స్వంత ఇంటిని రిజర్వు చేసుకున్నారు. మీరూ త్వరపడండి'' అని సదరు విషయపరిజ్ఞానమున్న వ్యక్తి ఇచ్చే సలహా.

'వినదగు నెవ్వరు చెప్పిన, వినినంతనె వేగిరపడక వివరింపతగున్' అన్నది పెద్దలు చెప్పిన సూక్తి.

అందినకాడికి దండుకొని పలాయనం చిత్తగించడం అనేది తరచుగా బిల్డర్స్ చేస్తున్నపని. ఇలాంటి బిల్డర్లకు ముక్కుకు తాడువేయడం, తద్వారా ఇల్లుకొనేవాళ్ల హక్కులు, ప్రయోజనాలను కాపాడేఉద్దేశ్యంతోనే తీసుకు రాబడిన చట్టం - రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ చట్టం - 2016. భవననిర్మాణ రంగంలో పారదర్శకత పెంచడానికి కొన్ని కఠిన నిబంధనలను ఈ చట్టంలో పొందుపరచారు. కార్పెట్ ఏరియా ఆధారంగానే బిల్డర్ ఆశక్తి విలువ కట్టాలి. చట్టప్రకారం కార్పెట్ ఏరియాకు సరైన ఆస్తికి నిర్వచనం ఇవ్వడంతో బిల్డర్లు మోసం చేయడానికి వీల్లేకుండా పోయింది. గతంలో ప్లాట్‌లోని అన్ని భాగాలను కార్పెట్ ఏరియాగానే లెక్కించే వాళ్లు. దీనీకారణంగానే ధర భారీగా పెరిగిపోయేది. రెరా చట్టం వల్ల కొనుగోలు దారులపై ఇప్పుడా భారం భారీగా తగ్గిపోయింది.

ఇటీవలకాలంలో ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం 'బిల్డర్ - బయ్యర్' అగ్రిమెంటులో ఏదైనా అంశం పూర్తిగా బిల్డర్‌కు అనుకూలంగా ఉంటే, అంటే బయ్యర్ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వుంటే, బయ్యర్ దానిని అమలుచేయవలసిన అవసరం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఈ తీర్పు బిల్డర్ యొక్క ఆధిపత్యానికి చెంపపెట్టులాంటిది.

ఇల్లుకొనే ముందే ఇద్దరి మధ్య అన్నిరకాల ఒప్పందాలు కుదురుతాయి. ఒకవేళ ఆస్తి మనచేతికి అందిన తర్వాత అది ఒప్పందానికి అనుగుణంగా లేకపోతే, ప్రాజెక్ట్ నుంచి విత్‌డ్రాచేసుకొనే అవకాశం రెరా చట్టప్రకారం బయర్‌కు ఉంటుంది. పైగా ముందుగ చెల్లించిన మొత్తం అడ్వాన్స్‌ను తిరిగి చెల్లించాలి. వడ్డీకూడా డిమాండ్ చేయవచ్చు. నష్టపరిహారం కూడా పొందవచ్చు.

సేల్ అగ్రిమెంట్ సమయంలో బయ్యర్ నుంచి కొంత మొత్తాన్ని అడ్వాన్స్‌గా బిల్డర్ తీసుకొంటాడు. గతంలో దీనికి పరిమితి అంటూ ఏదీ లేదు. రెరా చట్టప్రకారం సంబంధిత ఆస్తి విలువలో పదిశాతం లోపు మాత్రమే

అడ్వాన్స్‌గా తీసుకోవలసి ఉంటుంది. ఏమైనా నిర్మాణ పరమైన లోపాలు ఉంటే వాటిని సరిచేసే బాధ్యత ఐదేళ్ళవరకు సదరు బిల్డర్‌పైన ఉంటుంది. లోపాలు సరిచేయడానికి అయ్యే ఖర్చు అంతా బిల్డర్‌పైనే ఉంటుంది. ఈ మేరకు రెరా చట్టంలోని సెక్షన్స్ అన్నీ సుస్పష్టంగా ఉన్నాయి. భవన నిర్మాణం విపరీతమైన జాప్యం అయితే, బయ్యర్ తన సొమ్మును వడ్డీతో సహా వెనక్కి తీసుకొనే అవకాశం కూడా ఈ రెరా చట్టం కల్పించింది.

అతి ముఖ్యమైన అంశం ఏమంటే బిల్డర్ భవన నిర్మాణం కోసం అవసరమైన లాండ్ సమకూర్చుకొన్న తర్వాత సంబంధిత శాఖల నుండి తగిన అనుమతులు పొందిన తర్వాత తన ప్రాజక్ట్‌ను రెర అధికారుల వద్ద రిజిష్టర్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. తదనంతరమే ప్రాజక్టుకు సంబంధించిన వ్యాపార ప్రకటనలు ఇవ్వవలసి ఉంటుంది. ప్రతి వ్యాపార ప్రకటనలోనూ తాను పొందిన రిజిష్టరు నెంబరును విధిగా తెలియజేయవలసి వుంటుంది. బయ్యర్ యొక్క ప్రయోజనాలు కాపాడటం కోసం, బిల్డర్ చేతిలో మోసపోకుండా ఉండటం కోసమే ఈ తతంగమంతా.

'ఆలు లేదు చూలు లేదు, కొడుకు పేరు సోమలింగం' అన్నట్లు ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా, ఎటువంటి అనుమతులు పొందకుండా, ఏదో ఖాళీ స్థలం చూపించి, భారీ డిస్కౌంటు ఇస్తాం అని మభ్యపెట్టి డబ్బులు గుంజడం ముమ్మాటికీ చట్టవ్యతిరేకమైన చర్య. ఈ రకమైన 'ప్రీ-లాంచ్ ఆఫర్స్'లో డబ్బులు పోగొట్టుకుంటున్నవారు గ్రామీణ ప్రజలు. మహానగరంలో స్వంత ఇల్లు అన్న ఆలోచన వారిని ఇంకేదీ ఆలోచింపనివ్వదు. ఆషాడభూతిని మించిన రియల్ఎస్టేట్ ఏజంట్స్ ఎక్కువుగా గ్రామీణ ప్రాంతాలనే ఎంచుకుంటారు. తస్మాత్ జాగ్రత్త.

'దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగాయన్న' చందంగా రెరా అధికారులు 'ప్రీ-లాంచ్ ఆఫర్స్' చట్ట విరుద్ధమని, 'ప్రీ-లాంచ్ ఆఫర్స్' పేరుతో డబ్బులు వసూసుచేసే బిల్డర్స్ మరియు వారి ఏజంట్స్ మీద కఠినమైన చర్యలు ఉంటాయని కంటి తుడుపు ప్రకటనలు చేస్తున్నారు. 'గుడిని మింగేవాడికి, గుడిలో లింగం ఒత లెక్కా?' అందిన కాడికి దొరకబుచ్చుకుని, పలాయనం చిత్తగించేవాడిని ఎలా నివారించగలం. 'మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవాడు ఉంటాడు'. ఇంకా బాధాకరమైన అంశం ఏమంటే 'విషయ పరిజ్ఞానం' వున్నవాళ్ళుకూడా బయర్స్‌ను తప్పుదోవ పట్టించడం. 'ఉత్తర చూసి ఎత్తర గంప' అన్నట్లుగా అన్నీ గమనించుకొన్నాకే, స్వంత ఇంటి ఆలోచనకు శ్రీకారం చుట్టాలి. మీరూ అవుననే అంటారనుకొంటా.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గోండుల సంప్రదాయ వృత్తి గాయకులు, సంగీత విద్వాంసులు పర్ధాన్ గిరిజనులు

– డా॥. సకినాల శోలు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

గిరిజనులు పరిచయం :

మానవ మహాప్రయాణం ప్రపంచ వ్యాప్తంగా ఎలా జరిగిందో తెలుసుకోవడానికి మూలాధారం గిరిజన తెగలే. దక్షిణ ఆఫ్రికా ఖండంలో మొదలైందని చెప్పబడుతున్న మానవ ఆవిర్భావం దక్షిణ భారతదేశం మీదుగా కొన సాగిందని ఒక వాదన ఉంది. పాత రాతి యుగ0లో దక్షిణ భారతదేశంలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో ఆదివాసీలు జట్లుగా విడిపోయి వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డారు. వీరు జంతువులను వేటాడి, అడవిలో దొరికే పండ్లు, వేర్లు, దుంపలు సేకరించి తినేవారు. దక్కను పీఠభూమిలో బయల్పడిన రాతి పనిముట్ల ఆధారంగా వీరి విస్తరణ గురించి తెలుస్తుంది. మానవ పరిణామంలో గిరిజనులు, జానపదులు, నాగరికులు అనే మూడు దశలు కనిపిస్తాయి. ఆదిమానవుడు ఆటవిక జీవనాన్ని కొనసాగిస్తూ కొండగుహల్లో, చెట్టుతొర్రల్లో నివసించేవారు. అడవి మృగాలమధ్య నివసిస్తూ, వాటిని చంపి తింటూ జీవనం సాగించే మానవుడు క్రమంగా ఒక చోట స్థిరనివాసం ఏర్పరచుకొని, పంటలను పండిస్తూ, నలుగురితో కలిసి మెలిసి జీవనం సాగిస్తూ 'జాన పదుడు'గా పిలువబడ్డాడు. సాంఘికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి సాధించి, నాగరికతను ఏర్పరచుకొని నాగరికుడనిపించుకున్నాడు. అందుకనే గిరిజన ప్రజలు మన భారతదేశ సామాజిక జీవన విధానంలో ఒక అంతర్గత భాగం, గొప్ప సాంస్కృతిక వారసత్వం, మన జాతీయ సంస్కృతిగా పిలువబడే సంక్లిష్టమైన సమ్మేళనానికి తోడ్పడడంలో గిరిజనులు కీలకపాత్ర పోషించారు. గిరిజనులు, సంస్కృతీ సంప్రదాయాలు విడదీయరానివి, ఒకే నాణేనికి రెండు వైపులా ఉండే గుర్తుల్లా పరిగణించ బడతాయి. ఒకటి లేకుండా మరొకటి ఉండదు. అందుకనే వారిదైన సాంస్కృతిక అంశాల ఆవిష్కరించు కొని, అవి ప్రకృతి ప్రసాదాలుగా భావించుకొని జీవనం సాగిస్తున్న అత్యంత విశేషమైన యంత్రాంగం గిరిజనుల జీవనం. గిరిజనుల జీవితం సంస్కృతి, స్వభావం, భావాలు, వైఖరులు, మర్యాదలతో పాటు భౌతిక వస్తువులకు ఇచ్చే ముఖ్యమైన రూపాల్లో ప్రకృతి, సహజమైన అలాగే అతీంద్రియ శక్తులతో క్రమాన్ని, సమతుల్యతను నిర్వహిస్తూ కొనసాగుతుంది. సరళంగా నిర్వచిస్తే సాంస్కృతిక వారసత్వం అనేది గిరిజనుల జీవితానికి అర్థం, పదార్థాన్ని అందించే విలువలు, నిబంధనలు, సాంస్కృతిక సంప్రదాయం, నమ్మకాలు, జ్ఞానం, కార్యకలాపాల పరిధిలో సృష్టించుకున్న, నిర్వహించుకుంటున్న తరతరాల వారసత్వ సాంస్కృతిక సంపద అని చెప్పవచ్చు. గిరిజనులు లేదా తెగ అనే పదాలకు అర్థాలను గమనిస్తే ఈ క్రింది విధంగా ఉన్నాయి.

గిరిజనులు అనే పద0లో గిరి అంటే కొండ అని జనులు అంటే ప్రజలు అని భావం. అనగా కొండ ప్రాంతాలలో నివసించేవారు అని అర్థం. ఉత్తర భారతీయ భాషల్లో గిరిజనులను ఆదివాసులని అంటారు. ఆదివాసులంటే మొదటినుండి భూమిపై నివాసమున్న వారు అని, నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్నవారిని ''గిరిజనులు''గా భారత రాజ్యాంగం గుర్తించింది. ఆంగ్లంలో గిరిజనులకు సమానార్థకం 'TRIBE'. ఈ పదం TRIBUS అనే లాటిన్

పదం నుండి ఏర్పడి0ది. ఈ పదాన్ని మొదట రోమన్లు క్రీ.పూ 241 సంవత్సరంలో వాడారు. 'TRIBE' అనే పదం బైబిలులో "గోత్రం" అనే అర్థ0లో ప్రయోగించబడింది. గోత్రం అంటే వంశం, పేరు, అడవి, కొండ అని శబ్దరత్నాకరములోని అర్థాలు. గిరిజనులకు పర్యాయ0గా ఆటవికులు, నిషాదులు, అనాగరికులు అని వ్యవహరిస్తున్నారు. ప్రకృతిలో దొరికే ఆహారాన్ని సేకరించి మానవులు చిన్నచిన్న గుంపులుగా ఏర్పడతారు. ఈ గుంపు వ్యవస్థీకృతమైనప్పుడు ఒక తెగ లేక గణంగా ఏర్పడుతుంది. ఆదిమ తెగల జీవితాల గురించి కొంత వరకు అవగాహన చేసుకోవడానికి చారిత్రక సమాచార0 ఉపయోగపడుతు0ది. ప్రాచీన ఆచారాలను, సాంప్రదాయాలను, సంస్కృతినీ వీడకుండా కొండల్లో కోనల్లో వారిదైన నాగరిక ప్రపంచంలో జీవిస్తున్న తెగలను గిరిజనులు అని అంటారు.

తెలుగు ప్రాంతాల్లోని పర్ధాన్ గిరిజనులు :

పర్ధాన్ గిరిజనులు అంటే ఎవరు? ఎక్కడిను0డి వచ్చారు? ఆవిర్భావం? వీరికి స0బంధించిన జన్మస్థలం ఏది? అనే విషయాలగుర0చి పరిశీలిస్తే సుదీర్ఘమైన చారిత్రక నేపథ్యం కనిపిస్తుంది. పర్ధాన్ అనే పదానికి పర్యాయపదాలుగా పర్ధాన్, ప్రధాన్, పాటారి, పటాడియన్ అనే నాలుగు రకాల పేర్లున్నాయి. ప్రధాన్ గిరిజనులను ప్రస్తుత0 ప్రధాన్ లేదా పర్ధాన్ అను పేర్లు వాడుకలో ఉన్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దాదాపు 35 గిరిజన తెగల్లో పర్ధాన్ గిరిజన తెగ ఒకటి. భారతదేశంలోని గిరిజనులు ఏయే జాతులనుండి ఆవిర్భవించారు, ఏయే ప్రా0తానికి చె0దినవారు, ఏయే జాతులతో సామ్యాన్ని కలిగి ఉన్నారో చెప్పడం కొంచం కష్టమైనదిగా అనిపిస్తుంది. శాస్త్రీయ పద్ధతులలో భారతదేశ0లో మానవమితి (Anthropometry), ఇతర పద్ధతుల ద్వారా జాతి వర్గీకరణ చేశారు. సర్ హెర్బర్ట్ హోప్ రిస్లే (Sir Herbert Hope Risley) మహాశయుడు 1891 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం పరిశోధించి భారతదేశ జనాభాను ఏడు వర్గాలుగా విభజి0చాడు. రిస్లే వర్గీకరణ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లోని గిరిజనులు సైథో ద్రవిడియన్లు, ఆర్యో ద్రవిడియన్లు, ద్రవిడియన్ వర్గానికి చెందినవారిగా చెప్పబబడినది. సైథో ద్రవిడియన్లు మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, కూర్గ్ పర్వతలోయల్లో నివసించే వారుగా, వీరు సైథియన్, ద్రవిడియనుల కలయికవల్ల ఏర్పడిన జాతిగా రిస్లే వర్గీకరించారు. మధ్యప్రదేశ్ ప్రాంతం నుండి తెలుగు రాష్ట్రాలకు పర్ధాన్, గోండులు, ఆ0ధ్, మథురా, లంబాడ మొదలగు ఇతర తెగలు వలస వచ్చారని పేర్కొన్నారు.

పూర్వ పరిశోధనల్లో పర్ధాన్ల మూలాలను గమనిస్తే పరధాన్ లేదా ప్రధాన్ అంటే ప్రధానమంత్రిగా పేర్కొన బడింది. సంస్కృత భాషలో ప్రధాన్ అనే పదానికి అర్థం అన్నింటికంటే, అందరికంటే గొప్పది లేదా సుప్రీం, సుపీరియర్ అని, సంస్కృత పదం ప్రధాన్ యొక్క సాధారణ ఉపయోగం, సరైన ఉచ్చారణలో వచ్చిన ఇబ్బంది కారణంగా, (ప్రధాన్ అంటే ప్రిన్సిపాల్ లేదా చీఫ్) దీనిని 'పర్ధాన్ లేదా పరధాన్' గా ఉచ్చరించి అదే ఉచ్చారణ ప్రస్తుతం కూడా కొనసాగుతున్నట్లుగా చెప్పబడినది. పర్ధాన్లను అనేక రకాల పేర్లతో పిలుస్తారు. పర్ధాన్లకు గోండి పదం పటాడి అంటే పాటకారి, గాయకుడు అని అర్థం. గోండ్ రాజుల యొక్క వీరోచిత గతాన్ని తన పాటలు, ఇతిహాసాలలో భద్రపరచి సందర్భానుసారంగా గాత్ర రూపంలో వ్యక్తపరచేవారిగా చెప్పబడ్డారు. ఇంకా లోతుగా పరిశీలిస్తే పర్ధాన్లకు మరొక గోండి పదం పనా. పనా పదం యొక్క మూలం 'పహూనా' అంటే తెలుగులో సందర్శకుడు అని అర్థం. 'పర్' అంటే ఇతర ప్రజల నుండి 'ధన్' ఆహారాన్ని బహుమతిగా పొందువారని ఇలా వివిధ నామౌచిత్యాలను కలిగిఉన్నారు. అయితే పర్ధాన్లు తమ పేరును ఒక కులంగా చెప్పుకుంటారు. పర్ధాన్ పేరు పలాల్ అనే పదం 'పాలా' అనే పదం నుండి వచ్చిందని 'తెలివైన', 'కీర్తిపరులు' అని అర్థంగా చెప్పుకుంటారు. అందుకనే గోండు పాలకుల సలహాదారులుగా, పరిపాలనా

అధిపతులుగా కూడా బాధ్యతలు నిర్వహించారు. తరువాత మంత్రగాళ్ళు, ఆశ్రిత కవులుగా సేవలం దించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ 2018-19 వార్షిక నివేదికలో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలబాద్, ఆసిఫా బాద్, కొమరంభీం, మంచిర్యాల జిల్లాలలో, ఇతర ప్రాంతాల్లో సుమారుగా 24,823 లక్షల పర్ధాన్ జనాభా ఉన్నట్లుగా పేర్కొనబడింది.

పర్ధాన్లు మరాఠి, గోండి, హిందీ, తెలుగు ఇతర స్థానిక భాషాలను మాట్లాడుతారు. పర్ధాన్ తెగ చారిత్రక నేపథాన్ని లోతుగా గమనిస్తే ఆర్యుల ఆవిర్భావానికి లేదా ప్రవేశానికి ముందు, ఈ భూమిపై నివసించే గిరిజన సమూహాలను ఆర్యులు కానివారు లేదా అనార్యులుగా పిలిచేవారు. ఇక్కడ నివాసం ఉండాలనే లక్ష్యంతో ఆర్యులు ఆర్యయేతర ఆస్తులపై తీవ్రంగా దాడి చేసి వాటిని తమ ఉనికి కోసం స్వాధీనం చేసుకున్నారు. నాన్ ఆర్యులుగా పిలువబడిన వారు ప్రధానంగా ఆదివాసులు లేదా గిరిజనులుగా పిలువబడ్డారు. ఎన్నో గిరిజన సమూహాల భూభాగాలను ఆక్రమించుకున్న ఆర్యులు ఆనాటి రాజ్ గోండుల సామ్రాజ్యాన్ని మాత్రం ఆక్రమించు కోలేకపోయారు. గోండు తెగలోని ఇతర ఉప గిరిజన సమూహాలైన పర్ధాన్లు, దలావే, మొకాషి మొదలైన వారు తమ రక్తంలో, మెదడులో ధైర్యసాహసాలు కలిగి ఉండి, తమ భుజాలపై అనధికారాన్ని, ఆక్రమణలను అంతం చేయడానికి పోరాడేవారుగా ఎన్నడూ బానిసత్వానికి లొంగిపోయే మనస్తత్వాన్ని చూపనివారుగా చరిత్ర చెబుతుంది.

గోండులలో మూడు రెండు ఉప తెగలున్నాయి. వాటిల్లో మొదటిది పర్ధాన్, రెండవది తోటి తెగ. అయితే పర్ధాన్లే గోండుల రాజ్యపాలనలో ప్రధాన మంత్రులుగా, పూజారులుగా, ఆస్థాన సంగీత విద్వాంసులుగా, గోండుల వంశ చరిత్రను పాడే గాయకులుగా, ఇతర ముఖ్యమైన పదవులలో ఉండేవారు. ఒక వేళ ఆర్యులతో పోరాటం చేయవల్సి వస్తే తమ చివరి రక్తపు బొట్టును కూడా చిందించి పోరాడాలని నిర్ణయించిన ధైర్యశాలులు, వ్యూహకర్తలు, ఆలోచనాపరులుగా పని చేశారని అంటారు. ఆనాటి నుండి మధ్య భారతదేశంలో సాంప్రదాయకంగా గోండు పాలకులకు వృత్తిగాయకులుగా, పూజారులుగా పనిచేస్తూ వచ్చారు. గోండులు పాలకులుగా లేనప్పటికీ నేటి వరకు వారికి గోండులతో బలమైన సంబంధాలు ఇప్పటికీ కొనసాగుతూ ఉన్నాయి. మధ్య భారతదేశం నుండి, మహారాష్ట్ర సరిహద్దున, దక్షిణ భారతదేశ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు వందల సంవత్సరాల క్రితమే గోండు గిరిజనులతోపాటుగా వలసలువచ్చి అడవుల్లో, అడవికి సమీప మైదాన ప్రాంతాల్లో స్థిరనివాసాలు ఏర్పరచుకున్నారు తెలుగు రాష్ట్రాల్లో గమనిస్తే ప్రధాన్ గిరిజనులు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఆదిలాబాద్, కొమరం భీం, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో నివసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన పట్టణాలు తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాలో ఒకటి, రెండు వలస కుటుంబాలు నివసిస్తున్నారు. అయితే పర్ధాన్ తెగను గోండుల వారసత్వ కళాకారులుగా, గోండు రాజుల చరిత్రను, వీరుల గాథలను, గిరిజన దేవతల కథలు మొదలైనవి పాడి జీవనోపాధి పొందుతున్న సంప్రదాయ ఆశ్రిత వృత్తి కళాకారులుగా సామాజిక హోదా కలిగి ఉన్నారు. కొన్ని గ్రంథాల్లో పర్ధాన్ తెగకు స్వంత గుర్తింపు, అస్తిత్వం అంటూ ఏది లేదని, గోండి తెగ ఉనికినే తమ ఉనికిగా భావిస్తూ ముందుకు సాగుతున్న తెగ అనీ, ఈ తెగలో ఎవరిని కదిలించినా, తమ గురించి అడిగినా గోండుల ఆచారాలు, సంప్రదాయలు మొదలైనవి ఎన్నో తాము పాటిస్తామని చెబుతుంటారని పేర్కొనడమైనది. అదేవిధంగా వీరు మధ్యప్రదేశ్ లో తమను తాము రాజ పుత్రుల వారసులుగా, రాజపుత్ర రాజులుగా చెప్పు కుంటారు. గోండులకి వీరు పటోడిలు అంటే వారసత్వ పాటగాళ్ళు అని అర్థం. గోండుల వీర గాథలను,

కర్మకాండలు, వివాహాలు, పండుగలు, ఉత్సవాలలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నది ప్రధానమైన సంప్రదాయంగా, వృత్తిగా పేర్కొనడమైనది.

గోండుల సంప్రదాయ వృత్తి గాయకులు, సంగీత విద్వాంసులుగా పర్ధాన్లు :

సంగీతం, గానం జీవరాశి మానసిక స్థితిని ఉత్తేజ పరచడానికి లేదా ప్రశాంతంగా మార్చడానికి ఒక విలక్షణ మైన ప్రక్రియ. మానవ జీవితంలో అనుభవించే వివిధ రకాల భావోద్వేగాలను అనుభూతి చెందడానికి మానసికంగా అనుమతిస్తుంది. ఒక ప్రాంతం లేదా జాతి సంస్కృతి, సాంఘిక నిర్మాణాన్ని బట్టి గానం, సంగీతం, రాగాలుంటాయి. గిరిజన సంగీతం లేదా జానపద సంగీతంలో ఒక నిర్ధిష్టమైన సాహిత్యపరంగా, ఎవరిచేత రచించబడిన రాగమనే నిబద్ధత ఉండదు. గిరిజనుల రాగాలు, సంగీత మాధుర్యం అనంతమైనది. పాడేవారిని బట్టి, స్థానాన్ని బట్టి కథనంలో, రాగంలో, సంగీతంలో మార్పులు ఉంటాయి. శాస్త్రీయ సంగీతం వలె ఒక నిబద్ధత, నియమాలు కనిపించవు. ఎందుకంటే గిరిజనుల జీవన వృక్షానికి అల్లుకపోయిన రాగమాలికల సమ్మేళనం గిరిజనుల గానం, సంగీతం అందుకే దీనిని స్వయంభువు అని అంటారు. గిరిజనుల ప్రత్యేక సంప్రదాయం, సంస్కృతి, వృత్తి, సామాజిక నిర్మాణంలో ఒక ముఖ్యమైన సామాజిక గుర్తింపును కలిగిన వర్గంలా కనిపిస్తారు కాబట్టి వారిదైన జీవన శైలి, సుఖదుఃఖాల సంగమం వీరి గాత్రంలో కనిపిస్తుంది.

గోండు తెగలో ఉప తెగగా, సోదరులుగా పిలువ బడుతున్న పర్ధాన్లు ప్రత్యేక సంప్రదాయం, సంస్కృతి, వృత్తి, సామాజిక నిర్మాణంలో ఒక ముఖ్యమైన సామాజిక గుర్తింపును కలిగి ఉన్నారు. వీరు కేవలం గోండులకు సంబంధించిన కార్యాలలో మాత్రమే కథాగానాలు, భారతం కథలు, వంశ చరిత్రలను పాడుతారు. ఆశ్రిత కులాలకు చెందిన కళాకారుల సంప్రదాయం కనిపించినా వీరు తమను ఆశ్రిత తెగగా పిలవడాన్ని అయిష్టంగా భావిస్తున్నారు. అందుకు కారణం పర్ధాన్లు గాయకులుగా, సంగీత విద్వాంసులుగా, పూజారులుగా కొనసాగుతుండటానికి ఒక ప్రాచీన నేపథ్యం ఈ విధంగా ఉందిబీ పర్ధాన్ల జననం ఒక ప్రత్యేకమైనదిగా, దైవానుగ్రహంతో వరిపాలం గట్టుపైన పుట్టిన అంశగా, పరమశివుడి సృష్టించిన ప్రభు నిరంజనుడి సంతానమైన హీరా, సుఖలలో పెద్దవాడైన హీరా బిడ్డలుగా చెప్పుకుంటారు. ఇంకొక నేపథ్యాన్ని గమనిస్తేబీ ఒక రోజు ఏడుగురు గోండు సోదరులు వారి దేవుళ్లను పూజిస్తూ ఉండగా వారిలో అందరికంటే చిన్నవాడు ఒక తీగ, కర్రముక్కతో సంగీత వాయిద్యాన్ని తయారుచేసుకొని దానిపై సంగీతాన్ని వాయించాడు, అది విని వారి దేవుడు సంతోషిస్తాడు, అప్పటి నుండి ఆ తరువాతి వారసులు కూడా గాత్రం, సంగీతాన్ని వాయించడం కొనసాగిస్తున్నారు వారే పర్ధాన్లుగా పిలువబడుతున్నారని అంటారు. జననాలు, వివాహాలు, అంత్యక్రియలు, పండుగలు, ఉత్సవాలు జరుగునప్పుడు అద్భుతమైన జ్ఞాపకశక్తితో రాత్రి దాదాపు ఎనిమిది గంటలు ఏకధాటిగా పురాణాలు, వంశావళిని, పాటలను పాడుతారు.

గోండు, పర్ధాన్ల గోత్రాలు, దేవతల పేర్లు, ఇంటి దేవుళ్లు ఒకేవిధంగా ఉంటాయి. గోత్ర వ్యవస్థ ఒకే విధంగా ఉన్నా పర్ధాన్ తెగ వారికి గోండు తెగ వారికి వివాహ సంబంధాలు ఉండవు, కాని విందు పొత్తు ఉంటుంది, కృతజ్ఞతతో ఉంటారు. గోండులు రాజులుగా ఉన్నప్పటి నుండి వస్తున్న ఈ సంప్రదాయ గాయక వృత్తి ఇప్పటికీ కొనసాగుతుండటం అంటే గోండులు పాలకులుగా లేనప్పటికీ నేటికీ గోండులతో బలమైన సంబంధాలు ఉన్నాయన్నది స్పష్టమౌతుంది. వారు సాంప్రదాయ పూజ లేదా ఆచార, వివాహ విధులు, పండుగలలో వారి గిరిజన దేవతలను ఆరాధించడంలో నిమగ్నమై ఉన్నారు. కాలగమణంలో హిందూ దేవతారాధనా విధానాలు, ఆధ్యాత్మిక శ్లోకాలు, సాంప్రదాయ పురాణాలను పఠించడం, పాటించడం నేర్చుకున్నారు. పర్ధాన్లు మాట్లాడునది

మరారి అయినా, కథాగానం గోండి భాషలోనే ఉంటుంది. ఈ విధంగా ఆనాటి నుండి శతాబ్దాలుగా విభిన్నమైన సంప్రదాయ వృత్తి, సాంస్కృతిక లక్షణాల వారసత్వాన్ని పాటిస్తూ ఇప్పటికీ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గోండుల సంస్కృతీ పరమైన వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, సంప్రదాయంగా తమ పూర్వీకుల నుండి లేదా పెద్దల నుండి వస్తున్న గాత్రం, సంగీత కళలను ప్రదర్శించటం, పూజారులుగా విధులు నిర్వర్తించడం, భారతం, రామాయణంల కథాగానం, గోండుల వంశ చరిత్రలను పాడటమే వీరికి వీరి దైవం అనుగ్రహించిన ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారు.

సాధారణంగా కథాగానం చేసేటపుడు కళాకారుల అలంకరణ వీక్షకులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రంగుల దుస్తులు, మద్దెల, హార్మోణియం, మైకుసెట్, ముఖ అలంకరణలు, ప్రత్యేక వేధిక, లైటింగు మొదలగు ఆర్భాటాలు కనిపిస్తుంటాయి. అయితే ప్రధాన్ గిరిజనుల ప్రదర్శనల్లో ఇవేవీ కనిపించవు. కనిపించేవన్ని ప్రధాన సంగీత వాయిద్యాలు కింగ్రీ లేదా కిక్రీ, డక్కి, డోలు ఉంటాయి, గాయకులు ముగ్గురు లేదా నలుగురు ఉంటారు, వీరు తెల్లటి వస్త్రాలను, ధోతి, తలపాగాను చుట్టుకొని సాదాసీదాగా కనిపిస్తారు. భూమి, కొండలు, నదులు, గోండు పాలకుల మూలాల గురించి వారు పాడేటప్పుడు వారి కథ, కథనం వ్యక్తీకరణ, భావం, సన్నివేశంలో ఈ మూడు తీగల కింగ్రీ వాయిద్యం, డక్కి డోలు వాయిద్యాలతో వేదికను మైమరపింపజేస్తారు. గానం చేసే విధానంలో, సంగీత వాయిద్యాలతో ఇరువైపులా కూర్చొని డక్కి, డోలు వాద్యాలను వాయిస్తూ వ0త పాడుతూ కొత్తలోకానికి తీసుకెళ్తారు, భక్తిభావంలోకి ప్రవేశింపజేస్తారు. ఇంతటి మహత్తర ప్రతిభను కలిగిన వీరు ప్రతిఫలంగా ధాన్యం, డబ్బులు, బట్టలు, ఆభరణాలు, గోవులు, మేకలు ఇతరములు మొదలైనవి బహుమతులుగా తీసుకుంటారు. అంతే కాకుండా గోండులకు సంబంధించిన సాంఘిక ఆచారాల్లో పర్ధాన్ పూజారులుగా అత్యంత ప్రధానం. గోండుల ఇళ్లల్లో జరిగే పుట్టక నుండి మరణం వరకు జరిగే కార్య క్రమాలన్నింటినీ, ఆచారాలన్నింటినీ లేదా జీవితచక్రపు నడవడికలన్నింటినీ పర్ధాన్లు తమ చేతులమీదుగా జరిపిస్తారు. పర్ధాన్లు పూజారులుగా లేకుండా గోండులు ఎటువంటి కార్యక్రమాలు చేయరు, ఒకవేళ చేసినా అది గిరిజన సంప్రదాయానికి, తెగ కట్టుబాట్లకు విరుద్ధంగా భావిస్తారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో చాలా వరకు గిరిజన తెగలు తమ సంప్రదాయ పద్ధతులను విస్మరించి హిందూ దేవుళ్లను, దేవతలను ఆరాధించడం ప్రారంభించారు. అన్యమత ఆచారాలను, పద్ధతులను, పూజా విధానాలను పాటిస్తున్నారు. ఎన్ని పాటించినా గోండు, పర్ధాన్ తెగలో వీటికి ప్రవేశం లేదు. ఒకవేళ అన్యమతాల్లోకి ప్రవేశించినా తిరిగి తమ సంప్రదాయాల్లోకి చేరుకుంటున్నారు. ఎంతటి విద్యావంతులైనా తెగ ఆచారు, కట్టుబాట్లే ముఖ్యమని భావించే తెగల్లో పర్ధాన్లు ముందుంటారు. సంప్రదాయ వృత్తి గాయకులుగా కొనసాగుతున్న విధానాన్ని పరిశీలిస్తే ఆశ్రిత వ్యవస్థకు విరుద్ధంగా పర్ధాన్లు, గోండు సంప్రదాయాలు కనిపిస్తాయి. ఆశ్రిత కులాలవలె ఒప్పందం గ్రామాలు ఉండవు అయితే ఒకే రకమైన గోత్రాలు కలిగిన గోండుల కుటుంబాలకు పూజారులుగా, వంశ చరిత్రను చెప్పే గాయకులుగా నేటికీ సంప్రదాయబద్ధంగా వ్యవహరిస్తున్నారు.

ఆధునికత ప్రభావంతో పర్ధాన్లలో వచ్చిన మార్పులు గమనిస్తే.,

ఆధునికతా ప్రభావం కారణంగా గిరిజన సంస్కృతిలో వస్తున్న మార్పులను గమనిస్తే ముఖ్యంగా అభివృద్ధికోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు, విద్య వ్యాప్తి, పట్టణీకరణ ప్రక్రియ, వృత్తిపరమైన చలనశీలత, కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజెక్టులు, పొరుగు వారితో తరచుగా పరిచయాలు మొదలైనవి కనిపిస్తాయి. ప్రతి గిరిజన గ్రామాల్లో ఇంటింటికి టెలివిజన్ అందు బాటు లోకి వచ్చింది. టెలివిజన్ తరువాత ఇంటిలోని

ప్రతి కుటుంబ సభ్యునికి స్మార్ట్ ఫోను సౌకర్యాలు కలిగి ఉన్నారు. ఈ పరిణామం సంప్రదాయ గిరిజన వృత్తి కళాకారులపైన తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. టెలివిజన్, స్మార్ట్ ఫోన్ వినియోగంలోనే వారి తీరిక సమయం హరించిపోతోంది. జీవితచక్ర సంబంధ ఆచారాల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. గోండులకు సంబంధించిన జీవనచక్ర ఆచారాల్లో పర్ధాన్ గిరిజనుల ప్రాముఖ్యత తగ్గిపోయింది. కళా ప్రదర్శనల్లో వీక్షకులు కరువయ్యారు, సంప్రదాయ కార్యక్రమాల ఏర్పాటుకు ఆహ్వానాలు అందడంలేదు. పుట్టుకలో కేక్ కట్టింగులు, వెస్టర్న్ డాన్సులు, వివాహాల్లో డి.జె మ్యూసిక్, అత్యాధునిక వస్త్రధారణ, ఫంక్షన్ హాల్లు, గిరిజనేతర పూజార్లు దర్శనిమిస్తున్నారు. పండుగలు, ఉత్సవాల్లో ఆధునిక ఒరవడితో సంప్రదాయ కట్టుబాట్లు మృగ్య మౌతున్నాయి. పర్ధాన్లు గోండు పాలకుల మూలాల గురించి పాడేటప్పుడు వారి కథ, కథనం, గేయాలు మూడు తీగల కింగ్రీ వాయిద్యం నుండి 88 బటన్ల పియానో రాగాలలోకి మారింది. మొత్తంగా సాంప్రదాయ వృత్తులను వదలి వ్యాపారం, వ్యవసాయం చేస్తూ వాణిజ్య పంటలు, ఆహారధాన్యాల ఉత్పత్తిలో మునిగిపోయారు. గోధుమలు, జొన్నలు, కూరగాయలు, పండ్లను పండించే వ్యవసాయ కార్మికులుగా, భవన నిర్మాణ కూలీలుగా పట్టణాలకు వలసలు వెళ్లి జీవిస్తున్నారు. ఆధునిక నాగరికత వల్ల వర్తమాన సమాజంలో ఏర్పడుతున్న మార్పుల కారణంగా ముఖ్యంగా సినిమా, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ల ప్రభావంతో అనివార్యమైన పరిస్థితుల్లోకి గిరిజన కళాకారుల జీవితాలు నెట్టివేయబడ్డాయి. సాంకేతికతతో తమ కళలు బయటి ప్రపంచంలో ప్రాచుర్యం పొందినా, వాటిలో సహజత్వం కనిపించకుండా అనామకులు డబ్బు చేసుకుంటున్నారనే వాదనను వినిపిస్తున్నారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వాలు, కళా పోషక సంఘాలు, సంస్థలు, విజ్ఞులు సంప్రదాయ వృత్తి గాయకుల, కళాకారుల అభివృద్ధికి, పరిరక్షణకు సహకరించవలసిన అవసర ముంది.

ఉపయుక్త గ్రంథాలు :

1. ఆచార్య. కె. శ్యామల. 2011. చెంచు. కుప్పం: ప్రసార0గ ప్రచురణలు, ద్రావిడ విశ్వవిద్యాలయం - కుప్పం.
2. డా. జి. శైలమ్మ. 2011. తెలుగు కథా సాహిత్యం - గిరిజన జీవితం, ప్రసారంగా ప్రచురణలు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
3. సూర్యనారాయణ. ఎమ్. 1999. భారతదేశము గిరిజన సమూదాయాలు. తెలుగు అకాడమి ప్రచురణలు, హైదరాబాద్.
4. Vidyarthi Binay Kumar Raj. L. P. 1976. The Tribal Culture of India, Concept Publishing Company, New Delhi.
5. S.R. Murkute. 1990. Socio-cultural Study of Scheduled Tribes (Castes and Tribes of India). Concept publishing &Co, New Delhi.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మల్లవరపు జాన్ జీవన రేఖలు

- గిడ్డమ్మ, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు

గంధపు మొలక ఎంత కేకారణ్యంలోనైనా తన అస్థిత్వాన్ని తెలుపుతుంది మంచి కవి ఎక్కడున్నా చైతన్యాన్ని కురుస్తాడు, ఆ వరుసలో వారు కంద పద్యాన్ని అవలీలగా సుందరగా నడిపించే వారు, తన హృదయం లోని మధురాల్ని మనందరికి పంచి నటువంటి మధుర కవి అయిన శ్రీ మల్లవరపు జాన్ మాస్టర్ గారు 1927 సంవత్సరం జనవరి 22వ తేదిన ఆయన స్వగ్రామమైన చీమకుర్తిలో దళిత కులంలో మల్లవరపు దావీదు రత్నమ్మ దంపతులకు జన్మించారు. వీరి తాతలు కుల వృత్తి వలన జీవించేవారు ఆయన తల్లిదండ్రులు కటిక పేదవారు. నిరక్షరాస్యులు కావున బీడిబంకుపై బ్రతుకు చుండేవారు వీరికి ఈయనే మొదటి సంతానం ఈయనకు ఇద్దరు తమ్ముళ్ళు నలుగురు చెల్లెండ్రు ఉన్నారు.

విద్య ధనిక వర్గాలకు పరిమితమైన రోజుల్లో మల్లవరపు జాన్ గారు అత్యంత శ్రమ కోర్చి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ చదివి 1941 8వ తరగతిలో ఉత్తీర్ణులయ్యారు ఒంగోలులో హయ్యర్ గ్రేడ్ ట్రైనింగ్ (టీచర్ ట్రైనింగు స్కూల్)లో 1943లో చేరి 1945 మార్చిలో ఉతీర్ణులయ్యారు. 1965లో భాషా ప్రవీణ్ చదివి పండిత శిక్షణ పొంది చీమకుర్తి ప్రాధమిక పాఠశాలలో 1945 ఏప్రిల్ నుండి 1965 వరకు టీచరుగా పని చేశారు. 1965 నుండి 1985 పదవీ విరమణ వరకు పలు పాఠశాలలో గ్రేడ్ -1 తెలుగు పండితునిగా పనిచేశారు. అనంతరం 1985 నుండి 1993 వరకు పేర్నమిట్ట శ్రీ సుబ్బాయ్య కళాశాలలో గౌరవ పండితునిగా పనిచేసి సహచరులను విద్యార్థులను ఎందర్నో కవులుగా తయారు చేసిన ఘనత మల్లవరపు వారిది. 1946 జూన్ 3వ తేదీన హయ్యర్ గ్రేడ్ ట్రైనింగ్ చదివిన 'మాణిక్యం' గారితో శ్రీ జాన్ గారికి వివాహమైంది. ఇద్దరును ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేసేవారు.

1949లో గుఱ్ఱంజాషువా గారు, వారి సోదరుడు ఇజ్రాయేలు గారు జాన్ మాస్టారు గారింటికి ఒంగోలు రాగా వారినీ కలిసి కవిత రాయలనే తన ఆసక్తిని నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గారికి వ్యక్త పరిచినప్పుడు జాషువాగారు జాను గారిని ముందు భారత, రామాయణాలు, పంచమకావ్యాలు చదువుకో ఆ తర్వాత కవిత్వం సంగతి అన్నారు. ఆ సంఘటననే శ్రీ జాన్‌గారి జీవితాన్ని మార్చి వేసింది. తరచుగా పద్యాలు వ్రాస్తూ కావ్యాలు పఠిస్తూ ప్రముఖుల సలహాలు పొందుతూ భాషా పండితులు కావాలనే కాంక్షతో 1965లో భాషా ప్రవీణ చదివి పట్టాను సాధించి పెట్టడమే కాకుండ 1965లో జాషువా గారి సమక్షంలో కవిత్వం చదివి ఆయన అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి మల్లవరపు జాన్‌గారు. 1969లో విశ్వనాధ సత్యనారాయణ గారి సమక్షంలో కవిత్వం చదివి ఆయన నుండి ఘన సన్మానం పొందారు. అది మొదలు జాన్‌గారు వెను తిరిగి చూచే అవసరం లేకుండానే తన కవితా కులం ఆకాశ హర్మ్యాలను తాకుతూ ముందుకు దూసుకెళ్ళిండనుటలో సందేహం లేదు.

ఆధునిక కాలంలో విస్తృత వ్యాప్తి కల్గిన పద్య కవితా ప్రక్రియ ఖండ కావ్యం. ఈ కవితా మార్గానికి బాట వేసిన ఆధ్యుడు రాయప్రోలు దీనికి విస్తృత వ్యాప్తి కల్గించి జనసామాన్యానికి అందుబాటులోకి తెచ్చినవాడు జాషువ. ఈ మార్గావలంబి యైనవారిలో అగ్రేసరుడు జాన్ కవి.

ఒక విధంగా గుఱ్ఱం జాషువాకు మధురకవి జాన్‌కు సాహిత్య పరంగా ఎన్నో దగ్గరి పోలికలు కనబడతాయి. జాషువా గారిలాగే జాన్ మాష్టరు గారు స్వయం కృషితో ఒక ఉన్నతమైన కవిగా ఎదిగారు జాషువా గారికి ఏకాదండయ్య పంతులుగారు వెన్నుదన్నుగా నిలిచినట్లే జాన్ మాష్టరు గారికి చీమకుర్తిలో కంటి డాక్టరుగా

ప్రసిద్ధులైన డాక్టర్ ఎం.వి.ఎల్ నరసింహారావు గారి ప్రోత్సహం లభించింది. ఆయన వల్లనే నేను సంస్కృతాంధ్రులను చదువుకోగలగానని జాన్ మాస్టర్ ఒక సందర్భంలో చెప్పిన వైనం ఇందుకు తార్కాణంలో నిలుస్తుంది. జాషువా గారు తన కావ్యాలను ముద్రించుకోవడానికి కృత్తి భర్తలను ఎంచుకున్నట్టే జాన్ మాస్టరుగారు సైతం అదే పంథాను అనుసరించారు. అటువంటి వారిలో శిద్దా వెంకటేశ్వర్లు సోదరులు, గుత్తా వెంకట సుబ్బాయ్య లాంటి వారు కొందరున్నారు. ఏలువూరు ప్రముఖుల ప్రశంసల జల్లు జాన్ మాస్టరు గారికే చెల్లు. ఎందరో గొప్పకవులు విద్యాధికులు ప్రశంసలు పొందినవైనం ఆయనకే స్వంతం జాను కవిగారి రచనల గురించి ఓ సభలో డాక్టర్ సి. నారాయణ రెడ్డిగారు (సినారె) మాట్లాడుతూ "జీవనది లాంటి నిరంతర రచనా ప్రతిభ మల్లవరపు జాన్‌గారికి అలవడింది. ధారళ పద్య రచనా ప్రజ్ఞపడ్చువడింది. " మీఝరే కవితను గమనిస్తూ ఉంటే ఎంత ఆనందం కలిగిందో చెప్పనా ? ఆత్మీయుడు జాషువా వచ్చినా గుండెను తట్టుతున్నాడా అనిపించింది" అంటూ పద్మశ్రీ సి. నారెగారు అతుకు బ్రతుకుల కావ్యానికి ముందు మాటారాస్తూ జాషువా జానుల గార్లను సామర్థ్యాన్ని గురించి ప్రస్తావించిన మాటలు జాన్‌గారి కవిత్వ తత్వానికి ఎత్తిన పతాకలు" మీ అభివ్యక్త హృదయ మార్ధన జన్యం, మీ భాష కండగల తెలుగు మీ పద్యం చిలుక పలికినంతంగా అలరిస్తుంది" అన్న కొలుకలూరి ఇనాక్ గారి మాటాల్లో పద్యాన్ని సునాయసంగా చెప్పనేర్పు జాన్ గారికే స్వంతం అనే ధ్వని వ్యక్తమౌతుంది.

అంతేకాకుండ ఆటవెలదిని పట్టుకొమ్మగా ఆశ్రయించి అలతి అలతి పదాలతో మూఢ విశ్వాసాలను ఖండించడానికే గాక నిగూఢ వేదాంత విషయాలను విప్పి చెప్పిన శతక కర్తా వేమన, ఆయన కవిత్వపు అడుగు జాడలలో ఆటవెలది చాయల్లో పద్యాన్ని జన సామాన్యానికి అందించిన ఘనత శ్రీ నండూరి తర్వాత జాన్ కవికే చెల్లుతుంది.

వేమనలోని సంస్కరణ జాషువలోని అభ్యుదయ, సామాజిక దృక్పథం, కరుణశ్రీలోని పదలాలిత్వం త్రివేణి సంగమంగా ఆయనలోం మూర్తభవించినవి, చమత్కార వైభవం ప్రధానంగా సూక్తి వైచిత్రి ఈయన కవిత్వాన్ని సుసంపన్నం చేసి జనరంజకంగా మలచీబడ్డది.

జాన్ మాస్టర్ గారు రచన విధానం గమనించి చూస్తే ఆయన జీవిత చరిత్ర, నాటం, ఖండ కావ్యలు, శతకం, సమస్యాపురణ మొదలైన ప్రక్రియలలో రచన చేసినట్లు తెలియ వచ్చుచున్నది.

పుణ్యపురుషుడు - (జీవిత చరిత్ర) :

పుణ్య పురుషుడు అనే ఈ కావ్యాన్ని మధురకవి మల్లవరపు జాన్‌గారు 1966లో జాన్. ఇ.క్లౌ (1836-1918) శత వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు బాప్టిస్ట్ అధినేతల కోరగా రచించారు. ఒంగోలు ప్రాంతమంతా క్లౌదొరగా పిలుచుకునే జాన్ ఇ.క్లౌగారి జీవిత సంగ్రహం ఈ కావ్యం. నిమ్నకులాల పాలిటి రక్షకుడిగా వారు అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ ద్వారా జరిపిన కృషి ఆ ప్రజల సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా అధ్యాత్మికంగా ఎదగడానికి కారణమైంది వాటన్నిటికి అనాటి తరం సాక్ష్యంగా ఉండి జాన్ మాస్టార్ గారు క్లౌ దొరను గురించి ఈ విధంగా ప్రశంసిస్తున్నారు.

"ధాతనామ వత్సరమున దాపురిలిన
కారణమున ధాత కఱువని పేరు కలిగె
ధాత కఱువు నాదుకొను వి- ధాత లేని
దళిత జాతికి జాన్ ఇ-క్లౌ దాతయాయె.

సాంసను - డెలీలా (నాటకం) :

ఈ నాటకం కవి 1967లో రచించారు ఇప్పటికిది 400కు పైగా ప్రదర్శనకు నోచుకున్నదంటే ఈ నాటకాని కెంత ప్రజాదరణ ఉందో మనకు అర్థం అవుతుంది. పరిశుద్ధ గ్రంధం నుంచి గ్రహించిన కథను నాటకీకరించటంలో జాన్‌గారు కొంత స్వతంత్రత చూపి తెలుగుదనం ఉట్టిపడేలా నాటకాన్ని తీర్చిదిద్దారు. ఈ నాటకంలో చక్కని

బావయుక్తమైన పద్యాలతో అన్ని రసాలను ఆయా సందర్భాలలో ఆవిష్కరించడం జరిగింది. కొద్దిసేపు మాత్రమే రంగస్థలంపై కనిపించే క్షురక పాత్ర ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది.

విశ్వప్రకాశము (ఖండకావ్యం) :

1974లో జాన్ తన రెండవ కావ్యము. విశ్వప్రకాశము ప్రకటించారు. ఈ ఖండ కావ్యములో 21 ఖండికలున్నాయి. ప్రారంభ శీర్షిక అంధ్రమాత' పద్యాలు జాషువా గారి 'భరతమాత' ఖండికలోని పద్యాలంత భావ ప్రౌఢిమను కల్గి ఉన్నాయి. ఇందలి ఖండికలన్నీ సమాజిక స్పృహతోనే వ్రాయబడినవి. సందర్భం దొరికి నప్పడల్లా జాషువా వలె సమాజంలోని అసాంఘిక భావాలను నిశితముగా ఎత్తి చూపారు. మచ్చుకు రెండు పద్యాలు ఉదాహరిస్తున్నాను.

"మాలయతడు నేను మాదిగకులజుడ,
నను విభేద ముండు నంత దనుక
కలిసి తిరుగలేవు గద కులీనుల తోడ
ఇంట గెలిచి రచ్చ కేగుమయ్య"

"పరరాజన్యులు లేరునేడు ప్రజలే పాలించు రాజ్యంబలలో
తఱుగేమున్నది? సర్వహక్కుల సమానత్వమ్ము నీ సొమ్ముురా !
తిరిపెమ్మెత్తెదవేల ? సంఘటిత శక్తినే జూపు, లేలెమ్ము, నీ
యఱచేతన్ పరిపాలనా చరిణ భాగ్యంబెన్నడో తోచెడిన్"

అతుకులు బ్రతుకులు (ఖండ కావ్యం) :

1981లో ముద్రితమైన అతుకుల బ్రతుకులు ఖండకావ్యంలో" ఖండికలున్నాయి. పద్యకావ్యం కూడా జాన్ గారికి విశేష ఖ్యాతి తీసుకువచ్చింది.

కన్నకొడుకునే వికలాగుణ్ణిచేసి తేరగా బిక్షాటన ద్వారా ధన సముపార్జన చేయాలనుకొనే నైతికంగా దిగజారి పోయిన పేకాటరాయుడు 'జోగులు' కథ ఇది అలాగే తాగుడు వ్యసనంతో పచ్చని సంసారాన్ని చేజేతులా నాశనం చేసుకున్న 'త్రాగుబోతు' ఖండికలోని ఇతివృత్తం. వధువుకు వరుడికి మధ్య ఉన్న ఆర్థిక అంతరాన్ని పూరించేది వరకట్నం అన్న విషయాన్ని పసికట్టిన కవి వధువులకు ఈ విధంగాహిత బోధచేస్తున్నారు.

"వధువులు గొప్ప ధనవంతుల పుత్రలగొరి కట్నపున్
కథలమునుంగనేల ? తనకంటెను తక్కువమైన వాని నా
విధియె అనుగ్రహించెనని వేడుకతతో మనసిచ్చికొన్నచో
వ్యథలు నశింపవే వలపు పంట ఫలింపదె ? జీవితంబునన్"

కరుణాళువైన బుద్ధ భగవానుడి బోధనలను ఆర్ద్రంగా "బుద్ధజయంతి" ఖండికలో ఆవిష్కరించారు. జాన్‌కవి "తెలుగు సంస్కృతి" అనే మరో ఖండికలో మన భాషకు పట్టిన దుర్గతిక చలించిన పోయారు. "ఎదురు తిరిగిన చెప్పులు" ఖండికలో చెప్పులు చేత దళిత కవిత్వం ఎంత స్ఫూర్తివంతంగా చెప్పిస్తున్నారో గమనించండి.

"తలబిరుసన, నా ప్రాణ దాతలను కినిసి
కొట్టెదను చెప్పితోడ నా కొడక ! యనిన
ఎదురు తిరిగిపైకెగిరి తన్నెదము మేము
గారవించును మమ్ము ! జాగ్రత్త సుమ్ము"

కాంతిరేఖలు (ఖండ కావ్యం) :

గుళ్ళం జాషువా క్రీస్తు చరిత్ర వ్రాసినట్లుగా పరిశుద్ధ గ్రంధం (బైబిల్) నుంచి గ్రహించిన ఘట్టాలతో కాంతిరేఖలు 1987లో రచించి శ్రీ జాన్ క్రీస్తు బోధలను, సూక్తులను కమ్మని తెలుగు పద్యాలుగా మలచటంలో కవి ప్రతిభ మనకు గోచరిస్తుంది.

ఒరులు కొనియాడ వలెనను నూహతోడ
దానీ ధర్మాలు చేయ వ్యర్థమ్ములగును
నీవు కుడి చేతితో చేయబోవుదాన
మెడమ చేతికి తెలియంగ నీయవలదు.
సోదరుని కంటి నలుసును జూచి నీవు

కొంపమునిగిదని విమర్శించనేల ?
ముందునీ కంటిలో దూలమును తొలంగ
ద్రోయవలె, పిదపనలుసును దీయవలయు"

ఈ పద్య సంకలనంలో శ్రీ జాన్ సంస్కృత శ్లోకాలలో ఏసు నాయక సప్తకం' రచించారు. గీత పద్యాన్ని చంపకమాలలో కూర్చిబెట్టి యేసుక్రీస్తును స్తుతించడం మరో విశేషం.

సరసవినోదిని (సమస్యాపురణ) :

సమస్యాపురణం ఒక వినోదంగా సాహిత్య ప్రక్రియగా ఇటివల బాగా వ్యాప్తిలోకి వచ్చింది. అష్ట శతావధానాలలో ఒక భాగమైన ఈ పద్ధతి క్రమంగా భువన విజయాది సాహిత్య రూపకాలలోను ఆకాశ వాణిలోను చోటు చేసుకొని కవితా చమత్కారం మీద ప్రీతి గలిగిన సహృదయులను రజింపజేస్తుంది. ఈ నేపద్యములోగాను కవిగారు తాను విన్న, కన్న, కూర్చిన కొన్ని సమస్యలను ఒకచోట చేర్చి పూరించి " సరసవినోదిని" అనే పేరుతో ఈ గ్రంధాన్ని రూపొందించారు. నినోదమే ప్రధానమైన మాధుర్యాన్నిచ్చిన పద్య పురణ.

"కులవాసన నెంచి చూడ ఘమ ఘమలాడెను" ఇదే సమస్య ! నిజానికి సమకాలీన సమాజంలో కులం' కొంత మందికి సువాసననే కలిగిస్తుంది. లేకపోతే సమాజంలో కులం ఏనాడో నిర్మూలనమయ్యేది. జాన్ కవి ఆ సమస్యను చమత్కారంగా పూరించగలిగారు.

"కలికీ ! నీ చేతులలో
గల మహాత్మ్యంబదేమొ, కమ్మని వంటల్
వలపించెను కరివేపా

కులవాసన నెంచి చూడ, ఘమ ఘమలాడెను వంట చాలా మంది చేసినా కొంత మంది చేసిన వంటే కమ్మగా, రుచికరంగా ఉంటుంది. ఈ సమస్యను 'కరివేపాకుల వాసన"గా వర్ణించేసి, ఒక సమాజిక సమస్యను వినోద భరితంగా పూరించడంలో కవి శ్రోతలకు ఒక మాధుర్యాన్ని అందించగలగారు.

సూక్తి శతకము :

జాన్ గారు వ్రాసిన "సూక్తిశతకం" సైజులో ఎమెస్కో వారి పాకెట్ సైజు పుస్తకమంతది. మందంలో దాని అయిదోవంతు కన్నా కూడా తక్కువే. ఇందులో 208 పద్యాలు ఉన్నాయి. "సజ్జనాను రక్తికి జాను సూక్తి" అనేది దీని పూర్ణపాదమకుటం చేసికొని హితోక్తులు రాశులుగా పోశాడు. సజ్జనాను రక్తికి జాను సూక్తులందించాడు. తన సూక్తి శతకంలో లేని సమాజం మరెక్కడా లేదనిపించాడు.

"సానుకూల సలియు నారోగ్యంబు
మంచి సుతులు, నాదరించు హితులు
కలిగి యున్న స్వర్ణతలమేల నరునకు
సజ్జనానురక్తి జాను సూక్తి "

దేనిని కలిగియుండవలెనో దానిని పొగొట్టుకొనవద్దని ఇందులో ధ్వని.

"మధుర భాషణంబు మార్దవ హృదయంబు
వినయ, శౌచ, ధర్మ వితరణములు
బడలితోడ బుట్టు వొందిన తొడవులు
సజ్జనానురక్తి జాను సూక్తి"

అంటూ మానవుడు మానవుడుగా ఈ విశాల వేదికపై ప్రకాశించుటకు కీర్తింపబడుటకు అవసరముగు లక్షణాలను తెలిపాడు.

చిరస్మరణీయులు (ఖండ కావ్యం) :

ఈ కావ్యములోని ఖండికలన్నియు జాన్ మాస్టార్ గారి సమకాలిన సహృదయులకు సంబంధించినీవి. వారితో ఆయనకున్న పరియము వారికి ఆయన పైగల అభిమానము, వారి ప్రజాహిత కార్యనిర్వహణములను పురస్కరించుకొని కృతజ్ఞతాభావ సూచికముగ నిందు పొందు పరిచినారు. ముందు తరాల వారికి ఈ స్మరణీయుల జీవితాలు ఆదర్శ పాత్రములని తలంచి ఆయన ఈ కావ్యాన్ని సంతరించారు.

తన గురుజీ శ్రీ ధర్మవరపు లక్ష్మినారాయణ గారి దీనస్థితికి చలించి ఈ శీర్షిక వ్రాసినట్లు కనబడుతుంది.

వారి దయార్ద్ర హృదయత గోచరిస్తుంది. ఇందులో మన సంఘంలోని యదార్ధ స్థితిని అభివర్ణించారు.

"సుగుణ వంతుని కుర్విపై సుఖముగలదె"

'అభినందనము' అను శీర్షికతో గురువు యొక్క దైవత్వాన్ని సంతోషప్రాప్తిని కడురమ్యంగా వర్ణించారు.

"గురువొక నిచ్చెనై కుఱ్ఱలు పై పయి కెక్కి గమ్యమున్
దరియగ జూచి సంతసిలు దైవము సద్గురువు. మరియు
బండారు ప్రతిభలో ఈ నటుని ప్రతిభనుత్ప్రేక్షించి చక్కని
పద్యములో చమత్కరించారు.

ఈ ఖండ కావ్యములో జాన్ గారి ప్రతిభవ్యుత్పత్తులు పుష్కలంగా గోచరిస్తాయి.

భావవిపంచి (ఖండ కావ్యము) భావవిపంచి (ఖండ కావ్యము)

ఈ భావ విపంచిలో ఉన్న ప్రతి ఖండికలోనూ ఆధునికత అభ్యుదయం రెండూ సరికి సరిగా తోణికిస లాడుతున్నాయి. విచిత్ర వివాహం, సంతాన శాస్త్రం, పరివర్తన, స్త్రీ జనవేదన, ధాత ఉగాదిలక్ష్మి అనే ఖండికల్లో ఈ లక్షణం మరింత ప్రస్ఫుటంగా కనబడుతుంది.

"బియ్యమొక కిలో రెండు రూపికల వెలకు
నమ్ము పథకము హర్షణీయమై గాని
కప్పు మూడు రూపాయలు కాఫీయగుట
కేడ్వనా ? నవ్వనా ? చెప్పవే ఉగాది.

ఇలా ప్రశ్నించి ప్రజల్ని ఆలోచింప జెయ్యడానికి చాలా ధైర్యం కావాలి జనాకర్షణ పథకాలను నిజాయితీతో సమీక్షిస్తే సారాంశంగా మిగిలేది హళ్ళిక హళ్ళి సున్నకు సున్నా అనే వాస్తవాన్ని గుర్తించిన కవితప్ప ఇలా స్పందించ లేరు.

దళితులు ఈ నాటికి అణచివేతకు గురి అవుతున్నారు. అలాగని చప్పగా చల్లారి పోకూడదు. అంబేద్కర్ జీవితం నుంచి అందుకోవలసిన సందేశమిది. ఈ భావాన్ని ఒక గొప్ప దృష్టాంతంలో మేళవించి పసందైన ఆట వెలదిని అందిచారు.

"అగ్నికీల క్రింది కవనతంబొనరింప
ఊర్ధ్వగతిని పొందుచుండు నటుల
ఎంత నిన్ను పరిభవించిన నీవంత
ప్రజ్వలించి ఉచ్చపదవి గనవె!

ఎయిడ్స్‌రోగి (బుఱ్ఱకథ) ఎయిడ్స్ రోగి (బుఱ్ఱకథ):

వండటం బాగా వచ్చిన వంటవాడు ఏ వంటనైనా రుచిగా తయారు చేస్తాడు. జాన్‌కవి చేయి తిరిగిన రచయిత ఈయన ఎయిడ్స్‌రోగం వల్ల పతనమైన ఒక కుటుంబాన్ని గురించి గ్రామీణలను ఆకట్టుకునే విధంగా రచించిన యీ బుఱ్ఱకథలో చెప్పారు. 2003లో ఈ బుఱ్ఱకథ ప్రచురితము.

ఇవే కాకుండా అనేకమైన అముద్రిత రచనలు ఈయన రచించారు. ఇలా వీరు ఆకాశవాణి శ్రోతలకు చిరపరిచితులుగా వుండి చాలా ప్రోగ్రాములు ఇచ్చారు.

మహాకవి జాన్‌గారు తన 79వ ఏట పక్షవాతం రావడంతో బాధకులోనయి తన 80వ ఏట అనగా 10.08.2005 తన స్వగృహంలోనే తుది శ్వాసవిడిచారు. ఆయన కీర్తి ప్రశక్తి తెలుగు భాష ఉన్నంత వరకు సజీవంగానే వెలుగుతు ఉంటుంది. అన్నడానికి జాన్‌కవి గారి జీవితంలో కొన్ని మరపురాని ముఖ్యమైన సంఘటలే కారణం. జాన్ కవిగారు 1966లో రాష్ట్ర ప్రభుత్వము వారిచే ఉత్తమ ఉపాధ్యాయుడుగా గౌరవింపబడిరి. శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు 'కవిభూషణ', సేవూని యల్లమంద యోగేంద్రుల వారు 'అభినవ బాణ'' శ్రీ తల్లా వజ్జల శివశంకర స్వామి వారు సాహితీ నందన సభలో 'మధురకవి' బిరుదులనిచ్చి సన్మానించారు. అంత మాత్రమే కాకుండా 1987లో అప్పటి ముఖ్యమంత్రి యన్.టి రామరావు గారు, 1999 ప్రకాశం జిల్లా రచయితల సంఘం సభలో సన్మానించారు. 2004 తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ॥శే॥ బెజవాడ పట్టాభి రామిరెడ్డి గారు ధర్మనిధి పురష్కారము 2004లో చైనైలో రాజభవన్ తమిళనాడు గవర్నర్ శ్రీ పి.యస్ రామమోహన్

రావు గారు జాన్ గారిని సత్కరించారు. 2005 ప్రకాశం జిల్లా రచయితల (ఒంగోలు) జాన్‌గారిని సన్మానించారు. 1998లో చీమకుర్తిలో సువర్ణ కంకణం తొడగబడినది. ఇక సభలు సమావేశములతో జరిగిన సత్కారాలు లెక్కలేవు అనంతరం రామ తీర్థసాహితీ వేదిక మధుర సాహిత్య భారతి వంటి సంస్థలను చాలా కాలం పాటు నిర్వహించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పెక్కు కవి సమ్మేళనములో సన్మానములనొందిరి.

ఉపయుక్త గ్రంథ సూచిక :

1. చంద్రశేఖరరెడ్డి, చేగిరెడ్డి, మధుర కవీంద్ర శతకము JAANDI, Centre for literature and Arts, Ongole 2009.
2. జాన్ మల్లవరపు, జానుడి (సాహిత్య మాస పత్రిక) ఒంగోలు 2016
3. నాగేశ్వరరావు కేతా మల్లవరపు జాన్ కృతులు, ఒక పరిశీలన నాగార్జున ఎంటర్ ప్రైజెస్ విజయవాడ 1997.
4. సాహితీ కౌముది ఉత్తమ సాహిత్య సాంస్కృతిక త్రైమాసిక పత్రిక 2007.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద కళారూపం ఒగ్గుకథ

- ఇస్లావత్ రమేష్

జానపదం అనగా ''పల్లెవాసులని, గ్రామీణులని, జనములందు నివసించువారని అర్థంతో పాటు దేశము, మండలము, పల్లెటూరు, గ్రామమని, పురవాసులని విభిన్నార్థాలున్నాయి. ఈ జానపదాన్ని అంగ్లంలో ఫోక్ లోర్ అంటారు. ఫోక్ లోర్ అనే పదాన్ని మొట్టమొదటిసారిగా 1846వ సంవత్సరంలో ఆగస్టు 22వ తారీఖున 'విలియం జాన్ థామస్' అనే అంగ్లేయుడు ''అంబ్రో మర్టిన్'' అనే కలం పేరుతో '' ది.అధీనకమ్'' అనే పత్రికలో మొదటి సారిగా పేర్కొన్నాడు. ఈ జానపద దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవంగా జరుపుకుంటారు. జానపద సాహిత్యంలో ఆచర్య బిరుదురాజు రామరాజు, నేదునూరి గంగాధరం, మొదలై నటువంటి ప్రముఖులు విశేషమైనటువంటి కృషి చేశారు. జానపద సాహిత్యం '' మౌఖిక సాహిత్యంగా '' ప్రజాదరణ పొందింది. ఈ మౌఖిక సాహిత్యంలో కథాగేయాలు, పాటలు, ఆటలు, గధ్యం, మండలికాలు, పొడుపు కథలు మొదలైన వాటిని ప్రస్తావిస్తూ జానపదుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు వ్యవహారాలు, వేషదారాణ, మూడనమ్మకాలు మొదలైన వాస్తవ జీవిత విశేషాలను తెలియజేస్తాయి.జానపదులు భాషకు ప్రాణనాడులు, జానపదాలు ఎన్నో కథలకు పుట్టినిల్లు. జానపద కళా రూపాలకు నాంది పలికిన వారిగా పిన్‌లాండ్ దేశస్థులను చెప్పుచున్నారు. వీరు మొట్టమొదటిసారిగా జాపద పరిషత్తును స్థాపించారు. తరువాత పాశ్చాత్యులు మొదలైన వారు జానపద సాహిత్యంపైన జానపద కళారూపాలపైన విశేషమైన కృషి చేశారు. జానపద సాహిత్యం వివిధ లక్షణాలను కలిగి ఉంటుంది. అందులో అజ్ఞాత కర్తృత్వం మౌఖిక ప్రచరం. రచనాకాలం అజ్ఞాతం, ఆశురచన, గాన యోగ్యత, భావ నిర్భందం, విభిన్న పాఠాలు, శైలీ నిరాబండరత, పునరావృత్తి, రసప్రదానం సార్వజనీనత కథారహితం. ఈ లక్షణాలతో పాటుగా గేయవాఙ్మయం, వీరగాథ వాఙ్మయ, స్త్రీల పాటలు, బాల బాలికల గేయాలు, గద్య రూపాత్మకాలు, వ్రతాలు, నోములు ఇతిహాసాలు, సామెతలు, పొడుపు కథలు మొదలైన వర్గీకరణ ఉంటుంది.

ఈ యొక్క జానపద సాహిత్యాన్ని పలువురు వివిధ రకాలుగా నిర్వచించారు. లోకంలో '' జానపద గీతిక జాతి జీవనాళికి'' అన్న రూఢీ కలదు.

1) జాతికి ప్రతిబింబం జానపద సాహిత్యం అని యస్. గంగప్ప నిర్వచించాడు.
2) ''లోకశృతి'' అని డా॥ కేశరి నారాయణ శుక్ల.
3) ''లోకయన'' అను పదమే జానపద విజ్ఞానమునకు తగిన భారతీయ పర్యాయమని '' శ్రీ సునిత కుమార్ చటర్జీ పేరొకన్నారు.''
4) జానపద విజ్ఞాన మనగా వాగ్రూపమైన సారస్వతము మాత్రమే కాదని కలలు, నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, పండుగలు, మంత్రవిద్యలు మొదలైన గ్రామీన వృత్తులు కూడా దీని యందు చేరి ఉండేవి. అని ఫ్రాంసిస్ లీ ఉట్లీ వివరించారు.

జానపద వర్గీకరణకు ఉన్నటువంటి మౌఖిక సాహిత్యం, వాస్తు సంస్కృతి, జానపద సాంఘీక ఆచారాలు, జానపద ప్రధర్శన కళలు, జానపద భాష, ఈ జానపద ప్రధర్శన కళలో ఉన్నటువంటి కళారూపాలు తోలు బొమ్మలాట, యక్షగానం, బుర్ర కథ, గొరగ నృత్యం, కోలాటం, కూరవంజి, తప్పెటగుళ్ళు, గుర్రపు నృత్యం, కురవ నృత్యం, కప్పల కావడి, జట్టిజాము మొదలైనవి కళారూపాలు, వీటిలో ఉన్నటువంటి ''ఒగ్గు'' జానపద

కళాకారులు ముఖ్యులుగా చెప్పుకోవచ్చు. వీరు యాదవ భిక్షు గాయకుల్లో ప్రసిద్ధులు. వీరిని బీరప్పలు అని కూడా అంటారు. వీరు తెలంగాణలో అధికం. ''ఒగ్గు'' కళాప్రధర్శనలో మిద్దె రాములు, చుక్క సత్తయ్య ప్రసిద్ధులు.

పల్లె ప్రజల యొక్క జీవితగాధల్ని కష్టసుఖాల్ని నిజ జీవితంలో జరిగినటువంటి చరిత్రను ఒక కళారూపంలో నటన రూపంలో వేషదారణ పాత్రలతో మన కళ్ళకు కట్టినట్టుగా రాగా తాళాల శబ్దాలతో చూపిస్తు తరతరాల పురాణాలుగా అందించే అద్భుతమైన కథ '' ఒగ్గు కథ ''. ఈ ఒగ్గు కథలు జానపద కళారూపాల్లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నాయని చెప్పవచ్చు.

జానపద కళారూపాల్లో ఒగ్గు యొక్క స్థానం :

జానపద ప్రదర్శన కళారూపాల్లో ఒగ్గు కథకు ఒక ప్రత్యేకత వుంది. పల్లే ప్రజలకు వినోదాన్ని, ఆనందాన్ని పంచేవిదంగా ఒగ్గు కథలుండేవి. ఒగ్గు కళారూపాల్ని ప్రదర్శించే వారు ముఖ్యంగా ''ఒగ్గు'' అనే వాయిద్యాన్ని ఉపయోగిస్తారు, ''ఒగ్గు'' అనే పదానికి అర్థం ''బందించడం'' చర్మ విశేషమైనవని చెప్పవచ్చు ఒగ్గు అనేది శివుని యొక్క ''డమరుకాన్ని'' ''ఒగ్గు'' అని, ఒగ్గు కథలు ''ఒగ్గు'' కళాప్రదర్శనలు అని పిలువడం జరుగుతుంది. వీరు ఒగ్గును ఉపయోగించి కథను చెప్పడం వలన దీనికి ''ఒగ్గు కథ'' అనే పేరు వచ్చింది. ''ఒగ్గు'' కథను చెప్పే వాళ్ళను ఒగ్గు వాళ్లు అని, బీరప్పలు అని అంటారు. వీళ్ళు చెప్పెటటువంటి కథలు ప్రధానంగా వీరశైవానికి సంబంధించినవిగా ఉంటాయి. వీటిలో బీరప్ప కథలు, మల్లన్న కథలు, ఎల్లమ్మ కథలు మొదలైనవి చెపుతుంటారు. ఒగ్గు కథలు చెప్పేవారు తప్పకుండా ''ఒగ్గు దీక్ష'' తీసుకోవాలి. ఇది వారి యొక్క ఆచారం. ఈ దీక్షను శ్రీశైలం, వేములవాడ క్షేత్రాల్లో ఇవ్వడం జరుగుతుంది. దీక్ష 40 రోజుల పాటు ఉంటుంది. ఒగ్గు ప్రధాన నాయకుడి చేతులో ఉంటుంది.

ఒగ్గు కథ పుట్టు పూర్వోత్తరాలు :

ఒగ్గు అంటే డమరుకం అని అర్థం. మహేశ్వరుని డమరుకం నుండి పుట్టిన నాలుగు అక్షరాల నుండి ఒగ్గు పుట్టిందని, ఇదే సమస్త కళలకు మూలమని ఒగ్గు కళాకారుల అభిప్రాయం ఒగ్గు కథలు మొదటగా '' రామ '' అనే పదంతో మొదలు పెడతారు. ఈ యొక్క ఒగ్గును జాతర సమయంలో దేవాలయాల్లో దేవున్ని మేల్కొపుటకు ''ఒగ్గును'' ఉపయోగిస్తారు. రెండు వందల సంవత్సరాల క్రితం వీరభద్రుడు, మల్లిఖార్జునుడు వీరి చేతుల్లో ఉండే వాయిద్యం డమరుకం (ఒగ్గు) ధరించి గొఱ్ఱలను కాచుకుంటూ ఈ ఒగ్గుతోనే అడవుల్లో చెట్ల కింద కథలు చెప్పేవారు '' రాను రాను '' ఈ ఒగ్గుతో ఉపయొగించి కథను చెప్పడం వలన ''ఒగ్గు'' కథగా ప్రసిద్ధి చెందించది. చుక్క సత్తయ్య గారి మాటల్లో ఒగ్గు అంటే డమరకుం అని ఒగ్గు '' ఓంకారం''లో పుట్టిందని, భారతంలో శ్రీ కృష్ణుడు కుంతీ దేవికి చెప్పాడని, ఒగ్గు ఎవరి ఇంట్లో ఉంటే వాళ్ళింట్లో శివుడున్నట్టే అని ఒగ్గు శబ్దంలో ఓంకారం ఉంటుందని సనాతనమైన అర్థనారీశ్వరునితో పుంటిందని సత్తయ్య గారి అభిప్రాయం.

ప్రముఖ ఒగ్గు కళాకారుడు చిట్టి కొమురయ్య ప్రకారం - ఒక కురుమ పిల్లవాడు ఆనాటి కాలంలో జరిగిన ఎటువంటి ప్రదర్శనలు చూడలేదని బాదపడుతుంటే శంకరుడు చూసి అతనికి జంగమయ్య రూపంలో దర్శనమిచ్చి ఆ పిల్లవాన్ని ప్రశ్నిస్తాడు. అతుడు చెప్పిన మాటలు విని అతనికి ఒక వరం ఇస్తాడు నీ నాలుక ఒక కాగితం, నీ కొండ నాలుక ఒక కలం, నీ స్వరమే ఒక రాగం నీకిది శృతిలేని కథ అవుతుంది అని రామాయణం కన్నా హెచ్చుగా పోలేవు. భారతం కంటే బహు బాగా పోతావుఅని వరమిస్తాడు. అలా చెపుతున్న సమయంలో గొర్లు పోతుంటే కురుమ పిల్లడు జప్ప జప్ప చెప్పు స్వామి అని అంటాడు అప్పుడు శివుడు అడవిలో తన మహిమతో ఒక దిక్కున రాగి చెట్టు మరో దిక్కు మర్రి చెట్టు సృష్టించి వాటి పేర్లను చెప్పించి వాటిలోని మొదటి అక్షరాలను కలిపి చెప్పమనగానే '' రామ '' అని పలుకుతాడు. వాటిని వెంట వెంటనే పలుకమనగానే రామ రామ రామ రామ

అని పలుకుతున్న సమయంలో బాలుని నాలుకను బయటకు లాగి నాలుకపై నాలుగు అక్షరాలు రాస్తాడు. ఇదే నీకు శాస్త్రమని దీని ద్వారా ఏ కథ అయినా వస్తదిదని చెప్పి శివుడు వెళ్లిపోతాడు. ఈ విధంగా శంకరుని వల్ల ఒగ్గు కథ పుట్టింది అని అతని అభిప్రాయం. అందుకు "ఒగ్గు" కళాకారులు మొదటి "రామ సబ్దం" తో కథను మొదలు పెడుతారు.

ఒగ్గు కథ నేపథ్యం పరిశీలించినట్లయితే ఒగ్గు కథలు వివిధ రకాలుగా ఉంటాయి. ఇందులో జానపద పౌరాణిక, కథలు, చారిత్రక కథలు కల్పితాలు, మొదలైనవి ఉంటాయి.

ఈ కథ లక్షణాలు మొదటగా కథా గంగా ప్రార్థనతో మొదలై మంగళంతో ముగుస్తాయి. ఇవి ముఖ్యంగా శైవ సాంప్రదాయానికి సంబంధించినవి.

కథా లక్షణాలు :

1. కథా "రామ" శబ్దంతో మొదలవుతుంది.
2. గంగా ప్రార్థనతో మొదలు.
3. అప్పటికప్పుడు కథను అల్లుకుంటు ఆశువుగా చెప్పడం.
4. కళా ప్రధర్శనతో ఒక్కొక్కరి శైలి వేరు వేరుగా ఉంటుంది.
5. ఒక్కడే అన్ని పాత్రలు, స్త్రీల పాత్రులు కూడా ధరిస్తాడు.
6. శ్రోతలకు అనుగుణంగా కథా ఘట్టాలు సందర్భాను సారంగా ఉంటాయి.
7. రాత్రిపూట ప్రారంభమై తెల్లవార్లు ప్రదర్శిస్తారు.
8. రామ పదంతో మొదలై "మంగళం" పాటతో అంతం అవుతుంది.

ఉదా :

హరి మారీ..... రఘు నందా.....
హరి హరి బ్రహ్మాండమా
హరిలోక నాచారీ
మద్దుల మారెళ్ళు, మా వేటి బిడ్డా
బుద్ధి జెప్పిందానా, భూనాంచారి
విద్య నేర్పిందానా వీరహనుమళ్ళు
చదువు నేర్పిందానా సాంబశివుడా
అగచూడు.....అగజూడు.....
అమ్మవారు పార్వతి పదివేల దండమే .... ఓ రామ రామ.....

అంటు కథ ప్రారంభం అవుతుంది. తర్వాత గంగ ప్రార్థనతో దేవతలను తలుచుకొని

శరణు శరణు మాయమ్మా రాణీ
శాంభవీ రాణి.... శాంభవీ రాణీ
కరుణజూడు కన్నతల్లీ... గంగా భవాణి... ఘనకల్పవల్లీ
పుట్టినాది గంగతల్లి... ఈ పుడమిలోన..... ఈ పుడమిలోన....

అంటూ గంగను తలచుకుని తర్వాత గణపతి దేవున్ని ప్రార్థించి. తర్వాత పంచభూతీలను ప్రార్థిస్తారు.

వేషధారణ :

ఒగ్గు కథను ప్రదర్శించే సమయంలో ఒక ప్రధాన కథానాయకునితో పాటు నలుగురు లేక ఆరుగురు పాత్రదారుల ఉంటారు. వీరిలో ఒకరు వంతగాడు. ఇద్దరు వాయిద్యకారులు, ఒకరు రణభేరి ఊదు తుంటాడు. మరొకరు తాళం వాయిస్తారు. ప్రధాన కథా నాయకుడు ముఖానికి పసుపును రాసుకొని ఎర్రటి బొట్టుతో తెల్లటి ధోవతిని, రంగు రంగుల అంగిని, కండువను నడుముకు చుట్టుకొని ఒక చేత రంగుల గుడ్డను, ఒక చేత "ఒగ్గు" ను ధరించి ఉంటాడు. మిగితా వారు కడియం, కాళ్ళకు గజ్జలు, మొదలైన వస్తువులతో ప్రదర్శిస్తారు. ఒగ్గు కథా ప్రధానంగా కథ ప్రక్రియ అయినా ఇందులోని గేయాలల్లో తాళ, నృత్య గతులకు, వార, శృంగార, రౌద్ర, కరుణా, రసాలు, మొదలైన అంశాలకు ప్రాధాన్యం ఉంటుంది.

ఉదా :

నామీద లేని బదనాము పెట్టి
అగ్గి గండముల నన్ను అగ్గిపాలు
చెయబట్టే దేవుడు ॥ గంగమ్మ ॥

అమ్మా....
వాడ వాడ చెల్లలు రండమ్మా మీరు
తల్లి దండాలమ్మా మీకు
మీ ముఖము చూసి వెళ్ళిపోతు
నేను ఇగరాను తల్లి ఇగరాను తల్లి ॥ గంగమ్మ ॥

అంటు శోక రసాన్ని పండించి ప్రేక్షకులను ఏడి పిస్తారు. మరో సందర్భంలో

ఒక్కొక్క డప్పంత శివ సత్తంత
కాలు కదిలియమ్మె మావూరాల ఎల్లమ్మ
గజ్జే కదిలించమ్మో ఒయ్యారం ఒలకంగా..

అంటు వీర రసంతో ప్రజల్ని ఉద్రేగపరుస్తారు. ఈ విధంగ ప్రాధాన్యతను సంపాదించుకున్న "ఒగ్గు కథ" ఎందరో ప్రముఖులు "ఒగ్గు కథకు" విశిష్టమైన సేవ చేసినారు. వారిలో ముఖ్యులుగా మిద్దెరాములు, చుక్క సత్తయ్య, చిట్టి కిమరయ్య కొందరని చెప్పవచ్చు. మిద్దె రాములు 1990 లో మారిషస్‌లో జరిగిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రదర్శినలిచ్చి అప్పటి ప్రధాని అనురధ్ జగన్నాథ్, గవర్నర్ రంగస్వామి రంగడుల యొక్క ప్రశంసలందుకొని "జానపద కళాబ్రహ్మ" బిరుదుతో తనదైన ముద్రవేసుకున్నాడు. చుక్క సత్తయ్య ఒగ్గు ప్రదర్శనలో 40 సంవత్సరాల ప్రస్తానంలో దేశ, విదేశాల్లో 12 వేలకు పైగా ప్రదర్శనలిచ్చి, 60 కి పైగా ప్రముఖ కథలను చెప్పి 2004వ సంవత్సరంలో అబ్దుల్ కలాం చేతుల మీదరుగా " కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు" పొంది 2017 నవంబర్ 9వ తేదిన ఒగ్గు కళా ప్రదర్శనలో తనదైన శైలి చూపించి శివైక్యం పొందాడు.

ఆధార గ్రంథాలు :

1) జానపద సరస్వతి - 2008 (తెలుగు జానపద సాహిత్య పరిషత్తు, హైద్రాబాద్)
2) జానపద - డా॥ తరపట్ల సత్యనారాణ.
3) కదంబం - మూసి పత్రిక (డా॥ సాగికమలాకర శర్మ).

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జైన వాఙ్మయం – కథా సాహిత్యం

– డా॥. ఆర్. కుసుమ కుమారి, తెలుగు విభాగాధిపతి, డా॥ వి.యస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల (ఎ), విశాఖపట్నం.

జైన వాఙ్మయం- పరిచయం.

జైన ధర్మం బౌద్ధ ధర్మం కంటే ప్రాచీనమైనది. అయితే - జైన ధర్మానికి సంబంధించిన సాహిత్యం బౌద్ధ ధర్మం సాహిత్యం కంటే ఆలస్యంగా దొరికింది. అందువల్ల, బౌద్ధ ధర్మం సాహిత్యమే ముందు వచ్చినట్లు అభిప్రాయం ఏర్పడిపోయింది.

భారతీయ సాహిత్యంలో జైన సాహిత్యం ప్రముఖ మైంది. జైనులు తమ రచనలను జన సామాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవగాహన కలిగించే రీతిలో రచించారు. ప్రాచీన వ్యాఖ్యానాలను ప్రాకృత భాషలైన మాగధీ, మహారాష్ట్ర భాషల్లో రాశారు. ఎనిమిదవ శతాబ్ధిలో దిగంబర జైనులు సంస్కృతంలో రాయడం ప్రారంభించారు. శ్వేతాంబర జైనులు ఎనిమిదో శతాబ్ధి తరువాత సంస్కృతంలో రాయడం మొదలుపెట్టారు. ఆ రచనలు సరళ సంస్కృతంలో ఆ విధమైన భాషారీతుల్లో వచ్చాయి. 10వ శతాబ్ధి నుంచి 12వ శతాబ్ధి వరకూ అపభ్రంశ మాండలికాల్లో రాశారు. ఆ తరువాత కాలంలో దేశ భాషల్లో రాశారు.

జైన సాహిత్యం దక్షిణాదిన తమిళ కన్నడ భాషల్లో వచ్చింది. ఉత్తరాదిన గుజరాతీ, హిందీ భాషల్లో వచ్చింది. భారతీయ సాహిత్యంలో జైనులు స్పృశించని ప్రక్రియ ఏదీ లేదు. పురాణాలు - ఆఖ్యానాలు - నాటకాలు- స్తోత్రాలు- వంటి ప్రక్రియలన్నింటిలోనూ రాశారు. కొన్ని గ్రంథాలు ప్రజల వాడుక భాషలో సరళంగా వచ్చాయి. కొన్ని కావ్యాలు అలంకారిక కావ్యశైలిలో వచ్చాయి. చిన్న వివరణలతో జైన సాహిత్యంలో- నిజుక్తులు (నిర్యుక్తులు) - వ్యాఖ్యానాలుగా వచ్చాయి.ఆ తరువాత, ప్రాకృతంలో విపుల వ్యాఖ్యానాలుగా రూపొందాయి. వాటి ఆధారంగా భాష్యములు చూర్ణికలు - సంస్కృతవాఖ్యానాలు- వచ్చాయి. బౌద్ధమునులువలె, జైనమునులు కూడా తమ ధర్మోపదేశాలను కథల రూపంలో చెప్పి, జైన ధర్మ వ్యాప్తికి కృషి చేశారు.

అన్ని కథల్లోనూ కనిపిస్తుంది. ఒక్క విషయంలో జైన కథలు ప్రత్యేకత ఉంది. బౌద్ధ కథల్లో - వస్తువు విషయంలోనూ - రూపం విషయంలోనూ కూడా- చాలా వరకూ మూసపోతధోరణి కనిపిస్తుంది. అయితే జైన కథలు ఆ విధంగా లేవు. వస్తు రూపాలు - రెండింటి లోనూ వైవిధ్యత దర్శనమౌతుంది. అంతేకాకుండా, ఆనాటి ప్రజల భాషల్లో వచ్చాయి. ఆనాటి సమాజానికి అద్దంపట్టాయి.

జైన కథలు :

రాజుమేఘరథుని కథ :

ఇంద్రుని సభలో దైవ స్వరూపులయిన ఇద్దరు భూలోకవాసులు ఒక విషయంపై చర్చించారు. తనను శరణు కోరిన వాని ప్రాణాలు కాపాడడానికి తన ప్రాణాలను సైతం త్యాగం చేయగల ధైర్యశాలులు భూలోకంలోని ఉన్నారని అందులో ఒకడు అన్నాడు. రెండోవాడు ఒప్పుకోలేదు. అప్పుడు ఇంద్రుడు వాళ్లిద్దర్ని భూలోకంలోకి వెళ్లి స్వయంగా చూసి రమ్మన్నాడు ఒకడు డేగగా మారాడు. రెండోవాడు పావురంగా మారాడు. భూలోకంలో ప్రవేశించారు. రాజు మేఘరథుడు కొలువు తీరి ఉన్నాడు. అంతలో ఒక పావురం భయంతో ఆరాజు పాదాల మీద పడింది. అంతలో అక్కడకు ఒక డేగ వచ్చి, ఆ పావురం తన ఆహారమని, ఇమ్మని అడిగింది. అది నన్ను రక్షణ కోరింది కాబట్టి, దాన్ని ఇవ్వనన్నాడు. మరేవైనా ఆహారం ఇస్తానన్నాడు. మరో పావురాన్ని చంపి మాంసం తెస్తానన్నారు మంత్రులు. రాజు ఒద్దన్నాడు. ఒక జీవిని రక్షించడానికి మరో జీవిని చంపడం ధర్మం కాదన్నాడు.

తన మాంసాన్నే డేగకు ఇస్తానన్నాడు. పావురం ఎంత బరువుందో, అంత మాంసం ఇవ్వాలంది డేగ. రాజు ఒప్పుకున్నాడు. ఒకవైపు పావురాన్ని ఉంచారు. రెండోవైపు రాజు తన శరీరం నుంచి మాంసం కోసి ఉంచారు. ఎంతకీ సరి తూగలేదు. అప్పుడు రాజు తాను వెళ్లి త్రాసులో కూర్చునాడు. ధ్యానం ప్రారంభించాడు. అప్పుడు ఆ డేగ, పావురం అసలు రూపం ధరించి, రాజు ధైర్యాన్ని, త్యాగాన్ని ప్రశంచించారు. సభలోని అందరూ ఆశ్చర్యపోయి, రాజుని ప్రశంసించారు. ఇదీ ఈ కథ సారాంశం. సందేశం స్పష్టంగానే ఉంది.

చంద్రకౌషికుని కథ :

భగవాన్ మహావీర్ మునిగా ఉన్నప్పుడు కథ ఇది. ఒకసారి అతడు వాచాల గ్రామం వెళుతున్నాడు. దారిలో దట్టమైన అడవి ఉంది. అందులో - చంద్రకౌషక- అనే భయంకరమైన పాము ఉంది. అది తన క్రూరమైన చూపుని ఎవరిమీద ప్రసరించినా అతడు మసైపోతాడు. ఈగ్రామం వాసులందరూ ఆ పామువల్ల భయంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. భగవాన్ మహావీర్‌ని ఆ అడవిలోంచి వెళ్లోద్దన్నారు. అయినా అతడు వెళ్లాడు. చెట్టు కింద కూర్చుని ధ్యానంలో మునిగిపోయాడు. పాము అతణ్ని చూసి పలు విధాల భయపెట్టింది. అతడు ధ్యానంలో అంచలంచలగా ఉండిపోయాడు. అది మరీ ఉగ్ర రూపం దాల్చి, తన విషాన్ని అతని మీద చిమ్మింది. అతడు చలించలేదు. అతడికి ఏమీ కాలేదు. పాము బలంగా అతని బొటన వేలు మీద కాటు వేసింది, రక్తానికి బదులు అతని వేలు నుంచి పాలు వచ్చాయి. అప్పుడు అతడు పాముతో "శాంతించు, శాంతించు ! నువ్వేమి చేస్తున్నావో తెలుసుకో! అన్నాడు. ఆ పాముకి తన పూర్వ జన్మలు రెండు గుర్తుకు వచ్చాయి. జీవిత సత్యాన్ని గ్రహించింది. పూర్వ జన్మల ప్రభావంతో - కోపం - అహకారం - కలిగాయని తెలుసు కుంది. ఎవరికీ ఏ హాని చేయకుండా, ప్రశాంత జీవితాన్ని ప్రారంభించింది. ప్రజలు భయవిముక్తులయి సుఖంగా జీవిస్తారు. ఇదీ కథా సారంశం. సందేశం స్పష్టంగానే ఉంది.

భగవాన్ మహావీర- పశులకాపరి - కథ :

ముని మహావీర చెట్టు కింద ధ్యానం చేసుకుంటూ ఉంటాడు. ఒక పశుల కాపరి అక్కడ గోవులను మేపుతూ ఉంటాడు. ఆ పశువుల కాపరి తన గోవులను కొంతసేపు చూడమని మహావీర్‌తో చెప్పి, అతడు సామాన్లు కొనుక్కో వడానికి వెళ్లిపోయాడు. ముని మహావీర ధ్యానంలో ఉండిపోయి ఏమీ మాట్లడలేదు. కొంతసేపు పోయాక ఆ పశువుల కాపరి తిరిగి వచ్చాడు. అక్కడ గోవులు కనిపించ లేదు. మహావీర్‌ని అడిగాడు. అతడు ధ్యానంలో ఉండి మాట్లాడలేదు. వాటిని వెతకడానికి మళ్లీ వెళ్లిపోయాడు. అవి ఎక్కడా కనింపించలేదు. అతడు తిరిగి వచ్చాడు. గోవులన్నీ బాగా మేసి అక్కడికి తిగి వచ్చాయి. అతడు అది చూసి ఆశ్చర్యపోయాడు. అంతేకాకుండా, మహావీర్ తన గోవులను మాయం చేశాడని తలచి, అతణ్ని కొరడాతో కొట్టబోయాడు. ఒక దేవ దూత వచ్చి పశుల కాపరిని అడ్డుకుంది. మహావీర్ గురించి చెప్పింది. అతడు పశ్చాత్తాప పడ్డాడు. మహావీర్ మునికి ఆ పశుల కాపరి మీద ఏమాత్రం కోపం లేదు. ఆ దేవదూత మహావీర్ మునికి అవసరమైనప్పుడు వచ్చి సాయం చేస్తానంటుంది. ముని ఒద్దన్నాడు. కేవల్ - జ్ఞాన్- స్వశక్తితోనే జైనమునులు సంపాదించాలంటాడు. ఇదీ సారాంశం.

ఆనంద్‌శ్రావక్ - కథ :

వాణిజ్య నగరంలో ఆనంద్ అనే గొప్ప ధనవంతు డున్నాడు. అతడు సంసార జీవితాన్ని గడుపుతున్న గృహస్థుడు. మహావీర్ ముని ఉపన్యాసం విని, అతడు గృహస్థు ఆచరించాల్సిన పన్నెండు ప్రమాణాలు స్వీకరిం చాడు. ఆ ప్రమాణాలకు పవిత్రంగా పద్నాలుగేళ్లు పాటించాడు. ఆ తరువాత, కుటుంబ బాధ్యతలు, వ్యాపారం కొడుకులకు అప్పగించి, ఆధ్యాత్మిక జీవన విధానంలోకి వెళ్లిపోయాడు. కొంతకాలానికి - అవిధి జ్ఞానం

పొందాడు. అవధి జ్ఞానంలో అతడు పన్నెండో దేవలోకాన్ని చూడగలిగాడు. ఒకరోజున మహావీర్ ముని ప్రధాన శిష్యుడు గౌతమిస్వామి ఆనంద్‌కి చూడ్డానికి వెళ్లాడు. ఆ సందర్భంలో, ఆనంద్ ఆ విషయం గౌతమిస్వామికి చెప్పాడు. అతడు విశ్వసించలేదు. పైపెచ్చు, అతణ్ని పశ్చాత్తాపం పడమన్నాడు. సత్యం చెప్పినందుకు ఎందుకు పశ్చాత్తాపడాలి-అని ప్రశ్నించాడు. ఆ విషయాన్ని గౌతమి స్వామి, మహావీర్ మునికి చెప్పాడు. ఆనంద్ చెప్పింది వాస్తవమని గౌతమిస్వామికి చెప్పి, అతణ్ని ఆనంద్‌కి క్షమాపణ చెప్పమన్నాడు. అతడు మహావీర్ చెప్పినట్లు చేశాడు. సత్యమే ప్రధానమని మహావీర్ నిరూపించి నందుకు ఆనంద్ సంతసించాడు. ఏ ఇతర సంబంధాలు, సత్యంకంటే గొప్పవి కావన్నదే సందేశం.

సూరసేన్- మహాసేన్- ల కథ :

సూరసేన్- మహాసేన్ - అనే రాజపుత్రులు ప్రేమతో అన్యోనంగా కలిసి జీవిస్తారు. మహాసేన్ నాలుకమీద కురువు లేచింది. ఎన్ని చికిత్సలు చేయించినా పోలేదు. సూరసేన్ తన తమ్ముని ఆరోగ్యం కుదుట పడేవరకూ తాను ఆహారం ముట్టనని సంకల్పించాడు. నామోకార్-మంత్రం జపించి, ఆ పవిత్ర జలాన్ని అతని నాలుక మీద చల్లాడు. వెంటనే బాధ కొంతవరకూ తగ్గింది. ఆ మంత్ర జపాన్ని కొన్నాళ్లు కొనసాగించి, ఆ పవిత్ర జలాన్ని నాలుక మీద చల్లడం వల్ల - ఆ కురువు పోయింది. బాధ పోయింది. అతడు పూర్తిగా కోలుకున్నాడు. అది చూసిన అందర్లో ఆ మంత్రం పట్ల విశ్వాసం పెరిగింది. ఆచార్య భద్రబాబు, మహాసేన్ పూర్వజన్మంలో చేసిన పాపం వల్ల ఆ విధంగా బాధపడ్డాడని చెప్పాడు. పూర్వజన్మంలో ఓ జైనమునిని పాము కుట్టింది. మహాసేన్ దాన్ని చంప బోతాడు. అంతేకాకుండా, అది తప్పని చెప్పినా, పశ్చాత్తాపం పడడు. అందువల్ల ఈ జన్మంలో బాధ పడ్డాడని చెప్తాడు. కర్మ సిద్ధాంతం మీద విశ్వాసం వివరించ బడింది.

రాణిచెల్నా - రాజుశ్రేణిక్- లకథ :

ఈ కథ భగవాన్ మహావీర్ కాలానికి చెందింది. మగధరాజు శ్రేణిక్- బౌద్ధమతాభిమాని. రాణిచెల్నా-జైనమతాభిమాని, జైనమునులు చెబుతున్న ఆత్మ నిగ్రహం- అహింస- ఎవరూ పాటించలేరని రాజు అభిప్రాయం. జైనమునుల పట్ల అతనికి విశ్వాసం లేదు. ఒకరోజున రాజు అడవికి వేటకు వెళ్లాడు. ధ్యానంలో ఉన్న జైనమునిని చూశాడు. వేట కుక్కలను అతని మీదకు ఉసికొల్పాడు. జైనముని చలించలేదు. బాణా లను సంధించి ముని మీదకు విడిచిపెట్టాడు. అవి అతడి దరికి వెళ్లలేదు. అప్పుడు కోపంతో అతని మెడలో చచ్చిన పాము వేసి రాజ భవనానికి వెళ్లిపోయాడు. ఆ విషయం తెలిసి రాణి విచారించింది. రాజుని తీసుకుని జైనముని దగ్గరకు వచ్చింది. జైనముని మీద పాకుతున్న చీమలనూ పురగులనూ, చచ్చిన పామును తీసివేసి, అతని శరీరం శుభ్రపరిచి, మంచి గంధం పూసింది. కొంతసేపు పోయాక, జైనముని కళ్లువిప్పి చూశాడు. తనకు హానీచేసిన రాజునీ - తనకు సేవ చేసిన రాణినీ - ఇద్దర్నీ సమానమైన ప్రేమతో ఆశీర్వదించాడు.

కమలసేన్-కథ :

శ్రాపత్ శేథ్, అతని భార్య సుందరి అంకిత భావంతో ప్రమాణాలు పాటిస్తారు. ఆ దంపతుల కొడుకు, కమల సేన్‌కి మతంపట్ల, ప్రమాణాలు పట్ల, విశ్వాసంలేదు. ఒకసారి తల్లిదండ్రులు అతణ్ని ఆచార్య గుణసార్- సూరి వద్దకు తీసుకువెళ్లాడు. అతడు చక్కని కథలు చెప్తూ జైనధర్మ విషయాలు బోదిస్తాడు. కథల పట్ల ఆసక్తితో కమలసేన్ రోజూ వెళ్లి ఆచార్యుని ఉపన్యాసాలు వింటాడు. "నువ్వు ఏమైనా ప్రమాణాలు పాటిస్తావా?" అని ఆచార్యుడు అడిగాడు. "కుమ్మరివాని బట్టతల చూడకుండా భోజనం చేయను." అన్న ప్రమాణాన్ని పాటిస్తానంటాడు. ఆచార్యులు కాదనకుండా సరేనన్నాడు. ఒక రోజు కుమ్మరి అడవికి వెళ్లి మట్టి తవ్వుతాడు. అతడికి నగలు ఉన్న కుండ దొరికింది. అంతలో కమలసేన్ ఆ కుమ్మరి బట్టతల చూశాకే భోజనం చేయాలి కాబట్టి అక్కడికి వచ్చాడు. అతని బట్టతల చూసి-చూశాను- అని

కేక వేశాడు. దొరికిన నగలకుండ చూశాడేమోననుకుని- ఎవరికీ చెప్పొద్దు. సగం నీకు ఇస్తాను- అంటాడు కుమ్మరి. కమలసేన్ అనలు విషయం తెలిసి తబ్బిబ్బయి పోయాడు.

"నేను సరదాకి చెప్పిన ప్రమాణాన్ని పాటిస్తేనే, ఇంత ధనం దొరికింది. నేను మనస్ఫూర్తిగా ప్రమాణాన్ని స్వీకరించి పాటిస్తే, మరెంతో ధనం వచ్చి ఉండేది!" అనుకున్నాడు. ఆ తరువాత ఎన్నో ప్రమాణాలు పాటిస్తూ సుఖజీవనం గడుపుతాడు.

పునియా శ్రావక్ కథ :

పునియాశ్రావక్ - అతని భార్య బీద దంపతులు. వాళ్లు రెండు ప్రమాణాలు పాటిస్తారు. ఒకటోది -రోజుకి ఒక అణాకంటే ఎక్కువ సంపాదించకూడదు. రెండోది- సత్యసంధులకు ఆహారం ఇవ్వాలి. అంతేకాకుండా, అతడు - సమాయిక - చేస్తూ ధ్యానం మీద ఉండలేక పోయాడు. భార్యను అడిగాడు. అవుపేడ తెచ్చి వంట చేశానని చెప్పింది. తను కష్టపడి సంపాదించిన డబ్బుతో కొన్నది కాదు కాబట్టి తప్పు జరిగిందని భార్యకు చెప్పాడు. గొప్ప నీతినియమాలు పాటిస్తూ, సమాయిక చేయడంవల్ల - భగవాన్ మహావీర్ అతణ్ని ప్రశంసించాడు. ఒకరోజు శ్రేణిక్ మహారాజు భగవాన్ మహావీర్‌ని- పాపకర్మలు పోవడానికి ఏమిచేయాలి- అని అడిగాడు. పునియా శ్రావక్ దగ్గరున్న - సమాయిక- కనుక్కోమని చెప్పాడు. రాజు అప్పుడు పునియా శ్రావక్‌ను అడిగాడు. సమాయిక - మతాచారం - అమ్మబడేది- కొనబడేది- కాదని చెప్పాడు. రాజు అతని విశ్వాసం పట్ల, నిజాయితీ పట్ల ఆశ్చర్య పోయాడు. నిరాశతో వెనుదిరిగాడు.

డబ్బు నుంచి కథ :

ఇద్దరు అన్నదమ్ములు ఒక ఊరిలో వ్యాపారం చేసి, ధనం సంపాదించి తిరిగి సొంత ఊరు వెళ్తూ ఉంటారు. వారిలో వారికి ఆ డబ్బును సొంతం చేసుకోవాలన్న కోరిక కలిగింది, ఒకడ్ని చంపి రెండోవాడు ఆ డబ్బు సొంతం చేసుకోవాలనుకుంటాడు. ఆ తరువాత, అటువంటి ఆలోచన వచ్చినందుకు వాళ్లు సిగ్గుపడి, ఒకరికొకరు నిజాన్ని చెప్పుకుంటారు. ఆ చెడు ఆలోచనకు మూలమైన డబ్బు సంచిని ఒక చెరువులో విసిరేసి వెళ్లిపోతారు. ఒక చేప ఆ డబ్బును మింగేసింది. ఆ చేపను ఒక ఇంటి యజమానురాలు కొంది. దాన్ని తరుగుతుంటే - ఆ డబ్బు సంచి బయట పడింది. ఆ సందర్భంలో ఆ ఇద్దరి మధ్య జగడం జరిగింది. చివరకు, యజమానురాలు ప్రాణాలు కోల్పోయింది.

చిలుకగా మారిన విక్రమార్కుడి కథ :

బావదేరసూరి క్రీస్తుశకం 1255లో పార్శ్వనాథ చరిత - రచించాడు. పార్శ్వనాథ చరిత - ప్రధాన కథ. ఎన్నో కథలను జైన సారస్వతం నుంచి, లౌకిక సాహిత్యం నుంచి సేకరించి ఇందులో చేర్చాడు. గాలిలో మేడలుకట్టిన బ్రాహ్మణుడి కథ - బంగారు మనిషిని చంపితే, అతడు నిధిగా మారినకథ - రోగి అయిన హరిశ్చంద్రుడి కథ - నలుగురు కోడళ్లు కథ- ఆ విధంగా ఎన్నో కథలున్నాయి. అందులోనున్న పైన పేర్కొన్న కథనే సారాంశ రూపంలో చెప్పుకుందాం.

సకల విద్యా సమన్వితుడయిన విక్రమార్క మహా రాజు, పరకాయ ప్రవేశ విద్య కూడ నేర్చుకున్నాడు. ఒకసారి విక్రమార్కుడు తన దేహాన్ని విడిచి ఒక ఏనుగు శరీరంలో ప్రవేశిస్తాడు. ఆ బ్రాహ్మణుడు ఆ సమయం చేసి విక్రమార్కునిదేహంలో ప్రవేశిస్తాడు. విక్రమార్కుడు ఇక చిలుక శరీరంలో ప్రవేశించి, వేటగాడికి దొరుకుతాడు. ఆ వేటగాడు ఆ చిలుకను మహారాణికి అమ్ముతాడు. అతడు ఆమెకు సమస్యా పూరణలు - ఉపదేశాలు- జైన మత బోధనలు - చేస్తూ ఉంటాడు. రాణి చిలుకకు ఒక సమస్య ఇస్తుంది. "పాములను విషం లేకుండా చేస్తుంది. దేవతలను శక్తి హీనులను చేస్తుంది. సింహాలను బంధిస్తుంది. చిన్నపిల్లలు సైతం దాన్ని చేతులతో పట్టుకోగలరు. అదేమిటి?" చిత్రకారుడి కుంచె - అని చిలుక చెప్తుంది. ఆ చిలకను మహారాణి పలువిధాలుగా పరీక్షించి, ఆ చిలుకే తన భర్త అయిన విక్రమార్క మహారాజని

నిర్ధారించుకుంది. విక్రమార్కుడు ఒకనాడు బల్లి చిలుక చావుకి మహారాణి శోకించి తాను కూడా చనిపోతా నంటుంది, వంచకుడైన ఆ బ్రాహ్మణుడు చిలుక శరీరంలో ప్రవేశిస్తాడు. అప్పుడు విక్రమార్కుడు తన నిజశరీరంలో ప్రవేశించి మహారాణి ముందు ప్రత్యక్ష మౌతాడు. ఇదీ సారాంశం. బ్రాహ్మణుని మోసం నుంచి విక్రమార్కుడు ఏవిధంగా తప్పించుకుని, నిజరూపంలోకి వచ్చాడో ఈ కథ వివరిస్తుంది.

ఈ విధంగా జైనులు ఎన్నో గొప్ప కథాకావ్యాలను గ్రంథాలను - రచించి- భారతీయ కథను ఉన్నతశిఖరాల మీద నిలబెట్టారు.

ముగింపు వ్యాఖ్యానం :

కథా సాహిత్యంలో ఆకాలంలో జైనధర్మం చేసినంతటి కృషి అటు బౌద్ధ ధర్మంలో కాని - ఇటు హిందూధర్మంలో కానీ జరగలేదు.

ప్రజల భాషలో రచించిన కథలే ప్రజల్లోకి వెళ్తాయని జైన ధర్మం మొదట గుర్తించింది. ఆ దిశలోనే కథారచన సాగించారు. జైనధర్మ ప్రజ్ఞల వ్యాప్తికి, కథలనే కళా సాధనంగా చేసుకున్నావారు జైనరచయితలే. ఆకాలంలో ఆ ప్రక్రియను అభివృద్ధి చేసినవాళ్లు వాళ్లే. ప్రాకృతం- సంస్కృతం- ప్రాకృతం సంస్కృత మిశ్రమం - అపభ్రంశం- భారతీయ ప్రాంతీయ భాషల్లో జైనకథలు వచ్చాయి. ఆ భాషా పరిణామక్రమం ఆ కథల్లో తెలుస్తుంది.

నీతులను నీతులుగా చెప్పకుండా, వాస్తవిక సమాజ చిత్రణలోంచి-జీవిత చిత్రణలోంచి- స్పష్టమైన అవగాహన కలిగేటట్లు చిత్రించారు.

సన్యాసులు- బ్రాహ్మణులు- రాజుల- వారి జీవిత చిత్రణే కాకుండా - సామాన్యుల జీవిత చిత్రణకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు.

కరుణ- క్షమ - ప్రేమ- రసాలతోపాటు హాస్య వ్యంగ్య రసాలను కూడా కథారచనలో ఒలికించి ప్రత్యేకతను చాటుకున్నారు.

ప్రాచీన భారతీయ కథను సుసంపన్నం చేసి, ఉన్నత శిఖరాలమీద నిలబెట్టారు. ఆ సాహిత్యాన్ని భద్ర పరచడంలో కూడా ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. తమిళం- కన్నడం- లో వచ్చిన జైన సాహిత్యం ప్రపంచ వ్యాప్తంగా సుప్రసిద్ధమయింది.

సంప్రదించిన గ్రంథాలు :

1. Jain story Book – Federation of Jain Association in North America Raleigh,NC 27607-3969, USA – 2005.
2. Jain Authorship in Tamil literature : A reassessment TAKA NOBU TAKAHASHT – paper read t the 14th world Sanskrit conference, Kyoto-02-09-2009.
3. Stories from Jainsim – Kumarpal Desai – Jaibhikhkhu Sahitya Trust, Ahmedabad.
4. A comprehensive History of Jainsim – parts 1 and 2 – Firm KLMPVTLTD., Kolkata – Asim Kumar Chatterjee.
5. History of Indian Literature – A. Weber – Translation by John Manna and Theodor Zacharial, London – 1914.
6. History of Indian Literature – M. Winternitz – M. Winternitz – edited by Mrs Ketkar- Oriental books reprints corporation – New Delhi – 1972.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రాయలసీమ రచయిత్రుల కథల్లోని ఇతివృత్త వైవిధ్యం

– కోడూరు జయ ప్రకాష్, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

కథ, కథానికలు పర్యాయ పదాలుగా వ్యవహారంలో వాడుతున్నారు. కథ అంటే సంభాషించడం, చెప్పడం అనే అర్థాలున్నాయి. చూసినవి, ఆలోచించినవి, అర్థం చేసుకున్నవి పక్కవారికి చెప్పడమే కథ. కొందరు నోటితో చెప్తారు. కొందరు కలాలతో చెప్తారు. తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియ ఎంతో విశిష్టతను సంతరించుకొని ఉంది. కథను రచయితలందరూ సమర్థవంతంగా, అర్థవంతంగా, జనరంజకంగా రచించడం జరుగుతుంది.

ఇతివృత్తం అంటే కథలోని ముఖ్య విషయం. కథ ఏ అంశాన్ని ప్రధాన వస్తువుగా తీసుకుంటారో దానిని ఇతివృత్తం అంటారు. కథకు ఇతివృత్తం ప్రాణం. మన సాహిత్యంలోని కథా ప్రక్రియలో మొదటి దేవుళ్ళ కథలు, రాజుల కథలు, దయ్యాల కథలు, జంతువుల కథలు, పక్షుల కథలు ఉండేవి. ఇప్పుడు వాటిని విడిచి సమాజ అవగాహనకు ఎదిగి, మనుషుల ఆలోచనలనూ ఆందోళనలనూ, అవసరాలనూ కథలుగా రాయడం జరుగుతుంది. రచయితలు కథావస్తువు ను ఎక్కడి నుంచో తీసుకోరు. మన సమాజంలో నిత్యం జరుగుతున్న సంఘటనలు, సన్నివేశాలు సమస్యలను వస్తువుగా తీసుకొని వారి మేధాశక్తితో ఊహశక్తితో, సృజనాత్మకతో ఆ వస్తువులకు కలంతో ప్రాణం పోసి కథలు రాయడం జరుగుతుంది.

కాలం మారుతోంది. కాలానుగుణంగా సమాజం మారుతోంది... కాలానికి సమాజానికి అనుకూలంగా కథ ప్రక్రియ కూడా రూపాంతరం చెంది నేడు కథానికగా స్థిరపడింది. దీనినే సంక్షిప్త రూపంలో కథ అని వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని బలపరుస్తూ అన్ని పురాణం లోని 337వ అధ్యాయం లో కావ్యాది లక్షణ నిరూపణ ఈ శ్లోకం కథానిక గూర్చి ప్రస్తావించింది.

"ఆఖ్యాయికా కథా ఖండకథా పరికథ తథా
కథానికేతి మన్యంతే గద్య కావ్యంచ పరికథ" అని ఉంది.

ఇందులోని కథని అనే కథగా పిలుస్తున్నారు. ఇంత ప్రాచీనమైన కథా ప్రక్రియకు ఇతివృత్తమే ఆయువుపట్టు. ఇతివృత్తం అనేది కథను ప్రభావితం చేసేదిగా ఉండాలి. అంటే సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా తీసుకోబడిన ఇతివృత్తం గల కథలు కలకాలం సాహిత్య లోకంలో దివిటీలుగా మొలుగుతాయి. సమకాలీన సమాజంలో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలు, సంఘటనల్ని ప్రేమ ఇతివృత్తంగా తీసుకున్న కథలో సహజత్వం, జీవం ఉట్టిపడాలి. అవి సమాజంలో కొంతైనా మార్పును తీసుకొచ్చేవిగా ఉండాలి. అప్పుడే కథ అపాంమైన సాహిత్య లోకంలో నిలుస్తుంది.

రాయలసీమ రచయిత్రుల కథలులోని ఇతివృత్తాన్ని బట్టి కింది విధంగా వర్గీకరించాను.

1) కుటుంబాలకు సంబంధించిన ఇతివృత్తాలు
2) నిరుద్యోగానికి సంబంధించిన ఇతివృత్తాలు
3) స్త్రీ సమస్యలకు సంబందించిన ఇతివృత్తాలు
4) ప్రేమకు సంబంధించిన ఇతివృత్తాలు
5) విద్యకు సంబంధించిన ఇతివృత్తాలు
6) శ్రామికులు సంబంధించిన ఇతివృత్రాలు
7) మోసానికి సంబంధించిన ఇతివృత్తాలు
8) పేదరికానికి సంబంధించిన ఇతివృత్తాలు
9) మానవ విలువలుకు సంబంధించిన ఇతివృత్తాలు
10) క్రీడలకు సంబందించిన ఇతివృత్తాలు.

కుటుంబాలకు సంబంధించిన ఇతివృత్తం :

రాయలసీమ రచయిత్రుల కథల్లో "అనురాగసంగమం"

ఈ కథలో రామనాధం గారు. ఈయన రిటైర్డ్ టీచరు.

ఈయనకి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం కలరు. రామనాధం గారు అనేకమైన ఆలోచనల్లో పరిసర ప్రాంతాలనే మరిచిపోయాడు ఎమిటంటే !

తన రెండో కొడుకు సూర్యం చదువు అయిపోయి ఉద్యోగం లేకుండా చెడు తిరుగుళ్ళు తిరుగుతుంటాడు. సూర్యం తిండి లేక సినిమా హాల్లో బ్లాకుల్లో టికెట్లు అమ్మడం, లాడ్జిలకు అమ్మాయిలను చేరవేసే పని చేస్తాడు. ఇది భరించ లేని తండ్రి రామనాధం గారు. ఆలోచనల్లోకి పోతాడు. ఇతని భార్య పార్వతమ్మ భర్త ఆలోచనకి సమాధానం ఇస్తూ వాడు ఎలాగోల బతికేస్తాడు లేండి అని సర్ధి చెపుతుంది.. వాడికెక్కడైనా ఉద్యోగం వేయించరాదు ఉండే ఖాళీగా వుండి అల్లరి, చిల్లరగా తిరుగుతున్నాడు అన్న పార్వతమ్మ మాటలకు సమాధానంగా పిచ్చి పార్వతీ ! ఈ రోజుల్లో ఉద్యోగం అంటే మాటలా, అందులో నూ పెద్ద కులాల వాళ్ళు అనిపించుకున్న పాపానికి మనమిలా బాధపడవలిసిందే. నేను మాత్రం ప్రయత్నాలు చేయడం లేదని ఎలా అనుకుంటావు ఉత్తినే రోడ్లు మీద తిరగడ మెందుకురా ఉద్యోగం దొరికే దాకా నాలుగు ట్యూషన్లు చెప్పుకోరా అంటే నామోషి అంటాడు వాడు. యేదో కాస్త పెట్టుబడి పెట్టి, చిన్న షాపు లాంటిది పెట్టుకోరా అంటే ఇంత చదువూ చదివి కొట్లో కూర్చోమంటావా అంటాడు మరి నేనేం చెయ్యను.'' అని రామనాధం గారు పార్వతితో మాట్లాడుతుండగా వాకిట్లోకి వచ్చిన సూర్యాన్ని చూచి ఆగిపోయారు.

ఏమండీ భోజనానికి లేస్తారా? అన్న పార్వతమ్మ మాటకు సరే పద వడ్డించు అంటూ కాళ్ళు కదుకొని వచ్చారాయన. అన్నం తింటూ సూర్యానికి తెలివి తేటలున్నాయి, పట్టుదల వుంది. కానీ వాడు ఎందుకిలా అయి పోయాడు. అని బాధ పడుతుంటాడు రామనాధం. సాయత్రం రోజూ ఇంట్లోంచి బయలుదేరి కాసేపు గోపాలంతో బాతాఖానీ కొడుతుంటాడు రామనాధం. ఒక రోజూ పార్కు దగ్గరికి రాగానే గేట్లోనే ఎదురైంది లీల అనే ఒక అమ్మాయి. బాబాయి గారు అంటూ భయంతో రామనాధం వేలు పట్టుకుంది. ఎవరు ఈ అమ్మాయి అని ఆరా తీస్తే ఆ అమ్మాయిని కొందరు ఎడిపిస్తూంటే భయంతో రామనాధం చేయి పట్టుకుంది. ఆయన ఆమెను వారి ఇంటి దగ్గర వరకు తోడుగా వెళ్ళాడు. అలా ఇంటికి వెళ్ళాడు రామనాధం గారు. పెద్దబ్బాయి మురళి దగ్గరే ఉండి చదువుకొంటున్న రెండో కుతూరు జయ ఉత్తరం రాసింది అని పార్వతమ్మ రామనాధంకి ఇచ్చింది. నాన్న గారికి నమస్కృతులు... ఇటీవల అమ్మ వ్రాసిన ఉత్తరం అందింది. మీరందరూ కులాసా అని తెలిసి సంతోషమైనా అందులో అమ్మ వ్రాసిన విషయమ మాత్రం నాకు నచ్చలేదు. నా పెళ్ళి గురించి మీరెందుకంత దిగులు పడుతున్నారో నాకర్థం కావడం లేదు. ఈ కాలంలో ఎంతోమంది అవివాహితులుగా వుండిపోతున్నారు. చదువుకుని ఉద్యోగాలు చేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కలిగివున్నప్పుడు, వివాహం కాకపోయినా నష్టమేమీ లేదని నా వుద్దేస్యం వివాహం జీవితానికి అవసరమే కానీ అదే జీవితాశయం కాదు అని తన తండ్రికి ఉత్తరంతో తెలియలిస్తుంది.

రామనాధం ఉత్తరం చదవగానే దిగ్భ్రాంతి గురి అయ్యారు. నిన్నగాక మొన్నటిముద్ద ఏమి తెలియని దానిలా అమాయకంగా కన్పించే జయలోఎన్ని ఆలోచనలు ఎంత చక్కటి బావాలు అని తన మనస్సును కుదుట పరచుకున్నాడు. మరునటి రోజు నుంచి అకస్మాత్తుగా జ్వరం రావడంతో వారం రోజులు మరి ఇల్లు కదలేకుండా ఇంట్లోనే ఉన్నారు. జ్వరంతో ఉన్నన్నాళ్ళు తన కొడుకు సూర్యం గురించి ఆలోచన చేశాడు. కానీ అంతా విధి రాత అని బాధపడ్డాడు.

విశ్లేషణ :

ఈ కథలో రామనాథం తన భార్య పార్వతమ్మ వృద్యాప్య జీవితం గడుపుతుంటారు. తన కొడుకు సూర్య చదువు అయిపోయి చెడు తిరుగులు, చెడు అలవాట్లుకు బానిసై పోతాడు రామనాధం గారికి అది బాధ కల్గించి

ఎక్కడైన ఉద్యోగం చేసుకోమని చెప్పిన వినని పరిస్థితి సూర్యంది. అలాగే రోజూ గోపాలం గారితో పార్క్‌లో కూర్చోని భాతాఖానీ కొడుతుంటాడు. రామనాధం ఇది దిన చర్యగా జరుగుతుంది. ఒక రోజు 'లీల' అనే అమ్మాయి వచ్చి తన చేయి పటుకొని బాబాయి కాపాడ మని అడిగి తన కష్టాలు చెపుతూ తన ఇంటికి వెళ్తారు. ఇంతలోపే తన కూతూరు జయ నాకు పెళ్ళి ఆలోచనలో ఉన్నారని తెలిసింది అవన్నీ వద్దు అని రామనాధం గారికి తిరిగి ఉత్తరం రాయడం ఈ కథలోని ఇతివృత్తం.

రాయలసీమ రచయిత్రుల కథల్లో "ఆగమ్యం ఏక్కడికో" కథ ఇతివృత్తం :

ఈ కథలో గోపాలరావు ఓ ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైరయ్యారు. భార్య దమయంతితో పాటు తమ సొంతింట్లో నివాసముంటున్నాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు అమెరికాలో వుండగా, ఆ దంపతులు ఒంటరి పక్షుల్లా జీవితాన్ని గడుపుతున్నారు. కొడుకు విదేశాల మోజులో అమెరికాలో స్థిరపడ్డాడు వారి పిల్లలతో వెబ్‌కామ్, ట్యాబ్ ఫోన్‌లలో మాట్లాడం తప్పితే ముద్దు ముచ్చట లేకపోయె బంధువుల ఫంక్షన్లకు వెళ్ళినపుడు తమ దురదృష్టానికి భాద పడిపోతుంటారు.

గోపాలరావు జీవితంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. కొన్ని రోజులుగా భార్య దమయంతి బొత్తిగా అన్నం తినకుండా నీరసంగా కన్పిస్తుంటే ఆస్పత్రికి తీసుకువెళ్ళి అన్ని పరీక్షలు చేయించగా చివరికి ఆమెకు అన్న వాహికలో క్యాన్సర్ అన్న భయంకరమైన నిజం తేలింది. అందులో కూడా అది చివరి దశలో వుందని ఇక ఆమె రెండు మూడు నెలల కంటే ఎక్కువ బ్రతకదని డాక్టర్లు తేల్చి చెప్పేశారు. అది విని గోపాల రావు గుండె దిగజారి పోయింది. రోజులు గడిచే కొద్దీ ఆమెను చూసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నాడు గోపాలరావు. కొడుకుకు తెలియచెప్పినప్పుడు కొడుకు ఇలా అమ్మకు వయస్సు అయిపోయింది చావు బ్రతుకులు మన చేతుల్లో లేవు. మీరు కోరితే డబ్బులు పంపగలను అని మాత్రం చెప్పగలిగాడు. ఇక ఆమెకు సపర్యలు చేయడానికి సేవకులు అవసరం అయ్యింది. కివ కొంత మంది ముందె అడ్వాన్సులుగా డబ్బులు తీసుకొని ఉడాయించారు. కొంత మంది ఇంట్లో విలువైన వస్తువులు మాయం చేశారు. ఇంట్లో ముసలి వాళ్ళకు ఎవరు తోడు లేరని కదా అందరికీ చులకన అని వారికి అర్థం అయింది. అలా రోజులు గడిచే కొద్ది గోపాల్ రావుకు ఎన్నో సమస్యలు ఎదురైయ్యాయి. తన భార్యని ఆసుపత్రికి ఇటు ఇంటికి తీసుకురావడానికి చాలా కష్టంగా మారింది. అది ఆసుపత్రికి ఇంటికి చాలా దూరం కావడంతో గోపాల్‌రావు దమయంతి ఇలా కొన్ని రోజులు సాగింది. కొన్ని రోజులకి గోపాల్ రావు గారికి తన భార్యను చూసుకోవడానికి ఓ తోడు కావల్సి వచ్చింది. తన కొడుకు, మనవళ్ళు అమెరికాలో ఉన్నారు. చివరికి విసిగి వేసారిపోయిన అతను వార్తా పత్రికలలో ప్రకటన ఇచ్చాడు. క్యాన్సర్ పేషంట్ అయిన తన భార్యను రాత్రింబవళ్ళు చుసుకోవడానికి ఒక మహిళ కావాలని. ఆ ప్రకటన చూసి ఎంతో మంది రాగా అందులో అతనికి అన్నపూర్ణ అనే మహిళ నచ్చింది అన్నపూర్ణ పనిలో చేరగానే సగం భారం తీరింది అనుకున్నాడు గోపాలరావు. అన్నపూర్ణ సేవకులుగా రావడంతో మనస్సు కుదుట పడింది. కొన్ని రోజులుకు అన్నపూర్ణ కుటుంబం బాగా దగ్గరయ్యారు. అన్నపూర్ణ భర్త, పిల్లలు అందరు ఇంటి దగ్గరగా ఉండి ఇంటిని చూసుకోవడంతో కొడుకు వారి పిల్లలు దగ్గరగా లేని లోటు తీరిపోయింది.

దమయంతిని అన్నపూర్ణ బాగా చూసుకొంటుంది. ఆమె మంచం పైనుండి కదల లేని స్థితిలో ఉంటే అన్నపూర్ణ మంచంపైకి అన్ని సమకూర్చి, మందులు సమయానికి వేస్తుంది. దమయంతిని తడి బట్టతో ఒళ్ళంతా తుడిచి శుభ్రంగా ఉంచుతుంది. రోజులు ఆందోళనకంగా గడిస్తున్నాయి. దమయంతి ఆరోగ్యం క్షీణిస్తుంది. కొడుకుని, కోడల్ని మనవళ్ళను చూడలేక పోతున్నానని దిగులుతో చివరికి మరణిస్తుంది.

దమయంతి చనిపోవడంతో ధీనంగా వున్న గోపాల్ రావును అన్నపూర్ణ బాగా చూసుకుంటుంది. అన్నపూర్ణ కుటుంబం జీతం కోసం పని చేసేవాళ్ళుగా కాకుండా మానవతా దృక్పథంతో సేవ చేస్తున్నారు.

గోపాల రావు కొంత కాలం తర్వాత ఇల్లును అమ్మి ఆ డబ్బును అన్నపూర్ణకి ఇచ్చి మీరు సుఖంగా బ్రతకండి అన్నాడు. తమ నుండి ఏమి ఆశించడం లేదని కన్నీరు మున్నీరు అయ్యారు. సొంత ఇంటిని వారికి రాసిద్దాము అనుకున్నాడు, ఎప్పుడైనా కొడుకు వచ్చి వారిని ఇంటి నుండి గెంటి పంపిస్తాడేమో అని ఇల్లు అమ్మి డబ్బులు ఇచ్చి ఒక ఇల్లు కొనుక్కొమ్మని సాయం చేశాడు. చివరి దశలో తోడుగా నిలిచిన వారికి సాయం చేసి తన శేష జీవితాన్ని గడపడానికి ఏటో పయనమయ్యాడు.

పేదరికాని సంబంధించిన ఇతివృత్తం :

రాయలసీమ రచయిత్రుల కథల్లోని నిర్మలారాణీ రాసిన 'గాజు కళ్ళు' అనే కథ ఇతివృత్తం.

ఈ కథలో నాగప్ప చిన్నప్పుడే -ఈనాడు చిన్న చిన్న దొంగతనాలు చేసి బతుకు వదిలి పారిపో తున్నాడు. ఇతనికి ఇల్లు గుర్తుకు వచ్చి తిరుగు పయనం అయినాడు. పెంకుటిల్లు స్థానంలో పూరి గుడిసే కన్పించింది. అమ్మను చూస్తున్నా, కళ్ళల్లో నీళ్ళు తెరిగాయి. మిమ్ముల్ని ఇడని ఎక్కడికి పోను అన్నారు. నాన్న చచ్చిపోయ్యాడని తెలుసుకొన్నాడు. చెల్లి లక్ష్మి ఎదో పని చేస్తుందని తెలుసు కొన్నాడు. ఇంట్లో ఎక్కడ చూసిన పేదరికం కన్పించింది. నాగప్పను అమ్మ ఇన్ని సంవత్సరాలు ఏఉద్యోగం చేస్తున్నావు అని అడిగింది. తిండికి, బట్టకు సరిపోయే ఉద్యోగ మేనా లేక డబ్బులు మిగిలి ఉందా అని అడిగింది. కానీ తాను దొంగతనాలు చేస్తున్న సంగతి చెప్పుకోలేదు, తన స్నేహితులు అందరూ చనిపోయ్యారని, పంటలు పండక అప్పు చేసి ఆత్మహత్యలు చేసుకొన్న బతుకులు గురించి తెలుసు కొన్నాడు. ఇప్పుడు మళ్ళి ఊరు ఇడసి ఎక్కడికి పోవాల అని బాధ పడుతున్నాడు నాగప్ప.

బయట బ్రతకలేక ఊరు వస్తే ఇక్కడ పరిస్థితి వర్షాలు రాక, పంటలు పండక ఇబ్బంది పడుతున్న జనాభాను చూసి నాగప్పకు ఏమి చెయ్యాలో అర్థం కావడం లేదు. చెల్లెలు వ్యభిచారి ఇంట్లో పని మనిషిగా చేస్తుందని తెలిసి అది చూడలేక ఏమి చేయ్యాలో! తోచడం లేదు. చెల్లెలు కూడా నేను కూడా ఈ వ్యభిచారం ఇంట్లో పని చేయ్యలేను కొంత విషం ఇస్తే సచ్చిపోతాను అన్నా చెల్లెల్ను చూసి నాగప్ప మెదడు మొద్దుబారిపోయింది. పరిస్థితులు దారుణంగా ఉండటం చూసి ఉండలేక పోయ్యాడు నాగప్ప.

గుమ్మంలోనే ఎదురొచ్చింది నాగప్ప తల్లి. నాగప్పను చూడగానే నీ చెల్లెలు ఎంత పని చేసినాదో సూడు అంటూ నోట్లో కోక కుక్కుకుని ఏడుస్తోంది.. నాగప్ప ఏమైయింది అని అమ్మను అడిగినాడు. నీ చెల్లెలు ఆ కుళ్ళాయప్పతో లేచిపోయినాది అని చెప్పింది. బంగారమ్మను అడిగి ఐదువేలు తీసుకొని వెళ్ళిపోయిందంటా అని ఏడుస్తోంది. లక్ష్మి ఈ ఊబి నుండి బయటపడినందుకు తన మనస్సు కాస్త తేలిక అనిపించినా, తల్లి ఏడుస్తుంటా గాబరాగా ఉంది నాగప్పకు. బొంబాయి నుండి మద్రాసుకు తోలుకుపోతా ఇక్కడ దించినారంట. ఈ రాత్రికే మద్రాసుకు పోవలని మిద్దింటక్క చెప్పినాది. ఇప్పుడేం చెయ్యాలో తోచక ఒకటిగా ఏడుస్తూంది ఆమె. నాగప్పను నువ్వు పట్నం పోయి మీ షావుకారు. కాళ్ళు పట్టుకొని, దుడ్లు పట్టుకురాపో లక్ష్మి తీసుకు పోయిన ఐదువేలు కట్టకపోతే వాళ్ళు చంపేస్తారప్ప అని నాగప్ప చేతులు పట్టుకొని బ్రతిమిలాడింది తన తల్లి.

నాగప్పకు మతి పోతుంది. పదులా వందలా ఐదు వేలు ఎక్కడి నుండి తీసుకురావాలా, ఏ షావుకారు ఉన్నాడని అడగను. దిక్కు తెలియటం లేదు. అతడికి ఎం చెయ్యాలో తోచక బాధపడ్డాడు. నాగప్ప తల్లి ఏడుస్తూనే ఉంది. చచ్చిపోయిన భర్తనీ, తీచిపోయిన కుతూర్ని తనను చంపకుండా దేవుళ్ళ అందర్ని దుమ్మెత్తి

పోస్తుంది. నెమ్మదిగా పొద్దు వాలుతోంది, రైలుకి టైం అవుతుంది. లక్ష్మిని తోలుకు రమ్మన్నాది బంగారమ్మ అని ఇద్దరు మగాళ్ళు నాగప్పకు చెప్పారు. నాగప్ప వాళ్ళతో ఏదో ఏదో చెప్పబోయాడు. అంతలో నాగప్ప తల్లి కూడా బయటకు వచ్చింది. మాలక్ష్మి దగ్గరికి నేనే వస్తా పదండి మద్రాసుకు అంటూ ముందుకు అడుగు వేసింది. నాగప్ప కూడా వెళ్ళనిలే అనుకొని సర్దుకున్నాడు.

విశ్లేషణ :

నాగప్ప చిన్నతనంలోనే ఇల్లు. వెళ్ళిపోతాడు. అక్కడ నాగప్ప దొంగతనాలు చేసు కుంటూ బ్రతుకుతుంటాడు. ఒక్క సారి ఉతన సొంత ఊరికి వెళ్ళాలి అని ఆశ పుడుతుంది. నాగప్పకు ఇక చేసింది ఏమి లేక బయలు దేరతాడు. తాను తన ఊరికి బయట నుండి పంటలు ఎండిపోయి కన్పిస్తాయి వర్షాలు పడక ఊరిలో రైతు లందరు ఆత్మహత్యలు చేసుకుంటారు. అది విని నాగప్ప కంట నీరు వస్తుంది. తన ఇల్లు మాత్రం పెంకుటిల్లు పూరి గుడిసె అయింది. నాన్న చనిపోయాడు తల్లి, చెల్లెలు చాల బీదరికంలో బ్రతుకున్నారు. అది చూసి బాధపడ తాడు. తన చెల్లెలు వ్యభిచార ఇంటిలో పని చేస్తూ ఉంది ఇల్లు గడుతుంటుంది. కొన్ని రోజుల తర్వాత కుళాయప్పతో లక్ష్మి లేచిపోతుంది. అది తెలిసి తన తల్లి బాధతో తన కూడా మద్రాసుకు వెళ్ళిపోతుంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కథాసాహితి కథల సంకలనాలు – కులవివక్ష కథాంశాల పరిశీలన

(2008 నుండి 2019 వరకు)

– లెంక సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు, ప్రభుత్వ డ్రిగీ కళాశాల, నర్సంపేట, వరంగల్ రూరల్ జిల్లా.

కథా సాహితి కథావార్షిక సంకలనాల ప్రచురణ సంస్థ. ఈ కథా వార్షిక సంకలనాలు రావడానికి ప్రధాన కారకులు చేకూరి రామారావు, హరాపురుషోత్తమరావు మరియు హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ ముఖ్య భూమికను పోషించెను. ప్రజాసాహితి పత్రికలో ''నిన్నటికథ'' అను పేరుతో పాతకథలను వాసిరెడ్డి నవీన్ ప్రచురించేవారు. హెచ్‌బిటి ట్రస్టు సభ్యులు పరుచూరి సుబ్బయ్య పాతికేళ్ల మంచి కథల సంకలనం తీసుకురావాలని సభ్యులకు సూచించిరి. అప్పటి హెచ్‌బిటి సంస్థ చైర్మన్ సి.కె నారాయణ రెడ్డి పరుచూరి సుబ్బయ్య అభిప్రాయాన్ని బలపరిచి ఆ పనిని హరికి అప్పగించాలని బావించారు. కాని హరి పాతికేళ్ల మంచి కథల సంకలనం తీసుకురావటానికి వాసిరెడ్డి నవీన్ పేరును సూచించిరి. దానికి కారణం వాసిరెడ్డి నవీన్‌కు అప్పటికి కథలపై అవగాహన కలదు. ప్రజాసాహితి నుండి బయటకొచ్చిన నవీన్ గారికి, పాతికేళ్ళ మంచి కథల సంకలనాలన్ని తెచ్చే బాధ్యతను అప్పగించగా ''తెలుగు కథ 1960-85'' తయారైనది. వాసిరెడ్డి నవీన్‌గారు ప్రతి సంవత్సరం మంచి కథలను తేవాలనే తన కోరికను పాపినేని శివశంకర్‌కు చెప్పి అతనిని సంపాదకులుగా తనతో పాటు కొనసాగమని కోరిరి. శివశంకర్ అంగీకరించగా ''కథ 90'' 1991 డిసెంబర్ 28న హైదరాబాద్‌లో ద్వారకా హోటల్‌లో కె.శివారెడ్డి, అధ్యక్షతన జరిగిన సభలో చేకూరి రామరావు చేతులు మిదగా ఆవిష్కృతమైంది. ఇప్పటి వరకు 31 కథల సంకనాలు వెలువడినవి. కథా 189 మంది రచయితలు, 425 కథలు గలవు.

ఆధునికాంధ్ర వచన సాహిత్య ప్రక్రియలలో ఒకటైన కథానికి ప్రక్రియ నవలా ప్రక్రియ తరువాత పాఠక సమాజాన్ని బాగా ఆకట్టుకుంది. మానవుడు మాట్లాడడం నేర్చుకొని, ఆలోచించడానికి అలవాటు పడిన తరువాత స్వతహగా మనసులో కలిగిన, ఇతరులు చెప్పిన విచిత్ర విషయాలను, తరతరాలుగా రూపం మార్చుకుంటు వచ్చిన విశేషాలను కథలుగా చెప్పుకుంటూ వచ్చాడు. కాబట్టి కథ ప్రాచీన కాలంలోనే ఆవిర్భవించిందని చెప్పవచ్చును.

ద్వా.నా. శాస్త్రి కథా విశేషాల గురించి చెబుతూ కథ "కథ్" అనే ధాతువు నుండి పుట్టింది. దీనికి సంభాషించుట చెప్పుట అనే అర్థాలున్నాయి. అగ్ని పురాణంలో కథానికాప్రస్తావన ఉందనీ, సంస్కృతంలో ఇతివృత్తభేదాన్ని బట్టి కథా, ఆఖ్యాయికా, ఖండ కథా, పరికథా అనే భేదాలున్నాయని చెబుతారు. ఈనాడు తెలుగులో "కథ, కథానిక" అనే పదాలు సమానార్థకంగా వాడుచున్నారు. ఇవి ఆంగ్లంలో "షార్ట్‌స్టోరీ" అనే ప్రక్రియకు పర్యాయ పదాలుగా వాడుచున్నారు[1]. బ్రౌన్ నిఘంటువు ప్రకారం కథ అనగా ''ఇంచుక సత్యమైన కల్పిత ప్రబంధం అని అర్థం.

పోరంకి దక్షిణామూర్తి "జీవితంలోని ఒకానొక మహత్తర సత్యాన్ని అద్భుత శిల్ప నైపుణ్యంతో కళ్ళకు కట్టినట్లు చూపించి హృదయాన్ని ఒక మహత్తరమైన అనుభూతితో నింపి పదేపదే చదవలనిపింపజేసేది కథ" అని పేర్కొనిరి.

కుల పునాదులు :

కులం అనేది సమాజంలో ఏ వ్యక్తికైనా తెలికగా గుర్తించడానికి ఆర్యులు రూపొందించిన ఒక వ్యవస్థ. తమలో తాము వివాహము చేసుకుంటూ, ఒక విధమైన జీవన సరళిని కొనసాగిస్తూ వచ్చిన సామాజిక వర్గాలకు కులాలని పేరు. వృత్తి, ఆచారాలు, సామాజిక స్థాయి వంటి అనేకాంశాలు కులాల్లో పరంపరా గతంగా

కొనసాగుతున్నాయి. ఆధునిక భారతదేశంలో కులవ్యవస్థ జాతి అని పిలవబడే సహజ సామాజిక సమూహాల మీద, వర్ణం అని పిలవబడే నాలుగు సైద్ధాంతిక వర్గీకరణ కృతిమ విధానం మీద ఆధాపడి ఉంది.

ప్రపంచంలో ప్రతి దేశంలో జాతులు, మతాలున్నాయి కాని కులాలు లేవు. అన్ని దేశాలలో వృత్తులను బట్టి ఆర్థిక తారతమ్యాలను బట్టి వర్గాలున్నాయి కాని కులాలు లేవు కులాల కంటే అవన్నీ కొంత విశాలమైనవి కావడంతో సమాజానికి తక్కువ ప్రమాదం గలదు. కులాల విషయం దీనికి భిన్నము జాతి, మతం, వర్గం కంటే కులం సంకుచితమైనది. "కులం భారతదేశ జాతి జీవనంలో అంతర్భాగంగా కలిసిపోయింది. మానసిక రుగ్మతగా మిగిలిపోయింది. కులం ముద్రలేని మనిషి భారత దేశంలో లేడని చెప్పవచ్చు. కులాలన్ని ప్రత్యేక జీవన విధానం ఏర్పర్చుకున్నవి. ఈ దేశంలో సామాజిక వ్యవస్థ కులం పునాదుల మీద నిలబడివుందని తెలుస్తుంది.

కులం పుట్టక గూర్చి చరిత్రకారుడు ప్రొఫెసర్ రాప్సన్ కులవ్యవస్థ ప్రారంభానికి ఆర్యుల, ఆదివాసుల తెలుపు, నలుపు దేహచ్ఛాయలోని తేడాకారణంగా ఉంది. ఆదిలో సమాజం ఆర్యులు, అనార్యులనే రెండు విభాగాలుగా విభజించబడిందని చెప్పిరి.

వి.ఎ. స్మిత్ ఆచార పరిశుద్ధత, ప్రత్యేకించి ఆహార వివాహ విషయంలో పాటింపుకు విలక్షణ నియమాలచే అంతరంగికంగా ఒకటి చేయబడిన కుటుంబాల సముదాయం కులమని నిర్వచించవచ్చు"[2] అని చెప్పిరి.

పరిశోధానాంశంలో కుల వివక్షను వివరించే కథలు కథాసాహితి కథల సంకలనాలలో 12 కథాంశాలున్నవి. అగ్రహారం (వివిన మూర్తి), తప్పిపోయిన కుమారై (వినోదిని), థూ (పి.వి. సునీల్ కుమార్) చివరి చర్మ కారుడూలేడు (జాన్‌సన్ చోరగుడి) నేనుతోలు మల్లయ్య కొడుకుని (యమ్. ఎస్.కృష్ణ జ్యోతి), అంటరాని బతుకమ్మ (పి. చిన్నయ్య) కుర్రుపోట్లు పుణ్యతిథి (చింతకింది శ్రీనివాసరావు) మొదలైన కథా రచయితల కథలు.

థూ! ఈ కథారచయిత పి.వి. సునీల్ కుమార్, పశ్చిమ గోదావరి చింతలపూడిలో జన్మించారు. ఐ.జి. స్థాయి, ఐ.పి.యస్ అధికారి. ఈ కథాంశము ఆదివారం విశాలంధ్ర పత్రికలో జూన్ 15, 2014లో ప్రచురించ బడినది. ఈ కథాంశము కథ 2014లో చోటుదక్కించు కున్నది. రచయిత సామాజికాంశాలను క్షుణంగా అధ్యయనం చేసి కుల వివక్షకు చెందిన ఈ కథను రాశారు. ఉన్నత వర్గాలు అణగారిన వర్గాలను అణగ ద్రొక్కినపుడు, అణగారిన వర్గాల సామాజిక న్యాయ పోరాటం ఈ కథలో గలదు. ఇది వ్యంగ్య కథనం. జోసఫ్ కొడుకు సల్మాన్ రాజు. జ్ఞానం, అందముంది. చదువులో ఫస్ట్ మంచి కబడ్డీ ఆటగాడు. మంచిపాటగాడు, మగసింహం గొంతు, వంకీలు జుట్టు. సల్మాన్‌రాజు అందచందాలను చూసి భూకామాంధుల పిల్ల ఇష్టపడింది. రాజు ఆ పిల్లను ఇష్టపడ్డారు. కామాంధులకిది గిట్టలేదు. కమ్మ వారి అమ్మాయి, రెడ్డి వారి పాపకావల్సి వచ్చిందా అని అనుకొని వాళ్ళ ప్రేమకథకు ముగింపు పలకాలను కున్నారు. తెగ నరకాలని కత్తులకు పదునుపెట్టారు. ఒక రోజు కాలేజీ నుండి వస్తుండగా "మాలనాకొడుకా .... ఆకమ్మ వారి పిల్లతో ఏంట్రా పరాచికాలు" అని అనగా రాజు ఇద్దరికీ ఇష్టమై మాట్లాడుకుంటే నీదేంబోయిందిరా నాకొడకా అన్నడు. రాత్రి దండెత్తి గుడిసెలకు నిప్పెట్టి అమ్మల మానాల మీద తన్నారు. ఎంటబడి ఎగబడి నరికి గోనెసంచెల్లో కుక్కి పంటకాలవల్లో పడేశారు. చందమామలాంటి రాజు ముఖం మీద కాళ్ళతో తన్ని, కత్తులతో ముఖాన్ని, అంగాన్ని కోశారు. తరతరలుగా దళిత జాతికి జరిగే మర్యాదలిటువంటివే. ఒక కుంటోడు అప్పుడే సల్మాన్‌రాజు తండ్రి జోసఫ్‌ను తరిమి కాలిమీద కోట్టాడు. కుంటిజోసఫ్ అయ్యాడు. నోట్లో తడి ఆరింది. ఈ జబ్బును జెరోస్టోమియా అంటారు. జోసఫ్ కథ ఊరు పెద్దబసివిరెడ్డి నాయుడు వివరంగా చెబుతాడు.

బిసివిరెడ్డి తండ్రి రెడ్డి కులస్తుడు, తల్లిగారు కమ్మవారి ఆడపడుచు. బసివిరెడ్డి అబద్ధమాడాడంటే కనకదుర్గమ్మ

ముక్కుపుడక అంటుకున్నట్టే. అంటే అన్ని అబద్దాలే. నాలుగు వర్ణాలు వేదోక్తంగా చెప్పిన పనులు చేస్తున్నవని చెబుతాడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రెడ్లు జాతీయపార్టీలో చేరి దేశ సేవ చేశారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులు వాళ్ళవే. ఈ జలయజ్ఞనంలో అణగారిన వర్గాలకు స్థానం లేదని సామాజికవేత్తల ఆరోపణ. ''జలయజ్ఞం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. ఇందులో గల 31 మంది కాంట్రాక్టర్లను పరిశీలిస్తే 23 మంది రెడ్డి, 5 కమ్మ, 3 వెలమ కులస్థులు. గాయత్రి కన్‌స్ట్రక్షన్స్, జి.వి.ఆర్ కంపెనీ మొదలైనవి రెడ్డి కులానికి, ప్రొగెసివ్ కన్‌స్ట్రక్షన్, ట్రాన్స్‌స్టోర్స్, మధుకాన్ కంపెనీలు కమ్మా సామాజిక వర్గానివి. 1,30,000 కోట్ల జలయజ్ఞం కాంట్రాక్టుల్లో యస్.సి., యస్.టి మరియు బి.సి మైనార్టీలకు స్థానంలేదు''[3].

కమ్మవారు తెలుగువాడి ఆత్మ గౌరవం పేరు కమ్మా పార్టీపెట్టి దేశసేవ చెయ్యడం మొదలెట్టారు. కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి ఏ పార్టీలో అయిన ఈ రెండు కులాలే ఉంటాయి. ఆ పార్టీలను నమ్ముకున్న మాల, మాదిగలకు అన్యాయం చెయ్యలేదు. వాళ్ళకు గేదెలు, పందులు, ఆటో లిచ్చారు. మేడా, కారు, ఏసి వుంటే సుఖమా? వాళ్ళ పిల్లలకు పిల్లలకు రిజర్వేషన్లు. కులం అంటే కుటుంబాన్ని సాగదీయడం. ముందు రెడ్డి, కమ్మ పిల్లలకు పెట్టి మిగిలింది బయటోళ్ళకు పెట్టాలి. బట్టలు కట్టకుండా గోచీ పెట్టు కున్నోళ్ళు, చద్దికూడు తప్ప వేరేది తెలీనోళ్ళు టిఫిన్లు మరిగారు. ఎంత కుక్క దర్జా, హోటల్లో రెండు గ్లాసులేంటి? అని ఎదురుపశ్న.

జోసప్పగాడి కొడుకుపేరు రాజు ఏ దేశానికి రాజు. 20 ఏళ్ళ క్రితం గొడవ ఎర్రగా, బుర్రగా బలిసిన గొడ్డాలా వుంటాడు. ఈడు భూస్వామిగారి అమ్మాయి వెంటపడ్డాడు. తణుకు టౌన్ కాలేజీలో చదువుకొని బస్సులోవస్తుండగా ''ఏరా నువ్వు చేస్తున్నది పొరపాటు పనికదా అని కోపంలో ఏరా మాల కొడకా అన్న మాట వాడారు. నీకు ఇది కులం తిట్టు లాగుందా? రెడ్డిని రెడ్డి అంటారు. కమ్మాయన్ను చౌదరిగారంటారు. రాజు ఆడికి తోడుగా మాలమాదిగల పిల్లలు ఇంగితం లేకుండా చిన్నతరం, పెద్దతరం లేకుండా చెయ్యి చేసు కున్నారు. ధర్మాన్ని నిలబెట్టటానికి కడ జాతికుక్కలకు బెత్తం దెబ్బలు రుచి చూపించగా కాస్తా మోతాదెక్కువైంది. కత్తులు తీసి పది మంది నిరికేశారు. వాళ్ళ శవాలు చూసి కుటుంబాలు బాధపడతాయి కాబట్టి భద్రంగా మూటలు కట్టి కాలువలో పడేశాము. కేసులు పెట్టారు. శిక్షలు పడ్డాయి. పండగా, పబ్బాలని, పెరోలు మీద వచ్చేస్తున్నారు. కమ్మ ముఖ్యమంత్రి ఉంటే కమ్మవారు జిడ్డి రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే రెడ్డి వారు జిడ్డి. మాల మాదిగ ఓట్లుతో ముఖ్యమంత్రైనంత మాత్రాన వాళ్ళ కులపోళ్ళను జడ్జీలుగా వెయ్యాలని ఎక్కడాలేదు. బసివిరెడ్డి నాయుడు పాత్ర ద్వారా వ్యంగ్యంగా కొత చమత్కారం, హాస్యము జోడించి కథారచయిత దళితు లకు ఉన్నత కులాలు చేసిన అన్యాయాలను చక్కగా వివరించారు. కథాకథనంలో అద్భుతమైన తీరును ప్రదర్శించారు. ఈ సంఘటన చూండూరు హత్యాకాండను తలపిస్తుంది.

చూండూరు దుర్ఘటన ఆగష్టు 6 1991లో జరిగింది. ఈ మారణకాండ దేశాన్నంతటిని కలిచి వేసింది. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత దేశంలో బలహీన వర్గాల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నను లేవదీసింది. ''మన దేశంలో బలహీనవర్గాల మీద జరుగుతున్న అత్యా చారాలు మానదేశ పాలకులవలంబించిన ప్రగతి పథంతో ముడిపడి ఉన్నాయి. తరతరాల సామాజిక సంబంధాలో ఎటువంటి మార్పు లేకుండా, దేశాన్ని కేవలం సాంకేతికంగా అభివృద్ధి చేసే విధానాన్ని అవలంబించిన కారణంగా సాంప్రదాయకంగా పెత్తనం చేస్తున్న భూస్వామ్య వర్గాల పెత్తనం చెక్కుచెదరకపోవడం మేకాక వాళ్ళ అస్తులు విపరీతంగా పెరిగాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు గూడా వాళ్ళవే అయ్యాయి. రాజకీయ అధి కారము వాళ్ళదే అయింది. దీనితో వాళ్ళ అహంకారము

కూడా విపరితంగా పెరిగిపోయి పేదవర్గాల మీద దాడులు చేయడానికి వాళ్ళ ఓట్ల కోసం కల్పించిన సంక్షేమ పథకాలను సహితం నిరసించడానికి దారితీసింది. ఇది నానారకాల అల్లర్లకు, దాడులకు ఆందోనకు గురిచేస్తుంది అని కె. బాలగోపాల్ పేర్కొన్నారు"[4].

బలహీన వర్గాల మీద దాడులు, అత్యాచారాలు జరగకుండా ఉండాలంటే దేశము కేవలం సాంకేతికంగా అభివృద్ధి చెందితే చాలదు. సామాజిక సంబంధాలలో మార్పులు రావాలి సమాజంలో బలహీన వర్గాలపై ఉన్నత వర్గాల పెత్తనం పూర్తిగా తొలగిపోవాలి. ఈ రెండు అంశాలు బలహీన వర్గాలపై దాడులను ఆపగలవు.

దళితుల ఊచకోత అమానుషము. అమానవీయ చర్య. చరిత్రలో ఇటు వంటి సంఘటన పునరావృతం కాకూడదు. దళితుల శవాలను గోనేసంచుల్లో కట్టి కాలువల్లో వెయ్యగా అయితంపూడి లాకులకి అడ్డం పడ్డాయి. చుండూరు మారణకండకు అందరూ స్పందించారు. "గోనే సంచులు విప్పమన్నావుగా/చూడు తలలెవరివో/మెలలెవరివో/ఈ చేతులకి తండ్రెవరు తండ్రీ/ కాళ్ళకు తల్లెవరు తల్లి/ ఈ శవాలకు దిక్కెవరునాయానా! ఎవరి కుంకుమ దిబ్బరా ఇది" నాయింటి పేరు చుండూరులో సీతారాం శోకించారు[5]. ఇక్కడ జరిగిన హత్యాకాండ మానవ జాతిని కంట తడిపెట్టేటట్లు చేసింది.

ఇక్కడ గమనించ దగ్గ వేరొక విషయం కేసులో నిందుతులుగా ఉన్నవారు కేసును విచారిస్తున్న జడ్జిని బదిలీ చెయ్యమని ఉన్నత న్యాయస్థానాన్ని కోరడం అది సఫలం కావడం జరిగింది. చుండూరు కేసును విచారిస్తున్న జడ్జి డా॥ ప్రభాకర్‌రావు కులం రీత్యా దళితుడు. దళిత కులస్తుడైన న్యాయమూర్తి కేసును విచారిస్తే తమకు సరైన న్యాయం జరగదని ముద్దాయిలు భావించడం ఆయనను బదిలీ చేయ్యకపోతే తమ తరుపున వాదించడానికి లాయర్లు దొరకరని బెదిరించారు. జడ్జి బదిలీ కావడం లజ్జాకరం అంటే న్యాయ వ్యవస్థను రాజకీయాలు, ఉన్నత వర్గాలు ప్రభావితం చేస్తున్న విషయం స్పష్టమౌతుంది. ఈ విధంగా కులవివక్షను నెదుర్కొన్న దళితులపై జరిగే దాడులు, అమానుష చర్యలు ఈ కథలో రచయిత చక్కగా వివరించారు.

అంటరాని బతుకమ్మ :

ఈ కథా రచయిత పి. చిన్నయ్య. ఈ కథాంశము 2015 అక్టోబర్ 18 ఆదివారం ఆంధ్రజ్యోతిలో అచ్చయింది. కథ 2015లో చోటుదక్కించుకున్నది. నరేష్ భార్య పద్మ, నరేష్ ఉద్యమ సానుభూతిపరుడు. పద్మ తండ్రికి, నరేష్‌కు దూరపు బంధుత్వముంది. ఉద్యమ వసారాల రీత్యా నరేష్ ఊరికి వచ్చిపోతుండంతో వారి ప్రేమ పెళ్ళిగా మారింది. పద్మ మోండితనం గలది. ఊర్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో బాగా పాటలు పాడేది. తెలంగాణా పార్టీలకు ఆమె గోంతు అవసరమైంది. పద్మ ప్రస్తుతం తన ఊర్లో గ్రామీణ బ్యాంకులో బ్యాంక్ మిత్రగా పనిచేస్తుంది. సద్దుల బతుకమ్మ రోజు బతుకమ్మను ఆడటానికి వెళ్తే అందరూ తనను అవమానించారు. తెలంగాణా ఉద్యమంలో అన్ని కులపోల్లు ఒకే దగ్గర చేరి గౌరమ్మను చేసి, బోనాలు పెట్టి బతుకమ్మను ఆడారు. సద్దుల బతుకమ్మ రోజున వచ్చిన తేడా ఏమిటి? "డబ్బులిచ్చి బతుకమ్మల్నాడిచ్చి బోనాలెత్తిన పార్టీలను జాగృతోళ్లను నడగు" అని నరేష్ అన్నాడు. ఆ "నాయకురాలికి విదేశాల్లో బతుకమ్మ లనాడటానికే సరిపోయింది. మన వాడలోకొచ్చే తీరుకెక్కడదని, వాళ్ళకు కావల్సిన తెలంగాణా వాళ్ళ కొచ్చిందని దుర్గయ్య చెప్పాడు". బతుకమ్మలను పేర్చడం, ఆడడం తన ఇంటిలోనే అందరూ నేర్చుకున్నారు. సద్దుల బతుకమ్మ రోజు బతకమ్మను కొమటోళ్ళు, కాపోళ్ళు, ఓ అడ్డ దగ్గర ఆడటానికి సిద్ధంకాగా అక్కడకు పద్మ తన బతుకమ్మను తీసుకెళ్ళింది. "మీ వాళ్ళ దగ్గరకు పోయి ఆడుకో అని సరిత వాళ్ళ అత్త అన్నది". అన్ని కులపోళ్లు కలిసి ఆడేటట్లు చేయ్యలేరా అని పద్మ అనగా "మొండివాదన చెయ్యకు తెలంగాణ వచ్చినంత సులభంగాదు దీనిని మార్చడం అని నరేష్ చెప్పాడు".

నరేష్‌కు ఉద్యమకాలంలో జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. ఒక పల్లెలో డాక్టర్ ప్రజలకు వైద్యం చేసేవాడు. అతని భార్య సద్దుల రోజున కురుమ, గొళ్లోళ్లతో కలిసి బతుకమ్మను ఆడింది. దసరా పండుగ తరువాత రోజు డాక్టర్ దళితుడని తెలసి అతని ఇంటిని, హాస్పటల్‌నీ ధ్వంసం చేశారు. ఊరునుండి వెళ్ళగొట్టారు. తెలంగాణ వచ్చిన సంబరంలో మాలమాదిగలు గ్రామ పంచాయితీ దగ్గర కొచ్చి బతుకమ్మను ఆడటానికి ప్రయత్నించగా పై కులపోళ్ళు బాగాతిట్టి మీరోచ్చి ఇక్కడ ఆడితే మా బతుకమ్మ మైలుపడుతుందని అన్నారు. పై కులపోళ్లు భూములు దళితులకు కౌలుకియ్యోద్దని వారిని కూలిపనుల్లో పెట్టుకోకూడదని తీర్మానించారు. ''వాళ్ళ బతుకమ్మని బంగారంతో చేస్తారా మనం చేసినట్ల పూలతోనే చేస్తారు''. మనది అంటరాని బతుకమ్మఎట్లౌది. వాళ్లది బంగారు బతుకమ్మ ఎట్లౌంతుంది? అని పద్మ ఆలోచించింది.

ఈ కథ ద్వారా ఇప్పటకీ తెలంగాణాలో కులవివక్ష కొనసాగుతున్నదని అర్థమౌతుంది. సామాజిక తెలంగాణా ఇప్పటికీ దళితులకు చేరువకాలేదని, సబ్బండ వర్ణాలు ఒకే చోట కలసి ఆడుకొనే బతుకమ్మ కొరకు ఇంకెంత సమయం పడుతుందో తెలియండం లేదు. కథారచయిత ''వాళ్ళకు గావల్సి తెలంగాణ వాళ్ళకొచ్చె'' అని చెప్పారు అంటే తెలంగాణా ఉద్యమ ఫలాలు అన్ని వర్గాల వారికి సమానంగా అందడంలేదని, రాజకీయ అభివృద్ధి ఫలాలను కొన్ని వర్గాలవారే అనుభవిస్తున్నారని భావించవచ్చు.

ఇదే విషయాన్ని బండి నారాయణస్వామి ''ప్రాంతీయ అస్తిత్వ పోరాటం ఏ ప్రాంతంలో జరిగినా ఆపోరాటాన్ని ఉత్పత్తి కులాలతో పాటు ఆధిపత్య కులాలు కూడా కలిసి పనిచేస్తుంటాయి. రాజకీయాల్లో ఉన్నట్లే ఉద్యమంలో కూడా ఆధిపత్య కులాలే ముందు భాగంలో ఉంటాయి. వారికి ఉన్న వనరులు కూడా అటువంటివి ఉద్యమం విజయవంతమైనపుడు దాని ఫలాలు కూడా ముందు భాగంలో ఉన్న ఆధిపత్య కులాల చేతుల్లోకే పోతాయి. ఇది అనివార్యంగా జరిగే క్రమము. అస్తిత్వ ఉద్యమాల్లో ఉత్పత్తి కులాలకు రాజ్యస్పృహ ఉండడం సహజమే! కాని ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమం తరువాతనే వారి రాజ్యాధికారపోరాటం ఆచరణలోకి రావడానికి అవకాశముంటుంది''[6] అని చెప్పిరి.

తెలంగాణా ఉద్యమ పొరాటంలో అన్ని కులాల వారు పాల్గొన్నారు. అందులో ఉత్పత్తి కులాలున్నాయి, ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఆధిపత్య కులాలు కూడా ఉన్నాయి. తెలంగాణా సాధనంలో అన్ని కులాల శ్రమదాగి ఉన్నది. తెలంగాణా సాధించిన తరువాత దాని పూర్తి ఫలితాన్ని కొందరే అనుభవిసున్నట్లు తెలుస్తుంది. పద్మ అన్నట్లు ఏ కులపోళ్లైన తమ బతుకమ్మను పువ్వులతోనే చేస్తారు. కాని బంగారంతో బతుకమ్మను చెయ్యరు. ఈ కథలో కులవివక్షను ఎదుర్కొన్నది దళిత మహిళైన పద్మ తెలంగాణా ఉద్యమ సమయంలో ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని కులాలతో కలిసి బతకమ్మను ఆడిన పద్మ ప్రస్తుతం తెలంగాణ వచ్చిన తరువాత మిగితా అన్ని కులాలతో కలిసి బతుకమ్మను ఆడకుండా కులవివక్షను ఎదుర్కొవడం ఎంత వరకు న్యాయమన్నది ఒక ప్రశ్నగా మిగులుతుంది. దళిత మహిళ పద్మ గొంతుకు అనాటి తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక కార్యక్రమాల్లో గుర్తింపు లభించింది. ఇప్పుడు కూడా వర్తమాన తెలంగాణలో దళితులకు గుర్తింపు, గౌరవము కలగాలని కుల వివక్ష తొలగాలని ఆకాంక్షిస్తూ కథా రచయిత పి. చిన్నయ్య ఈ కథను రాశారు.

ఆధార గ్రంథాలు :

1. ద్వానా శాస్త్రి, ''తెలుగు సాహిత్య చరిత్ర'', ప్రతిభ పబ్లికేషన్, హైదరాబాద్.
2. కత్తి పద్మారావు, ''కులం పునాదులు'', నెల్లూరు జిల్లా హేతువాద సంఘం ప్రచురణ.

3. ప్రొఫెసర్. యస్. సింహాద్రి, ''కులం నీడలో అభివృద్ధి రాజకీయలు'', భూమి బుక్‌ట్రస్ట్, హైదరాబాద్.
4. కె. బాలగోపాల్, ''దళిత'', పర్‌స్పెక్టివ్స్ సామాజిక శాస్త్రం/సాహిత్యం, అంబర్‌పేట, హైదరాబాద్.
5. డా. యస్వీ సత్యనారాయణ, ''దళిత వాద వివాదాలు'' నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
6. బండి నారాయణస్వామి, ''రాయలసీమ సమాజం-సాహిత్యం'', పర్‌స్పెక్టివ్స్ సామాజిక శాస్త్రం/సాహిత్యం, అంబర్‌పేట, హైదరాబాద్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జయంతి ప్రకాశ శర్మ కథలు – కుటుంబం, మానవతా విలువలు

– మొండి స్వామి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

జయంతి ప్రకాశ శర్మ విజయనగరం జిల్లా బొండాడ వీధిలో పుట్టారు. విజయనగరంలోనే విద్యాభ్యాసం గడిచింది. తండ్రిగారు జయంతి కామేశ్వరరావు, తల్లిగారు జయంతి రామలక్ష్మి. జయంతి ప్రకాశశర్మ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసారు. ఈయన రచనలు 1) ఎడారి పరుగు (కథల సంపుటి) 2) అయ్యకోనేరు గట్టు కథలు.

'మనష్యా మానుషా మర్త్యా మనుజా మానవా నరా:' అని అమరకోశం పేర్కొంటుంది.

మనువు వలన పుట్టినవారు మనుష్యులు, మృత్యువును పొందువారు మానవులు, మర్త్యలోకము (భూలోకము) నందు పుట్టినవారు మానవులు. మానవునిగా జన్మనొందిన తరువాత భూమిపై కొన్ని సంబంధాలు ఏర్పడతాయి. అవే మానవ సంబంధాలు. ఒక మనిషికి సాటి మనిషితో ఉండే సంబంధాలు 3 విధాలుగా ఉంటాయి. దేహ సంబంధాలు, వైదిక సంబంధాలు, మనోగతమైన సంబంధాలు.

జీవుడు ఒక శరీరంలో ప్రవేశించగానే ఏర్పడే అనుబంధాలు, జీవుడు ఉన్నంతకాలం ఉండే అనుబంధాల దేహ సంబంధాలు, అమ్మ, నాన్న, అక్క, అన్న చెల్లి, తమ్ముడు మొదలైనవి. వేద మంత్రముల ప్రమాణంగా వేసిన మూడు ముళ్ళ అనుబంధంతో ఏర్పడే సంబంధాలు వైదిక సంబంధాలు భర్త, అత్త, మామ మొదలైనవి. జన్మత: కానీ, వైవాహిక బంధం వల్ల కానీ కాక మనుసు రీత్యా, ఆచరించేటటువంటి పనులు రీత్యా పరిచయమై మనసును, మనుగడను ప్రభావితం చేసే సంబంధాలు. గురువు, స్నేహితులు, వృత్తిరీత్యా ప్రవృత్తి రీత్యా పరిచమయ్యేటటువంటి వ్యక్తులు.

ఈ మానవ సంబంధాల మధ్య మనుగడ సాగించే మనిషి పాటించే విలువలను బట్టి అతడు ఉన్నత పథానికి, హీన పథానికి, పునరావృత్తి రహిత పథానికి చేరుకుంటాడు. ఆయా కర్మలను ఆచరించేటపుడు అనుసరించే మంచి చెడు మార్గాలు అతని గమ్యాన్ని నిర్దేశిస్తాయి. సాటివారితో సత్సంబంధాలు కలిగిన వారు మాత్రమే సఫలీకృతులు కాగలరనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

మనం చిన్నతనం నుండి నిరంతరంగా, స్థిరంగా మన తల్లిదండ్రుల నుండి, పెద్దల నుండి, ఇరుగు పొరుగు వారి నుండి సమాజం నుండి విలువలను నేర్చుకుంటూనే ఉంటాము. ఇవి అంతర్గతంగా మనలోని వ్యక్తిత్వాన్ని, మనలోని ఆలోచనలను, కార్యాచరణను ప్రభావితం చేస్తాయి.

కృతజ్ఞత భావంతో, స్నేహపూర్వకంగా, మర్యాద పూర్వకంగా ఉదాత్తమైన భావాలను కలిగి ఉంటూ, ఇతరులతో మంచి సంబంధాలు కలిగి ఉండటం, మంచి నిర్ణయాలలో పాలు పంచుకోవడం, హృదయ పూర్వక పరివర్తనను కలిగి ఉండడం మొ॥ విలువలను వ్యక్తి తప్పక అలవరచుకోవాలి. వ్యక్తి కలిగి ఉండవలసిన మానవీయ, నైతిక విలువలను గూర్చి తెలుగు సాహిత్యంలో పలుచోట్ల, పలుమార్లు అనేక మంది కవులు ప్రస్తావించారు. ఆంధ్ర సాహిత్యంలో విశేష ప్రాచుర్యం పొందిన 'కథా ప్రక్రియ'లో జయంతి ప్రకాశ శర్మగారు 100కు పైగా కథలు రాశారు. వాటిలో కొన్ని కథలను పరిశీలించి వాటిలోని మానవతా విలువలను విశ్లేషించే క్రమంలో కుటుంబ వ్యవస్థలోని మానవ విలువలను అంచనా వేస్తున్నాను.

దారి తప్పిన మనుషులు :

కథానాయకుడు చిన్న కంపెనీకి మేనేజర్‌గా ఉంటాడు. అతనికి సంస్కరణ భావాలు అంటే మిక్కిలి ఎక్కువ. ఎవరైనా ఏదైనా కొంచెం పొగిడితే చాలు ఎంత

సహాయం చేయడానికైనా వెనుకాడడు. దీన్ని ఆసరాగా చేసుకుని కంపెనీలో పని చేసే వాళ్ళందరూ ఈయన్ని ఏదో విధంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేస్తుంటారు. కానీ మానవతా సంబంధాలు పెంపొందించాలనే ఆలోచన గలవాడు కావడంతో అందరితో ఆ విధంగానే కలిసిపోతూ పని చేస్తుంటాడు. కంపెనీలో ప్రమోషన్ ఇప్పించటం, ఎవరైనా పెళ్ళిళ్ళకి, పండగలకి ఆర్థిక సహాయం చేయటం, ఆఫీస్‌కి వచ్చి అవసరం కోసం అడుక్కునే వాళ్ళకి అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి ఇవ్వడం లాంటివి చేస్తూ ఉంటాడు. ఒక సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా అతనికి గుర్తింపు లభిస్తుంది. ఈ విషయంలోనే అతనికి తన భార్యకు అనేక పొరపొచ్చాలు వస్తాయి.

ఒకరోజు ఆఫీస్ అవ్వగానే ఇంటి ముఖం పడతాడు. ఆ దారిలో ఒక కొండ అడ్డుగా ఉంటుంది. కానీ రిక్షా వాళ్ళు కడుపు నింపుకోవడం కోసం ఎంత పెద్ద ఘాటీ అయినప్పటికీ రిక్షా లాగుతూనే ఉంటారు. ఇలా ఒక వ్యక్తి రిక్షా లాగటం చూసి అతని మనసు చలించి పోతుంది. ఆ కొండ దగ్గర్లోనే నాయకుని ఇల్లు కావడంతో ప్రతీ రోజు వచ్చే ముందు వెళ్లే ముందు ఇలాంటివి చూస్తూనే ఉంటాడు. అవసరం ఉన్నప్పుడు సహాయం కూడా చేస్తుంటాడు. ఆ మార్గంలో రిక్షా ఎక్కి వెళ్లడం అంటే తనకు మహా ఇబ్బంది అనిపిస్తుంటుంది. రిక్షా వాళ్లు పడే అవస్థలు చూసి, రిక్షా బేరమాడినప్పటికీ, ఆ డబ్బులు ఇచ్చేసి వెనక్కు తిప్పి పంపిన సందర్భాలు అనేకం ఉంటాయి.

ఒక రోజు ఇలాంటి పరిస్థితిలోనే నడుచుకుంటూ వస్తూ ఉంటాడు. ఒక రిక్షా వ్యక్తి రోడ్డు మీద బండి లాక్కుంటూ వస్తుండటం గమనిస్తాడు. అస్థిపంజరానికి అటు ఇటుగా ఉన్న అతనికి 50 సంవత్సరాలు పైనే ఉంటాయి. రిక్షానిండా సామాన్లు ఉంటాయి. బరువు ఎక్కువగా ఉందని గుర్తిస్తాడు. ఆ ఎత్తులో లాగలేక తెగ అవస్థ పడుతుంటాడు. ఐదడుగులు ముందుకు వేస్తే ఆరడుగులు వెనక్కి పోతుంటుందా బండి. జనమంతా అలా చూస్తుంటారు తప్ప ఎవరూ సహాయం చేయరు.

వెంటనే అప్రయత్నంగా కథానాయకుడు వెళ్లి అతని హోదాను పక్కనపెట్టి, అక్కడి పరిస్థితులన్నీ మర్చిపోయి, బ్రీఫ్ కేస్‌ని బండి మీద పెట్టి రిక్షాబండిని కొండ ఎక్కేవరకూ తోస్తాడు. సూటుబూటు వేసుకుని బండి తోస్తూ వస్తున్న అతన్ని జనం వింతగా చూస్తారు. వారిని అతను పట్టించుకోడు. బండి తోస్తూనే ఆ రిక్షా వ్యక్తి గురించి అడుగుతాడు. రోజంతా కష్టపడితే ఐదు రూపాయలు వస్తుంది అని చెప్తాడు. నలుగురున్న సంసారాన్ని ఈ ఐదు రూపాయలతోనే పోషించాలని చెప్తాడు. అతని కష్టాలు తెలిసి చాలా బాధపడతాడు కథానాయకుడు. చివర్లో వెళ్ళిపోతూ జేబులో నుంచి పది రూపాయలు తీసి అతనికిచ్చి వెళ్ళిపోతాడు. కృతజ్ఞతగా అయన వంక చూస్తూ ఉండిపోతాడు. ఆ సంఘటన జరిగిన తర్వాత ఇంటికి వచ్చి ప్రశాంతంగా నిద్రపోతాడు. గంట తర్వాత లేచి చీకట్లు కొద్దిగా కమ్ముతూ ఉన్న సమయంలో ఇంటి ఆవరణ బయటకు వచ్చేసరికి, అక్కడ ఒక సారా కొట్టు, ఒక బ్రాందీ కొట్టు కనిపిస్తుంటాయి. ప్రతి రోజు ఈ సమయానికి బయటికి వచ్చి ఒక గంట సేపు నడవడం అతనికి అలవాటుగా ఉండడంతో ఆ మార్గంలో నడుస్తూ ఉంటాడు. అదే రోజు అతను ముందు ఇద్దరు వ్యక్తులు మద్యం తాగి అతనికి దారివ్వకుండా మాట్లాడుకుంటూ పోవడం చిరాకు కలిగిస్తుంది. అయినాసరే వాళ్ళ వెంటే తన పని తాను చేసుకుంటూ వెళ్తుంటాడు. వాళ్ళు మాట్లాడుకుంటున్న మాటలు ఇతని చెవిలో సూటిగా పడుతుంటాయి. ఆ ఇద్దరిలో ఒకతను ఓ ఎర్రి బాగులోడు రిక్షాబండి వెనక నుంచి తోయడమే కాకుండా, నా మీద జాలి పడి ఓ పది రూపాయలు కూడా ఇచ్చాడు. ఆ డబ్బుతోనే ఈ రోజు ఫుల్లు కొట్టాను అనేసరికి ఒక్కసారిగా మధ్యాహ్నం జరిగిన సంఘటన గుర్తొస్తుంది కథానాయకునికి. ఆ మనిషి ఈ మనిషని నమ్మకం కుదుర్చుకుని, తనలోతాను ఆవేదనపడతాడు.

సమీక్ష :

సమాజంలో మానవతా విలువలు గురించి కనీసం ఆలోచించాల్సిన అవసరముందని తెలియజెప్పిన కథ ఇది. మానవత్వం అనే మాటను తుంగలో తొక్కుతున్న మనుషులు వ్యవస్థలో విపరీతంగా పెరగటం ఈ మధ్య కాలంలో కనిపిస్తున్న వైనం. సాటి మనిషిని మనిషిగా గుర్తించని మనుషులు తనని మాత్రం మనిషిగా గుర్తించాలని కోరుకుంటారు. తన వరకూ వస్తే మానవ విలువలు పాటించాలని ఆరాటపడుతుంటారు. నిజానికి ఇలాంటి వ్యక్తుల్లో మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఉండదు. విలువలకు అసలు ప్రాముఖ్యత ఉండదు. అందుకే రచయిత జయంతి ప్రకాశశర్మ 'దారి తప్పిన మనుషులు' అనే కథను నేటి సమాజానికి అనుగుణంగా చిత్రించారు. కథలోని పాత్రలు మూడే అయినప్పటికీ ఆ పాత్రల ద్వారా చెప్పిన విశేషాలు మాత్రం పరిశీలిస్తే మానవ విలువలు ఏ విధంగా ఉన్నాయనేది స్పష్టంగా తెలియవస్తుంది. ఈ కోణంలో పరిశీలన చేస్తే మానవ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే పాత్ర ఒకటైతే, అసలు మానవతా విలువలు అంటే తెలియని పాత్ర మరొకటి ఈ కథలో దర్శనమిస్తుంది. పాత్రలపరంగా వైవిధ్యభరితమైనదిగా తీర్చిదిద్దినప్పటికీ, రెండింటి పాత్రల మధ్య వైవిధ్యం చూపించి చిత్రించిన విధానం ఆసక్తిగా కనిపిస్తుంది. ఈ రెండు పాత్రలకు పేరు పెట్టలేదు రచయిత. కానీ ఒక పాత్ర ఒక చిన్న కంపెనీకి యజమాని. మరొక పాత్ర రిక్షా నడుపుకునే వ్యక్తిగానే పరిచయం చేశాడు. ఒక పక్క కథానాయకుడైన కంపెనీ యజమాని మానవతా విలువలకు ప్రాధాన్యత ఇస్తూ జీవితాన్ని గడుపుతుంటే, మరోపక్క రిక్షా నడుపుకునే వ్యక్తి వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తూ ఉంటాడు. ఈ రెండు పాత్రల్లో వైవిధ్యం సమాజంలో అనేక వ్యక్తుల్లో కనబడుతుంటుంది. ఈ రెండూ ఇలా చిత్రించడానికి ప్రధాన కారణం కూడా నేటి వ్యవస్థలో మనుషుల తీరుని తెలియజెప్పడం కోసమేనని అర్థం చేసుకోవచ్చు.

ఎక్కడైనా సహాయం కావాలని అని ఎవరైనా అడిగితే ముందు వెనుక ఆలోచించకుండా సహాయం చేసే మనస్తత్వం కలిగినవాడు కంపెనీ యజమాని. ''ఈ సమాజంలో బ్రతుకుతున్నందుకు సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు మనిషికి చేతనైన సహాయం చేయటం మన విధి అనేదే నా సిద్ధాంతం'' అని కంపెనీ యజమాని చేత చెప్పించిన మాటలు బట్టి సమాజంలోని మనుషుల దృక్పథాలను పూర్తి స్థాయిలో అంచనా వేసినట్లుగా రచయితను అర్థం చేసుకోవచ్చు. అలాగే ''నా నడవడికలో గాని, దృక్పథంలో గాని మార్పు రాలేదు. మార్చుకోవాల్సిన అవసరం కూడా లేదు'' అనే మాటలు మానవతా విలువలు కలిగిన యజమానికి అన్వయించడం అక్కడ చెప్పుకోదగ్గ విషయం. అయితే ఇలాంటి తత్వం ఉన్నవాళ్ళని మానవ సంబంధాలకు విలువ ఇవ్వని వారిగానే పరిగణించాలి.

మానవతా కోణంలో ఆలోచించే వాళ్ళు చాలా సులభంగా మోసపోతుంటారు. అటువంటి మోసాన్ని ఈ కథలో చెప్పించి, నిత్యం మనకు ఎదురయ్యే విషయాలను తెలియజెప్పే ప్రయత్నం రచయిత చేయటం ప్రధానంగా కనిపిస్తుంది. లాగలేక లాగలేక లాగుతున్న రిక్షా బండి వ్యక్తిని చూసి, అతని కష్టాన్ని గమనించి సహాయం చేయడానికి వెళ్తాడు కంపెనీ యజమాని. అతని కష్టాన్ని తెలుసుకుని కొంత సొమ్మును కూడా ఇస్తాడు. ఇలా ఇవ్వడంలో అతనిలో ఉన్న మానవతా దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రతి మనిషి కూడా ఇలాంటి తత్వాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పడంతో పాటు చేసే సహాయంలో మంచి చెడ్డలను గమనించాల్సిన అవసరం ఉందని కూడా ఈ పాత్ర చిత్రణలోనే తెలియజేశాడు రచయిత. సహాయం చేసి ఇంటికి వచ్చిన కంపెనీ యజమాని అదే రోజు సాయంత్రం తన ఇంటి ముందు ఇద్దరు వ్యక్తులు కడుపునిండా మద్యం సేవించి వెళ్తున్నట్లు గమనిస్తాడు. అందులో ఒక వ్యక్తి మాటలు అతనికి బాధ కలిగిస్తాయి కారణమేంటంటే,

అదే రోజు అతని కష్టాన్ని చూసి సహాయం చేసిన వ్యక్తి ఇతను. అలాగే సహాయం పొందిన వ్యక్తి అతను. ఇలాంటి వ్యక్తికా నేను సహాయం చేసింది అని అతను ఆలోచించుకుంటే నిజానికి ఇలాంటి దృశ్యాలు సమాజంలో అనేక చోట్ల దర్శనమిస్తూనే ఉన్నాయి.

కంపెనీ యజమానిలో ఉన్న మానవతా పరిమళాలు సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో పాటు, వ్యవస్థలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని, రచయిత ఇతివృత్తాన్ని ఈ విధంగా మలిచారనిపిస్తుంది. కథానాయకుడు లాంటి వ్యక్తులు ఇంకా ముందు వెనక ఆలోచించడం సమాజంలో కనిపిస్తూనే ఉంది. అందుకే మనిషిని మనిషిగా గుర్తించే ప్రయత్నం చేశాడు రచయిత. గుర్తింపు ఉంది కాబట్టే ఆ రిక్షా మనిషికి సహాయం చేయగలిగాడు. కానీ అతను చేసిన సహాయాన్ని బూడిదలో పోసిన పన్నీరులా తీసిపారేసాడు రిక్షా నడిపే వ్యక్తి.

కంపెనీ యజమానిలో ఉన్న మానవతా దృక్పథం కనీసం ఒక్క శాతం కూడా రిక్షావాడిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. మొత్తానికి రెండు పాత్రల మధ్య వ్యత్యాసం గమనిస్తే మానవ సంబంధాలకు విలువిచ్చే పాత్ర ఒక పక్క చిత్రిస్తూనే, వాటిని తుంగలో తొక్కే పాత్ర మరొక పక్కన చిత్రించి సమాజపు తీరుని ఎండగట్టినట్లు అర్థం చేసుకోవచ్చు. సమాజం మీద, వ్యవస్థ మీద ఇంత లోతైన విశ్లేషణ, పరిశీలన రచయితకు ఉంది కాబట్టి ఈ విధమైన పాత్రల ద్వారా, ఈ రకమైన ఇతివృత్తాన్ని స్వీకరించి ఈ కథను మలిచారని అర్థం చేసుకోవచ్చు.

సగం మనిషి :

ఇద్దరు భార్యాభర్తలు బంధువుల ఇంట్లో పెళ్ళి కోసమని రైల్లో విజయవాడ బయలుదేరుతారు. రైలెక్కిన దగ్గర నుంచి ఇద్దరి మధ్య లోపల అనేక బేధాభిప్రాయాలతో గొణుక్కుంటుంటారు. బయటకి వ్యక్తం చేసుకోరు గానీ భార్యాభర్తలుగా కలిసిమెలిసి వెళ్లే ప్రయత్నం చేస్తారు. భర్త చేసే పనులు మంచివే అయినప్పటికీ అవి అర్థం చేసుకోలేని మనసు భార్యది. వ్యవస్థను వ్యవస్థలా నడిపించాలనేది ఆమె మనస్తత్వం. కొన్ని సందర్భాల్లో మనుషులందరినీ సమానంగా చూడకూడదనేది కూడా ఆమె అభిప్రాయం. కానీ ప్రతీ మనిషి మీద నమ్మకం ఉంచాలనేది భర్త ఉద్దేశ్యం. ఈ ఇద్దరి దృక్పథాలు వేరు వేరు అవటం వల్ల వివిధ సందర్భాల్లో అనేక పొరపొచ్చాలు వచ్చినప్పటికీ, భార్యభర్తలుగా 40 సంవత్సరాలు గడపడం వల్ల అర్థం చేసుకునే ప్రయత్నం ఇద్దరిలోనూ కనిపిస్తుంది.

రైలు బయలుదేరే ముందే అవసరానికి చిల్లర తీసుకురమ్మని భార్య చెప్తే, అతను పట్టించుకోడు. ఎవడైనా అవసరం అనుకుంటే వాడే ఇస్తాడులే అంటాడు. పిఠాపురం వచ్చాక స్టేషన్లో టీ తాగి, అతనికి 50 రూపాయలు ఇస్తే మళ్ళీ వస్తానని బయటికి దిగిన వ్యక్తి ట్రైన్ బయలుదేరే సమయానికి కూడా రాడు. దాంతో భార్య నేను చెప్పిన మాట మీరు వినరని, అన్ని సందర్భాల్లో మనుషుల మీద నమ్మకం ఉంచుకోవడం సమంజసం కాదని చెప్తుంటే, అదే సమయానికి చిల్లర ఇస్తానన్న వ్యక్తి మరల ప్రత్యక్షమయ్యి చిల్లర ఇస్తాడు. కానీ చిల్లర 50 రూపాయలకు ఇవ్వడం మానేసి, 10 రూపాయలకు మాత్రమే చిల్లరిస్తాడు. దీంతో అక్కడ కూడా కొంత నమ్మకాన్ని కోల్పోయినట్లవుతుంది. దీంతో ఇద్దరి మధ్య మళ్ళీ మళ్ళీ గొడవ మొదలవుతుంది.

ఇలా కాసేపటికి మౌనం ఆవరిస్తుంది. ఇద్దరిలో కూడా కొంత లోపం కనిపించేసరికి, ఆలోచనలలో ఉండాల్సిన తీరు ఇది కాదనిపిస్తుంది. చివరికి రైలు బయలుదేరి వెళ్ళిపోతుంది.

సమీక్ష :

ఈ కథలో ప్రధానంగా చెప్పుకోవాల్సిన అంశం మనిషి మీద నమ్మకం కలిగి ఉండటం. సాటి మనిషిని మనిషిగా గుర్తించనంత కాలం అతను కూడా మనిషి కాదు అనేది రచయిత అభిప్రాయంగా వెల్లడవుతోంది. అయితే ప్రతీ మనిషి మన రక్త సంబంధీకులు అవ్వాల్సిన అవసరం

లేదు గాని, మన అనుకునేవాళ్ళు కొంతమంది ఉన్నా, మరికొంతమంది మీద ఎంతో కొంత నమ్మకం ఉండాలనేది మనం అర్థం చేసుకోవాల్సిన ముఖ్య విషయం. అసలు నమ్మకమే లేకపోతే సమాజంలో బ్రతకటం చాలా కష్టం. ఇదే విషయాన్ని భర్త పాత్ర చేత చెప్పించిన రచయిత, కొన్ని సందర్భాల్లో మితిమీరిన నమ్మకం కూడా అనర్థాలకు దారి తీస్తుందని, అలాంటప్పుడు మానవతా దృక్పథం అనేది కనీసం ఒక స్థాయిలో కూడా చూడలేమని చెప్పడంలో రచయిత ఉద్దేశ్యం, అతను చేసిన ప్రయత్నం అవగతమవుతున్నాయి. ఇదంతా ఈ పాత్ర ధోరణిలోనే చిత్రింపజేశాడు రచయిత.

భార్య హెచ్చరించినప్పటికీ ఆ మాటను పరిగణలోకి తీసుకోకుండా, టీ అమ్ముకునే వ్యక్తిపై నమ్మకం ఉంచి యాభై రూపాయల నోటు ఇచ్చి ధీమాగా కూర్చోవడంలోనే అతని అతి నమ్మకం ఏంటో అర్థమవుతుంది. నిజానికి సాటి మనిషి మీద నమ్మకం ఉంచాల్సిన అవసరం ఉన్నా, ఆ సమయంలో అది ఎంతవరకు సమంజసమనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. అయితే ప్రతి మనిషి మోసం చేస్తాడనే దృష్టితోనే మనం జీవనం సాగిస్తే సమాజంలో ఎవరినీ నమ్మలేము. శాంతియుతంగా, ప్రశాంతంగా బ్రతకడం అనేది కష్టమవుతుంది. అలాగని ముందు వెనుకా ఆలోచించకపోతే ఉన్న జీవితాన్ని కూడా కోల్పోవాల్సిన అవసరం వస్తుందనేది రచయిత అభిప్రాయంగా తెలియవస్తుంది. కాబట్టి అదే అభిప్రాయాన్ని భార్య పాత్ర ద్వారా చెప్పించి, తను మోసపోయిన విధానాన్ని వ్యక్తీకరించే ప్రయత్నం చేశాడు రచయిత.

రైల్లో చిల్లర కోసం వెళ్లిన వ్యక్తి తిరిగి రాకుండా పోయినప్పుడు తన భార్యలో ఉన్న ముఖకవళికలు అతను తిరిగి డబ్బులు తీసుకువచ్చిన తరువాత కొంత ఊపిరి సలిపినట్లైంది. అయితే అంతకుముందు పారిపోయిన వ్యక్తిని చూసి, మానవత్వం ఉన్నవాళ్ళు చాలా తక్కువ అన్న భార్య కళ్ళల్లో మీరు మోసపోయారు అనే మాట పెదాల దగ్గరకు వచ్చి పోవడం స్పష్టంగా కనిపిస్తుంది. అయితే ఈ రెండు పాత్రల ద్వారా రచయిత చెప్పాలనుకున్న సందేశం పరిశీలిస్తే, మానవ విలువలు అనేవి మనం ఎదుటి వారి మీద ఉంచే నమ్మకం మీద ఆధారపడి ఉంటాయని, అవి లేనప్పుడు మనిషిని మనిషిగా గుర్తించే అవకాశం కోల్పోతామని తెలియజెప్పడమేనని అర్థమవుతుంది. అందుకే ''మనిషి మీద నమ్మకం ఉంచడం మన కనీస కర్తవ్యం అనేది నా వాదన'' అనే భర్త మాటల్లో ఎంతైనా నిజం లేకపోలేదు. ఆ నిజాన్ని సమాజంపై ఉన్న పరిశీలన మీదే అర్థం చేసుకోవాలి గాని, ఆలోచన లేకుండా గర్వంతో ముందుకు వెళ్ళకూడదనేది రచయిత ఉద్దేశ్యంగా అర్థం చేసుకోవచ్చు.

ఒక సందర్భంలో భార్య ఇలా అంటుంది ''మీరు అందరినీ నమ్ముతూ కూర్చోండి. ఎప్పుడో ఒక రోజు ఈ నమ్మిన మనుషులే మిమ్మల్ని నట్టేట్లో ముంచేస్తారు. అనేది ఆవిడ నమ్మకం, ప్రగాఢ వాంఛ కూడానేమో'' అనే మాటల్లో కూడా నూతన పరిశీలన కనిపిస్తుంది. కానీ వారి మనస్తత్వాలు పరిశీలిస్తే, ముఖ్యంగా భార్య పాత్రను అధ్యాయనం చేస్తే, సమయం సందర్భాన్ని బట్టి మనం ఇతరులను బేరీజు వేసుకుని ముందుకు వెళ్ళాలనేది ఈ మాటలను బట్టి అవగతం చేసుకోవచ్చు. మొత్తానికి మనిషిపై నమ్మకం ఉంటేనే మనిషి మనిషిగా గుర్తింపు పొందుతాడనేది ఇతివృత్తంగా, మానవతా విలువలను పెంపొందించే లక్ష్యంలోనే ఈ కథను ఇలా మలిచినట్లు అర్థం చేసుకోవచ్చు.

జయంతి ప్రకాశశర్మ గారి 'వీక్షణ' కథలో కూడా ఇలాంటి మనవతా విలువలే ఇతివృత్తంగా కనబడుతున్నాయి. ఇలాంటి వస్తువును తీసుకుని కథలు రాసే రచయిత ఒక సున్నితమైన సందేశాన్ని ఖచ్చితంగా ఇవ్వగలుగుతాడు. ఒక చిన్న విషయం తీసుకుని, అది మానవతా విలువలకు అనుబంధంగా, చక్కని విశ్లేషణతో నడిపించి, మనుషుల తత్వాలను, వాటి లోతులను, మానవుల మధ్య ఉండాల్సిన సంబంధాలను తెలుపుతూ ఈ కథను మలిచారు. రచయిత దృక్కోణం పరిశీలిస్తే, సంప్రదాయాన్ని వదిలి నాగరికత పేరుతో అతికించు

కుంటున్న కొన్ని కొత్త పోకడల వలన ఎదురయ్యే సున్నితమైన కష్టాలను, అంతే సున్నితంగా ఎత్తి చూపారు. తననుతాను సంస్కరించుకున్నానే పేరుతో సమాజంలోని వ్యక్తులకు సంస్కరణ దారి చూపి విలక్షణమైన రీతిలో పాత్రలను పరిశీలించి ఈ కథను మలిచారు రచయిత.

అలాగే మానవ సంబంధాలను ఎన్ని రకాలుగా పెంపొందించే ప్రయత్నం చేసినప్పటికీ, సమాజంలో మోసాలు మరో రకంగా దర్శనమిస్తాయని, వాటిని పాత్రల సంభాషణల ద్వారా చూపిస్తూ పరోక్షంగా మానవతా విలువలు నశించిపోతున్న విధానాన్ని పలు కథల్లో ఆవిష్కరించారు. అలాంటి వాటిల్లో 'మద్రాసి కామాల్', 'కొత్త బిచ్చగాడు' లాంటి కథలను చెప్పుకోవచ్చు. ఈ మానవీయ కోణాన్ని ఇతివృత్తంగా తీసుకున్న కథల్లో పాత్ర చిత్రణ, సంభాషణలు, సన్నివేశాలు చాలా అద్భుతంగా ఆవిష్కరించారు. ఇలాంటి అంశాలన్నిటినీ పరిశీలించాక రచయిత జయంతి ప్రకాశశర్మ గారి కథలు మానవ సంబంధాలు, మానవతా విలువలు, మానవతా దృక్పథం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తుంది. కథా రచయితగా ఆయన చేసిన మానవతా విశ్లేషణ సమాజంలో మంచి మార్పును తీసుకొస్తుందని అనుకోవచ్చు.

ఈ విధంగా జయంతి ప్రకాశశర్మ గార కథల్లో చాలా వరకు కుటుంబ విలువలతో పాటు మానవ విలువలను కూడా అంచనా వేసే కథలున్నాయి.

ఆధార గ్రంథాలు :

1) అమర కోశం - అమర సింహుడు
2) ఎడారి పరుగు - జయంతి ప్రకాశ శర్మ
3) కథాశిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

షేక్స్పియర్ రచనల్లో భాష - సృజనాత్మకత పరిశీలన : భాష మరియు సృజనాత్మకత

- మురళీ. బొసా, అసిస్టెంట్ ప్రొఫెసర్, అస్సాం విశ్వ విద్యాలయం, సిల్చార్, అస్సాం

భాష మరియు సృజనాత్మకత ఇంగ్లీషు భాషలో కీలకమైన వచనంగా స్థిరపడింది. సృజనాత్మకత సాంప్ర దాయకంగా సాహిత్యం, ప్రకటనలు మరియు వ్యక్తిగత ప్రతిభావంతులైన సంస్థాగత ప్రసంగాల సంరక్షణగా పరిగణించబడుతుంది. ఈ పరిశోధన పత్రం లో ఇంగ్లీష్‌లో ప్రసిద్ధి పొందిన రచయిత షేక్స్పియర్ రచనల్లో సృజనాత్మకత, మరియు భాష గురించి చర్చ జరపడం జరిగింది. షేక్స్పియర్ ఇంగ్లీష్ భాష కు సరి కొత్త పదాలను తన రచనల ద్వారా అందించడం జరిగింది. తన రచనలలో భాగమైన సొన్నెట్ లు, నాటకాలు, మరియు ఇతర భాషా పరమైన రచనలు ప్రపంచ వ్యాప్తంగా పేరెన్నిక కన్నవి. ఆయన రచనల్లో సృజనాత్మకత అనేది రోజువారీ భాష యొక్క సర్వవ్యాప్త లక్షణంగా మార్చబడి కొత్త పదాలను ప్రయోగానికి తావిచ్చింది. సాధారణ మరియు సంక్లిష్ట పదాలతో రచనల నుండి తీసుకోబడిన సహజంగా సంభవించే భాష యొక్క నిశిత విశ్లేషణను ఉపయోగించి, భాష మరియు సృజనాత్మకత మాట్లాడే వారు సాధారణంగా వివిధ రకాల సృజనాత్మక మార్గాల్లో, విస్తృత సామాజిక సందర్భాలలో మరియు విభిన్న కారణాల కోసం అర్థాలను తెలియజేస్తారు. ఈ పరిశోధన పత్రం లో పురాతన ఇంగ్లీష్ భాష నుండి ప్రస్తుత సమాజంలో లో విద్య విధానంలో షేక్స్పియర్ భాష యొక్క రూపాంత రాలును మరియూ సృజానాత్మకత ను చర్చించడం జరిగింది. షేక్స్పియర్ రచనల్లో కొన్ని ముఖ్య భాగాలను మరియూ పాత్ర ల చిత్రీకరణ, రచనల్లో సంభాషణలు, నాటక ప్రక్రియ ను ఉదాహరణలుగా తీసుకొని భాష పరమైన సృజనాత్మకత ను వివరించడం జరిగింది. భాష మరియు సృజనాత్మకత సృజనాత్మకత యొక్క వివిధ సిద్ధాంతాలపై నిర్మించడం కొనసాగుతుంది, భాషా, సాహిత్య మరియు సాంస్కృతిక సిద్ధాంతానికి తీవ్రమైన సహకారం అందిస్తోంది. షేక్స్పియర్ విస్తృతంగా ప్రజాదరణ పొందిన ఆంగ్ల భాషా రచయితలలో ఒకరిగా ఉద్భవిం చాడు, అతను పదిహేడవ శతాబ్దంలో అపారమైన ప్రభావాన్ని చూపడమే కాకుండా, ఇరవయ్యవ శతాబ్దంలో కూడా అతని రచనల ప్రభావాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. రచనలో సృజనాత్మకత అనేది ఒకరి భావాలు, ఆలోచనలు మరియు సమాజం ఎలా ఉండాలనే దాని గురించి అవగాహనలను వ్యక్తీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఏది ఏమైనప్పటికీ, రచనలను ఆసక్తికరంగా మార్చడానికి ప్రతీకవాదం, అపహాస్యం మరియు హాస్యం వంటి శైలీకృత పరికరాలను ఉపయోగించడం ద్వారా ఇటువంటి విమర్శలను అందించాలి.ఆశ్చర్యకరంగా విలియం షేక్స్పియర్ నిఘంటువులు లేని కాలంలో తన సాహిత్య రచనను రాశాడు. అయినప్పటికీ, అతని పదజాలం తప్పనిసరిగా భయంకరమైనది.

సృజాత్మకత మరియు భాష :

సృజనాత్మకత అనేది చాలా సంక్లిష్ట పదం మరియు ఈ రోజుల్లో విస్తృతంగా వర్తించబడుతుంది. పాఠశాల్లో ఎక్కువ సంఖ్యలో సృజనాత్మక రచయితలను మును పెన్నడూ లేనంత ఎక్కువ సంఖ్యలో ఫ్యాకల్టీ సభ్యులుగా నియమించుకుంటున్నాయి.సృజనాత్మకత అనే భావనను చాలా మంది సిద్ధాంతకర్తలు భాష యొక్క ఆ కోణాన్ని వివరించడానికి ఉపయోగించారు, ఇది భాషా వినియోగ దారుని భాషను కొత్త మార్గంలో ఉపయోగించడానికి లేదా

భాష యొక్క కొత్త రూపాలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా ఇంగ్లిష్ పాఠాలను కాలేజ్ మరియూ విశ్వ విద్యాలయాల్లో జరుపుతున్న సెమినార్, సదస్సు ల జరిగే చర్చల్లో భాష మరియూ సృజనాత్మకత ఇటీవల కాలంలో లో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. భాష యొక్క వినూత్న ఉపయోగాలను వివరించడానికి చోమ్స్కి ప్రత్యేకంగా ''భాషా వినియోగం యొక్క సృజనాత్మక కోణాన్ని'' ఉపయోగిస్తాడు.ఈ అధ్యయనం భాషా సిద్ధాంతంలో సృజనాత్మకత యొక్క భావనను అన్వేషిస్తుంది. చోమ్స్కి తన తొలి పని నుండి దాని దరఖాస్తును పరిశీలించారు. కనీసం రెండు విభిన్న భావనలు వేరు చేయబడతాయి: నియమం-నిర్వహణ సృజనాత్మకత మరియు నియమాన్ని మార్చే సృజనాత్మకత. మునుపటిది వాక్యనిర్మాణ వ్యవస్థ యొక్క అధికారిక ఆస్తిగా మరియు యాంత్రిక కోణంలో మాత్రమే సృజనాత్మకంగా చూపబడింది. రెండోది సెమాంటిక్ సిస్టమ్ యొక్క ఒక అంశం, కానీ చోమ్స్కి ద్వారా ఎక్కువగా అన్వేషించబడలేదు.

సృజనాత్మకత అనేది నవల మరియు ఉపయోగకరమైన ఆలోచనలను రూపొందించే మానసిక సామర్థ్యం. అంటే: సృజనాత్మకంగా ఆలోచించడం అంటే సాధారణం కాని మరియు తరచుగా తెలియని మార్గాల్లో ఆలోచించడం. దీనికి దృక్కోణంలో మార్పు అవసరం మరియు ఒక నిర్దిష్ట విషయం యొక్క అవగాహన లేదా జ్ఞానాన్ని తాత్కాలికంగా వదిలివేయడానికి ఇష్టపడటం, అన్నీ కొత్త లేదా భిన్నమైనదాన్ని సంభావితం చేయడానికి మరియు కమ్యూనికేట్ చేయడానికి ప్రయత్నిస్తాయి.

భాష పరమైన ప్రయోగాల్లో కొత్త పదాలను ఉపయోగించడం జరుగుతుంది. లాటిన్ పదాల నుండి ప్రయోగించడానకి కొన్ని సరి కొత్త పదాలను ఇంగ్లిష్ భాష తన హక్కున చేర్చుకుంది. పాత పదాలను కొత్త భాషలో నేర్చుకున్నప్పుడు అప్పటికే తెలిసిన అనేక విషయాలపై కొత్త దృక్పథాన్ని నేర్చుకోవడం జరుగుతుంది. భాషలో సృజనాత్మకత సాంప్రదాయకంగా సాహిత్యం మరియు ప్రకటనలు మరియు వ్యక్తిగత ప్రతిభావంతులైన మనస్సుల వంటి సంస్థాగత ప్రసంగాల సంరక్షణగా పరిగణించబడుతుంది.

రచయత మనస్సులో సృజనాత్మకంగా ఉంటే, అది భాషలో నమర్థవంతమైన పాత్రను పోషిస్తుంది. సృజనాత్మక పదప్రయోగం, శ్లేషలు, లేయర్డ్ పునరావృత్తులు, రూపక ఆవిష్కరణ, మన రోజువారీ సంభాషణలలో లయబద్ధమైన ప్రతిధ్వని భాషని ధ్వనిపరంగా మరింత అందంగా చేస్తుంది

''సృజనాత్మకత యొక్క భావనపై ఇతర సిద్ధాంతకర్తల వ్యాఖ్యలపై ఒక అంచనా వేయబడుతుంది మరియు ఇవి చోమ్స్కియన్ విశ్లేషణకు సంబంధించినవి. నియమం - పాలన మరియు నియమాలను మార్చే సృజనాత్మకత మధ్య వ్యత్యాసం నిర్ధారించబడింది. డెన్ బెడెన్ (1975) అంశం యొక్క ఉపరితల చికిత్సగా కొంత వివరంగా విమర్శించబడింది. భాషలో సృజనాత్మకత యొక్క అర్థ స్వభావం నిర్ధారించబడింది''

రూపకం యొక్క సిద్ధాంతం భాషలో సృజనాత్మకతకు ఉదాహరణగా పరిగణించబడుతుంది. రూపకం అనేది అర్థ-ఆధారిత భాషా పరికరం మరియు సాంప్రదాయకంగా సృజనాత్మక యంత్రాంగంగా వర్ణించబడింది. అభ్యాసకులకు సృజనాత్మక ప్రక్రియలను అందించడం ద్వారా, భాషను ఉపయోగించే ముఖ్యమైన ఉప-నైపుణ్యాన్ని అభ్యసించేలా చేయవచ్చు. సృజనాత్మకంగా ఉండటానికి అనుమతించకపోతే అస్సలు నేర్చుకోలేరు. నిజమైన కంటెంట్, ప్రయోజనం, ఫలితం లేదా ఉత్పత్తి కూడా లేకుండా భాషని అభ్యసించడం కోసం, దాని స్వంత ప్రయోజనం కోసం భాషా కార్యాచరణ చేయడం ముఖ్యమైన ప్రాధాన్యత భాషా తరగతి గదిలో సృజనాత్మక పని నిజమైన కమ్యూనికేషన్ మరియు సహకారానికి దారి తీస్తుంది. అభ్యాసకులు సృజనాత్మక పనిని చేయడానికి భాషను ఉపయోగిస్తారు, కాబట్టి వారు దానిని దాని

అసలు పనిలో సాధనంగా ఉపయోగిస్తారు. ఇది తరగతి గది వెలుపల భాషను సాధనంగా ఉపయోగించేందుకు అభ్యాసకులను సిద్ధం చేస్తుంది. మానవ భాష యొక్క అత్యంత ప్రాథమిక ఆస్తి సృజనాత్మకత. మానవ భాషలు సృజనాత్మకమైనవి అని మేము చెప్పినప్పుడు, మీరు వాటిని అందమైన కవితలు మరియు గొప్ప సాహిత్య రచనలు వ్రాయడానికి ఉపయోగించవచ్చని మేము అర్థం కాదు..

మానవ భాష సృజనాత్మకమైనది, విభిన్న విషయాలను అర్థం చేసుకునేలా ప్రయత్నం చేసేది సృజనాత్మకత. మొదట, ప్రతి భాష ఏదైనా సాధ్యమైన భావనను వ్యక్త పరచగలదు. ఆ భావన మొదట్లో ఒకరిని ఆశ్చర్య పరచవచ్చు. ఇతర భాషలలో ఉన్న అనువదించలేని పదాల గురించి మాట్లాడే మ్యాగజైన్ కథనాలు లేదా బ్లాగ్ పోస్టలో ఇది తరచుగా కనిపిస్తుంది.

సృజనాత్మకతను నిర్వచించడం చాలా కష్టం కానీ చాలా నిర్వచనాలు ప్రమాదవశాత్తు లేదా పూర్తిగా నిర్ణయించబడిన దృగ్విషయాలను చేర్చడాన్ని నిరోధించాయి. జాన్సన్-లెయిర్డ్ (1988), ఉదాహరణకు, జ్ఞాన దృక్కోణం నుండి సంగీతంలో సృజనాత్మకతను చర్చిస్తూ, సృజనాత్మకత యొక్క నిర్వచనాన్ని ''సమాధానాలు, ఆలోచనలు, భావనలు, కళాత్మక రూపాలు, సిద్ధాంతాలు లేదా ఉత్పత్తులకు దారితీసే మానసిక ప్రక్రియలు ప్రత్యేకమైనవి మరియు నవలగా ఉంటాయి. .'' (రెబెర్, 1985, జాన్సన్-లైర్డ్, 1988: 203లో ఉదహరించ బడింది).

సృజనాత్మకంగా సృష్టించబడిన పని, పాఠకులకు అనేక వివరణలను అందిస్తుంది, వారు పనిని అర్థం చేసుకునే సందర్భాలను బట్టి మారుతుంది. ఈ సందర్భాలు రచయిత సందర్భాలు, టెక్స్ట సందర్భం లేదా పాఠకుల సందర్భాల నుండి కూడా కావచ్చు.సృజనాత్మక రచయిత పదజాలంతో చక్కగా అమర్చబడి ఉంటాడు, చిహ్నాలు, హాస్యం వంటి శైలీకృత పరికరాలను అమర్చాడు మరియు పాఠకులచే పని యొక్క వివరణ యొక్క సందర్భాన్ని బట్టి చెల్లుబాటు అయ్యే అర్థాలను ఇచ్చే ప్రయత్నంలో అతని లేదా ఆమె పని యొక్క ఇతివృత్తాలను కప్పి ఉంచుతాడు..

షేక్స్పియర్ యొక్క వ్యాసాలు, పద్యాలు, విమర్శకులు మరియు నాటకాల యొక్క వివిధ పండిత ప్రతిపాదకులు అతని రచనలు సాంకేతిక నైపుణ్యాలు మరియు సృజనాత్మకత రెండింటిలోనూ గొప్పవని ప్రశంసించారు. విల్సన్ విలపిస్తున్నాడు, ''షేక్స్పియర్ యొక్క ప్రత్యేకమైన మేధావి యొక్క వ్యక్తిగత కోణాలను చర్చించడంలో ఒకరు విజయం సాధించవచ్చు, కానీ అతని విజయాన్ని సంగ్రహించడం పూర్తిగా అసాధ్యం

షేక్స్పియర్ నాటకాలు - సృజనాత్మకత - భాష:

విలియం షేక్స్పియర్ యొక్క చర్చను ప్రదర్శించడం బహుశా పాపు శతాబ్దంలో అద్భుతంగా సృష్టించబడిన అతని సాహిత్య రచనల గ్లామర్ను గుర్తుకు తెచ్చేలా ప్రజలను ఆహ్వానిస్తుంది. షేక్స్పియర్ రచనల ఆత్మ పరిశీలన, ''వ్యక్తిగతంగా, వాటిలో అనేకం ప్రపంచంలోని అత్యుత్తమ వ్రాత రచనలలో ఒకటిబీ సమిష్టిగా తీసుకుంటే, వారు షేక్స్పియర్ని అతని స్వంత ఎలిజబెత్ యుగంలో అగ్రగామి సాహిత్య ప్రతిభగా మరియు మరింత ఆకర్షణీయంగా ఒక మేధావిగా స్థాపించారు, అతని సృజనాత్మక విజయాన్ని ఏ యుగంలోనూ అధిగమించలేదు'' (డటన్ మరియు హెూవార్డ్) డటన్ మరియు హెూవార్డ్ అభిప్రాయపడినట్లుగా, ''1616లో ఆయన మరణించినప్పటి నుండి, మరే ఇతర రచయిత కూడా మానవ ఆత్మను మాటల్లో బంధించగల అతని సామర్థ్యాన్ని అధిగమించలేదు మరియు మరే ఇతర రచయిత కూడా ఎక్కువగా చదవలేదు, ఎక్కువగా వ్రాయబడలేదు మరియు ఎక్కువ చర్చకు గురికాలేదు''

షేక్స్పియర్ యొక్క విచిత్రమైన బహుమతులలో ఏదో అద్భుతం ఉందిబీ మరియు ప్రతి సున్నితమైన పాఠకుడు చివరికి తన కోసం అద్భుతాన్ని కనుగొంటాడు. మర్చంట్

ఆఫ్ వెనిస్ మరియు హామ్లెట్ రెండింటిలోనూ, సృజనాత్మకతకు సంబంధించిన ఒక అంశం, సందర్భోచిత సాక్ష్యంతో సరిపోయేలా పదాల ప్రాస.

చాలా తరచుగా, సృజనాత్మక రచనలు సమాజంలోని కొన్ని తప్పులను సరిదిద్దడానికి ఉద్దేశించబడ్డాయి. మర్చంట్ ఆఫ్ వెనిస్ అండ్ హామ్లెట్లో, షేక్స్పియర్ అనేక విమర్శల మధ్య విలన్-హీరో విధానాన్ని అవలంబించడం ద్వారా సమాజంలోని దుర్గుణాలను సరిదిద్దే మార్గాలను అందించాడు. హామ్లెట్లో, క్లాడియస్ని చంపడంలో హామ్లెట్ ఆలస్యం చేస్తాడు. యువరాజు ప్రతీకారం తీర్చుకోవడానికి ఎక్కువ సమయం తీసుకున్నాడనే వాస్తవం ద్వారా షేక్స్పియర్ ఆదర్శ పాత్రలను ఎందుకు ప్రదర్శించాడనే దానిపై ఈ చర్య అనేక విమర్శలను లేవనెత్తింది. ఏది ఏమైనప్పటికీ, ఈ విమర్శకులు హామ్లెట్ ఒక గొప్ప మరియు శ్రేష్ఠమైన పాత్ర అని వాస్తవాన్ని మెచ్చుకోరు, అయితే క్లాడియస్ విలియం షేక్స్పియర్ యొక్క సృజనాత్మక సాహిత్య కోణాలను కలిగి ఉన్న అపారమైన విలన్. నైట్ "...హామ్లెట్ యొక్క విషాదం ఒక "చెడు" దోపిడీదారుని కారణంగా ఒక "మంచి" పాత్ర నాశన మైందని భావించాడు.

పాఠకుల సందర్భాల నుండి గుర్రం యొక్క వివరణ "క్లాడియస్ ప్రార్థనలో, అతని నేరాల గురించి పశ్చాత్తాప పడుతుండగా, హామ్లెట్ అతని ఆత్మ స్వర్గానికి వెళ్ల కూడదని, అతనిని చంపడానికి నిరాకరిస్తాడు" హామ్లెట్ను ఒక గొప్ప మరియు మధురమైన పాత్రగా చూసే బదులు, నైట్ అతనిని తన తల్లి రోసెన్క్రాంట్జ్, ఒఫెలియా మరియు గిల్డెన్స్టెర్న్ పట్ల క్రూరంగా మరియు మొరటుగా చూస్తాడు. షేక్స్పియర్, నిస్సందేహంగా, సమాజంలోని దుర్గుణాలను అపహాస్యం చేసే పద్ధతిలో సృజనాత్మకత ఉంది.

హామ్లెట్ మంచి, స్వచ్ఛమైన మరియు అమాయక పాత్రగా చెప్పవచ్చు. అయితే, అతని చుట్టూ ఉన్న దుష్ట పాత్రలు అతని మంచితనాన్ని దాచిపెడతాయి. ఈ సందర్భంలో, షేక్స్పియర్ హామ్లెట్ని ఒక సృజనాత్మక చిహ్నంగా ఉపయోగించాడు, సమాజంలో చెడు కర్తవ్యం ఉన్న వ్యక్తులను కూడా బాధించేలా ఎలా ఉద్భవించ వచ్చో వర్ణిస్తుంది.

ఈ వాదనకు అనుగుణంగా, చాలా మంది విమర్శ కులు, "హామ్లెట్ యొక్క విషాదం అతని పాత్రలో బలహీనతలు/లోపాలు లేదా అతని తీర్పు/చర్యలో కూడా తప్పుల ఫలితంగా కాదు, కానీ అతను క్రూరంగా నెట్టివేయబడిన చెడు మరియు భరించలేని పరిస్థితి నుండి" అని వాదించారు. పరిస్థితుల బాధితురాలిగా హామ్లెట్ ఉద్భవించింది. అతని తల్లి తిరిగి వివాహం చేసుకుందిబీ అతని తండ్రి చనిపోయాడు కాబట్టి సహాయం కోసం ఎవరూ ఆశ్రయించలేదు. క్లాడియస్ ఒక శక్తివంతమైన వ్యక్తిగా ముగుస్తాడు మరియు అందువల్ల అతనిపై చర్య తీసుకోవాలనే హామ్లెట్ యొక్క ఉద్దేశాలు ముగిశాయి. హామ్లెట్ ఎదుర్కొంటున్న పరిస్థితులు అందమైన మరియు సరైన సమాజం యొక్క ఉనికిని శక్తి అడ్డుకునే విధానాన్ని ప్రదర్శించడంలో షేక్స్పియర్ యొక్క సృజనాత్మకతను వర్ణిస్తాయి.

హామ్లెట్ యొక్క ఇతివృత్తాలను ఈ విధంగా కప్పి ఉంచడం చాలా ముఖ్యమైనది, ఎందుకంటే అతని సమయంలో, థియేటర్కు వెళ్లే ముందు రాజకీయ విషయాలను పరిశీలించడానికి సాహిత్య రచనలు ప్రభుత్వ సెన్సార్ల ద్వారా వెళ్ళవలసి ఉంటుంది. హామ్లెట్ను చారిత్రక, మానసిక మరియు శృంగార విధానాల నుండి అన్వయించవచ్చు మరియు ఇంకా అర్థవంతంగా ఉంటుంది, ఇది దాని కూర్పులో అద్భుతమైన సృజ నాత్మకతను ప్రదర్శిస్తుంది.

మర్చంట్ ఆఫ్ వెనిస్ అనేది అపారమైన సృజనాత్మ కతను వర్ణించే మరో షేక్స్పియర్ సాహిత్య రచన. షేక్స్పియర్ పెట్టుబడిదారీ వ్యవస్థలను సృజనాత్మకంగా అపహాస్యం చేశాడు. అతను తన పాత్రల జీవితాల కథనాల ద్వారా దీనిని సాధించాడు క్రైస్తవ పాత్రలు సమాజ

శ్రేయస్సుకు విలువనిస్తాయి, అయితే షైలాక్ వంటి పాత్రలకు డబ్బు అవసరం. ఆంటోనియో ఆసక్తుల పరంగా వ్యక్తిగత లాభాల ఉద్దేశం లేకుండా డబ్బు అప్పుగా ఇస్తుండగా, షైలాక్ తన డబ్బును పోగొట్టుకున్నప్పుడు తీవ్ర వేదనలో ఉన్నాడు: అతను వీధిలో తిరుగుతూ ''ఓ, నా డ్యూకాట్స్! ఓ, నా కుమార్తె!'' (షేక్స్పియర్: మర్చంట్ ఆఫ్ వెనిస్ , II.viii.15). ఈ సందర్భంలో, షైలాక్ తన కూతురి కంటే డబ్బుకు ఎక్కువ విలువ ఇస్తాడని చిత్రీకరించబడింది. ఇది నిస్సందేహంగా పెట్టుబడిదారీ వ్యవస్థల ప్రదర్శన, ఇది లాభాల పరంగా వ్యక్తిగత లాభాలకు మాత్రమే విలువ ఇస్తుంది. మర్చంట్ ఆఫ్ వెనిస్లో దురాశ యొక్క ఇతివృత్తాన్ని వ్యక్తపరచకుండా షేక్స్పియర్ సృజనాత్మకంగా ఉన్నాడు : సమాజాన్ని ఎక్కువగా పీడించే ముప్పు.

ముందుగా చెప్పినట్లుగా, ఏదైనా సృజనాత్మక సాహిత్య శైలి రచయిత యొక్క అభిప్రాయాలను, భావాలను మరియు ఆలోచనలను స్పష్టమైన మరియు చమత్కారమైన రీతిలో సంబోధిస్తుంది. మర్చంట్ ఆఫ్ వెనిస్లో, చట్టం యొక్క మూలాంశం అనవసరంగా ఉంది. పాత్రలు మరియు వివిధ శైలీకృత పరికరాల ద్వారా, రచయిత తన భూమి యొక్క చట్టాల సామర్థ్యాన్ని అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా మార్చడానికి సృజనాత్మకంగా సవాలు చేస్తాడు.

తదనుగుణంగా ఉపయోగించినప్పుడు, చట్టాలు ముందస్తుగా ప్రజల మంచి సంకల్పాన్ని ఉత్పత్తి చేస్తాయి, కానీ అవకతవకలు చేసినప్పుడు, అవి దుర్మార్గాలు మరియు క్రూరత్వానికి పాల్పడతాయి. డటన్ మరియు హోవార్డ్ లెక్కించినట్లుగా, ''కాస్కెట్ల ఆట ద్వారా పోర్టియా యొక్క వర్చువల్ ఖైదు అనేది మొదట్లో, ఒక సందేహాస్పదమైన నియమం వలె కనిపిస్తుంది, కానీ ఆమె ఆటను లాటరీ వ్యవస్థతో పోల్చడం వలన, చివరికి అది పని చేస్తుందనే వాస్తవం అబద్ధం. సంపూర్ణంగా'' బస్సానియో మరియు పోర్టియా యొక్క పరిపూరకరమైనది స్పష్టంగా చిత్రీకరించబడింది. ఇది సృజనాత్మకత. మర్చంట్ ఆఫ్ వెనిస్లో, మూడు పేటికలు, లేహ్ యొక్క ఉంగరం మరియు ఒక పౌండ్ మాంసం వంటి చిహ్నాలు నైరూప్య ఆలోచనలను ప్రదర్శించడానికి ఉపయోగించ బడతాయి. హామ్లెట్ మరియు వెనిస్ మర్చంట్ పదజాలంలో సమృద్ధిగా ఉన్నారు మరియు ఈ పదజాలం అతను వ్రాసే సమయంలో సూచించడానికి ఎటువంటి నిఘంటువును కలిగి లేనప్పటికీ, వాటిని ఉపయోగించిన సందర్భాలతో ప్రాస చేయగల సామర్థ్యం ఉంది.

పర్యవసానంగా, షేక్స్పియర్ రచనలు సృజనాత్మక ప్రక్రియ గురించి మనం ఇప్పటివరకు చర్చించిన వాటితో సమానంగా ఉండటమే కాకుండా, ఇరవయ్యవ శతాబ్దానికి చెందిన అతికొద్ది మంది రచయితలు చేరుకోని అద్భుతమైన సృజనాత్మకత స్థాయిని వారు సాధించారని ఊహించడం కూడా ముఖ్యమైనది.

ముగింపు :

సామాజిక పరిస్థితులను అర్థం పట్టేలా రచనలు సాగుతుంటాయి. సృజనాత్మకత జోడించి రచనలు కొన సాగించడం ఒక విలక్షణ మైన అలవాటు. షేక్స్పియర్ అతని రచనల్లో వివిధ అంశాలను తన రచన శైలి ద్వారా తెలియజేయడం చాలా అద్భుతమైన ప్రక్రియ. సహజ సిద్ధమయిన సంభాషణలు, వ్యక్తిగత అంశాలను, మానసిక రుగ్మతలను, సామాజిక రుగ్మతలను, నాటక ప్రక్రియల ద్వారా చేపట్టడం వల్ల ప్రస్తుత సమాజం లో షేక్స్పియర్ రచనలు మన్నలను పొందుతుంది. అతని భాష ప్రయోగాలు ఒక్కొక్క పదానికి పలు అర్థాలను జోడించి ఇంగ్లీష్ భాష యొక్క తేజస్సును పెంచింది. షేక్స్పియర్ తన రచనలను రంగస్థలంకి అనుకూలంగా రాసిన నాటకాలు వివిధ ప్రదేశాలా వివరణ ఎంతో ముచ్చటగా ఉంటుంది. అతని నాటకాలను చూస్తున్నంత వరకు లేదా చదువు తున్నప్పుడు చాలా విషయాలు మనసును ఉత్తేజం చేస్తూ సహజమైన సృజనాత్మక ఆలోచనలను కలిగేలా ప్రభావితం చేస్తాయి. ప్రస్తుత తరగతి గదుల్లో

జరుగుతున్న అధ్యయనాలు ఆ విధంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. భాష మరియూ సృజనాత్మకత పాఠకుడిని మరింత దగ్గరకు చేర్చుకుని చదవడం పట్ల అభిరుచిని పెంపొందిస్తాయి.

పరిశోధన గ్రంధాలు :

1. Dutton, Richard, and Jean Howard. A Companion to Shakespeare%µ%s Works: The Histories, Oxford: Blackwell, 2003.
2. Knight, William. Literally Criticism for Hamlet by William Shakespeare: Various Interpretations of Hamlet, 2008. Web..
3. Shakespeare, William. Merchant of Venice. New York: Simons & Schuster, 2003. Print.
4. Wilson, Richard. Secret Shakespeare: Studies in Theatre, Religion and Resistance, Manchester: Manchester University Press, 2004

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రపంచీకరణ - కరువు

- డా॥ వి. శాంతిలక్ష్మి, అతిథి ఉపన్యాసకురాలు, తెలుగు విభాగం, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగుళూరు, కర్నాటక.

"కుటుంబాల్లో వాటర్ షెడ్డులు వచ్చాయి. సన్నిహిత త్వాన్ని మరింతగా పెంచాయి. స్థూలంగా చూస్తే మానవాళి ఒక జలగోళం. సెర్బులు, రష్యన్లు, కొయుకోన్ ఇండియన్లు, అమిష్లు చైనాలోని వందకోట్ల మంది, ఇంకా ఎందరో... అందరూ నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందిని ఎలా పరిష్కరించుకోవాలో తెలిసింది అంతంత మాత్రమే. మీరు ఇంటికి వెళుతుంటే మీకు ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపిస్తుంది. పెద్ద నది మీ దేశం వంటిది. కొద్దిగా చేయి దాటినట్లు వ్యవహరిస్తుంది. సరస్సు మీ సోదరుని వంటిది. పాయ చెల్లెలు, కుంట దాని పిల్ల. బాగులో ఓగులో... ఆరోగ్యంలోను అనారోగ్యంలోను మీ నీళ్ళ తొట్టి మిమ్ములను అంటి పెట్టుకుని ఉంటుంది."[1] (1. మైఖెల్ పరఫిట్ - నీటి వ్యాపారం - నీలిబంగారం - 2006, పుట-5)

నీటి కొరత మానవాళిని ఏవిధంగా సంక్షోభ స్థితికి నెడుతుందో, ఎంతటి భయంకరమైన అనుభవాలను మిగులుస్తుందో పై వాక్యాలు తెలుపుతున్నాయి.

ప్రాథమిక అవసరాలు తీర్చుకునేందుకు తాగునీరు, మంచినీరు అందుబాటులో ఉండటం మానవులందరి ప్రాథమిక హక్కు. కానీ ప్రపంచీకరణ ప్రభావం వల్ల మానవాళి పెద్ద ఎత్తున సహజ జల వనరులను కలుషితం చేస్తోంది. రోజులు గడిచేకొద్దీ మనకు లభిస్తున్న మంచినీటి వనరులకంటే అవసరమైన మంచినీటి మొత్తం ఎక్కువ శాతం ఉండటం వల్ల వేలాదిమంది కష్టాలకు గురి అవుతున్నారు. ఈ నీటి కొరత ఆర్థిక, సామాజిక, రాజకీయ అస్థిరతకు సాధనాలుగా మారుతూ ప్రపంచవ్యాప్తంగా జలవివాదాలు పెరిగిపోవడానికి కారణమవుతున్నాయి.

మానవజాతి సమీప వర్తమానంలో నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితులు వాటిల్లే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తమ పొరపాట్లవల్ల మానవ జాతి నీటి లభ్యత కొరవడకుండా చూసుకోవటం ప్రతితరం బాధ్యత. పతనమవుతున్న జలవనరులను కాపాడుకోవటానికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టి స్థానికంగా ఉండే నీటి వనరులను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు నీటిని సైతం ప్రైవేటీకరించి, వాణిజ్య సరుకుగా మార్చడమే మంచినీటి కొరతకు పరిష్కారమని చెప్పడం అంగీకారయోగం కాదు. ప్రపంచ మార్కెట్ వల్ల అన్నీ అమ్మకానికి సిద్ధమవుతున్నాయి. కీలక రంగాలైన విద్య, వైద్యం, సాంస్కృతిక రంగం, విత్తనాలు, గాలి, నీరుతో సహా అన్ని ప్రకృతి వనరులు ప్రస్తుతం వ్యాపార పరిధిలోనికి వస్తున్నాయి. విద్య, వైద్యం, నీటి సరఫరా వంటి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంశాల్లోకి లాభాపేక్షతో పని చేస్తున్న ప్రైవేట్ కంపెనీలు చొరబడి మొత్తం ప్రకృతినే సరుకుగా మారుస్తున్నాయి.

మంచినీటి వనరులు ఎంత అనూహ్యమైన సంపదో అందరికీ తెలుసు. లక్షల సంఖ్యలో ఫ్యాక్టరీలు, పారిశ్రామిక కేంద్రాలు, నగరాల నుండి విడుదలవుతున్న పురుగు మందులు, రసాయనిక ఎరువులు, నైట్రేట్, ఫాస్పేట్, బ్యాక్టీరియాలు, ఔషధ వ్యర్థ పదార్థాలు, అతినీలలోహిత కిరణాలను వెలువరించే ప్రమాదకరమైన వ్యర్థపదార్థాలు, భూమి మీద ఉన్న మంచినీటి వనరుల్లోకి విడుదల చేయబడటం మానవజాతి ప్రపంచీకరణ వల్ల ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఈ విషపూరిత వ్యర్థం, రసాయనాలు, మురికినీరు మంచినీటిలో ఉన్న ఆక్సిజనును తగ్గించే ఆల్గే వంటి జీవులను సృష్టించి, వ్యాధులను కలుగచేసే క్రిష్టోస్పోరిడియం వంటి కీటకాలకు నివాస కేంద్రాలుగా మారుస్తున్నాయని చెప్తూ దీనివల్ల ఏర్పడే ప్రమాదాన్ని గురించి హెచ్చరిస్తున్నారు.

"నీళ్ళ నుండి ఆక్సిజన్ కొరత ఎంత వేగంగా ఉంటే అంత వేగంగా కాలుష్యం పొడచూపుతుంది. దీన్ని హైపర్ ట్రోఫికేషన్ లేదా ఉష్ణోగ్రత పెరిగిపోవడంని అంటారు. గాలిద్వారా కూడా నీటికి కాలుష్యం ఏర్పడుతుంది, పారిశ్రామిక కాలుష్యం వలన గాలిలో కాలుష్య కారకాలు కలుస్తున్నాయి. సల్ఫర్, నత్రజని, ఆక్సైడ్‌లు గాలిలో కలవడం వల్ల ఆమ్లవర్షాలు కురిసి సరస్సుల్లో చేరటం వల్ల ఉపరితల నీటి వనరు విష తుల్యంగా మారుతుంది. ఆమ్ల వర్షాల కారణంగా మత్స్య సంపద అంతరించి పోతోంది. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సల్ఫ్యూరిక్ యాసిడ్, బొగ్గు గనుల నుండి వెలువడే ఆమ్లాలు వివిధ రూపాల్లో నీటికి చేరుతూ నీళ్ళను, ఆక్సిజన్ ను కలుషితం చేస్తున్నాయి. వీటికి తోడుగా లీకైన గ్యాస్ ట్యాంకులు, పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీలు, గనుల వద్ద ఉన్న జలాశయాలు, సెప్టిక్ ట్యాంకులు ఉబికి రావటం, చమురు, పురుగు మందుల వ్యర్థ పదార్థాలు వర్షాల ద్వారా భూగర్భ జలంలో చేరడం వల్ల లాఖేట్, బెంజీన్ వంటి కాలుష్య కారకాల ఉత్పత్తికి కారణ మవుతున్నాయి"[2] (2. మౌడ్ బార్లో డ టోనీ క్లార్క్ - నీటి వ్యాపారం - నీలి బంగారం - 2006, పుట - 32, 33)

నదులకు భారతదేశం కేంద్రంగా ఉంది. లక్షలాది మంది తమను తాము శుద్ధి చేసుకోవటానికి గంగలో మునుగుతారు. అలాంటిది ఈ నాడు గంగానది బహిరంగ మురికి కాలువగా మారింది. ప్రపంచీకరణ వల్ల వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక వ్యవస్థ అంతకు రెట్టింపు వేగంగా వ్యర్థ పదార్థాలను విసర్జిస్తూ పోతే వాతావరణాన్ని కలుషితం చేస్తూ యావత్ భారతదేశ ప్రజలకు తీరని నష్టాల్ని చవి చూపిస్తుం దన్న విషయం పర్యావరణ నిపుణుల వివరణ వల్ల స్పష్టమవుతోంది.

కరువు పరిస్థితుల వలన మన రాష్ట్రంలో అధిక స్థాయిలో వృద్ధులు, పిల్లలు, పోషకాహార లోపంతో బాధపడుతున్న మహిళలు చనిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలు నేడు తీవ్ర సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్నాయి. పల్లెటూర్లలో పేదల పరిస్థితి హృదయ విదారకంగా మారింది. అనేక జిల్లాల నుండి వలసలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల వలన ప్రయోజనం శూన్యంగా మారిందన్న విషయాన్ని "సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కరించాల్సిన విధాన నిర్ణేతల్లో చిత్తశుద్ధి అనేదే పూర్తిగా లోపించింది." (పి. సాయినాథ్ - కరువు కథలు - 2004 , పుట - 3 2) అన్న మాటలు బల పరుస్తున్నాయి.

"మెక్సికోలోని స్వేచ్ఛా వాణిజ్య మండలాల్లో 1994లో ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తర్వాత విషపూరిత రసాయనాల ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది. మెక్సికోకు పసిఫిక్ తీరాన ఉన్న బాజాకాలిఫోర్నియాలో ఉన్న 1200 పరిశ్రమలు ఏటా 3600 టన్నుల విషపూరిత వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. శాండియాగో రాష్ట్రంలో 2000 సంవత్సరంలోనే అంతకంటే ఎక్కువగా 1,60,000 టన్నుల ఉత్పత్తి అయ్యింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు పేరు కూడా తెలియని 500 రసాయనాలు ఇప్పుడు ప్రతి అమెరికా పౌరుడి శరీరంలో ఉన్నాయి." (4. మౌడ్ బార్లో డ టోనీ క్లార్క్ - నీటి వ్యాపారం - నీలి బంగారం - 2006, పుట - 37)

ఉపసంహారం :

ఎంతో నష్టం కలిగిస్తున్న నీటి వనరుల ప్రైవేటీకరణపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ వ్యతిరేక పోరాటానికి సిద్ధం అవుతున్నారు. నీటి వ్యవస్థలను కాపాడటం నుండి వాటర్ షెడ్డులను కాపాడటం, సరస్సులు, పాయలను పరిరక్షించటం వరకూ భవిష్యత్తరాలకై ప్రజలు పోరాడ డానికి సిద్ధమవుతున్నారు. నీటి వనరుల పరిరక్షణకోసం స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజలతో కలిసి ఉద్యమిస్తు న్నాయి. సామాజికంగా చూసినా, పర్యావరణ పరంగా చూసినా, నైతికంగా చూసినా తరిగిపోతున్న నీటి వనరు లను కాపాడుకోవలసిన బాధ్యత భారత ప్రజలకందరికీ ఉంది. ★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రబంధ చిలుకల ప్రాశస్త్యం

- శ్రీగాకోళపు సత్యభగవాన్
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్టణం.

- ఆచార్య జురి అప్పారావు
శాఖాధ్యక్షులు, తెలుగుశాఖ,
ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్టణం.

ప్రబంధ విశిష్టత :

ఆంధ్ర వాఙ్మయంలో " ప్రబంధం" అనేది ఒక ప్రత్యేక విశిష్టతను సంతరించుకొన్న సాహిత్య ప్రక్రియ. ఈ శబ్దం రాయల యుగంలో వచ్చిన గ్రంథాలకే రూఢి యుగమని విమర్శకులు అభిప్రాయపడ్డారు. "ప్రబంధ" శబ్దానికి "ప్రబధ్యతే - ఇతి ప్రబంధః" అని వ్యుత్పత్తి. ప్రబంధమంటే "ప్రకృష్టమైన బంధం గల ఒక కావ్యం". అంటే కావ్యంలోని ప్రత్యవయవానికి, వస్తువుకూ ప్రకృష్టమైన కూర్పు (బంధం) ఉన్న రచన అని తాత్పర్యం. ప్రబంధ శబ్దం చాలా ప్రాచీన కాలం నుండి ప్రచారంలో ఉంది. ఇది పాణిని అష్టాధ్యాయిలో మొట్టమొదటగా కనిపిస్తోంది.

"నానద్యత నవత్ క్రియా ప్రబంధ సామీప్యయోః"
(అష్టాధ్యాయి, అధ్యా, 3 పాద- 3సూ- 1651)

ఈ ప్రబంధ ప్రక్రియ ఒక్కసారిగా ఆవిర్భవించింది కాదు. కవిత్రయ యుగం నుండి శ్రీనాథ యుగం వరకూ ఉన్న కవుల రచనలలో క్రమ పరిణామం చెంది చివరకు ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దన రచించిన "మనుచరిత్ర"లో సంపూర్ణత పొందింది. కాబట్టే "మనుచరిత్ర" "ప్రథమాంధ్ర ప్రబంధం"గా ప్రసిద్ధికెక్కింది. ఈ ప్రబంధంతో పాటు మరెన్నో ప్రబంధాలు ఈ కాలంలోనే రచించబడటంతో దీనిని "ప్రబంధయుగం" అని పండితులు పేర్కొన్నారు.

ప్రబంధాల్లో చిలుక పాత్ర :

కీరః శుకః అని అమర కోశంలో చిలుకను పేర్కొన్నారు. ఇక తెలుగు పర్యాయపద నిఘంటువు ప్రకారం కందర్ప స్యందనం, కీరం, చెక్కెరతిండి, చదువులపులుగు, చిమి, చిరి, పచ్చరెక్కలపక్కి, పలుకుదత్తడి, పల్కుతేజి, పసరుఱెక్కలపక్కి, ఫలాదనం, ఫలాశనం, బట్టి, బట్టికాడు, బహుజం, మకరాంకహయఃం, మరుతేజి, మరుమావు, మేధావి, రక్తతుండం, రక్తపాదం, రామచిలుక, రామతమ్ము, వక్రతుండం, వచం, వాగంటిపులుగు, వాగ్మి, శతపత్రం, శుకం, హరి అని ఇన్ని పర్యాయపదాలను సూచించింది.

రాయల యుగంలో నాలుగు ప్రబంధాలలో ఐదు చిలక పాత్రలు ఉన్నాయి. కథా సంవిధానంలో ఈ చిలుక పాత్రలు పాత్రోచితంగా చిత్రించబడ్డాయి. ఈ ఐదు చిలకపాత్రలను ఈ పరిశోధన వ్యాసంలో వివరిస్తున్నాను.

రాజశేఖర చరిత్ర :

ఇది 3 ఆశ్వాసాల ప్రబంధం. మాదయ్యగారి మల్లన ఈ ప్రబంధాన్ని రచించాడు. ఇది తిమ్మరుసు మేనల్లుడు, అల్లుడు అయిన నాదెండ్ల అప్పనకు అంకితం. కృష్ణదేవరాయల భువన విజయంలో అష్టదిగ్గజ కవుల్లో మాదయ్యగారి మల్లన ఒకడని, కుమార ధూర్జటి రచించిన "కృష్ణరాయ విజయం" పీఠిక బట్టి తెలుస్తోంది.

త్రికాలవేది :

ఈ ప్రబంధంలో రెండవ ఆశ్వాసంలో ఈ చిలుక పాత్ర ప్రారంభమవుతుంది. రాజశేఖరుడికి కాళికాదేవి చెప్పిన ఒక యోగిని తన మందిరానికి వచ్చినందుకుగాను బహుమతిగా ఈ చిలుకను ఇస్తుంది.

శా॥ తూచా తప్పక యుండ నాగమ కథా స్తోమంబులన్ జెప్పు, వా
చా చాతుర్యము గానరా గత భవిష్యద్వర్తమా నార్థముల్
సూచించున్, మది మెచ్చునీ కుబుసు పుచ్చున్నెచ్చెలింబోలి, యీ

రా చిల్కం గయికొమ్ము పార్థివ కుమారా!
యంచువర్ణించుచున్..

(రా.చ. 2ఆ- 102 ప)

రాజకుమారా! ఈ చిలుక ఎంత గొప్పదంటే పురాణేతి హాసాలలోని సదా సమూహాలన్నింటినీ అక్షరం పొల్లు పోకుండా యథాతథంగా చెబుతుంది. వాక్చాతుర్యం ప్రస్ఫుటమయ్యేలాగా భూత భవిష్యత్తు వర్తమాన విషయా లను తెలియజేస్తుంది. నీ మనసు మెచ్చుకునేట్టు ఒక మంచి నేస్తంలాగా నీకు కాలక్షేపం కబుర్లు చెబుతుంది, దయచేసి రాచిలుకను స్వీకరించు అని వర్ణిస్తూ ఆమె అందించింది. పార్వతి దేవి పంపించిన శైతయోగిని, ఈ మాదిరిగా వర్ణించి, వర్ణించి రాజకుమారుడు చేతికి "త్రికాల వేది" అనే పేరున్న ఆచిలుకను ఇస్తుంది.

ఆ తర్వాత చిలుకను రాజు అడిగినప్పుడు ఇలా మాట్లాడింది.

శా॥ ఓ రామామకరాంక! యో రిపుజయోద్యోగాతి నిశ్శంక! నీ
యారూఢోన్నతి నీకు గానబడ దాహా! రాజ మాత్రుండవే!
మారారాతి వరప్రసాదగుణ సంపన్నుండ వట్లౌటచే
గారాబున్సుతునట్లు ప్రోవ దగవే! కాళీమహా దేవికిన్

(రా.చ. 2ఆశ్వా-138 ప)

చిలుక, మొట్టమొదటిసారిగా రాజుతో మాటలు ప్రారంభించింది. రాజులోని మంచి గుణాలన్నీ విశేషణాలుగా మార్చి కవి చిలక పాత్ర ద్వారా ఇలా చెప్పించాడు. ఓ రాజా! నువ్వు రాజకుమారుడివి మాత్రమే కాదు. మన్మథుడి శత్రువైన ఈశ్వరుడి వరము వలన పుట్టిన గుణ సంపన్నుడివి, అందుచేత కాళీ మహాదేవి నిన్ను ప్రియమైన కొడుకులా కాపాడుతుంది. ఈ మణి ప్రభావం చాలా గొప్పది, ఒకానొకనాడు పార్వతి దేవి ఈశ్వరుని జూదంలో ఓడించి గెలుచుకుంది. అలాంటి మహిమగల మణి కాళికాదేవి నీకు దయతో ఇచ్చింది. ఇది నీ పూర్వజన్మ పుణ్యం వలన లభించింది. కానీ సామాన్యమైనది కాదు. ఇలాంటి అదృష్టం ఇంద్రుడికి సైతం దొరకదని చిలుక అంటుంది. సింధు రాజు దగ్గరికి చిలుక రాయబారిగా వెళ్ళి మాట్లాడిన విధానం చూడండి.

వాగ్విలాసంలో ప్రౌఢీలో నేను సర్వరాజయిన ఆది శేషుని అంతటివాడిని. సరస్వతీదేవి స్వయంగా నాకు "త్రికాలవేది" అనే బిరుదు (పేరు) ఇచ్చింది. ఆ మహిళామణి పెంపుడు చిలుక, ఆమె చేతిలో ఉండే రాచిలుక- నాకు గురువై నేర్పితే, నేను సమస్తం నేర్చు కున్నాను.

శా॥ వాదింతున్ బహువేదశాస్త్ర కలనావైయాత్య సంసిద్ధ న
వ్వేద వ్యాసులతోడనైన, మది సంవీక్షించి యెచ్చోట నే
గాదన్నన్ మఱి నిర్వహింపగ నశక్యంబేరి కస్మద్వచః
శ్రీ దాంవత్యము నాక నాక యనుకో సిగ్గయ్యెడున్ భూవరా!

(రా.చ. 3 ఆశ్వా 122 ప)

అనేక వేద శాస్త్రాలు అభ్యసించిన నా పాండిత్య ధైర్య నైపుణ్యాల సంప్రాప్తి కారణంగా నేను వేదవ్యాసుల వారితోనైనా సరే ఆయా రంగాలలో వాద ప్రతివాదనలు చేయగలను. బుద్ధిలో బాగా పరిశీలించి ఏ శాస్త్రవాదనలో ఏ అంశం దగ్గర ఎవరి ప్రతిపాదనను నేను కాదన్నా మరి దానిని సమర్థించడం ఆ శాస్త్రకారుడికి కూడా సాధ్యం కాదు. అంతటిది నా శాస్త్ర వైదూష్యం. శాస్త్రీయ వాగ్వై భవంతో నాకున్న ఈ సాంగత్యాన్ని ఇలా నాకు నేనే చెప్పుకోవడం, చెప్పుకోవలసి రావడం కాసింత సిగ్గు అవుతుంది మహారాజా!అంటూ తన పాత్రను అద్భుతంగా నిర్వహించింది ఈ చిలుక.

కళాపూర్ణోదయం :

కళాపూర్ణోదయం అద్భుత కల్పనా కథగల 8

ఆశ్వాసాల ప్రబంధం. దీన్ని పింగళి సూరన రచించాడు. నంద్యాల కృష్ణమరాజుకు అంకితమిచ్చాడు. పద్యాంధ్ర కవులలో శిల్ప చాతుర్య భావంలోనూ భావ బంధురమైన కవిత రచనలోనూ పింగళి సూరన ప్రఖ్యాతి పొందాడు. కళాపూర్ణోదయంలో ప్రధాన చిలుక పాత్ర కలభాషిణి.

చిలుక-1 : కలభాషిణి :

సూరనార్యుని పాత్ర రచనా నైపుణికి నికషోఫలము వంటిది కళాపూర్ణోదయము. కళాపూర్ణోదయంలోని కలభాషిణి బ్రహ్మలోకం లోని చిలుక, సరస్వతీ చతుర్ముఖుల శృంగార గోష్టిలో పుట్టిన ఒక వింత శబ్దాన్ని చిన్న చిలుక తర్వాత రంభకు చెప్తుంది. ఇదే కళా పూర్ణోదయ వృత్తాంతానికి మూల స్తంభం, చిలుక మొదటి జన్మలో కలభాషిణి గాను, ఆ తర్వాత జన్మలో మదాలసగా పుట్టి కళాప్రపూర్ణుడి భార్య అయ్యి, కృతార్థురాలై శాప విముక్తి పొందుతుంది.

సరస్వతీదేవి పెంపుడు చిలుక తాను చూసిన రహస్యంగా ఉంచాల్సిన సరస్వతీచతుర్ముఖుల సల్లాపాన్ని, సంభాషణను రంభకు తెలుపగా అది విన్న సరస్వతీదేవి చిలుకను చూసి,

చం॥. తలపక యోసి! యేమిటి కతల్ తలపెట్టిన దాన
విచ్చట?
దెలియము గాని నీవు పెనుద్రిమ్మరి కూతలు
దానవే కదే!
బళి బళి యీ వికారములు బ్రాతె!యవిఘ్నత
జాగిలంబవై
యిలపయి బుట్టుమంచి శపియించె మనంబున
వల్క హెచ్చగన్
(కళాపూర్ణోదయం- 5ఆశ్వా-56వ)

ఏంటి ఇక్కడ కథలు మొదలు పెట్టావు. ఓహో కూతలు నేర్చావన్నమాట, చాల్చాలు, ఈ పని చేసి నందుకు భూలోకంలో పుట్టు'' అని శపించింది. ఆ కోపానికి, రంభ ఒక స్తంభం వెనక్కి వెళ్లి దాగుంది, ఇంతలో బ్రహ్మ వచ్చి ''ఏంటి? ఎప్పుడు లేని విధంగా ఇంత కోపాన్ని చూపిస్తున్నావు.'' అని అన్నాడు. ఆ శాపాన్ని ఎలాగూ తప్పించలేము కాబట్టి నువ్వు మొదటి జన్మలో కలభాషిణిగాను రెండో జన్మలో మదాలసగా పుట్టి కళాపూర్ణుని పెళ్లి చేసుకుంటావని బ్రహ్మ చెప్తాడు. ఇలా చిలుక రెండు జన్మలు ఎత్తి కథను రక్తి కట్టించింది.

చిలుక పాత్ర - 2 :

కళాపూర్ణోదయంలో కథానుగతంగా సూరన ఇంకొక చిలుకను కూడా ప్రవేశపెట్టాడు. ఈ కావ్యంలో రెండవ ఆశ్వాసంలో మణిస్తంభుడు కలభాషిణికి ''నలకూబరుడు దగ్గర రంభ లేదు. మణికంధరుడి తపస్సును భంగం చేయడానికి వెళ్ళింది. నలకూబరుడు ఏకాంతంలో ఉన్నాడని'' చిలుక చేత భావ గర్భితంగా చెప్పిస్తాడు. మణికంధరుడు కలభాషిణితో మాట్లాడుతున్నప్పుడు ఒక చిలుక వచ్చి అక్కడ వాలి ''ఆయన చెప్పిన మాటలు నిజాలు, ముందు చెప్పిన కథలు యథార్థాలు అని అంటుంది. మణికంధరుడి మాటలకి ఆశ్చర్యపోయి వింటున్న కలభాషిణి ఈ చిలుక మాటలకు నివ్వెర పోతుంది, చిలుకను వివరాలు అడుగుతుంది.

కం॥. కలభాషిణి యిట్లను ''నీ
తలపునకెట్లు సరిగా కెదధ్యము చెపు మో
చిలుక! మును పెచట నుండుదు
తలపోయగ నీవు చతురతర మతివి కదున్''.
(కళాపూర్ణోదయం 2- 169)

చిలుకా! ఈ విషయాలు నిజమని నీకు ఎలా తెలుసు? నువ్వు చాలా చతురమతిలా ఉన్నావు. ఇంతకు ముందు ఎక్కడ ఉండే దానివి? నీ వృత్తాంతం. ఏమిటి?'' అని అడుగుతుంది. అందుకు బదులుగా, ''నా నివాసం నందనవనం. శ్రీకృష్ణుడు పారిజాత వృక్షాన్ని భూలోకానికి తెచ్చినప్పుడు, దానిమీద పక్షులు ఎగిరిపోయాయి. కానీ నా భార్య ఆ సమయంలో గర్భవతిగా ఉండడం చేత ఎగర లేక ఇక్కడే ఉండి పోదామని చెట్టు తొర్రలో అణిగి ఉండిపోయాను. ఆ తర్వాత స్వర్గానికి వెళదామని నా భార్య బలవంతం పెట్టినా ఇక్కడ ఉద్యానవనాలలాగా

నందనవనాలు ఆనందాన్ని కలిగించకపోవడం వలన ఇక్కడే ఉండి, అప్పుడప్పుడు స్వర్గానికి వెళ్లి వస్తున్నాను. అలా రాకపోకలు సాగించే నేను ఇక్కడ మణికంధరుడి మాట వినబడి ఆయన మాట ఇక్కడ ఎందుకు విన పడిందా" అని తెలుసుకోవడానికి వచ్చాను... ఈరోజు శచి, పురంధరులు నందనవనంలోకి రాగానే అక్కడికో చారుడు వచ్చి "ఓ దేవా! నేను ఉన్న వనంలోకి కొన్నాళ్ల క్రిందట ఒక తీర్థవాసి వచ్చి తపస్సు చేసుకుంటున్నాడు. నేను కొన్నాళ్ళు సహించాను. కానీ అతడు తపస్సు చాలా అధికమైంది. ఆ కాంతులు అంతటా వ్యాపిస్తున్నాయి. ఆ విషయాన్ని దేవరవారికి విన్నవించడానికి వచ్చాను." అని చెప్పగానే ఇంద్రుడు రంభను పిలిచాడు. లలితాంగి ఎవరో తీర్థవాసి తపస్సు చేస్తున్నాడట. అది నా పదవిని హరించడానికి అయ్యుంటుంది. దీన్ని ఉపేక్షించకూడదు. గోరంత ఆలస్యం చేస్తే కొండంత ప్రయోజనాన్ని కోల్పోతాం. కాబట్టి ఇలాంటి సమయాల్లో నీవంటి అచ్చర భామల నేర్పే నాకు సహాయం చేస్తుంది. ఎలాగైనా నువ్వు వెళ్లి అతని తపస్సును పాడు చెయ్యి అని అన్నాడు. దానికి రంభ కొంత భయపడింది. ఆయన నారద శిష్యుడు మణికంధరుడు అని తెలిసింది. ఇంతకుముందే మా విలాసాలకు లొంగని వాడని తెలిసింది. తపస్సు కూడా చేస్తున్నవాడు. ఆయన తపస్సు భంగం చేయడం కష్టమే అని అంది. నువ్వేం భయం పొందవద్దు. ఇంతకుముందు కంటే నూతన వయోరూప లావణ్యాన్ని ఇస్తున్నాను. నీకు కార్యసిద్ధి కలుగుతుంది వెళ్ళు అని అన్నాడు ఇంద్రుడు

మారు మాట్లాడే శక్తి లేక మణికంధరుణి తపస్సు భగ్నం చేయడానికి బయలుదేరింది. రంభ ఇప్పటికే అక్కడికి చేరుకునే ఉంటుందని చిలుక చెప్తుంది. ఇలా ఈ చిలుక కీలక పాత్ర పోషించింది.

ప్రభావతీ ప్రద్యుమ్నం :

పింగళి నూరన చివరి రచన ఇది. ప్రభావతి ప్రద్యుమ్నం ఐదాశ్వాసాల ప్రబంధం. కళాపూర్ణోదయం కేవల కల్పనా కథ అవ్వటం వలన సమకాలీన పండితుల మెప్పు పొందడానికి నూరన ప్రభావతీ ప్రద్యుమ్నాన్ని రచించాడని లోక ప్రసిద్ధి. ప్రభావతీ ప్రద్యుమ్నాన్ని తన తండ్రికి అంకితమిచ్చాడు. పితృపూజనార్థం ప్రభావతీ ప్రద్యుమ్నాన్ని రచించినట్లుగా నూరన (1-09) తెలియ జేశాడు. దీన్ని హరివంశం నుండి గ్రహించినట్లుగా నూరన భరత వాక్యంలో చెప్పాడు.

చిలక పాత్ర :

ఎంతటి కట్టు దిట్టాలున్న గ్రామంలో కైనా మనుషు లను రానీయరు. కానీ పక్షులను రానీయకుండా చేస్తారా? అది వాళ్లకు సాధ్యమేనా? అన్ని పక్షులు ప్రతి చోటికి వెళ్లి వస్తుంటాయి. కొన్ని పక్షుల యొక్క రాకను ఉనికిని జనాలు కోరుకుంటున్నారు. చిలుకలు, కోకిలలు, ఉద్యాన వనంలో ఉంటే అందం. చెరువులకు హంసలందం.

అందుకే ఇంద్రుడు ఆలోచించి సుచిముఖి అనే హంసను దేవకార్యానికి వినియోగించాడు. మానవ కార్యానికి చిలుకను ఉపయోగించాడు. ప్రభావతీ ప్రద్యుమ్నంలో ఉన్న చిలుక పాత్రకు పేరు లేదు. ఇలా వచ్చి అలా వెళ్ళిపోతుందీ పాత్ర. శుచిముఖికి ఉన్నన్ని తెలివితేటలు, మాట నేర్పరితనం లేనిదీ చిలుక, దీని తెలివి తక్కువ తనం వలన చంద్రావతి, గుణవతుల ప్రేమ వ్యవహారం బయట పడుతుంది.

ప్రద్యుమ్నుడి విరహంతో ఉన్న ప్రభావతితో శుచిముఖి మాట్లాడుతుండగా పక్కనున్న ఒక చెట్టు మీద ఒక చిలుక వలలో తగుల్కొని రెక్కలు కొట్టుకుంటుంది. ప్రభావతి వెళ్లి దాన్ని విడిపిస్తుంది. అది వదిలించుకుని గాలిలోకి ఎగిరిపోతుంది. అప్పుడు దాని రెక్కల నుండి ఒక ఉత్తరం కిందపడుతుంది.హంస వెళ్లి ఆ చిలుకను పట్టుకొని తీసుకువచ్చి బెదిరిస్తే చిలుక తన కథను చెప్తుంది.

కం॥ ద్వారక యను పురమున కొక
కారణమున నేగి, నేను గ్రమ్మర రాగా
జారుతర మూర్తి యొకడొక
యారామములో సతి వ్యథాకులు డగుచున్
(ప్ర. ప్ర - 3వ ఆశ్వా.-149 పద్యం)

వజ్రనాభుడనే రాక్షసుడికి తమ్ముడు సునాభుడు, అతడికి ఇద్దరు కూతుర్లున్నారు. ఒక ఆమె పేరు చంద్రవతి, రెండవది గుణవతి. వాళ్ళిద్దరికి యదు వంశంలో పుట్టిన గదుడు, సాంబుడు అనేవారు భర్తలవు తారని నారదుడు చెప్పాడు. వాళ్ళిద్దరూ తమ భర్తల గురించి విరహాన్ని అనుభవిస్తున్నారు. ఈ చిలుక వారికి చెలికత్తే, ఈ చిలుక వాళ్ల బాధ చూడలేక మీరెందుకు నేను ద్వారకకు వెళ్లి వారి సంగతి కనుక్కొని వస్తానని వెళ్లి గదసాంబులతో చంద్రవతి, గుణవతుల విషయం చెప్పి తిరిగి వస్తున్నప్పుడు, ఈ ప్రద్యుమ్నుడు రెక్కలలో ఉత్తరాన్ని కట్టడాన్ని చెప్తుంది. చిలుక ''ఇప్పుడు నేను వచ్చే సమయం అయింది. నా రాక కోసం. వాళ్ళిద్దరూ వేయి కనులతో ఎదురు చూస్తుంటారు. కాబట్టి నేను వెళ్ళాలి. నన్ను విడిచి పెడితే నేను వెళ్ళిపోతాను'' అంటుంది చిలుక. ఈ విధంగా చిలుక తన దూత్య కళను ప్రదర్శించింది.

పాండురంగ మాహాత్మ్యం :

స్వయం సంపూర్ణమైన ప్రతిభా విశేషాలతో కావ్య నిర్మాణానికి దారి చూపిన ప్రబంధ మహాకవులలో రామకృష్ణుడు ఒకడు. ఇతని గ్రంథాల్లో లభ్యమైనవి మూడు. ఘటికాల మాహాత్మ్యం, ఉద్భటారాధ్య చరిత్ర, పాండురంగ మాహాత్మ్యం. పాండురంగ మాహాత్మ్యం ప్రౌఢ నిర్భర వయసులో రచించిన అపూర్వమైన ప్రబంధం. పండరీపుర క్షేత్ర తీర్థ దైవతాలను గురించి రహస్యాలను వివరించే దర్శన కావ్యం ఇది. శైవ వైష్ణవ శతాగమాల సమన్వయమైన నూతన గ్రంథం.

చిలుక పాత్ర :

ఒక హరిదాసి చిలుకను పెంచుతుంది. అది ఒకరోజు పంజరం నుండి తప్పించుకొని ఆమె ముత్యాల హారాన్ని ముక్కున కరుచుకొని పోయింది. దాన్ని పట్టుకోవడానికి ఆమె, ఆమె చెలికత్తలు ప్రయత్నించి పట్టుకోలేక పోయారు. చివరికి ఆ చిలుక స్వామి గుడిలో ఒక దండం మీద వాలి ఆ హారాన్ని ముక్కుతో కొరకగానే ముత్యాలన్నీ చెల్లాచెదురుగా పడతాయి. దాని వలన ఆ చిలుకకు ముత్యాల ముగ్గులు పెట్టిన పుణ్యం వచ్చి అది కూడా సుశీలకు కొడుకుగా పుడుతుంది.

మ॥. పసుపార్చున్, డడియెత్తు నెండనకబీ గంపం బాగి మైదువ్వుచున్
వసయున్ వెన్నయ మేపు దా నొనగుచున్, వల్లించు శ్రీరామ నా
మ సుధామాధురి సాధురీతి గుచకాంభస్థాయిగా జేయుచున్,
బిసపుష్ప ప్రియ వాసరాగమములన్ బింబోష్ఠి రా చిల్కకున్

(పా.మా. 4వ ఆశ్వా- 227)

చిలుకను ఒక హరి సేవకురాలు చేరిక చేసి మేపునిచ్చి సంరక్షించి చదివించింది. అంతేకాకుండా అక్కడి పిల్లల నుండి దానిని రక్షించి సాకింది. దేవాలయంలో కొన్నాళ్ల, తన ఇంట్లో కొన్నాళ్లు ఆ చిలుకను, ఆ విష్ణుపరిచారిక వదలకుండా పువ్వులా కాపాడుతుంది. ఆ హరి పరిచారిక (బింబోష్ఠి) రాచిలుకకు పసుపు రాసి స్నానం చేస్తుంది. తడి ఒత్తుతుంది. ఎండలోనికి తీసుకువెళ్లి దాన్ని చలి వణుకు పోగుడుతుంది. వస వెన్న పెడుతుంది. ఇంకా కావాల్సినవన్నీ తినిపిస్తుంది. తన వక్షం మీద ఉంచుకొని రామశబ్దంలోని మాధుర్యాన్ని బోధిస్తుంది. అంటే రామచిలుకకు ''రామ రామ''అని రామశబ్దం అనడం నేర్పిస్తుందన్నమాట. వసంతాగమనం వేళ ఇవన్నీ ఆమె చిలకకు చెబుతుంది.

ఆ హరిదాసి ఆ రాచిలుకను బంగారు పంజరంలో పెట్టి పెంచుతుంది. పంచదార బెల్లంతో చేసిన భక్ష్యాలను పలుసార్లు చిలుకకు పెడుతుంది. మంచి పలుకులను నేర్పుతుంది. ఆమె ఆ రాచిలుకను అపరిమితంగా ప్రేమిస్తుంది. కలిసిమెలిసి ఉంటుంది. చిన్నపిల్లలను లాలించినట్లుగా లాలించి పెంచుతుంది, కొంతకాలానికి

ఆ రాచిలుకకు పంజరం నుండి బంధ విముక్తి కలిగింది. ఆ ముత్యాల హారాన్ని చిలుక ఎత్తుకుపోవడానికి కారణాలను కవి చెప్తున్నాడు. ఆ హారంలో పనిపట్టి గుచ్చిన పచ్చలు ఉన్నాయి. వాటి అందాన్ని పచ్చని మొలకలు లాగా భావించింది కాబోలు, ఆ హారంలో పద్మ రాగాలు ఉన్నాయి వాటిని దానిమ్మ గింజలని ఎర్రగా ఉండటం వలన భ్రమ పడింది కాబోలు, ఆ హారంలో ఉన్న ఇంద్రనీలమణులు చిలుకకు నల్లని నేరేడు పళ్ళు లాగా కనిపించాయేమో, ఆ హారంలో ఉన్న ముత్యాలను ఇప్ప పువ్వులు అనుకుందేమో, ఆ హరిదాసి ఆభరణాలను అక్కడ పెట్టి పసుపు రాసుకుని స్నానం చేయడానికి వెళ్ళినప్పుడు పంజరం తెరిచి ఉండటంతో ఆ ముత్యాల హారాన్ని చిలుక ముక్కును కరుచుకొని ఎగిరిపోయింది.

ఆ చిలుక తెల్లని హారాన్ని ముక్కున పట్టుకొని ఎగురుతోంది. అది పార్వతీదేవి చేతిలోనే తెల్లని స్ఫటికమాలను తెల్లని చెరుకు గడ ముక్కలను పట్టుకుని ఎగరవేసుకొని పోతున్న మన్మథుడి పట్టపు గుర్రంలా ఎగురుకుంటూ వెళ్లి గుడిలో ఒక చోట వాలింది.

కం॥ బహువిధ రచనోజ్జ్వలమగు
మహిళామణి మణిసరంబు మణులన్నియు న
య్యహి శయను సదన శరధికి
నహీన రత్నాకరత్వమను సంధించెన్
(పాం.మా. 4ఆశ్వా.-240)

కర్కశమైన వంకగోళ్లతో ఆ చిలుక ఆ హారాన్ని తొక్కి నొక్కి వదిలిపెట్టింది. వాడియైన ముక్కుతో ఆ హారాన్ని అక్కడక్కడ కరచి కరచి వదిలింది. పోలికకు అందకుండా పూసలను చల్లాచెదురు చేసింది. అనేక విధాలు కూర్చిన ఆ హరిదాసి మణిహారంలోని మణులన్నీ ఆ విట్ఠలుడి ఆలయ ప్రాంగణంలో, చెల్లాచెదురుగా పడ్డాయి. అవి విట్ఠలదేవుడి ప్రాంగణానికి రత్నాకర శోభలు చేకూర్చాయి. దాంతో ఆ చిలుకకు విట్ఠలుడి ముంగిట ముత్యాల ముగ్గు వేసిన పుణ్యం దక్కింది. దీంతో అది సుశీలకు కొడుకుగా పుడుతుంది. సుశీల కొడుకుల ఆకారాలను, అవి వారికి రావడానికి గల కారణాలను కవి ఈ విధంగా చెప్పారు... ఒకడు (దేవుడు గురించి) తన ప్రయత్నానికి తగిన ఫలితం కలిగిన వాడు. ఇతడు సుముఖుడు. ఇతను పూర్వ జన్మలో చిలుక. ఇది కొడుకుగా పుట్టడంతో ప్రయత్నాన్ని అనుసరించి లభించిన మాటల రూపంలో ఫలితం కలిగిన ఆ పక్షిగా తెనాలి రామకృష్ణుడు చెప్పాడు..

ఇవి నాలుగు ప్రబంధాలలో చిత్రించిన ఐదు చిలుక పాత్రలు. ఇవి కథకు తగిన విధంగా పాత్రోచితంగా ప్రబంధాలలో వీటి పాత్ర తీర్చిదిద్దబడింది.

ఉపయుక్త గ్రంథ సూచి :

1. తెలుగు సాహిత్య సమీక్ష 2వ భాగం నాగయ్య జి.
2. రాజశేఖర చరిత్రము-మల్లన మాదయ్యగారి, ఆచార్య రామబ్రహ్మం బేతవోలు(వ్యాఖ్య)
3. కళాపూర్ణోదయం. సూరన పింగళి
4. ప్రభావతి ప్రద్యుమ్నం. సూరన పింగళి
5. పాండురంగ మహాత్మ్యం. రామకృష్ణ తెనాలి. గణపతి రావు(పామర వ్యాఖ్య)
6. అష్టాధ్యాయి.. పాణిని మహర్షి. తెలుగు అకాడమీ ప్రచురణ.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ నవలలు – కులవృత్తుల ప్రస్తావన

– సుధామల్ల సవంతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం.

వృతులతో నిండుకొని ఉన్న సమాజం మనది. వృత్తుల ఆధారంగానే కులాలు ఏర్పడ్డాయని చరిత్ర తెలుపు తుంది. భారతదేశంలో మాత్రమే వృత్తి అనేది కులంగా మారిందని చెప్పవచ్చు. మన సాహిత్యంలో మొట్ట మొదటగా పాల్కురికి సోమన కులవృత్తులను గురించి ప్రస్తావించారు. ఆ తర్వాత తెలుగు సాహిత్యాన్ని స్వర్ణ యుగంగా తీర్చిదిద్దిన శ్రీకృష్ణదేవరాయలు, పాలవేకరి కదిరీపతి, శ్రీనాథుడు వంటి కవులు కులవృత్తుల్ని తెలుగు సాహిత్యంలో ప్రస్తావించారు. సమాజానికి అవసరమైన సమస్త సంపదను సృష్టించిన ఉత్పత్తివర్గాల్నే వృత్తి దారులుగా చెప్పాలి. శ్రీ శ్రీ మహాప్రస్థానంలోని ప్రతిజ్ఞ ఖండికలో సహస్రవృత్తులు సమస్త చిహ్నాలుగా శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని ఎలుగెత్తి చాటారు. ఆధునిక కవులు, రచయితలు వృత్తిదారుల కష్టాలు, నష్టాలు, వారి జీవన ఛిద్రదృశ్యాలను అక్షరీ కరించారు. ఈ ప్రయత్నం వృత్తిదారుల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నది. మండలికాల్లో రచనలు చేయడం వల్ల సాహిత్యం కూడా కొత్తధనాన్ని రూపుదిద్దుకుంటోంది.

తెలుగు సాహిత్యంలో కులవృత్తులను గురించి ఎక్కువగా రచనలు చేసి సాహిత్యాన్ని సుసంపన్నం చేసినవారు డా. కాలువ మల్లయ్య. ఇప్పటివరకు వీరు పద్నాలుగు నవలలు వెలువరించారు. భూమి పుత్రుడు, సాంబయ్య చదువు, బతుకు పుస్తకం, గువ్వలచెన్నా, (డబ్బు)-తృప్తి దుఃఖం, తెలంగాణ దేవదాసు, చీకట్లో చిరు దీపం, మెతుకు పుస్తకం, నీ బాంచెన్ కాల్మొక్త (నీల్ బనో గులాంగిరి చోడో), మంచియన్నది మాల అయితే, మాదిగ విజయం, అస్పృశ్య కోయిల మొదలగు నవలలు సామాజిక వాస్తవిక దృక్పథంతో రాయబడటం వల్ల సమకాలీన చరిత్రకు సాక్షాలుగా నిలువగలవు. 'భూమి పుత్రుడు' నవలలో కాపు కులవృత్తి జీవనపరిణామాలను చిత్రించారు. తెలంగాణలో కాకతీయులకు పూర్వ మే వ్యవసాయం జీవనాధారంగా చేసుకున్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. కాపు దాపు అన్న నానుడి విదితమే.కాపులు పంటను సంరక్షిస్తూ జనాలకు పట్టెడన్నం పంచుతూ వచ్చారు. అట్లాంటి కాపు రైతులు 1980 దశకంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడం, అప్పుల క్రింద తల్లి వంటి భూమిని అమ్ముకొని కూలీలుగా మారి జీవనోపాధికి వలస వెళ్లాల్సి రావడాన్నిఈ నవల సూచిస్తుంది.

'సాంబయ్యచదువు' నవల ప్రధానంగా వెనుకబడిన కులానికి చెందిన గొల్లల జీవన పరిణామాలను చిత్రిం చింది. గొల్లకులంలో పుట్టిన కాలువ మల్లయ్య చదువుకొని ఎదిగి జీవితాన్ని గెలుచుకొని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగిగా స్థిరపడటం జరిగింది. ఈ ఇతి వృత్తమే నవలలో కనిపిస్తుంది. 1952 నుండి 1986 మధ్య కాలంలో నవల ప్రవర్తిస్తుంది. ఒక విధంగా ఇది కాలువ మల్లయ్య గారి ఆత్మకథలో భాగమని భావించవచ్చు. ఈ నవలలో చిలుకయ్య ఆరేళ్లు నిండిన కొడుకును బడిలో చేర్పించడానికి దొర అనుమతి కోసం వెళ్తాడు. వెనుకబడిన బడుగు బలహీన కులాల వారు చదువుకొని ఎదగడం సహించలేని దొర 'చాకలోడు, మంగలోడు అందరు చదివితే డానికేం విలువుంటది? నా మాట విని నా కాడ ఎడ్ల కాయడానికుంచు మూడు గుంచాల మక్కలిత్త' అని మభ్య పెడ్తాడు. దొర సలహా నచ్చని చిలుకయ్య సాంబయ్యను చదివిస్తాడు. ఎన్నో అవాంత రాలు, ఉద్యమాలు అడ్డంకిగా మారిన సాంబయ్య శ్రద్ధగా చదువుకొని ప్రయోజకుడై ఉద్యోగంలో స్థిరపడ్తాడు. గొల్లలతో హేళనగా మాట్లాడడం, తక్కువచేసి అవమానిం చడం, అయినా గొల్లలు చదువుకొని ఎదిగి జీవితాలను

గెలుచుకోవడం ఈ నవలలో కనిపిస్తుంది. తెలంగాణ పల్లెల్లో దొరల అధికార దర్పం, దళిత, బహుజన కులాలను ఎడగకుండా అణచివేచిన కుటిలత్వం చూడవచ్చు. నక్సలైట్ విప్లవోద్యమాల అనంతరందొరల అధికారానికి బీటలు పారడం,దళిత, బహుజనకులాలవాళ్లు ఊపిరి పీల్చుకోవడం గమనించగలం.

'బతుకు పుస్తకం' నవల గ్రామీణ నేపథ్యంగా ఆయా కులాలను తెలుపుతూ వెలువడిన నవల. కాలువ మల్లయ్య గారి దృష్టిలో బాటుకునిచ్చేది ఊరు.అందుకే ఊరికి బతుకు పుస్తకమని నామకరణం చేసుకున్నారు, ఈ నవల గత యాభై ఏళ్ల గ్రామీణ జీవిత పరిణామాలను చిత్రించింది. గ్రామాల్లోని అగ్ర వెనుకబడిన, దళిత కులాల జీవన ప్రమాణం కాలంతో పాటు పరిణామం చెందడాన్ని సూచించింది. ఊరిలో చదువు అందుబాటు లోకి వచ్చాక చదువుకున్నవారిలో కాపు లసుమయ్య కొడుకు రాజయ్య డిగ్రీ చదివి ఉద్యోగిగా స్థిరపడితే, మాలాల కులానికి చెందిన దొంత సాంబయ్య కొడుకు భూమయ్య పి.జి పూర్తిచేసి కాలేజీలో లెక్చరర్ అవుతాడు. కొండల్రావు దొర కొడుకు డిగ్రీ అయ్యాక కరీంనగర్ లో స్వంత వ్యాపారం చేస్తాడు. చదువుల వల్ల అన్నీ కులాల వారి జీవన ప్రమాణాలు పెరిగినప్పటికి ప్రపంచీకరణవల్ల గ్రామాల్లో వ్యాపార సంస్కృతి పెరగడం, సరళీకృత ఆర్థిక విధానాలవల్ల పారిశ్రామీకరణ,యాంత్రీకరణ మూలనా కుటీర పరిశ్రమలు దెబ్బతిని కులవృత్తులు ఉనికిని కోల్పోవడం, విప్లవోద్యమాల వల్ల దొరల అధికారం సన్నగిల్లి , దొరల గడీలు శిథిలమై ఆనవాళ్ళుగా మిగలడం మొత్తం మీద గత యాభై ఏళ్లలో పల్లెల స్వరూపం పూర్తిగా మారినట్లు రచయిత స్పష్టం చేయడం జరిగింది.

'గువ్వలచెన్నా' నవలలో మూడు తరాల పద్మశాలి కుల జీవన పరిణామాలను, వృత్తికి దూరమైన తప్పని వలసలను కాలువ మల్లయ్య గారు చిత్రించారు. ఈ నవలలో కాపు కొండయ్య కొడుకు రఘురాం వేణుగోపాల్ రెడ్డి దొర కూతురు రాజ్యలక్ష్మి హైస్కూల్ చదువుతున్నపుడే ఒకరంటే ఒకరు ఇష్టపడుతారు.ఇంజనీరింగ్ చదివిన రఘురాం ను తప్ప వేరొకరిని పెళ్లి చేసుకోనని అంటుంది, దొర పరువు కోసం రఘురాంను హత్య చేయడానికి పూను కుంటాడు. రఘురాం బతికిఉంటే చాలని విధిలేక తండ్రి తెచ్చిన సంబంధానికి తలొగ్గి తాళి కట్టించుకుంటుంది. రఘురాం కొన్నాళ్ళ వరకు స్తబ్ధతతో ఉండి పోతాడు. ఆతర్వాత ఇంజనీర్‌గా స్థిరపడి ప్రజాసేవలో నిమగ్నుడవు తాడు. రాజ్యలక్ష్మిని కలిసాక వాస్తవం తెలుసుకొని ఆమె సూచన మేరకు పెళ్లి చేసుకొని జీవితంలో స్థిరపడుతాడు.

కాలువ మల్లయ్య ఎంచుకున్న ఇతివృత్తాలు వారి అనుభవ పరిధిలోనివి కాబట్టే వాస్తవికతతో శోభిల్లుతూ తెలంగాణ సామాజికచరిత్రకు అద్దం పట్టేవిగా ఉంటాయి. వీరి పాత్రలన్నీ మన కు బాగా తెలిసిన వ్యక్తులు గా కనిపిస్తారు.ముఖ్యంగా వీరి అశు శిల్ప ధోరణి కట్టి పడే స్తుంది. ఒక ఆర్తితో ప్రాంతీయ ముద్రతో ,తెలంగాణ మాండలికానికి వన్నె తెచ్చిన ఘనత కూడా వీరిదే.

కాలువ మల్లయ్య రాసిన కులవృత్తి నవల భూమి పుత్రుడు. ఈ నవలలో చిత్రితమైన వృత్తులు, కులాలు, ఆ కులాల మధ్య సంబంధాలు, గ్రామీణుల పనులు, ఆటపాటలు, అలవాట్లు, ఆచార వ్యవహారాలు, విశ్వా సాలు, పండుగలు మొదలగు వాటిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ జీవనాన్ని పరిశీలించడం జరిగింది.

గ్రామీణ జీవనంలో కుల వ్యవస్థ అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. కుల వ్యవస్థ పునాదుల పైననే గ్రామీణ సామాజిక జీవనం నిలబడుతూ వచ్చింది. ముఖ్యంగా ఈ నవలలో కులవృత్తికి సంబంధించిన పాత్రలు చిత్రించబడ్డాయి. అలాంటి పాత్రలలో షాపుకారు రాజేశం పాత్ర ఒకటి. షావుకారు గ్రామాల్లో ఎలా బలపడ్డారో ఈ పాత్ర నిరూపిస్తుంది. షావుకారు రాజేశం కట్టు బట్టలతో ఆ ఊరికి వచ్చి, రైతులను మోసగిస్తూ క్రమంగా మోతుబరులు, రైతులకు అవసరానికి అప్పిచ్చే స్థితికి ఎదిగాడు "ధరలు యెంత పెరిగినప్పటికి, రైతులు మంచికి, చెడుకు, పెండ్లికి, చావుకు మొత్తం పైన అన్ని

మత లేక సామాజిక ఆచారములకు సంబంధించిన కార్యములు వ్యయమునకై తగు సాహుకారి సహాయము యాచించు తప్పలేదు.'' అని అన్నారు ముందుముల నరసింగరావుగారు. కేవలం అప్పులు ఇవ్వడమే కాకుండా నిత్యావసర వస్తువులను తెచ్చి విక్రయించడం కూడా షావుకారు వృత్తి కాబట్టి గ్రామీణ జీవనంలో కోమట్లు భాగమయ్యారు. కొండ మల్లయ్య షావుకారు రాజేశం వద్ద అప్పు చేసి దోపిడికి గురయ్యాడు.

పద్మశాలీలు తాతముత్తాల నాటి నుండి ఊరిలో మగ్గం నేస్తున్న బట్టకు పొట్టకు కష్టంగానే ఉండేది. ఆదిలాబాద్ వంటి మారుమూల ప్రాంతాలలో బట్టలు అమ్మడం మూలాన కొంత డబ్బు గడించారు. కొంత భూమిని కూడా సంపాదించుకున్నారు. అట్లా బాగుపడిన వారిలో పద్మశాలి కిష్టయ్య కన్పిస్తాడు. పద్మశాలీలకు కులపరిధిలో పట్టింపులు ఎక్కువ. చిన్న తప్పుకు కూడా పంచాయితీలు పెట్టుకోవడం కన్పిస్తుంది'' (పుట: 46) ఇలా పద్మశాలీలల జీవన విధానాన్ని స్పష్టంగా తెలియ జేశారు.

స్వాతంత్ర్యం వచ్చాకా 35సంవత్సరాలకి సరిగ్గా యిటువంటి రాజకీయ నేపథ్యంలోనే బీడీ కార్మికుల బతుకు వెతల్ని సజీవంగా చిత్రిస్తూ బి.ఎస్.రాములు రచించిన 'బతుకు పోరు' నవల వెలువడింది. బి.ఎస్. రాములు బతుకుపోరు రాసేనాటికి (1982) వుత్తర తెలంగాణలో యుద్ధవాతావరణం నెలకొని వుంది. శ్రీకాకుళం కొండల్లో చెలరేగిన గిరిజన రైతాంగ వుద్యమం ఆదిలాబాద్ అడవుల్లో కరీంనగర్ మైదానాల్లో జగిత్యాల పల్లెల్లో సింగరేణి బొగ్గు గుట్టల్లో గోదావరి అలల్లో వొళ్ళు విరుచుకొని కళ్ళు తెరచింది ('తెలంగాణ అన్వేషణ' సృజన సంపాదకీయాలు, పర్ స్పెక్టీవ్స్:హైదరాబాద్, పే.220). రైతాంగ వుద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం వలస పాలన కాలం నాటి కల్లోల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది (1978). అయితే ప్రజా వుద్యమం వెనుకంజ వేయలేదు. రైతాంగంలో రగిలిన చిచ్చు బొగ్గు గని కార్మిక వాడల్లోకీ గిరిజన గూడేల్లోకీ వ్యాపించింది. 1981 ఏప్రిల్ లోనే యింద్రవెల్లి గిరిజనులపై మూకుమ్మడి హత్యాకాండా, మస్టర్ కోతకి వ్యతిరేకంగా సింగరేణి గని కార్మికుల 56 రోజుల సమ్మె జరిగాయి. వీటి ప్రభావం బీడీ పరిశ్రమ లాంటి అసంఘటిత కార్మికులపై కూడా పడింది. 'బతుకు పోరు' నవల తెలుగు ఉద్యమ నవలకు ఒక మంచి నమూనా. 1980 థకంలో గల తెలంగాణలోని వాస్తవిక పరిస్థితిని సృజనాత్మకంగా వ్యక్తీకరించింది. ఇందులో రచయిత అభిప్రాయాలకు, విశ్వాసాలకు ఎక్కడా తావు లేదు. అప్పటి పరిస్థితిని చిత్రిక కట్టి పాఠకుల ముందుం చుతుంది. ఆ రకంగా ఇది ఎల్లకాలం సాహిత్యంలో నిలిచిపోయే రచన. వివిధ వృత్తులతో జీవించే ప్రజల జీవితాన్ని ప్రదర్శించే నవలలు తెలుగులో తక్కువగా వచ్చాయి. ఆకులతో బీడీలు చుట్టి కట్టలు కట్టి ఫాక్టరీలు బ్రోకర్లిచ్చే కొద్దిపాటి కూలితో బతికే కార్మికుల స్థితిని 'బతుకుపోరు' నవల వర్ణిస్తున్నది.

రాజయ్య కూతురు సుగుణ బడి మానేసింది యింకా పెళ్ళికాలేదు. తల్లికి తోడుగా తాను కూడా బీడీలు చుడుతున్నది. సుగుణకు పదిహేను రోజుల పనికి ఎనభై రూపాయలు వస్తాయి. పదిహేను రూపాయలు తన ఖర్చులకు వుంచుకొని మిగిలిన డబ్బు తల్లికి ఇస్తున్నది. తమ తీసుకున్న పదిహేను రూపాయల్తో రెండు సినిమాలు చూస్తుంది. చిరుతిళ్లు కొనక్కుతింటుంది. బీడీల కంపెనీ హెడ్డాఫీసులో జీవితాలిచ్చే సమయంలో నారాయణ దాదాకు ఎదురుతిరిగాడు. జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాడు. కష్టాలు భరించలేక బీడి కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. దాదా చిక్కుల్లో పడ్డాడు. సేటు ఫోన్ చేసి చివాట్లేశాడు. ''నాలుగు రోజులు సమ్మె చేస్తే ఏమిలే'' అనుకోవటానికి వీలు లేకుండ బీడీలకు గిరాకీ పెరిగింది. ఇతర బీడీ కంపెనీ పనివాళ్ళు కూడ సమ్మెలో చేరారు. 'బతుకుపోరు' నవల యథార్థ జీవితపు వ్యధార్థ జీవన చిత్రణమే. ఇతర ప్రాంతాలవారికి తెలియని బీడి కార్మికుల జీవితాన్ని రాములు కళాత్మకంగా తీర్చిదిద్దారు.

సుషుప్తి నవల కమ్మరి వృత్తి చిత్రణ :

కుల వృత్తులు విధ్వంసం కాబోతున్నాయని, గ్రామీణ ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అయ్యే విషయాన్ని మాదిరెడ్డి సులోచన 1975కు ముందే పసిగట్టారు. ముఖ్యంగా కుమ్మరి వృత్తికి సంబంధించిన అంశాన్ని వస్తువుగా తీసికొని ''సుషుప్తి'' అనే నవల రాశారు. ఈ నవలలో ఆర్థిక పరిణామాల పరంపరలో ఛిద్రమౌతున్న కుండతో ముడిపడి వున్న కుమ్మరి జీవితాన్ని చిత్రించారు రచయిత్రి. మాదిరెడ్డి సులోచన.

కుమ్మరి బాలయ్య ఒకప్పటి కాలంలో తన వృత్తి ద్వారా కూజాలు చేయటంలో జిల్లాకే పేరుగాంచిన వ్యక్తి. కూరచట్నీలు, పెరుగుతోడు పెట్టే ముంతలు, పూల కుండీలు, ఇల్లు కప్పుకునే పెంకులు, కల్లుముంతలు, నోములకు కొత్త కుండలు, ఈ విధంగా కుమ్మరి బాలయ్య ఏది చేసినా బాగా చేస్తాడని, గట్టిగా ఉంటా యని చాకలి, హరిజన, బెస్త వాడలకు చెందిన వారందరూ వచ్చేవారు. ఎంతో మెచ్చుకునే వారు. చేతి కింద నల్గురు వ్యక్తులు పనికోసం ఉండేవారు. బాలయ్య భార్య ఎంకమ్మ అనేక బంగారం, వెండి ఆభరణాలతో రచయిత్రి చెప్పినట్టు 'పూసిన తంగేడు''లా ఉండేది.

కుమ్మరి వాము కోసం ఎంకమ్మ, చుక్క కంప కొట్టటం, తీసుకురావటం, మట్టిత్రవ్వుకరావటం స్త్రీపురుషులు కలిసి పనిచేసే సంస్కృతి చక్కగా చిత్రించారు. కొన్ని జాతులలో కట్నాల పిశాచి లేకుండా తాహతును బట్టి ఒక్కపూట విందుభోజనంతో భార్యా భర్తలు కావటమనేది ఈ నవలలో మరొక విశేషం. పుట్టుక, పెళ్ళి, అప్పగింతలు, పాటలు, చావులు, కులకట్టుబాట్లు మొదలగునవి వర్ణించటం ఈ నవలకున్న మరొక ప్రత్యేకతగా చెప్పవచ్చు. కుమ్మరి వాముపెట్టినపుడు కంపను తొయ్యటం, వాము ముఖద్వారం వద్ద కంప తోసినపుడు ఆ మంటతో పరిసరాలన్నీ ప్రకాశవంత మయ్యాయి. కాస్త కంప తగ్గినపుడు పరిసరాలు చీకటి అవుతున్నాయి.

వాళ్ళ బ్రతుకుల్లాగే అనే ఉపమానం కుమ్మరి బాలయ్య కుటుంబ స్థితిని తెలుపటంలో రచయిత్రి ఔచిత్యం కనిపిస్తుంది. సినిమాల ప్రభావం వ్యక్తుల మీద ఎంతగా ఉంటుందో గోవిందు పాత్ర నిరూపించింది. సినిమాలో జరిగినట్టుగా ఒక గొప్పింటి స్త్రీ తన జీవితం లోకి వస్తుందని పగటికలలు కనటం, దేవకి టీచర్‌ను చూసి గోవిందు ఊహల్లో బ్రతకటం గమనిస్తే చదువు కున్న వారైనా, చదువులేని వారైనా స్త్రీలు కలుపుగోలుగా మాట్లాడితే చాలు రకరకాల ఊహాగానాలు ఏర్పర్చు కుంటారు. స్త్రీని ఒక వస్తువుగా, ఆమెపై వాళ్ళు హక్కు దారులుగా కథలు అల్లుకునే పరిస్థితులు ఇప్పటికీ మారలేదు. కొందరు పురుషులు స్త్రీని అర్థం చేసు కోవటంలో వైఫల్యం కొట్టొచ్చినట్టుగా ఈ నవలలో చిత్రించబడింది.

బతుకుతాడు - నేరెల్ల శ్రీనివాస్ గౌడ్ :

'బతుకుతాడు' నవల కల్లుగీత కార్మికుల బతుకెవెత లను తెలిపిన నవల. నవలా రచన వికాసదశకు చేరుకుంటున్న దశలో రచయితలు చాకలి, మంగలి, సాలి, కమ్మరి, కుమ్మరి, జాలరి, కల్లుగీత మొదలైన వృత్తులవారి జీవితాలు వర్ణించే నవలలు ఆనాడు రాలేదు. 'మాలపల్లి' తరువాత నిమ్నజాతులకు, కులవృత్తులకు సంబంధించిన నవలలు తక్కువగా వచ్చాయి. 1985 ప్రాంతాలలో తెలుగు సాహిత్యంలో దళిత చైతన్యం సమాజంలో కొత్త కోణాలను ఆవిష్కరించింది.

కులవృత్తుల గురించి సాధికారికంగా రాయటం అవృత్తి గురించి తెలియని వారికి కష్టతరమౌతుంది. అవృత్తికి చెందిన వారికి రచన చేపకు నీటిలో ఈదినంత సుకర మవుతుంది. శ్రీ నేరెల్ల శ్రీనివాసగౌడ్ కల్లుగీసే గీత కార్మికుడు. వాళ్ళ కుటుంబపు తర తరాల కథ 'బతుకుతాడు'. తాటిచెట్టును తెలంగాణలో ఏకవచనంలో 'తాడు' బహువచనంలో 'తాల్లు' అని అంటారు. తాడిచెట్టు ఎక్కటానికి ఉపయోగించే మోకును తాడు అంటారు. మోకు బలంగా ఉంటే గీత కార్మికుడి ఆయుస్సు బలంగా

ఉంటుంది. తాడు కల్లు బాగ పారితే అతని బతుకు సుఖంగా ఉంటుంది. ఈ నవలలోకి నడిచి వచ్చిన పాత్రలు మా అమ్మమ్మ తాలవ్వ. వేనమామలు మల్లయ్య, నాగన్న, పోచన్న, మా మామ గాజుల బక్కన్న. మా అత్త రాయమల్లు, నాతో పాటు కష్ట సుఖాల్లో నాకు తోడై నిలిచిన నా శ్రీమతి సత్తవ్వ. అని రచయిత స్వయంగా చెప్పుకున్నారు. '' (బతుకుతాడు, ముందు మాట)

ఈ నవల ప్రధానంగా మూడు కుటుంబాల మధ్య నడుస్తుంది. ఈ మూడు కుటుంబాలు తాటిచెట్టును నమ్ముకొని బతికినవే. ఈ మూడు కుటుంబాల్లో ఒకటి మా పెదనాన్న కుటుంబం. రెండవది మా కుటుంబం. మూడవది మా చిన్నాన్న కుటుంబం. అంటే ఈ నవలలో నేను కూడా ఒక పాత్రనే అని రచయిత చెప్పుకుంటూ ఈ నవలను ఇలా ప్రారంభిస్తాడు.

'నేనేమి సేతూ.... నేనెట్ల బతుకుడు
బతుకుదెరువు కొరకు / బాధలెన్నో పడిన.
బాధ తీరలేదు / బతుకు మారలేదు...
నేనమి సేతూ... నేనెట్ల బతుకుడు...
ఈతకల్లు పారుతుంది / ఇంకేం పర్వకుంటి
ఈదుల్లకు పాయిరీ / నేనేమి సేతూ... నేనెట్ల బతుకుడు
పోద్దాడు ఎల్లింది / పొట్ట నింపుద్దనుకుంటి
మూడొద్దులే పారింది / మురిపించి పారింది
మురిపించి పోయిందీ / నేనేమి సేతూ నేనెట్ల బతుకుడు...''

సాయంత్రం నారాయణ గౌడ్ తాటిచెట్టుమీద గోల గీస్తున్నాడు. ఎవరిదో పిలుపువిని గొలను గీయడం ఆపి కిందికి చూసినాడు. కింద తన ఆటకందారు ఇట్నేని సివలింగం తనను పిలిచినట్టు గ్రహించి ''ఆ వస్తున్నా...! అని ఆ గొలను గీసినాడు'' అంటూ ఈ గౌడజీవితాన్ని తెలుపుతూ ఈ నవల ప్రారంభమవుతుంది.

కక్క - వేముల ఎల్లయ్య :

మాదిగ జీవన వృత్తి జీవనం చెప్పులు కుట్టడం, తోలు తోచేసిన కపిలి బానలను కుట్టడం అవకాశం వున్నప్పుడు రైతు పొలంలో కూలికి వెళ్లడం చేసే వారు. వీరికి కూడ రైతుల నుండి మేర, వరి మోపు లభిస్తుంది. రైతులందరూ వీరి వద్దనే చెప్పులు కుట్టించు కునేవారు. కరెంటు మోటార్లు వచ్చాక వీరి వృత్తి మరుగున పడిపోయింది. చెప్పుల షాపులొచ్చాక వీరికి ఆ పని కూడ లేకుండా పోయింది. చెప్పులు తయారు చేయడంలో వీరు సిద్ధ హస్తులైనా ఈ కులం వారు రైతులతో తమ మనుగడ లేకుండా పోయిన తర్వాత పెద్ద చెప్పుల షాపు పెట్టుకున్న దాఖలాలు అసలు లేవు. పెద్ద చెప్పుల షాపులను పెట్టుకోవడానికి అధిక మొత్తంలో ధనము కావాలి. అంత స్తోమత ఈ మాదిగ వారికి లేదు. అందు చేత చెప్పుల షాపులన్ని వేరె కులాల వారివే.

తెలంగాణ దళిత జీవితమే కక్క నవల ఇతివృత్తం. కులాభిమానం, వృత్తి గౌరవం నేపథ్యంలో మొలకెత్తినట్టి కాంక్ష మాదిగిర్కం నవలకు ప్రధాన వస్తువు. పాలేరు జీవితంతో తృప్తి చెందని ఓ దళితుడు కులవృత్తి వైపుగా మళ్లడంలోనే కథ మలుపు తిరుగుతుంది. సామాన్యంగా 'మాదిగిర్కం' (వెట్టి) పని కూడా ఆ వూళ్ళో ఉన్న మాదిగ కుటుంబాల సంఖ్యాబలం మీద కేటాయించబడుతుందే తప్ప కావాలనుకుంటే కాళ్ళకాడికి వచ్చిపడే వతన్ కాదు. అందని పండులాంటిదే ఈ మాదిగిర్కం కాబట్టే కులవృత్తి మీద 'కక్క' డు తరగని కాంక్షని పెంచుకుంటాడు. ఇది తెలంగాణ ప్రాంతంలోని 'మాదిగిర్కం' తీరు తెన్నుల్ని తట్టిలేపే కోర్కెగానీ సృజన మాత్రం గాదు. మోజున్న కులవృత్తినే కేంద్రబిందువుగా చేసుకుని దానిచుట్టే నవల కథంతా అల్లబడుతుంది. కక్కడు తన జీవితంలో కోల్పోయిందేదో తనకు తెల్సు. అభద్రతాభావం చోటు చేసుకున్నప్పుడు తనని కాపాడే ఓ నీడ కావాలి. తన ఉనికిని కాపాడేది ఒక్క మాదిగిర్కమనే గట్టి నమ్మకం కక్కనిది. అంతేగాదు అతి ఉండడం వల్లే కులపోల్లు

ఆయన్ని ఆదిరిస్తూ వచ్చారు. సర్పంచి పదవిలో కనబర్చ నటువంటి శ్రద్ధ మాదిగిర్కంలో చూపించడం కూడా దీనికి ఊతమిస్తోంది. ఇలా ఈ వస్తువుతో రచయిత ఈ నవలను కొనసాగించి వారి అస్తిత్వాన్ని తెలిపారు.

దళితుడైన కక్కయ్య ఈ నవలకు నాయకుడు. కక్కని అయ్యమ్మ(నానమ్మ) మరణంతో కథ మొదలవుతుంది. కక్కని బాల్యం, వివాహం, సంతానప్రాప్తితో పాటు కులవృత్తి మీద వానికున్న ఆసక్తే ప్రధాన కథగా సాగిపోతుంది. గ్రామంలో అనివార్యంగా సాగే సహజీవనం అతి సహజంగా కథనం చేయబడుతుంది. కుల సంఘర్షణలు, వర్గ సమీకరణలు చూపించడంలో చూపిన మెలకువ కథకి నిండుదనాన్ని ఇస్తుంది. వ్యక్తి జీవితాన్ని చిత్రించే క్రమంలోనే కాబోలు కథని సూటిగా నడిపాడు. అధ్యాయాలుగా సాగుకున్నప్పటికీ కథా పరిణామాన్ని బట్టి కాలాన్ని నిర్ణయించుకునే వీలుంది.

మాదిగిర్కం చేపట్టాలంటే చెప్పులు కుట్టడం, డప్పుకొట్టడం, కల్లం ఊడ్చడం లాంటివి నేర్చుకుని ఉండాలి. ఒంటి కుటుంబం కక్కనికి 'మాదిగిర్కం' ఎండమావి లాంటిదేనని తెల్సు. అయినా దానికోసం అన్ని పనులు పట్టుదలతో నేర్చుకోవడంలోనే కథావస్తువు దీప్తి నొందింది. తన కుటుంబం మాదిగిర్కం చేసే కుటుంబానికంటే సాంస్కృతికంగా భిన్నంగా ఉందని గ్రహించడంలో కథా వస్తువు అమరి ఉంది. ఆ సామికి ఏ వస్తువులు చేసి అందించాలో వాటి గురించి తెల్సుకోవడం కులవృత్తికి కావాల్సిన వస్తు సామాగ్రిని సేకరించాలనుకోవడంలోనే కక్కనికి ఉన్న శ్రద్ధ ఆగిపోలేదు. 'మైసాసురని వ్యధ' భాగవతం నేర్చుకునేంత దాకా మోజు సాగింది. ప్రాసంగిక కథే అయినా ప్రధాన కథకు ప్రాణంలాంటిదై నవలకు వన్నె తెస్తుంది. ఓ సందర్భంలో ఫకీరు తాత మాదిగిర్కం అంటే బానిసత్వానికంటే భిన్నమైందేమీ కాదని చెప్పినా కక్కడు అదరలేదు బెదరలేదు. వెట్టిచేసే వాళ్లింట్లో తోళ్ళతొట్టి, గోడలకు డప్పులు, ఆరేసిన తోళ్ళు, చెప్పులు కుట్టే పనిముట్లు వగైరాలు చూసి చలించలేదు. మాదిగిర్కం చేస్తే వచ్చే ఆదాయం కూడా తక్కువని తెల్సికూడా దానిమీది ఆశను చంపుకోలేదు.

'సంకెళ్ళు తెగాయి' - మంగలి వృత్తి జీవిత చిత్రణ:

మనిషి పుట్టుక మొదలు మరణానంతరం వరకు జరిగే కార్యక్రమాల దాకా మంగలిరికం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. మంగలి వారినే నాయి బ్రాహ్మణులు అని కూడా పిలుస్తారు. మంగలి వృత్తి కూడా ఆ నాటి సమాజంలో చాల ప్రధానమైన వృత్తి. ప్రతి సారి ప్రతి ఫలం ఆశించ కుండా అందరికి క్షవరంచేసి, జుట్టు కత్తరించే వీరు ఆ పనికి గాను ప్రతి ఫలితానికి, మేర ద్వారా ఐదు బళ్లల వడ్లు, ఒక మోపు వరి తీసుకునేవారు. ఫలిత మంటే ఒక పంట కాలము. మంగలులు కేవలం మంగలిరికం కాక శుభశుభ కార్యక్రమాలలోనూ, దేవాలయాలలోనూ భజంత్రీలుగా సేవలు చేయడం లాంటివి కూడ కులవృత్తుల్లో భాగంగా చేస్తున్నారు.

ఈ నవలలో కథపరంగా కథనాయకుడికి ప్రాధాన్యం ఉంది. మంగలీ కులంలో పుట్టిన నారాయణ బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలనుకుంటాడు. పట్నంలోని కాలేజీలో చెరతాడు. అనల అతని జూనియర్. అనల తండ్రి లాయర్. తల్లి సామాజిక కార్యకర్త. వీరు కులాలకాతీతంగా ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు. అనల తల్లిదండ్రులు ఆమెని స్వతంత్ర వ్యక్తిత్వంతో వ్యవహరించేలా పెంచుతారు. అనల నారాయణ అతని అభివృద్ధికి సహకరిస్తుంది. నారాయణ ఐ.ఎ.ఎస్ సాధిస్తాడు. అనల ఉన్నత స్థితిని సాధించడం కోసం పెద్దగా కష్టపడే అవసరం లేదు. కానీ ఏ వసతులు లేకపోయినా ఒక ఆశయంతో కష్టించే నారాయణకి ఆలంబనగా నిలిచి తన ప్రత్యేకత నిలబెట్టుకుంది.

మంగలి వారు తాము వాడే వస్తువులు 1. కత్తెరలు 2. మంగలి కత్తులు మూడు.,3. కాలి గోర్లు తీసే సాధనము 4. చిన్న కత్తెర, 5. సాన రాయి 6. చిప్ప లాంటి గిన్నె 7. బ్రష్, 8. అద్దము, 10. చెవులో గుమిలి

తీయడానికి ఒక సాధనము. వీటిని పెట్టుకోవడానికి నాలుగు పొరలున్న నలుచదరంగా ఉన్న ఒక తోలు సంచి వుంటుంది. దీన్ని అడపము అంటారు, వారి భోజనం ఆరోజుకి వారు పనిచేసిన ఆ వూర్లోనే గడిచి పోతుంది. మంగలి వారు ఎదురు పడితే శుభ సూచకంగా భావిస్తారు. పెళ్ళిల్లలో జరిగే అనేక కార్యక్రమాల వివరాలు మంగలికే బాగా తెలుస్తాయి. ఆ సందర్భాలలో వారిదే పైచేయి. పెళ్ళి చేసే పంతులు గారు కూడా కొన్ని సందర్భాలలో తర్వాత చేయ వలసిన కార్యక్రమం ఏమిటని మంగలి వారిని అడిగే సందర్భాలు కూడా వుంటాయి. పెళ్ళి కొడుక్కి మంగళ స్నానం చేయించేందుకు మంగలి రావలసిందే. పెళ్ళి కూతురుకైతే మంగలి స్త్రీ రావలసిందే. ఆ సందర్భంగా మంగలి వారికి పరిహారము వేరుగా వుంటుంది. ఈ పరిహారము వారు చేసిన పనిని బట్టిగాక రైతు హొదాను బట్టి వుండేది. అశుభ కార్యక్రమాలకు కూడా మంగలి తప్పని సరిగా వుండాలి.

'సంకెళ్ళు తెగాయి' నవల మొత్తం పదిహేను భాగాలుగా ఉండి ధారాళమైన శైలిలో అందరిని చదివించే గుణం కలిగిఉంది. మారుమూల గ్రామాలలో మంగలి వృత్తి చేసుకుంటూ జీవితాన్ని గడుపుతున్న కుటుంబ పరిస్థితులను మన ముందుంచుతుంది. ఈ నవల పల్లెలోని వివిధ కులవృత్తుల ఆవిష్కరణను, వారిని ఇతరులు దోపిడి చేసే విధానాన్ని తెలుపుతూ విద్య అనేది వారిలో మార్పుకు సంకేతంగా మారుతుందన్న అభిప్రాయాన్ని సుజాతారెడ్డి మనముందుంచారు. ఇలా ఇంకా తెలంగాణ వృత్తిజీవితాలను గురించి ఆయా నవలలో సందర్భానుసారంగా ప్రస్తావించడం జరిగింది.

ముగింపు :

తెలంగాణ ప్రాంతం వేలసంవత్సరాల కాలం నుండి వెట్టిచాకిరి విధానం, కులవృత్తి జీవనాన్ని కేంద్రంగా చేసుకొని కొనసాగింది. తెలంగాణ నవలలో కులవృత్తులను ప్రస్తావిస్తూ వారి జీవన విధానాన్ని తెలంగాణ ప్రాంతాన్ని చక్కగా ప్రతిబింబించడం జరిగింది. ఆయా వృత్తుల అస్తిత్వాన్ని తెలుపుతూ వృత్తి గౌరవాన్ని, వారి స్థితిగతులను చక్కగా తెల్పడం జరిగింది. ఈ వృత్తి నవలల ద్వారా కులవృత్తుల ఆవశ్యకతను చక్కగా తెల్పడం జరిగింది. దాంతో పాటు ప్రపంచీకరణ నేపథ్యంగా కులవృత్తుల క్షీణత్వాన్ని కూడా వివరించడం జరిగింది.

ఆధార గ్రంథాలు :

1. కాలువ మల్లయ్య, బతుకుపుస్తకం, హైదరాబాద్.
2. కాలువ మల్లయ్య, చెన్నలగువ్వ, హైదరాబాద్.
3. కాలువ మల్లయ్య, సాంబయ్య చదువు, హైదరాబాద్.
4. బి.యస్. రాములు, బతుకుపోరు, విశాలసాహితి, హైదరాబాద్.
5. ముదిగంటి సుజాతారెడ్డి, సంకెళ్ళు తెగాయి, హైదరాబాద్.
6. లంకా వెంకటేశ్వర్లు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వృత్తి చైతన్యం, హైదరాబాద్.
7. వేముల ఎల్లయ్య, కక్క, విశాలాంధ్ర ప్రచురణలు, హైదరాబాద్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్యదైవం మోదుకొండమ్మ వైశిష్ట్యం"

- డా॥. పెండ్యాల లావణ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

- డా॥. బూసి వెంకటస్వామి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

భారతీయ సంస్కృతికి మూల పురుషులు ఆదివాసీలు. మనం ఇప్పటికీ నసంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తున్నామంటే ఆదివాసీల పుణ్యమనే చెప్పాలి. ఆదివాసీలు అనుసరించే ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులను నగర వాసీయులు కూడా అనుసరిస్తు న్నారు. ముఖ్యంగా గ్రామ దేవతలను పూజించడంలో నగర వాసీయులకు ఆదివాసీయులే ఆదర్శం. ఆదివాసీయులు అధికశాతం స్త్రీ దేవతల్ని ఆరాధిస్తుం టారు. గ్రామదేవతల పేర్లు కొన్ని అర్థవంతంగాను, కొన్ని అర్థరహితంగాను ఉంటాయి. ఆ దేవతల పుట్టుక తెలుసుకోవడం అసాధ్యం. ప్రతి గ్రామదేవత పేరు చివరన 'అమ్మ' పదం వాడబడుతుంది. ఉదా : నూకాలమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ, మైసమ్మ, గంగమ్మ, దుర్గమ్మ మొదలగు దేవతల పేర్ల చివరన 'అమ్మ' పదం గిరిజనుల భక్తి విశ్వాసాన్ని తెలుపుతుంది. ఒక ప్రాంతంలో ఉన్న గ్రామదేవత మరొక ప్రాంతంలో వుండొచ్చు, వుండకపోవచ్చు.

గిరిజన గ్రామాల్లో ఉన్న గ్రామదేవతల ఆయా గ్రామ ప్రజల్ని అన్ని వేళలా రక్షిస్తుంటాయని బలంగా నమ్ముతారు. గ్రామదేవతకు కోపం వస్తే ఆ గ్రామాన్ని అరిష్టాల పాలు చేస్తుందని అందుకే గ్రామ దేవతలను శాంతింపజేయాలని గిరిజనులందరు అనేక జాతర్లు, పండుగలు, ఉత్సవాలు, జరుపుతుంటారు. గిరిజనుల ఆచారాలు, దేవతల ఆకారాలు, కట్టుబొట్టు మొదలైన వాటిల్లోను గ్రామ గ్రామానికి వ్యత్యాసముంటుంది. ఎంత వ్యత్యాస మున్నప్పటికీ గ్రామ దేవతలందరూ జనజీవితంలో తమ యొక్క ప్రాధాన్యాన్ని చాటుకుంటూనే ఉన్నారు. ప్రదేశాన్ని బట్టి, సంఘాన్ని బట్టి ఆచరించే పద్ధతిలో వ్యత్యాసమున్నా, ఆచరించే విషయంలోనూ, ఆచారాలలోను పోలిక తప్పనిసరిగా ఉంటుంది. అనేక గ్రామ దేవతల ఆచార వ్యవహారాల్లో వైరుధ్యమున్న ఆ గ్రామ దేవతల పుట్టుక ఉద్దేశ్యం ఒక్కటే. కాబట్టి పోలికలుంటాయి.

గ్రామ దేవతల్ని ప్రజలు తమ గ్రామాన్ని రక్షించే దేవతగా ఆరాధిస్తారు. గ్రామంలో ఏర్పడిన అరిష్టాలను పోగొట్టి, రోగాలపాలు కాకుండా దేవత చేస్తుందని విశ్వసినత&ఆరు. గ్రామ దేవతకు ప్రత్యేకించి ఆలయాలుండవు. ఊరి పొలిమేరల్లోనే గ్రామ దేవతలు కొలువై ఉంటారు. పొలిమేరల్లో ఉన్న గ్రామ దేవతలు తమని తమ పంట పొలాన్ని, పశుపక్ష్యాదుల్ని అనునిత్యం దుష్టశక్తుల బారిన పడకుండా కాపాడుతుంటాయని గిరిపుత్రుల విశ్వాసం. ఏ గ్రామంలో ఉన్న గ్రామ దేవత ఆ గ్రామాన్ని చల్లగా కాపాడుతుంది. గిరిజనులు తమ దేవగా నిలువెత్తు బండరాయి తీసుకుని దానికి పసుపు, కుంకుమలతో అలంకరించి దేవతగా ఆరాధిస్తారు. గ్రామ దేవతకు పసుపు, కుంకుమ, వేపకొమ్మలు ఇష్టమైన వస్తువులు. జాతర్లు, పండుల సమయాల్లో వీటిని తప్పనిసరిగా ఉపయోగిస్తారు.

గ్రామ దేవతకు ప్రసిద్ధి ఉత్తరాంధ్ర. విశాఖ, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాల్ని ఉత్తరాంధ్రగా వ్యవహరిస్తారు. ఉత్తరాంధ్రలో కొండ కమ్మర, కొండదొర, కోండు, కొటియా, ములియా (లేదా) కులియా, గదబ, గౌడు, పొరజలు, బగతలు, మన్నెదొరలు, మాలీలు, మూక దొరలు (లేదా) నూకదొరలు, రెడ్డిదొర, వాల్మీకులు, సవరలు, సుగాలీలు, కోమల, జాతపు, సామంత, బెంధోఒరియా, రోన, కొండకాపు మొదలగు గిరిజన తెలవారు జీవిస్తున్నారు. ఆంధ్ర దేశమంతటా విస్తరించి

ఉన్న ఈ గిరిజన తెగలు ఉత్తరాంధ్రలో అధికశాతంలో ఉన్నారు. ఉత్తరాంధ్ర గిరిజనులు అనేకమంది గ్రామ దేవతల్ని కొలుస్తుంటారు. అయితే ఆ గ్రామ దేవతలందరు నూటొక్కమందిగా, ఆ నూటక్కమందికి ఒకే ఒక తమ్ముడు పోతురాజును దైవాలుగా కొలుస్తారు.

ఉత్తరాంధ్ర గ్రామదేవతల్లో మోదకొండమ్మ విశిష్టమైన దేవతగా ఆరాధిస్తారు. గిరిజనులు మోదుకొండమ్మ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

మోదకొండమ్మ పుట్టుపూర్వోత్తరాలు :

ఆదిశక్తి భూలోకంలో గ్రామదేవతల రూపంలో దుర్గాలమ్మ, నూకాలమ్మ, మోదకొండమ్మగా అవతరించింది. ఓరుగంటి ప్రభువులు తమ ఇలవేల్పుగా మోదకొండమ్మను ఆరాధించేవారు. ఓరుగంటి ప్రభువుల్లో సాకేత మహారాజు మోదమ్మను పూజించడం మానేశాడు. రాజు మోదకొండమ్మ జాతర చేయకూడదని ఊరంతా చాటింపు వేయించాడు. రాజు మీద భయంతో ప్రజలందరు జాతర్లు పండుగలు చేయడం ఆపేశారు. సాకేతరాజు 12 మంది కన్యల్ని వివాహం చేసుకున్నాడు. మోదకొండమ్మ తనకు పూజలు చేయని సాకేత మహారాజుపై ఆగ్రహించింది. అతనికి సంతానం కలుగలేదు. సంతానం కోసం 'జట్లముని'ని ఆశ్రయించాడు. జట్లముని సంతానం కలుగక పోవడానికి మోదకొండమ్మ ఆగ్రహమే కారణం. మీరు మళ్ళీ జాతర జరిపించి అమ్మవారిని ప్రసన్నం చేసుకోండి ఆమె కరుణించి మీకు సంతానాన్ని ప్రసాదిస్తుందన్నాడు.

జట్లముని మాట ప్రకారం సాకేతరాజు మోదకొండమ్మ జాతర నిర్వహించాలని ఊరు, వాడా చాటింపు వేయించాడు. ప్రజలందరు ఆనందంతో జాతర ప్రారంభించారు. కోట లోపల మండపంలో రెండు ఘటాలు ఏర్పాటు చేశారు. వాటిని పసుపు, కుంకుమ, పూలతో అలంకరించారు. దూపదీప నైవేద్యాలతో అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఓరుగంటి ప్రబువులు చేసే పూజలు సింహాల గుహ దగ్గర చిలకల గద్దెపై ఉన్న మోదకొండమ్మ చూసి వారిని ఆశీర్వదించడానికి ఓరుగంటికి ప్రయాణమైంది. సాలి చిన్నన్న ఇంటికి కబురు పంపి ఉల్లిమల్లి చీర నేసి ఇవ్వమని చెప్పింది. సాలి చిన్నన్న పావురాల అంచులో చీరనేసి తెచ్చాడు. పసుపు, కుంకాలతో పన్నీటి స్నానం చేసింది. తనని తాను అందంగా అలంకరించుకుని మధ్య రాతిరికి ఓరుగంటికి చేరింది. ఓరుగంటిలో నిద్రపోతున్న రాజును నిద్రలేపి నీకు సంతానం ప్రసాదిస్తానంది. నిద్రమత్తులో ఉన్న సాకేతరాజు అందంగా ఉన్న మోదకొండమ్మను మోహించి నాకు పన్నెండుమంది భార్యలున్నారు. నిన్ను నా పదమూడవ భార్యగా చేసుకుంటానన్నాడు. మోద కొండమ్మ కోపంతో రగిలిపోయింది. మోదకొండమ్మనే చూస్తూ రాజు నిన్ను చూస్తూ ఉండలేకపోతున్నాను, ఏ తల్లి కన్నదో నీ రూపురేఖలు ఏ బ్రహ్మ రాశాడోకానీ కళ్ళు తిప్పుకోలేకపోతున్నాను. నాకు పదమూడవ భార్యగా ఉండిపొమ్మని అడిగాడు.

రాజు మాటలకు మోదకొండమ్మ ఓరి! దుర్మార్గుడా, తల్లినే అవమానిస్తున్నావు దగ్గరకు రాకు. నేను ఎవరో నీకు తెలియదా నువ్వు ఈ విధంగా మాట్లాడితే నీ రక్తం కళ్ళు చూస్తాను నా దారికి అడ్డులెమ్మని కోపంతో మోద కొండమ్మ చిలకలగద్దెకు వెళ్ళిపోయింది. రాజు ఆమెనే తలచుకుంటూ శుష్కించిపోసాగాడు. బంగారం పనిచేసే బ్రహ్మంను పిలిపించి ధనాగారంలో ఉన్న బంగారం మొత్తాన్ని కరిగించి మోదకొండమ్మ శిల్పాన్ని తయారు చేయమని ఆజ్ఞాపించాడు. మోదకొండమ్మ ఎలా ఉంటుందో తెలియని బ్రహ్మం రాజు పని ఒప్పుకున్నాడు. ఇంటికి వచ్చాక బ్రహ్మం బంగారాన్ని కరిగించడానికి అగ్గి రాజేశాడు. అది ఎంతకి వెలగడం లేదు. మోద కొండమ్మను మనసులో తలచుకుని అగ్గిరాజేశాడు. బ్రహ్మం ప్రార్థనను అలకించి మోదకొండమ్మ అగ్నిని ప్రజ్వలింపజేసింది. బ్రహ్మం బంగారమంతా కరిగించి మోదకొండమ్మ బంగారు ప్రతిమను తయారుచేసి రాజుకు అందించాడు. రాజు బంగారు ప్రతిమలో మోద కొండమ్మను చూసుకోసాగాడు. తన మోహం తీరక పాన్పు దగ్గరే ప్రతిమను పెట్టుకున్నాడు.

సాకేతరాజు తనకు సంతానం కలగకపోవడానికి కారణాలు తిరుమల తమ్మినాయుడు వివరించాడు. మోదకొండమ్మ జాతర జరిపిస్తే సంతానం కలుగు తుందన్నాడు. ఓరుగంటి ప్రజలు మోదకొండమ్మ జాతరను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. రాజు మోదకొండమ్మను దేవతగా కాకుండా తన పదమూడవ భార్యగా మోహించి ఆమె రాక కోసం ఎదురుచూడ సాగాడు. ఓరుగంటిలో జాతర ప్రారంభమైందని తెలిసి మోదకొండమ్మ కోపంతో రగిలిపోయింది. తనను పదమూడవ భార్యగా చేసుకుంటానన్న రాజు మాటలకు కోపం వచ్చింది. మోదకొండమ్మ తండ్రి గిరి చక్రవర్తితో తనకు జరిగిన అవమానాన్ని చెప్పి రాజుపై ప్రతీకారం తీర్చుకోవడానికి తగిన ఉపాయం చెప్పమంది తండ్రి నీ తమ్ముడు పోతురాజు నీ బాధలు తొలగిస్తాడు వెళ్ళమని తమ్ముడి దగ్గరకు పంపించాడు.

తండ్రి చెప్పిన మాట ప్రకారం మోదకొండమ్మ పోతురాజు దగ్గరకు వెళ్ళింది. పోతురాజును ఎన్నిసార్లు పిలిచినా రాలేదు. ముందు ప్రేమగా పిలిచింది. తరువాత ఎంతకి రాకపోవడంతో కోపంతో తిట్టిపోసింది. మోద కొండమ్మ పిలిచినా తమ్ముడు రాకపోవడంతో ఆకలిగా ఉందేమో ఇష్టమైన వంటలు చేస్తే వస్తాడని కమ్మని వంట సిద్ధం చేసింది. భోజనం తయారుచేస్తూ ఏడు కొమ్ముల పోతును కూడా ఆహారంగా పెడతాను రా రా.. తమ్ముడా అని పిలిచింది. తమ్ముడి రాకకోసం ఎదురు చూస్తూ మోదకొండమ్మ నిద్రలోకి జారుకుంది. ఎప్పుడైతే ఏడుకొమ్ముల పోతును బలిస్తానందో పోతురాజు అక్కముందు ప్రత్యక్షమయ్యాడు. అక్కని తట్టి లేపాడు. గడిపాయ్యి తవ్వి తమ్ముడికి వేడిగా జావ కాస్తుంది. తమ్ముడిని ఓరుగంటికి వెళ్ళి రమ్మంటుంది. పోతురాజు నేను ఓరగంటికి వెళ్ళాలంటే నువ్వు ఏడు కొమ్ముల పోతును వండి పెడితే వెళతానంటాడు. సరేనని మోద కొండమ్మ సాలి పెద్దమ్మ ఇంటికి వెళ్ళి కోడిగుడ్డు తీసుకుని దాన్ని చిదిపి అందులో నుండి ఏడుకొమ్ముల పోతును బయటికి తీసింది. దాన్ని మోదకొండమ్మ పొయ్యిపై ఉన్న జావలో వేసింది. జావ ఉడికిన తరువాత జావను మూడు వాటాలు వేసింది. మొదటిది మోదమ్మకు, రెండవడి పోతురాజుకు, మూడవది పోతురాజు భార్య ఎలినమ్మకు వేసింది. పోతురాజు ఎలినమ్మను పిలిచాడు. భర్త పిలుపు ఎలినమ్మ వచ్చి పెద్దనాలుకతో జావంతా తాగేసి వెళ్ళిపోయింది.

పోతురాజు మోదకొండమ్మ చెప్పిన ఆనవాలు ప్రకారం ఓరుగంటికి బయలుదేరి రాజమందిరానికి వెళ్ళాడు. రాజు పరిస్థితిని చూసి వెంటనే వెనక్కి తిరిగివచ్చేశాడు. పోతురాజు, మోదకొండమ్మ దగ్గరకు వెళ్ళి నువ్వు చెప్పినట్టే రాజు దగ్గరుకు వెళ్ళాను. రాజు బంగారు ప్రతిమను మాత్రమే ప్రేమిస్తున్నాడు. నీ రూపాన్ని బొమ్మగా చేయించి తన పాన్పు దగ్గర ఉంచాడు. నువ్వు చూచి రమ్మన్నావు గాని యుద్ధం చేయమని చెప్పలేదు. నువ్వు యుద్ధం చేయమని చెప్పి వుంటే ఒక్క క్షణంలో రాజును చంపేసి వచ్చేవాడినన్నాడు. మోదమ్మ తన మిగతా చెల్లెళ్ళను పిలిచింది. అందరు ప్రత్యక్షమైయ్యారు. తన చెల్లెళ్ళతో మోదమ్మ ఓరుగంటికి వెళ్ళి రాజు పన్నెండు చెరువులు పాడు చేసి రమ్మంది. దానికి చెల్లెళ్ళు అక్కతో మాకు ఓరుగంటికి వెళదామనే ఉందికాని మా బట్టలు మురికిగా ఉన్నాయి. వీటిని ఉతికించి పెడితే వెళతామన్నారు. మోదమ్మ చాకలి చాకలిలమ్మ ఇంటికి వెళ్ళి బట్టలు ఆమె చేత ఉతికించింది. ఉతికిన బట్టలు వేసుకుని చెల్లెళ్ళందరు ఓరుగంటి ప్రయాణమైయ్యారు. చెల్లెళ్ళతో పాటు మోదకొండమ్మ కూడా ఓరుగంటికి చేరుకుంది. రాజు పన్నెండు చెరువుల్లోను కుంకుమ చల్లారు. నీళ్ళు మొత్తం కలుషితమైయ్యాయి. చెరువుల్లోని చేపలు, తామరపువ్వులన్ని కుళ్ళిపోయాయి. రాజ భటులు ఈటెలతో చుట్టిముట్టి మోదకొండమ్మను బంధించి రాజుకు అప్పగించారు. రాజు మోదకొండమ్మను వ్యామోహంతో చూస్తూ ఇప్పటికైనా మించిపోయింది లేదు పెళ్ళి చేసుకుంటానంటాడు. రాజు మాటలకు మోదకొండమ్మ నీకు ధర్మంకాదు అని శాపనార్థాలు పెట్టింది. రాజు కోపంతో జలగలు తెప్పించి ఆమెమీద

పోయించాడు. జలగల బాధతో కొండమ్మ వెలవెల లాడింది. మోదకొండమ్మ రాజు బతికి వుండగానే సమాధి చేయమన్నాడు. ఆమెను సమాధి చేయడానికి భటులు ఊరి బయటకు తీసుకువచ్చారు. రాజు ఆమె సమాధి ముందు పైట పట్టుకుని లాగాడు. పైట కొంగు చినిగి పోయింది. రాజ భటులు మోదమ్మను సజీవ సమాధి చేశారు.

మోదమ్మ రాజుపై ప్రతీకారం తీర్చుకోదలచి ఊపిరి బిగబట్టి సమాధిలో నుండి మేఘాల్ని ప్రార్థించింది. ఆమె ఆవేదనను అర్థం చేసుకున్న మేఘాలు రాళ్ళ వర్షం కురిపించాయి. రాళ్ళ వర్షానికి బయపడి రాజభటులు సమాధి దగ్గర నుండి పారిపోయారు. మోదమ్మ సమాధిలోంచి లేచి పారిపోయి సాలి చిన్నన్న దగ్గరకు వెళ్ళి జరిగిందంతా చెప్పింది. సాలి చిన్నమ్మ ఆమెకు తాను తయారు చేసిన చీరను ఇచ్చి కట్టుకోమన్నాడు. చీర కట్టుకున్నాక మోదమ్మ తనని రాజ భటులకు తెలియ కుండా ఒక్క గడియపాటు దాచేయమంది. సాలి చిన్నన్న రాజుకు భయపడి నేను దాచేయమంది. సాలి చిన్నన్న రాజుకు భయపడి నేను దాయలేనంటాడు. అక్కడి నుండి చాలకి చిన్నన్న, కుమ్మరి మండన్న, మేదరి చిన్నన్న, కంసాలి బ్రహ్మయ్య ఇళ్ళకు వెళ్ళి ఒక్క గడియ తనని రాజ భటుల కంటపడనీయకుండా దాచేయమని ప్రాధేయపడింది. రాజభటుల భయం వల్ల వాళ్ళందరు దాయలేమంటారు. మోదమ్మ అక్కడి నుండి ఊరి చివర క్షత్రవాడలో ఉన్న పెద్దయ్య ఇంటికెళ్ళి జరిగి విషయమంతా చెప్పి తనను దాయమని కోరింది. ఆమె బాధను అర్థం చేసుకున్న పెద్దయ్య మోదకొండమ్మను తన పెద్ద కూతురిగా భావించి మేడ మీదకు తీసుకుని వెళ్ళి సున్నపు గోళంలో దాచిపెట్టాడు.

రాజ భటుల క్షేత్రవాడకు వచ్చి పెద్దయ్యను మోదకొండమ్మ ఎక్కడుందో చెప్పమని బెదిరించారు. దానికి పెద్దయ్య మోదకొండమ్మ ఎవరో తెలియదని ఇక్కడ నా పెద్ద కూతురు మాత్రమే ఉంది తనని నేను పంపలేను విలరాజుకు వెళ్ళి చెప్పండని గద్దించాడు. భటులందరు పెద్దయ్యను చుట్టుముట్టి యుద్ధానికి దిగారు. పెద్దయ్య దాటికి తట్టుకోలేక రాజభటులు ప్రాణభయంతో అక్కడినుండి పారిపోయి రాజుకు విషయం తెలియజేశారు. పెద్దయ్య మీద యుద్ధం ప్రకటిస్తాడు. క్షేత్రవాడలోని పెద్దయ్య తన పూజా మందిరంలో కత్తికి పూజచేసి తన భుజంపై వేసుకుని అనుచరులతో ఓరుగంటికి చేరుకుంటారు. మహిమ గల కత్తి కావడంతో అంతపురంలో ఉన్న శత్రువులందరిని వేటాడి మరి చంపుతుంది. రాజుకి విషయం తెలిసి ముందే పారిపోయాడు. పారిపోతున్న రాజును వెంటాడి మరి కత్తి చంపేస్తుంది. అయినా కత్తికి ఆకలి తీరలేదు. పెద్దపెద్దగా అరుస్తూ కోట చుట్టూ తిరగసాగింది. పెద్దయ్య కత్తి అరుపులకి ఇంకా ఆకలి తీరలేదని గ్రహించి ఓ కత్తిరాజమా! నా ఇరువురు కుమారులు అల్లోనారాయణ, జంబో నారాయణల్ని నీకు ఆహారంగా సమర్పిస్తాను శాంతించు అని ప్రార్థించాడు. పెద్దయ్య మాటలకు కత్తి శాంతించింది. శాంతించిన కత్తిని భుజంపై వేసుకుని ఇంటికివెళ్ళి కొడుకులిద్దరికి జరిగిన విషయమంతా చెప్పాడు. కొడుకులు తండ్రి మాట జవదాటకుండా తలస్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి కత్తిముందు నిలబడ్డారు. ఇద్దరు కుమారులలో పెద్దవాడు ఓ కత్తి రాజమా! నన్ను భోజనం చేసి మా తమ్ముడిని వదిలిపెట్టమన్నాడు. చిన్నవాడు కూడా తనను భోజనం చేసి అన్నను వదిలిపెట్టమన్నాడు. ఇద్దకు కత్తిముందు తలవంచి కూర్చున్నారు. కత్తి వారిద్దరి భక్తికి, ప్రేమాను రాగాలకు పరవశించిపోయి బంగారం దండలుగా మారి ఇద్దరి మెడల్లోను అలంకరించబడింది. మోదకొండమ్మను శాంతింపచేయడానికి పెద్దయ్య కుమారులు ఇద్దరు ఇంటింటికి వెళ్ళి నూటొక్క కడవల నీళ్ళు తెచ్చి అమ్మవారిని అభిషేకించారు. అమ్మవారు. మోదకొండమ్మ పెద్దయ్యతో నా జాతర జరిగే ముందు నీకే ముందు భక్తులు పూజలు చేస్తారని దీవించి సింహాల గద్దెకు బయలుదేరింది. మోదమ్మ ఊరుదాటబోతుంటే కుంభవృష్టితో వాన కురుస్తుంది. ఏరుదాటాలి. జాలరి

చిన్నోడుని పిలిచి మోదమ్మ ఏరుదాటించమంది. జాలరి చిన్నోడు మోదమ్మ చెప్పే మాటలు వినకుండా ఆమె అందాన్నే చూస్తూ ఉండిపోయాడు. జాలరి చిన్నోడు మోదమ్మ అందానికి ముగ్ధుడైపోయి నేను నిన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు. మోదమ్మ జాలరి చిన్నోడి మాటలకు ఆశ్చర్యపోయి నన్ను ఏరుదాటిస్తే బంగారం, వజ్రవైఢుర్యాలు ఇస్తానంది. చిన్నోడు అవేవి వద్దు నాకు నువ్వు కావాలంటాడు. జాలరి మాటలకు మోదమ్మ నాకు దుర్గమ్మ, నూకాలమ్మ, పైడమ్మ, భూలోకమతల్లి మొదలగు చెల్లెళ్లు ఉన్నారు. వాళ్ళు నాకంటే అందగత్తెలు నువ్వు వాళ్ళలో ఎవరిని ఇష్టపడిన వెంటనే పెళ్ళి చేస్తానని పలికింది. జాలరి చిన్నోడు వాళ్ళెవరు వద్దు నువ్వే కావాలని ఇప్పటికిప్పుడే నిన్ను పెళ్ళి చేసుకుంటానంటాడు. నిన్ను పెళ్ళి చేసుకున్నాక ఏరుదాటిస్తానంటాడు. మోదమ్మ సరే నీకు నచ్చిన పిల్లతోనే పెళ్ళి చేస్తాను ముందు ఏరుదాటించు అని పడవలో కూర్చుంది. జాలరి పడవ నడుపు కొంతదూరం వెళ్ళాక వెనక్కి తిరిగాడు. ఆ ఘడియలోనే మోదమ్మ అందమైన పెళ్ళి కూతుర్ని పడవలో వుంచింది. మోదకొండమ్మ లాగానే పొడవైన జడ, నీలిరంగు శరీరం, మదగజ ఆకారంలో ఉన్న అమ్మాయిని జాలరి పడవలో వుంచింది. ఏరు దాటాక మోదకొండమ్మ పడవలో ఉంచిన అమ్మాయితో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. ఒడ్డుకు చేరిన మోదకొండమ్మ సింహాల గద్దెకు వెళ్ళిపోయి అప్పటి వరకు తాను పడిన శ్రమను మర్చిపోయి ఆదమరిచి నిద్రపోయింది. ఇది మోదకొండమ్మ చరిత్ర.

మోదకొండమ్మ జాతరలో ప్రత్యేకత - ఘటాల సమర్పణ :

మోదకొండమ్మ జాతరలో ఘటాలు దేవికి సమర్పించడం గిరిజనుల ఆనవాయితి. ఘటాలనగా మట్టి కుండలు. ఈ మట్టి కుండల్ని కుమ్మరి తయారు చేస్తాడు. ఒక్కొక్క ఇంటి నుండి రెండేసి కుండలను తీసుకుని వాటి మెడచుట్టూ పసుపుతాడు కడతారు. ఎర్రని మందారం వంటి పువ్వుల్ని సేకరించి మాలలుగా కట్టి కుండమెడ చుట్టూ అలంకరిస్తారు. కుండలోపల కొంచెం బియ్యం ఫలాలుంచుతారు. కుండపై భాగాన సరిపడిన మూకుడు ఉంచి దానిమీద తైలం పత్తి వుంచిన ప్రమిదలో ఉంచి వెలిగిస్తారు. దీపాలు, పువ్వులతో అలంకరించిన కుండలే ఘటాలంటారు. ఈ ఘటాలను నెత్తిమీద పెట్టుకుని డప్పువాయిద్యాలతో మోదమ్మ ఆలయం చేరుకుంటారు. రోజంతా స్త్రీలు ఉపవాస ముంటారు. శిరస్సుపై ఘటం ఉన్నవారిలో అతీతమైన అద్భుతశక్తి ప్రవేశిస్తుంది. కొంతమందికి పూనకం వచ్చి శిరస్సుపై ఉన్న ఘటాలతోనే ఊగిపోతుంటారు. అలా ఊగిపోతున్నా ఘటాల జారి క్రింద పడిపోవు. మోద కొండమ్మ మహిమగల దేవత. ఆమెకు మొక్కుకుంటే అవి నెరవేరతాయని గిరిజనులు బలంగా నమ్ముతారు. మొక్కులు నెరవేరిన వెంటనే అమ్మవారిని ఘటాలు సమర్పిస్తారు. పాడేరు పరిసర ప్రాంతాలు వారే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి గిరిజనులు వచ్చి ఘటాలు సమర్పిస్తారు. మోదకొండమ్మ జారత రోజు ఘటాల వెలుగులతో అమ్మవారి దివ్య మంగళ స్వరూపం దర్శనమిస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా మోదకొండమ్మను గిరిజనులు భక్తి శ్రద్ధలతో కొలుస్తారు.

ముగింపు :

ఉత్తరాంధ్రలోని గిరిజనుల ఇలవేల్పు మోదకొండమ్మ మోదమ్మను జాతర సమయంలో భక్తిశ్రద్ధలతో కొలుస్తారు.

ఆధార గ్రంథాలు :

1. ది విలేజ్ గాడ్స్ ఆఫ్ సౌత్ ఇండియా - వైట్‌గైడ్, 1921, పేజి నెం. 39.
2. తెలుగు జానపద సాహిత్యం పురాణ గాథలు, 1983.
3. విశాఖ జిల్లా గిరిజన గ్రామ దేవతలు - ఒక పరిశీలన.

★

BHAVAVEENA
Vol. 19, Issue. 9(1), September 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Digital Education : Vision, Perspectives and Problems in Changing Paradigms of NEP- 2020

- *Akash Kumar*, Research Scholar, Department of Teacher Education, Central University of South Bihar, Gaya, India.

Abstract :

Digital education is mostly a new idea from the last few decades, though it existed in different forms a little earlier. With the digitalization of some parts of the system, big changes are coming to the educational system soon. These changes will help protect against natural and man-made pandemics like Covid-19 in 2020. It is all possible because of the internet and other electronic media. Online learning is available on many platforms, such as MOOCs, YouTube, social media, Telegram, and others. MOOCs are the most popular way to learn online, and they offer degrees just like traditional schools. This paper will look at digital education in India, including its goals, perspectives, and problems with changing paradigms, as well as the problems that will come up as a result of its inclusion in the NEP-2020.

Keywords : *Digital education, MOOCs, NEP-2020*

Introduction :

Online and digital education is a new generation tool. It is basically a computer based program. In this education the career courses are delivered partly or completely via the Internet, an intranet or an extranet. Online education section is just a ticket to a successful career. Digital education is a developing field largely concerned with the process of teaching and learning through digital medium. There are now a wide variety of content formats available, including audio, video, and multimedia resources, in addition to the traditional methods of exchanging texts and submitting assignments online. Online education is a major priority of the NEP 2020. In order to maximise the benefits of digital learning in India, universities and institutions like NITs and IGNOU will perform pilot research studies. Learning management systems (LMSs) such as DIKSHA and SWAYAM (Study Web's of Active Learning for Young Aspiring Minds) will be enhanced with new insights into training content as well as in-class resources and evaluation capabilities. Creating public digital and interoperable infrastructure that can be used by a variety of platforms is another major goal of the initiative. The internet's nearly limitless supply of digital information, along with the rapid progress of ICT and the ICT industry, has opened the door to a plethora of new possibilities for digital education. In today's world, ICT is employed and utilised in every part of life and present society is termed as the information society. Everything from education to business administration to telecommunications to agriculture to health care to tourism and security is relying on ICTs. Mobile phones, computers, and the internet have become an integral part of our daily lives. The use of technology and information and communication technology (ICT) is on the rise in families, communities, institutions, countries, and around the globe.

ICT in Education :

The use of technology in developing well-equipped teachers has been emphasised even

more in the New Education Policy 2020 (NEP). It guarantees that instructional software will be available to students and teachers at all levels. Teacher education is a method of giving teachers with the skills and knowledge they need to do their jobs properly as well as to advance in their careers. It's a necessary activity that improves learning and teaching abilities. The adoption of new teacher roles that include new pedagogies and methods to teacher education has been aided by introduction to ICT. In our current "Knowledge society," Information and Communication Technology (ICT) plays a critical role. Information and communication technology (ICT) is a scientific, technological, and growing field and management technique for handling information, as well as its application and connections to social, economic, and cultural issues (UNESCO, 2002). ICT serves as an information gateway, assisting teachers in generating classroom interest and keeping them up to date on a regular basis. Teaching is shifting away from teacher-centered, lecture-based training and toward student-centered, interactive learning settings as new technologies emerge. ICTs are well suited to realising and implementing constructivism's emerging pedagogy (Davis, 1997; Office of Technology Assessment, 1995; Panel on Educational Technology, 1997; Watson, 1996) in Voogt's classroom (2003). In a knowledge-based society, the teacher education system, aided by ICT-driven infrastructure, has a great chance to rise to the forefront and ensure academic excellence, quality instruction, and leadership. Jaiswal is a person who works in the field of (2011). In teacher education programmes, both pre-service and in-service, ICT is extremely useful. It is useful in teaching since the trainees are mature and have a high expectation of receiving comprehensive information, which may be facilitated with the use of ICTs. Powerpoint presentations, current apps such as Google Classroom, Meet, and others, e-resources, elibraries, computer labs, seminars, workshops, webinars, conferences, and u-tube are all used. During micro-teaching, simulation, and internship, student-teachers occasionally use ICTs in their teaching practises. Through internet connection and ICTs, both teachers and students gain access to up-to-date knowledge and information. As a result of the Pandemic, ICT skills and platforms are evolving in all areas, including teacher education, education, and research. Although e-resources have been generated in several fields, there are still gaps in some sectors, and e-resources are not available in many regional languages.

Integration of ICT with Education :

In the twenty-first century, the entire world is going rapid changes in the field of Artificial Intelligence, big data, machine learning, and other advances in science and technology (Aithal, P. S., & Aithal, S., 2016). To be sure, education is a key factor in enabling a digitally empowered society, but technology also plays a vital role in enhancing the educational process and outcomes.

The policy closely observed and acknowledged the bidirectional relationship between technology and education. The policy states " Appropriate integration of technology into all levels of education is to support teacher preparation and development, improve teaching, learning and evaluation process; enhance educational access to disadvantaged groups; and

streamline educational planning, administration and management" (Government of India, 2019). Using technology to help instructors, bridge the language barrier and create digital libraries is recognised as an important part of the agenda. Aside from promoting multi-disciplinary research and innovation, the strategy also acknowledges the use of technology to improve eaching and better education planning and administration.The policy also focuses on creating the Academic Bank of Credit and utilising technology to ensure the effectiveness and transparency of regulatory bodies. Arificial Intelligence and calls for investment in digital infrastructure and virtual platform (Mitra Y. & The policy admits the challenges arising from Singh D., 2020).

Adoption of Emerging Technology :

No longer a fresh idea, the use of technology in education has become commonplace. In 1992, India began the process of adopting this potentially transformative educational instrument with the Revised National Policy of Education-1992, as well as various other programmes and measures. However, due to a variety of issues ranging from infrastructural constraints to the orthodox teacher-cantered pedagogic culture, the intensity and cordiality of this acceptance was somewhat sluggish (Kundu and Dey, 2018). The field of educational technology has been captivated by advances in artificial intelligence (AI) and information and communication technology (ICT). When COVID-19 was declared a pandemic, ICT's predominance in educational technology was certainly established (Kundu and Bej, 2021a). Human considerations are a significant consideration in the acceptance of new technologies. Teacher perspectives, attitudes, behavioural intents, mindsets, efficacy, and self-concept are vital in the adoption of ET because teachers are at its core (Guoyuan et al., 2010; Chigona, 2015; Kundu, 2020). There is evidence that teachers are not fully utilising ICT technologies in schools, as Aldunate and Nussbaum (2013) accurately point out. To begin with, there are various elements that influence the acceptance of technology in education, all of which, according to Ertmer (1999), have a similar impact on education in different countries and cultures. The Digital India Scheme, which was launched in 2015 with the goal of making India more digitally adept and capable, has been tasked with improving digital infrastructure for ET adoption, The emergence of high-quality digital content and online teaching platforms such as digital repositories and electronic assessment tools is just one example of this trend. One of the most important components of the development is the introduction of the DIKSHA e-portal, which delivers educational e-material to instructors, students, and parents while also offering professional development programmes to teachers.

National Educational Technology Forum :

The National Educational Technology Forum (NETF) is an independent organisation that meets to discuss, strategize, and monitor technology-assisted education at all levels, from elementary school to university. Under NEFT, e-courses will be developed in eight regional languages at first (IE, 2020) and appropriate virtual labs will be developed to help spread e-learning to every nook and cranny of the country, provided that stakeholders have access to appropriate digital infrastructure. The creation

of digital infrastructure and the strengthening of existing infrastructure have received a lot of attention. To facilitate the open exchange of ideas on how to use technology to improve instruction, learning, assessment, management, and administration, a National Educational Technology Forum (NETF) was proposed for all educational institutions in the country (Government of India, 2019). (Government of India, 2019). NETF will help in decision making regarding induction, placement and usage of technology through providing leadership to education institutions. governments and other stakeholders (Mitra Y. & Singh D., 2020). In addition, it will offer the most recent information and research as well as the opportunity to meet with experts and discuss best practises. Central and state governments will be advised on how to enhance intellectual and institutional capacities for educational technology and visualise strategic thrusts in this area. There will be a constant flow of authentic material from a variety of sources, and the NETF plans to organise conferences and seminars so that a knowledgeable society can flourish (Panditrao, M. M., & Panditrao, M. M., 2020).

Significance of Digital Education :

Students' critical thinking skills are honed thanks to digital technologies. In a traditional classroom setting, there will be a time constraint, students will not receive individual attention, and students with limited grasping capacity will not understand the lessons; nevertheless, students can learn through pre-recorded movies by listening slowly using digital mediums. Parents can also witness online learning activities and encourage their children to attend classes and comprehend how what their children are learning in their classrooms relates to what they are learning online. For students with a passion for knowledge, online education has made lesson teaching available 24 hours a day, seven days a week, and they may listen to lectures from the comfort of their own home. The learning activities do not have a geographical limit.

Challenges :

The NEP 2020 focuses on online and digital education. Although digital education offers many benefits and provides unrivalled access to high-quality education, its implementation has flaws that can undermine the success of any online course (Kundi & Nawaz, 2014). (2020, ION Professional E-learning Programs). Furthermore, a lack of computer literacy is a barrier to online learning. The following are the issues that digital education faces:

- The term "digital divide" refers to a disparity in digital literacy in which some people are aware of and utilise digital gadgets on a regular basis, while others are unaware of digitalization.
- Many educators are delivering knowledge without having adequate accreditation of their learning material, which has raised concerns about quality learning with the rise of multiple learning platforms.
- In India, people are divided into three socioeconomic groups. People in the upper and intermediate socioeconomic classes are used to and comfortable with the integration of technology and electronic devices, whereas those in the lower socioeconomic groups are not.
- Our educational system continues to struggle with fundamental learning infra-

structure, and we are now attempting to travel the digitalization of learning path. Our government has been attempting to invest 6% of GDP in education for decades, but has been unable to do so. For digital and online learning, a robust electrical infrastructure is required.

- Digital and e-learning are incompatible with practical activities in tertiary education. It's meaningless to know things and move them in an ad hoc manner (Naresh & Rajalakshmi M., 2017). (Cunha et al., 2020).

Conclusion :

Everyone agrees that technology-based education should be adopted in the educational environment. The Indian government has released a draught of the National Education Policy 2020. In this strategy, the Indian government focuses on a more integrated way of learning, where education is made sure by using technology and making the most of digital and online learning. In the previous two years, India's education sector has experienced rapid growth and transformation, aiding us in our efforts to transform the country into a smart world. In order to implement digitalization in the educational sector, substantial infrastructure investment is required, as well as good electrical and telecommunications networks, English-speaking tech-skilled teachers, and so on. Measures need to be taken by the government to ensure that students do not have access to material that is not censored because we must view our young as an asset and keep a close eye on them to safeguard them from cyber threats.

References :

1. Aithal. P. S., & Aithal. S. (2016). Impact of on-line education on higher education system. *International Journal of Engineering Research and Modern Education* (JERME), *1*(1), 225-235.
2. A.-P. Pavel, A. Fruth, and M.-N. Neacsu (2014). ICT and E-Learning – Catalysts for Innovation and Quality in Higher Education. *Procedia Economics and Finance, 23*, 704–711. https://doi.org/10.1016/S2212-5671(15)00409-8
3. Pandey. A. (2020). ICT in teaching and learning: An Indian scene. *Journal of Critical Reviews*, *7*(9), 861–865. doi: 10.31838/jcr.07.09.161.
4. Agarwal, J.P. (2013). Modern Educational Technology, Black Print: Delhi.
5. Aldunate, R., & Nussbaum, M. (2013). Teacher adoption of technology. *Computers in Human Behavior*, 29(3), 519-524. https://www.sciencedirect.com/science/article/abs/pii/S074756321200297X..
6. Chigona, A. (2015). Pedagogical shift in the twenty-first century: Preparing teachers to teach with new technologies. *Africa Education Review, 12*(3), 478-492. https://www.tandfonline.com/doi/abs/10.1080/18146627.2015.1110912.

7. Cunha, M. N., Chuchu, T., & Maziriri, E. T. (2020). Threats, challenges, and opportunities for open universities and massive online open courses in the digital revolution. *International Journal of Emerging Technologies in Learning, 15*(12), 191–204. https://doi.org/10.3991/ijet.v15i12.13435
8. Ertmer, P. A. (1999). Addressing first-and second-order barriers to change: Strategies for technology integration. *Educational technology research and development, 47*(4), 47-61.
